UNIVERSAL
LIBRARY
OU_206012
UNIVERSAL
LIBRARY

Osmania University Libra

Call No. T81 Accession No.

Author K11S

Title

This book should be returned on or before the da
marked below.

13 JUN 1992 | 13

శ్రీ రస్తు.

శుకసప్తతి

ప్రథమభాగము

కదిరిరాజ్యప్రభువగు

పాలవేకరి కదిరీపతినాయకీ.ప్రణీతము.

చెన్నపురి:

శ్రీ రామా ప్రెస్సున

ముద్రితము.

1935

All Rights Reserved.

Printed at the
Sri Rama Press, Madras.
1935—750.

ప్రథమముద్రణపీఠిక

ఈగ్రంథకర్తపాలవేకరికదిరీపతినాయకుఁడు. కృత్యాదిపద్యములు దొరకకుండుచున నిక్కవి కాలనిర్ణయాదుల కిచట ననువుపడలేదు. కదిరిరాజ్యమును బాలించినప్రభువు. ఈకదిరియనునది నెల్లూరుమండలములోనిదని చారిత్రకులగు రావు బహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు తమయాంధ్రకవుల చరిత్రములో వ్రాసియున్నారు. మనకుఁ గడపజిల్లాలో నగపడుచున్నది ఇక్కవికవిత్వము స్వభావసిద్ధములు సమయోచితములునగువర్ణనలతోఁ గ్రొత్తరుచులనుబుట్టించుచుఁ బ్రౌఢమై హృదయంగమ మైయున్నది. సంస్కృతాంధ్రములు రెంటియందును సమానప్రజ్ఞాకలవాఁడు. హంసవింశతియందువలె నిందతిగా వర్ణించి యుండలేదు. కాని యవసరముకలిగినప్పుడు చమత్కారములను విడిచిపెట్టలేదు.

ఇప్పొత్తము మాకు మొదట పుదుకోటసంస్థానములోని పుస్తకభాండారమునుండి దివానుగారగు మహారాజశ్రీ దివాక బహదరు సీలంరామదాసునాయుడు, బి. ఏ., బి. యల్., గారిచే దయాపూర్వకముగా నంపఁబడినది. ఆతాళపత్రగ్రంథము శిథిలమై యుండినందున శుద్ధప్రతి తేలక మద్రాసు గవర్న మెంటు ఓరియంటల్ మాన్యూస్క్రిప్ట్సులైబ్రరీలోనున్న దానికొకప్రతి వ్రాసితెచ్చితిమి. అదియు నసంపూర్ణముగానే

యున్నది. ఆప్రతి విద్వచ్చిరోమణియు భాషాభిమానియునగు సి. పి. బ్రౌనుదొరవారివలన వ్రాయింపఁబడినది. అందు వార చ్చటచ్చట వ్రాసిన తమ యభిప్రాయముల నీక్రింద నాంధ్ర తాత్పర్యముతో నుదహరించి ఫలితార్థమును గ్రహింపుఁడని పాఠకులకు విన్నవించుచున్నారము.

"This Sukasaptati or Tales of the Parrot in Telugu, being a series of amorous tales. Twenty in number, the book not having been completed, this is very rare and merits publication, as abounding in common colloquial expressions.

This edition was prepared under my directions in the year 1831."

(తాత్పర్యము) ఈశుకసప్తతి లేక చిలుకచెప్పిన కథలు అనునవి తెనుఁగులోఁ గొన్ని చక్కని శృంగారకథలు. పుస్తకము పూర్తిగా లేదు. ఇవి యిరువదికథలు, సాధారణముగా వాడుక భాషలో వ్రాయఁబడినందున నిదియరుదైనదియు ముఖ్యముగాఁ బ్రకటింపవలసినదియును. ఈవ్రాతప్రతి నానియోగమువలన 1831 సంll న సిద్ధముచేయఁబడినది.)

మఱియొకతావున (గ్రంథాంతమున) నీక్రిందిరీతిని వ్రాయఁబడియున్నది.

SUKASAPTATI.

A series of Telugu stories illustrating the various dialects of the Telugu language.

This valuable work is very rare indeed and I never met with a perfect copy. The present one has

been collected with five manuscripts procured with difficulty in various parts of this peninsula.

Had it been composed in times when Telugu learning was patronized, it would have been better preserved; but the compositions of a dark age however valuable are seldom preserved with any care.

This book, "The Seventy Tales of the Parrot" has the same title with the well known Sanscrit composition of which, however, it is not a translation but an imitation. The work seems incomplete, the author not having finished the whole, it is perfect as far as it goes. (Thus there are not in fact 'Seventy' Tales.)

The discrepancies in the various manuscripts of the book are very great indeed, whole lines being substituted one for another. It will therefore be very difficult to select a pure text.

The Hamsa vimsati is a work of the same description and the close resemblance in many passages shows that one must have been borrowed from the other.

Since writing the foregoing remarks I have persuaded Zuluri Appayya, a very eminent Telugu scholar to revise and correct the work. He has done this very carefully and successfully. He considers it to be superior in style and good taste

to the Hamsa vimsati which, however, contains a greater variety of words and technical phrases.

He objects however very justly to the title of the work and proposed to say the THIRTY Tales of the Parrot not the SEVENTY Tales, for the book was never completed.

I have since obtained another manuscript (1839) which contains some additional passages.

(తా॥ ఈశుకస ప్తతి ఆంధ్రభాషావైలక్షణ్యమును బ్రకటించు కథలుగలయొక తెలుఁగుగ్రంథము. ఈ యమూల్యగ్రంథముయొక్క ప్రతులు చాలనరుదు. నిండుప్రతి యొక్కఁడను నాకుదొరకలేదు. ఈదేశమునంగల యనేకస్థలములలోని యైదు వ్రాతప్రతులనుబట్టి యతికష్టముపై నీప్రతిని వ్రాయించినాను.

ఇది భాషకు రాజావలంబనము చక్కఁగఁ గలకాలములో వ్రాయఁబడి యున్నయెడల భద్రముగాఁ గాపాడఁబడియుండును. అవలంబనలేని యిటీవలిదినములలో వ్రాయఁబడిన గ్రంథము లెంతవిలువగలవియైన జాగ్రత్తచేయఁబడియుండలేదు.

"శుకస ప్తతి" యనుపేరుగల ప్రసిద్ధగ్రంథ మొకటి సంస్కృతమునం గలదుగాని యాపేరునే యిదియుఁ గలిగియున్నను దానికి భాషాంతరీకరణము మాత్రము గాదు. దానిననుసరించి వ్రాయఁబడినది. ఈగ్రంథమసమగ్రముగాఁ గనఁబడుచున్నది. దీనింబట్టి చూడఁ గవియే దీనిని బూర్తిచేసినట్లు తోఁచదు. ఇందు డెబ్బదికథలు లేవు.

వివిధప్రతులలోఁ బరస్పరవిరోధములు చాలఁ గలవు. చరణములకుఁ జరణములే మార్పులుండుటచే నేది శుద్ధ ప్రతియో నిర్ణయించుట కష్టము.

హంసవింశతియును నిట్టిగ్రంథమే. చాలపద్యము లందు నిందును సరిపోలియుండుటచేత నొకదానిని గాంచి యొకటి వ్రాయఁబడిన శ్లోంచవలసియున్నది.

నే నీగ్రంథమును బరిష్కరించుటలో మిగులసమర్థతగల తెలుఁగుపండితుఁడగు శ్రీజూలూరి అప్పయ్యగారిసహాయమును బొందియున్నాఁడను. అతఁడు మిగులజాగ్రత్తగను జయప్రద ముగను నీకార్యమును జరపినాఁడు. హంసవింశతిలో జాతీయ పదములు విశేషముగా నీయఁబడియుండినను దానికంటె నీగ్రం థమే రచనయందును మాధుర్యమునందును హెచ్చుగానున్న దని యాతఁడు తలంచుచున్నాఁడు.

అయినను నీగ్రంథమున కీపేరు తగియుండలేదని యాతఁడు తలఁచియున్నాఁడు. అది సత్యము. దీనిని శుకస ప్తతి యనుటకంటె శుకత్రింశతి యనఁదగునని నుడివినాఁడు. ఎందు చేతననఁగా గ్రంథము పూర్తిచేయఁబడి యుండలేదు గనుక.

తెనుఁగులో శుకస ప్తతియను నొకవచనకావ్య మంగ డులలో దొరకునుగాని యిది దానినిబట్టి వ్రాసినపద్యకావ్యము కూడఁ గాదు.

1839సం॥ లో మఱికొన్ని యొక్కువ పద్యములుగల ప్రతినొకదానిని సంపాదించినాఁడను.) అని దొరగారు వ్రాసి యున్నారు

ఇంకను మఱికొన్ని పద్యములు వేఱొక ప్రతిలో దొరకినను నవి తప్పులుకుప్పలును సందర్భహీనములునుగా నున్నవి. అవియైనను నాలగవయాశ్వాసము కడవఱకు లేవు. ఒక్కకథయైనఁ బూర్తికాలేదు. కావున నీ 4-వ యాశ్వాసములో 21 వ కథ కడకుఁ బూర్తిచేసి మొదటిభాగమని వేరిడితిమి. ఇందుఁ బెద్దకథలు 21 యును నుపకథలు తొమ్మిదియును గలసి ముప్పది కథలుగలవు. ఎక్కడనైన నెక్కుడుకథలుగలపుస్తకము దొరకినచో మాకుఁ బంపి యీకొఱఁత మాపవలసఁ దీర్పించి ఆంధ్ర భాషకు మహోపకారముం గావింపఁ బ్రార్థకులం గొనియాడుచున్నాము

సుజనవిధేయుఁడు,

కొచ్చెర్లకోట రామచంద్ర వేంకటకృష్ణరావు,

సరస్వతీపత్రికాధిపతి, కాకినాడ.

ద్వితీయముద్రణపీఠిక.

ఆర్యులుచేయుపనులన్నియు స్వార్థరహితములు నిహపరసాధకములును. వారు రచియించిన భారతాద్యుద్గ్రంథములు మొదలు కవిచౌడప్పశతకమునఁబడు నీతిబోధకములును, ధర్మోపదేశకములును, దన్మార్గమున మోక్షసాధకములు నగుచున్నవి. ఆయాగ్రంథములయందలి విషయమేదైనను దుద కూహించినచో నది యేదో ధర్మమునో నీతినో బోధించునదిగాయె తీరవలయును. అందుఁ గొన్నింట ధర్మాదులు స్ఫుటముగా నగపడును, గొన్నింట నూహించినం దోఁపఁ గర్భితములై యుండును. పంచతంత్రము, హితోపదేశము, విక్రమార్కచరిత్రమను ద్వాత్రింశత్పుత్తలభంజికలకథలు, తదంతర్భూతములగు బేతాళపంచవింశతి, శుకసప్తతి, సింహాసనద్వాత్రింశతి మున్నగునవియెల్ల నీతిబోధకములే. పంచతంత్రాదులు కొన్ని స్త్రీపురుషసామాన్యము లగువిషయములం దెలుపును. హంసవింశతి, యీశుకసప్తతియుఁ గేవల స్త్రీలకొఱకే యని యూహింపవచ్చును. ఇందుఁ గామోద్రేకమునఁ బరదూతికాప్రేరణమునఁ దప్పుత్రోవలంబడఁ బోవుపడఁతులను సన్మార్గమునకుం ద్రిప్పుటకుఁగా ననేకోదాహరణములం దెల్పి శీలభంగము కాకుండఁ జేయుటయే ముఖ్యోద్దేశమైయున్నది. ఇవియన్నియుం బంచతంత్రమువంటికట్టుకథలే. ఈకట్టుకథలకు మూలము మహా

భారతములో భీష్ముడు చెప్పిన జంతుజాలవిశేషములకథలే కావచ్చును. మఱియు హంస, చిలుక చెప్పుటచేఁ బిట్టకథలునై యున్నవి. కల్పితము లేగాని జరగినవై యుండ వలను లేదు. పచ్చి శృంగారము గుప్పించి కథ చెప్పినను దుదకు నీతి కనఁబఱుపఁ బడుచుండును. అవి నీతికథలను బురస్కరించికొని నీతి తెల్పఁ బడుచుండును ఒక్కదానిలోనికథలసామ్యమింకొక్కదానిలోఁ గనఁబడుచుండును. ఇంగ్లీషుభాషలో నిట్టికథలున్నవో లేవో కాని అరబ్బీభాషలో "అలఫ్ లైలా" (అరేబియన్ నైట్స్) వేయిరాత్రులకథ లీరీతివియే. హిందూస్థానీలో "శుకసారికల కథలు" (తోతా మైనా) గలవు వానిలో నొకటి పురుషదుర్గుణముల నెంచి వారల నిందించిన రెండవది పురుషులపక్షము వాదించుచు స్త్రీలయవగుణము లెన్నుచుండును. ఎవరిపక్షము వారు సమర్థించుకొనుట చిత్రము. మనకథలకన్నింటికి సంస్కృతములో మూలములు గలవు. బృహత్కథ, కథాసరిత్సాగరము నిట్టివానికి మూలములు కావచ్చును. ఇందేదేశమువా రేదేశమువారి ననుకరించిరో యూహించుట దుష్కరము. బుద్ధిమంతులు సర్వత్ర కలరు. ఏదేశపుఁబండితునకైనను లోకమునకు నీతి బోధించుటకు ధర్మోపదేశముచేయుటకు సద్బుద్ధి పొడము చుండును. వారువారు బోధించుమార్గములు భిన్నములుగా నుండును.

ఈశుకసప్తతి పేరునకు డెబ్బదికథలనియున్నను మనకు దొరకినవి కొంచె మెచ్చుతక్కువ యుపకథలతోఁ గూడ

వానిలో సగమున్నవి. లభించినంతవఱకుఁ జాలమనోహరము లుగా నున్నవి మొదట నేను శ్రీపోలవరము సంస్థానాధీశుల సరస్వతీపత్రికకై చెన్నపురి దొరతనమువారి ప్రాచ్యలిఖితపు స్తక భాండాగారములోని పెక్కు తాళపత్రమాతృకలనుండి దీని కొకపుత్రికను వ్రాసితెచ్చి ప్రకటించితిని అప్పటికిఁ గృతాద్యాది పద్యములు లభింపలేదు. నాయుద్యమము నెఱిఁగియున్న బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవి, ఎం. ఏ., గారు తాము వివిధమండలములలో బహుభాషాగ్రంథ పరిశోధనముం గావింప నేగినతరి సంపాదించిన కృతాద్యాదిపద్యము లెనుబది మూఁడును బంపిరి అప్పటికి సరస్వతీపత్రిక నిల్చిపోయినది. కావునఁ గొంతకాల మాపద్యములు ప్రకటింప నవకాశము లేక పోయినది. కాకినాడలో శతావధానులు తిరుపతిశాస్త్రి గారితనయులయొద్ద భద్రముచేయఁబడిన యీపద్యములను నేనే పరిషత్పత్రికలోఁ బ్రకటించుభాగ్యమునందితిని. ఆపద్య ములుగూడ నిందు మొదటఁ జేర్పఁబడి యథాస్థానమున శో భిల్లుచున్నవి. ఇందుఁ గొన్ని వ్రాతతప్పులును, లుప్తభాగము లును గలవు ఈపద్యములు లభించువఱకు గద్యములోని-

"శ్రీచుక్కాదిరీనృసింహకరుణాకటాక్షవీక్షణ సమాగత కవితాధారపాలవేకరికులకలశాంభోనిధి సుధాకరతాడిగోళ్ల కరియమాణిక్యనృపహార్యక్షపౌత్ర... కదురధరామండలాఖం డలపుత్ర...కదిరీపతినాయకప్రణీతంబు ... అనుమాటలంబట్టి విశేషములం దెలిసికొన ననువుపడలేదు. ఆపాడిమాటలకు

వివరణ మీకృత్యాదిపద్యములంబట్టి యిట్లు తెలియవచ్చు చున్నది.

చంద్రవంశక్షత్రియులలో నచ్యుతగోత్రజులు పాలవే కరివారను నింటిపేరుగలవారుండిరి. వారికి రాజధాని తాడి గొళ్లపురము. *మొదట పాలవేకరి పెదయోబళరాజు రాయల వారిచే నశ్వవారణరత్ననవరత్నహారాంబరాదులచే బహూ కరింపఁబడి, పిదప అళియరామరాజు చేసిన యుద్ధములకుఁ గర్తయై "గదెరాకమున తెర్క మొదలుగల్గు" బహురాజ్య మేలే సమగ్రమహాహవోగ్రసప్తకసహస్రచాపభృతై నన్యజిత మదాహితెంగాగనుద్రుండై" కోడుగలు మొదలగుగ్రామ ములను శ్రీఖాదిరీనృసింహమూర్తికి సమర్పించి వన్నెకెక్కిన వాఁడు. ఈరాజుకుమారుఁడు నారవిభుఁడు. ఇతనికిఁ దొమ్మండ్రు సుతులు వీరిలో నొక్కఁడగునెాబళుఁడు ప్రసిద్ధికెక్కెను ఈ నృపునియగ్రమహిషి బొలమ. ఈదంపతులకు, కరిమాణిక్య రాజుద్భవించెను. ఈతఁడు రామదేవరాయలసరిగద్దియం గూర్చుండుమున్ననంగాంచి యనేకబిరుదములంబడసెను. కరి మాణిక్యరాజునకు లచ్చమ్మ, రాచమ్మ, రంగమ్మ, భద్రమ్మ యని నల్వురుపత్నులు వీరియందు వసంతరాజు, రామరాజు, నారప రాజు, కదురరాజు నను నలుగురు సుతులు జనించిరి. వీరిలో వసంతరాజునకు రామరాజు తనయుండయ్యెను. ఈరామరాజు శ్రీరంగరాయలచే మత్స్యమకరధ్వజాదిచిహ్నములంబొందెను.

*శాసనములలో Tadigotla యని కనఁబడునదియే తాడిగొళ్ల కావచ్చును.

ఈరామరాజుతనూజుఁడు రఘునాథరాజు. కరిమాణిక్యరాజు రెండవకుమారుఁడు రామరాజు. ఈతనితమ్ముఁడు నారపరాజు. నారపరాజు తమ్ముఁడు కదురక్ష్మాపాలుఁడు. ఈకదురరాజునకుఁ గదురమ్మయే దేవేరి యైనది. ఈసనామదంపతులకు కదురక్ష్మాపాలుఁడు, వేంకటరాజునని యిరువురుతనయులు. ఈయిరువురు సోదరులలోని కదురక్ష్మాపాలుఁడే యీశుకసప్తతిగ్రంథకర్త కదిరీపతి. ఖాదిరీశబ్దమునుండియే కదుర, కదిరిరూపములుక ల్గినవి. ఈవంశావళింబట్టి వసంతరాజుకుమారుఁడైన రామరాజు (రెండవ) శ్రీరంగరాయలచే బహూకరింపఁబడినట్లు చెప్పఁబడి నందున శ్రీరంగరాయలు 1572-85 నాఁటివాఁడని తెలియవచ్చు చున్నది కావున రామరాజుపౌత్రుఁడు కదిరీపతికవి 17-వశతాబ్ద ప్రారంభమునాఁటివాఁడగునని తలంపనచ్చును.

ఈకదిరీపతికవి తనగ్రంథములో నన్నయభట్టారకుఁడు మొదలు తనవఱకుఁగలకవుల మర్యాదల నన్నింటిని బహువిధ ములఁ జేర్చినాఁడని యొక్కమాట చెప్పినంజాలును. స్వభావ వర్ణనల కీతఁడు పెట్టినదివేరు, సామెతలగని, జాతీయములకు నిధి. అనఁగా ననఁగా నొకపురము-బిడ్డయొ పాపయో చిదిమి పెట్టినయట్లు-పుడకలువిఱిచి - చింతాకుముడుఁగుతఱి - మూసిన ముత్తెము-మిట్టిమిన్నైయదల్చు-బడాపగలఁజూచి-ఎట్లు నోరా డెనో-నీధర్మసత్రపు బ్రాహ్మణుండ - కడుపుచుమ్మలుచుట్టు - పంటఁ

బగపట్టె-ఇత్యాదిగా ననేకములు వాడినాఁడు. హాస్యరసము కడ కడుపుచెక్కలగునట్లు నవ్వువచ్చును. హిందూస్థానీపదములం బ్రయోగించెను ఇంగిలీసులముఖాములు, పరాసులు ననునితరభాషాపదములు గలవు. సంస్కృతవాక్యములు - "స్వామిద్రోహి మిదం భారం" "విపది ధైర్యమథాభ్యుదయే క్షమా." ఇట్టివి లేనుఁగుపద్యములలో సందర్భోచితముగా సులువుగా నుపయోగించును. సందర్భమునుబట్టి యొకచో వచ్చినపద్యములే వేఱొకచో వాడినాఁడు. ఈకవికున్న ప్రపంచ జ్ఞాన మితరకవులలోఁ బలువురకు లేదు.

పురాణాదులు సూతుండు శౌనకాదిమునులకుం జెప్పినట్లుండఁగా నిటీవలి గ్రంథములను రచించినవారు చెప్పువాఁడొక్కఁడు, వినువాఁడొక్కఁడు నుండవలయునని నిర్బంధించుచున్నారు. కొందఱు ద్వైపములకుఁ గృతియర్పించియు, నరులకు నొసంగియు, సూతుండు శౌనకాదిమహార్షులకుం జెప్పినదాని నవధరింపుమని చెప్పఁదొడఁగిరి. దానినిబట్టి యిప్పటికలికాలపు పేదరాసిపెద్దమ్మకథలకుఁగూడ నేనారదుఁడో యేయింద్రునకో చెప్పినట్లుగా నతుకుచున్నారు. ఈశుకసప్తతికథలు కేవల (నీచ) శృంగారకథలు. వీనిని గౌరికి శంకరుఁడు రహస్యముగాఁ జెప్పినాఁడని "ధౌమ్యమహార్షివర్యుండు నిరవధికకుతూహాల ధుర్యుండై యిట్లనియె" నని వచించుట యంత సరసముగా

నున్నట్లు తోఁపదు. వ్రతకథలకును గొంద ఱేశివుఁడో యేవిష్ణు వో లోకానుగ్రహాకాంక్షతో నీవ్రతాచరణమునఁ బుణ్యము గలుగునని దారము లేక మట్టియూడతోరము గట్టుకొన్నను, బియ్యపుపిండిలేక నివ్వరిగింజలు రెండునూఱే నైవేద్యము చేసినను జాలును, స్వర్గము చేతిలోనికి వచ్చునన్న చిట్టిచిట్టి వ్రతములు సెలవిచ్చినట్లు కలదు. అందేదో పుణ్యమో పురు షార్థమో యున్నదనుచున్నారుగావున వానికి నమస్కారము. ఇట్టినీరసకథలుకూడ నట్టిమహర్షులు నట్టియుత్కృష్టవైవతములు చెప్పినట్లు కల్పించుట యుచితముగానుండదేమో యని కొందఱు నైనఁ దోఁపకమానదు.

హంసవింశతికర్త తనగ్రంథములోఁ బర్యాయపదముల నిఘంటువును గుదిగ్రుచ్చి కథకడ్డువచ్చునట్లుచేసి పాఠకులను బాధపెట్టినాఁడని కొందఱనుచున్నారు. కథ కానిఘంటువు కొంతవఱ కడ్డుతగులుచున్నమాట సత్యమే. ఈకవి యట్లు చేయక, అంతకంటె నెక్కుడుమాటలను సందర్భోచితముగ నందందుఁ జేర్చి కథ కడ్డురాకుండఁ జేసి పాఠకులమెప్పునకుఁ బాత్రుండయ్యె ననవచ్చును. ముప్పదికథలలోనె యిన్నిచమ త్కృతులున్నవియే, డెబ్బదిలో నెన్నియున్నవో! అవి మనకు లభింపలేదయ్యెఁగదా యని విచారపడవలసివచ్చినది. ఈచక్కని వాగ్జాలము రాజిల్లు నీతనిముఖమున నేరామాయణమో, భాగవతమో మనము వినుభాగ్యముపట్టిన నెంతమనోహర ముగ నుండునో గదా!

ప్రథమముద్రణములోని ప్రమాదములు కొన్ని యిందు సవరింపఁబడినవి. పాఠకులే యిందలివిశేషములను గమనింతురు గాకయని వి స్మరింపలేదు.

ఇట్లు సుజనవిధేయుఁడు,

క్రొత్తపల్లి సూర్యరావు.

శ్రీ ర స్తు

శు క స ప్త తి

ప్ర థ మా శ్వా స ము*

కృ త్యా ది

కమలాక్షి యై మెఱఁగు
సీత తటిద్రుచి నొంద లక్ష్మణ
శ్రీకర బాహుదండమునఁ
జేర్చుధనుర్లత యింద్రచాపశో
భాకృతిఁ దాల్ప మేఘశిఖ
రాశ్రయనీరదలీల సింహపీ
ఠికమనీయుఁ డౌ జయప
టిష్ఠుని శ్రీరఘురాము నెన్నెదన్. 1

మ. వర వామాంకమృగేంద్రపీఠి నెలమిన్ వ్యక్తించి ప్రాంచత్కృపా
కరపీయూషాంకురచంద్రిక న్సకలలోకశ్రేణి నీడేర్చుచున్

---

*ఈ ప్రథమాశ్వాసము కృత్యాది 83 పద్యములును నిటీవల శ్రీ మూల వల్లి రామకృష్ణకవి, ఎం. ఏ., గారిచే సంపాదింపఁబడి యాంధ్రసాహిత్యపరిషత్పత్రిక 18 సంll సంచికలోఁ బ్రకటింపఁబడినవి.

వరసౌభాగ్యధురీణ యగు జనకరాడ్వంశాబ్ధిజాత స్నుష
ర్ణరుచిస్ఫూర్తిసమేత సీతఁ ద్రిజగన్మాతం బ్రశంసించెదన్. 2

మ మును శేషత్వముఁ బారతంత్ర్యమహిమంబుం దాల్చి లక్ష్మీ
ప్రియుఁ, గని సేవించి యతండ రాముఁ డయి జోకఁ
ధాత్రి నుండంగ నింపున శేషత్వముఁ బారతంత్ర్య
మహిమంబుం దాల్చి సేవించి మించిన శ్రీలక్ష్మణదేవు
నాత్మఁ దలఁతున్ శ్రీవాక్ప్రభావాప్తికిన్. 3

మ సిరులొప్పంగ రఘూద్వహుండు సుజనశ్రేమంకరోద్వృత్తి
మై,నరుదార నృణిభద్రపీఠమునఁ గొలై వ్వయున్న చో ఛత్ర
చా,మరముల్ మ్రోల వహించి చిత్తమలరింపం జాలి భక్తాలి
బం,ధురపాపౌఘభయఘ్ను లౌభరతశత్రుఘ్ను లన్నుం బ్రోవు
తన్. 4

సీ. పరిపక్వసహకారఫలమా సముద్దండ
మహనీయమార్తాండమండలంబు
తూలికాఘటితకందుకమా నభశ్చుంబి
దృఢతరద్రోణధాత్రీధరంబు
బిసకాండవిసరమా యసమత్రిలోకవి
ద్రావణాసురమహారాజబలము
క్రీడానివాసమా కృతశాంబరీభయం
కరనక్రవరగర్భగహ్వరంబు

తే. బళిర యీలీల యని సురల్ ప్రస్తుతింప
నలరి శ్రీరామచంద్రపాదారవింద
వందనానందరససుధాస్పందహృదయుఁ
డగుసుధీమంతు హనుమంతు నభినుతింతు. 5

క. వాణి స్వీణాపుస్తక
పాణిఁ శుకవాణి విపులభాసురపులిన
శ్రోణి స్బలభిన్నణిజి
ద్వేణిం గమలభవురాణి వినుతింతు మదిన్. 6

ఉ. ముద్దులుగుల్కుశైలసుతముందఱ శైశవలీల నాడుచో
నొద్దికనున్న తండ్రి తలయూఁచ జటామకుటాబ్జరేఖపై
నిద్దపునబ్జమోహమున నెమ్మిఁ గరాగ్రము సాఁచువేలుపుం
బెద్ద గణేశుఁ గొల్తు మదభీప్సితకావ్యకళానిరూఢికిన్. 7

మ కవితాకన్యకల న్సువర్ణసదలంకార ప్రయుక్తిఁ యథా
ర్హనరప్రాప్తి నమర్చి కీర్తినిధులై యాచంద్రతారార్కమై
భువి వర్ధిల్లఁగఁ జేయుపుణ్యుల మదిం బూజింతు వల్మీకసం
భవులఁ వ్యాసులఁ గాళిదాసముఖులన్ శ్రావ్యసంసిద్ధికిన్. 8

తే. ధృతి దురాచారమతి నేకదృష్టివలన
బహుపదార్థపరిజ్ఞానపటిమ లేక
కర్ణకటువుగ వదరెడు కాకవులను
గాకవు లటంచు నెంచి తృణీకరించి. 9

వ. ఇవ్విధంబున నిష్టదేవతానమస్కృతియును సకలసుకవిజన
పురస్కృతియును గావించి సమంచిత సకలరసానుబంధబంధు
రంబగునొక్క మహాప్రబంధంబు నకళంకరాకానిశాకరకర
నికరానర్గళగళిత సుధారసధారామాధురీధురీణ వాగ్గోరణీ
నిబంధనంబుగఁ జెప్పంబూనియున్న సమయంబున నొక్కనాఁటి
శుభావహగరియం బైనవిభావరీతుర్యయామంబున. 10

సీ. మరకతంబులయొప్పు మైనుప్పతిలనొప్పు
గోమువాఁ డెలనవ్వుమోమువాఁడు
వనజాతములబింక మెనయుకన్నపపొంక
మమరువాఁ డొకవింతకొమరువాఁడు
చికిలిక్రొంబగడంపు జిగిగుంపురవణంపు
మోవివాఁ డెనలేనితీవివాఁడు
మిసిమిబంగరుచేల పసమించుకటిలీలఁ
జెలఁగువాఁడు శుభాప్తి మెలఁగువాఁడు

తే. దివ్యకోదండశరకాండధృతకరాబ్జ
యుగమువాఁ డెన్నరానిసోయగమువాఁడు
జానకీలక్ష్మణులతోడ స్వామి రాముఁ
డెలమిఁ గలలోన నాచెంత నిలిచె నంత. 11

క. కని విస్మయసమ్మోదము
లెనయఁగ్నభయభక్తియుక్తిహృదయుఁడనగుచుఁ
వినయస్థితి నల్ల జగ
జ్జనకున కే నతు లొనర్చి సంప్రీతుఁడనై. 12

* * * * *

క. ఈవిధమున మాయనుమతిఁ
గావించితివేని సకలకవిబుధజనసం
జీవన మై నీవంశము
పావన మై వెలయు మత్కృపామహిమాప్తిన్. 13

వ. అని యద్దేవుం డానతిచ్చిన మహాప్రసాదం బని యంగీక
రించి యత్యంత భయభక్తి కరకమ్రనమ్రశిరస్కుండ నై

సాష్టాంగనమస్కృతులు గావించి యానందబాష్పంబులు చిలుకఁబులకాంకితగాత్రుండ నై మేలుకాంచి యమందకంద ళితానందనిష్యందహృదయారవిందుండ నై ప్రభాకరప్ర భావిభాసురం బగుప్రభాతంబున సౌశీల్యాదిమాంగల్య హేతుకాల్యకరణీయంబులు నిర్వర్తించి నిరంతరనితాంతతం తన్యమాన కాంతికారతదంతురిత ద్వారబంధసందానితగంధ సింధురక రానీతశాతకుంభకుంభసంభృతాంభో విజృంభమా ణధారాభిషిక్తాంభోజవాసినీసంవాసితంబును నిశాత్యంతా సమానవసవాసమాగతరోలంబకదంబవిలంబమాన ప్రసూన మాలికాలలితనానాసూనవర్ణనీయవర్ణవిచిత్ర చిత్రాంబరవితా నవిద్యోతమానంబును బృందావనాళిందకళిందనందనీనంద నోద్యానవల్లవసుందరీసందోహానందవిహారమాణ ముకుంద క్రీడావిలాసచిత్రితభిత్తిప్రభాభాసితంబును వినూత్నరత్న కంబళాస్తరణోపరిభాగవిన్యస్తప్రశస్తనిస్తులగాంగేయవిస్తీ ర్ణోదీర్ణసూర్యపుటోపధానశయ్యారమణీయంబును నటనటీ గాయనగాయనీనాట్యసంగీతసందర్శనాకర్ణనోత్కంఠాయా తపురందరపురసుందరీసందోహవిభ్రాంతికృత్సాలభంజికాపుం జరంజితవలభీప్రదేశప్రభూషితంబును వేదవేదాంగాద్యనే కశాస్త్రరహస్యవిజ్ఞానధురీణవిపశ్చిన్మౌహూర్తికసుకవిగాయక మంత్రిపురోహితవిలసితంబును భరతమతంగదత్తిలకోహా లాంజనేయశార్ఙ్గదేవమతాదివివిధభరత శాస్త్రవిశారదకుశీల వలలితంబును గమలరాగోపలఫలకాయమానచూతనూతన పల్లవోల్లసితతోరణాలంకృతంబును హిమవాలుకాచూర్ణ రంగవల్లీవిరాజమాన ప్రాంగణదేశదేదీప్యమానంబును సమం

చితానవరతాగురుధూపవాసనావాసితంబును నై విరాజిల్లు నాస్థానభవనరాజంబు వందిమాగధబృందంబు లందంద కైవారంబు సేయం బ్రవేశించి బంధుహితామాత్యసామంత జనంబు లభ్యర్ణప్రదేశంబున వసియింపఁ బొరోలగంబున నుండి సముద్భటవీరభటరాహుతసంఘంబుల కొల్వుగైకొని భూసురాశీర్వాదభాసుర మంత్రాక్షతంబు లుత్తమాంగంబున ధరియించి విద్వజ్జనంబులకు నమస్కరించి స్వప్నప్రకారంబు విన్న విించిన విననవధరించి వార లిట్లనిరి. నీలనీరదశ్యామాకృతియగు రఘుపతి ధనుర్బాణపాణియై మ్రోల నిల్చుటంజేసి దిగ్విజయంబు సకలజగన్మాత యగు సీతసందర్శనంబువలన నిరంతరసంపత్పరంపరావాప్తి యగునిజాగ్రజన్మ నేవాశుభలక్షణం డగులక్ష్మణవిలోకనంబుకతన గురుభక్తి యుక్తియును గలుగు నీస్వప్నంబు వివిధశోభనప్రయత్నంబులు దెలుపుచున్నయది. నీయట్టికృతార్థున కిట్టిమహత్వంబు లబ్బుట యాశ్చర్యంబే మహావంశసంభవుండవు ధైర్యస్థైర్యశౌర్యాదార్యగాంభీర్యలతాలవాలంబగు భవద్వంశావతారం బభివర్ణించెద మాకర్ణింపుము. 14

తే. సారమై శౌరికేళికాసారమైన
పాలమున్నీటివలన సంభవము నొందెఁ
గువలయామోదకారియై కుటిలచక్ర
వారియై సత్కళాధారి యైనరాజు. 15

క. ఆయమృతాంశుఁడు త్రిజగ
ద్ధేయుం డగురౌహిణేయుఁ గిల్బిషహరణో

పాయక్ సంశ్రితనికరవి
ధేయు న్బుధనామధేయు ధీయుతుఁ గాంచెన్. 16

క. అతనికిఁ గల్గెఁ బురూరవుఁ
డతఁ డాయువుఁ గాంచె నహుషుఁ డాపుణ్యునకుక్
సుతుఁ డతఁడు కనియెఁ దనయుం
దతవిభవోన్నతి యయాతిఁ దద్వంశమునన్. 17

మ. భువనాధారవిహారి యైనహరి యాపుణ్యాత్మునామంబుచే
భువి భాసిల్లు కులంబునన్ హరిహరాంభోజాసనుల్మెచ్చు సం
భవుఁడై ధాత్రినరాతిజాతిభయకంపంబెల్ల వారించి సం
స్తవనీయుండన నొప్పె నాతఁడు యదుశ్లోభర్త పొల్పుల్ మహిన్. 18

ఉ. ఆరసికావతంసకుల మూత్మసముద్భవహేతుభూతమై
ధీరతఁ బాలవెల్లి జగతిం దగెఁ దన్మహిమం బపారగం
భీరఘనాఘసంహరణభీమబలప్రతిభాప్తిఁ గాంతు నం
చారయఁ బాలవేకరికులాఖ్య వహించె నుదంచితోన్నతిన్.

ఉ. ఆమహితాన్వవాయవసుధాధిపు లచ్యుతగోత్రపాత్రు లు
ద్దామభుజాపరాక్రమవిదారితఘోరమదారివీరులై
భూమి భరించి రాన్నృపుల భూతి మహోన్నతినేలె భోగసు
త్రాముఁడు తాడిగోళ్ళపురధాముఁడు శ్రీపెదయాబళుం
డిలన్. 20

సీ. తనమాట శకయుగంధరలాటనృపవరు
ల్వినయోక్తిఁ గడు గారవించి మెలఁగఁ

దనకీర్తి దశదిగంతరపూర్తి నేవేళ
నిండారుపండువెన్నెలలుగాయఁ
దనతాటి రిపుమహీధవకోటి కద్రిగం
భారకుటీరములఁ గాఁపుర మనుప్పఁ
దనదాన మర్థిలోకనిదాన మనఁ గర్ణ
ఖచరామరాగవైఖరులఁ బొసఁగఁ

తే. దనమహోగ్రప్రతాప ముద్దండచండ
భానుమండలి నొరయ సౌభాగ్యవిభవ
రాజ్యలక్ష్మీసహాయుఁడై ప్రబలె రూప
భావజనిభుండు పెద్దయాబళవిభుండు. 21

సీ. రాయదత్తాశ్వవారణరత్న నవరత్న
హారాంబరంబు లేయధిపుఁ డందె
నళిరామరాజేంద్రబలనద్రిపులఁ ద్రుంచు
కలని కేధీరుండు కర్తయయ్యె
(?)కదెరాకమునతెర్క మొదలుగల్లు
బహురాజ్య మేశౌర్యమహితుఁ డేలె
గురుదేవతాపాదసరసీరుహార్చనా
పరత నేనిపుణుండు ప్రౌఢి గాంచె

తే. నతఁడు వెలయు సమగ్రమహాహవోగ్ర
సప్తకసహస్రచాపభృత్సైన్యజితమ
దాహితెంగాగ నుద్రుండు(?)తాడిగోళ్ళ
జలధిచంద్రుండు పెద్దయాబళవిభుండు. 22

చ. నరచక్రేశుల నెంచిచూడ హనుమన్నాగారిచిహ్నాలై
పరబాణాసనచాతురిం గనిరి తత్ప్రాగల్భ్య మెంతంచుఁ దా

నరచక్రేశత రాయదత్త హనుమన్నా గారిచిహ్నధ్యుఁడై
పరబాణాసనచాతురిం దనరె నోబఱ్ఱోణిపాలుం డిలన్. 23

సీ. క్రోడుగ ల్మొదలైన గురుతరగ్రామము
ల్మహిమఁ జెన్నగు భోగమండపములు
సరసగు బాళించు వరధూపవాసన
ల్వివిధరాజాన్ననివేదనములు
కట్టాణిముత్యాలగట్టిచౌకట్లజో
డరుదైన నవరత్నహారలతలు
కడుదీప్తి మెఱయు నఖండదీపజ్యోతు
లనుపమ సుప్రసూనార్చనములు

తే. మొదలుగాఁ గల్గుకైంకర్యముల నమర్చి
శ్రీకరుం డైనఖాద్రినృసింహమూర్తి
కెనయఁ బ్రహ్లాదుఁ డీతఁడో యనఁగ భక్తి
గలిగి పెదయాబళేంద్రుఁడు వెలయ జగతి. 24

క. ఆపెద్దయోబనృపతికిఁ
గోపకనద్భాస్వదంశుకుముదీభవదా
ఘాపాలసమదవదరి
త్రాపాలకుఁడైన నారశౌరి జనించెన్. 25

సీ.

సలుపఁ డనుచు
జీవనం బొసఁగి రక్షింపఁ జాలుఘనుండు
చంచలాత్మకతగర్జించు ననుచుఁ

దాభోగియై యనంతాభిధానుఁడు జగ
త్ప్రాణాపహారియై

న్యాజనవృద్ధికోర్వఁ డనుచు
తే. జలజరిపుమేఘు శేషసూర్యుల హసించి
కాంచె నతచక్రభరణ మార్జించె ధైర్య
మవనిఁ బాలించె నిర్జించె నఘజనాళి

26

చ. యోబవిభు నారనృపాలునియోలగంబునం
గలితసుగంధమాల్యవసనంబులతో నెలవై నవక్కలా
కులె యొకరాయ మన్నెదొర
త నుతింప ఫణీంద్రునకైన శక్యమే. 27

సీ. తొలఁగినఁ గడుసూతుదొరలనానాయాస
వర్ధితదుఃఖాశ్రువర్ష ములకుఁ
గొలిచినసరి
ములకు
నాశ్రయించిన భూసురాగ్రేసరులు సేయఁ
దొడఁగిన సవనాగ్ని ధూమములకు
నిడిన సత్రముల నభీష్టమృష్టాన్న భో
జనజనయజయజయశబ్దములకు

తే.
నేమిటి కిందని తెలిసి దాఁచె
నేడువార్ధులు గడవెళ్ళఁ దాడిగోళ్ల
నారవిభుని యశఃకాంత నడతవింత. 28

క. మేరుగిరిధైర్యనిధియా
నారనృపాలకు

హారులఁ దొమ్మండ్రుసుతుల నతులితమతులన్. 29

క. ఆరమణీయయశోవి
స్తారులలో వినుతిఁ గాంచె సకలధరిత్రీ
భూరితర భారవహా

30

సీ. వరదానవాగ్వైభవముల నీడనవచ్చుఁ
గర్ణుతో శేషదృక్కర్ణుతోడ
నంగసౌందర్యశౌర్యముల జోడనవచ్చు
మారుతో గిరిజాకుమారుతోడ

భవునితోఁ గమలసంభవునితోడ
కలితసాహిత్యకీర్తుల సరి యనవచ్చు
భోజుతో నిర్జితాంభోజుతోడ

తే. ననుచుఁ దను గీ
ర్తానదాన
ధర్మగుణముల శోభిల్లు తాడిగోళ్ళ
నారనరపాలునౌబళనాయకుండు. 31

చ వననిధిమేటిదానము
లకువాఁపతి మీఱు సముద్రవారివా
హనకమశేంద్రసైంధవుల కబ్బుఁడు మిక్కుట మాపగాధిరా
డ్వనధరపాళభృజ్జ 32

సీ. ఘనములై ముక్తిసాధనములై మౌనిపా
వనములై పొలుపొందు వనము లలర
శ్రుతులై పదార్థసంగతులై విలసదలం
కృతులై విరాజిల్లు కృతులు దనర
మురువులై మున్నీటిహారువులై చూడన
చ్చెరువులై వెలయు బల్చెఱువు లొనర
నయములై మణిహేమమయములై యుత్సవా
లయములై మనుసురాలయములమర

తే. ధరఁ బ్రతిష్ఠించి వెలసె సంగరధరోగ్ర
బహుళహళహళనిభకోపగహనదహన
భీమరిపుభూమివిభుమనోభీకరుండు
నారభూవరునొబళనాయకుండు. 33

క. ఆవసుధాధిపుపట్టపు
దేవులలో సకలజలనిధిప్రావృతగో
త్రావలయదీనరక్షా
ప్రావీణ్యకళాప్తిఁ గాంచె బాలమ ధాత్రిన్. 34

సీ. మగనికి సకలసంపదలు గల్గ మెలంగి
కమలయై నెగడె నీకంబుకంఠి
ప్రజల సత్పుత్రులపగిదిఁ గన్గొని యన్న
పూర్ణయై తనరె నీపువ్వుఁబోఁడి
యోర్వుగల్గి యొకింతయును గోపమెఱుఁగక
ధాత్రియై వెలసె నీతరళనయన
సుచరిత్రధర్మ మెచ్చోఁ బాయ కలయరుం
ధతియై రహించె నీనలిననయన

తే. యనుచుఁ దనతోడి సతులెల్ల నభినుతింపఁ
బరఁగుఁ బరమపతివ్రతాభరణమగుచుఁ
దాడిగోల్లెంబళఱుమాధవునిరాణి
భవ్యసద్గుణనికురుంబ బాలమాంబ. 35

క. ఆరమణీమణివలనన్
గారవమున నోబవిభుఁడు గనియెఁ గుమారున్
ధీరుని నవమన్మథశృం
గారునిఁ గరెమాణికేంద్రుఁ గరుణాసాంద్రున్. 36

మ. కరెమాణిక్యనృపాలుకీర్త్యుదధికిం గంజారితారాసము
త్కరము ల్వేనము లింద్రదంతి జలనాగం బీశతాలాంకని
ర్జరమౌనావళి నీరుపాపగమి భాస్వద్రత్నసానాదిభూ
ధరము ల్రత్నములబ్జజాండములు మత్స్యాండంబు లయ్యెన్
ధరన్. 37

సీ. ఏవదాన్యుఁడు రామదేవరాయలసరి
గద్దియ నొడ్డోలగమున నుండె
నేమనుజాధీశుఁ డితరనృపాలరా
జ్యస్థాపనాచార్యుఁ డై చెలంగె
నేపరాక్రమవంతుఁ డెదిరిన శత్రుభూ
పాలుర నడవులపాలుపఱిచె
నేమహామహుఁడు శ్రీరామనామధ్యాన
నిష్ఠాగరిష్ఠప్రతిష్ఠ గాంచె

తే. నతఁడు చతురబ్ధివలయితకుతలభార
భరణవిభవప్రచురబాహుబలవిహారి

తాడిగోల్లొబళనృపాలతనయమాళి
నీతిగీష్పతి కరియమాణిక్యనృపతి. 38

క. అలకరెమాణిక్యేంద్రుని
బలుథాటికి నల్క యవనపతు లందఱు న
వ్వలయాచలపళ్చాస్థలి
నిలువఁగఁ బాళ్చాత్యులనెడునియతి ఘటిల్లెన్. 39

సీ. తాళి చౌకళి కుంచె కాళొంజి చామర
ద్వయముము త్తెపుఁదురావాహనముపి
రంగిక త్తిమొదలొ రామరాయఱిమా
వరద త్త బిరుదాంకవార మంది
కదనభూతలభయంకరకరాగ్రసమగ్ర
కరవాలహతరిపూత్కరుఁ డనంగఁ
దాడిగోళ్లన్వయోదధినిశాకాంతుండు
కరియమాణిక్యభూకాంతుఁ డలరు

తే. నభయదానార్థనతవినుతావనీశ
పాకభిల్లోచనానంద బాష్పకణమ
రందబంధురపాదారవిందుఁ డగుచుఁ
జక్రవాళావృతాచలచక్రమునకు. 40

క. ఆకరెమాణికరాయ
క్ష్మాకాంతునికాంత లమిత కమనీయశుభ
శ్రీకాంతలు సంపత్ప
ద్మాకాంతలు నల్గు రెన్నఁ దనరుదు రెలమిన్. 41

తే. అందు లచ్చమ్మ లచ్చమ్మయగు గుణమున
వలపురాచమ్మ రాచమ్మ కలిమి కెలన
ధృతకురంగమ్మ రంగమ్మ పతిహితమున
నాసుభద్రమ్మ భద్రమ్మ యాదరమున. 42

శా. శ్రీకృద్ధీకరమాణికేంద్రుఁ డినధౌరేయుండు తేజోఘనుం
డాకాంతామణులందుఁ గాంచెనువసంతాధీశురామాధిపుం
బాకారిప్రతిమానవైభవయుతు న్నారప్రభు న్నారదా
శ్రీకంఠాభయశోవిశాలుఁ గదురోర్వీపాలలీలాంగజున్. 43

క. అం దగ్రజుండు వెలయుఁ బు
రందరభోగాఢ్యుఁ డమలరమణీయయశుఁ
కందళితము క్తాహరి
చందనమందారుఁ డనవసంతేంద్రుఁ డిలన్. 44

చ. సమరదిలీపుఁ డైతగువసంతనృపాలునికీర్తిశౌర్యముల్
సమరసధర్మమార్గణవిశాలవితీర్ణిమనంటి జంటగాఁ
గమలభవాచ్ఛభానుకరకాంతిత యెంతని పంతగించె నా
క్రమకలధౌతభూధరవికస్వరరూపము లేపుమీఱఁగన్. 45

క. ఆధన్యునకును సంభవుఁ
డై ధాత్రిభరించి భీకరాకృతి రిపురా
డ్బాధరసంహారేంద్రా
ణీధవుఁ డన రామమేదినీధవుఁ డలరున్. 46

మ. సమరక్షోణిని రామభూవిభుఁడు భాస్వల్లీల ఖండింపఁ ద
ద్విమతాధీశ్వరకంఠర క్తతటినీవేగావహాతిక్షుబ్ధవా

ర్థిమహారావచరత్తటిద్రుశుకముల్ ద్వీపక్షమాపాలనా
ర్థము గట్టించిన తోరణంబు లనఁగా రంజిల్లు నల్దిక్కులన్.

తే. ధాత్రి తనకీర్తి రంజిల్లు తాడిగోళ్ల
రామభూపతి శ్రీరంగరాయదత్త
మత్స్యమకరధ్వజాధ్యుఁడై మధురధర్మ
భరణత రహించు రతిమనోహరునికరణి. 48

సీ. తనగుణలతికాకదంబకంబునకు లో
కాలోకనగముపఘ్నఁబుగాఁగఁ
దనశౌర్యచండభానుని కరాతిధరాధి
నాథులు ఘూకసంతతులుగాఁగఁ
దనదానసంతానమునకు శుభ్రాంశుధా
మములు భాస్వత్ప్రసూనములుగాఁగఁ
దనకీర్తిబాలకు వనజజాండకటాహ
మెల్లప్పటికి బొమ్మరిల్లుగాఁగఁ

తే. బరఁగు రణరంగరంగదభంగజవతు
రంగసారంగయోధశతాంగధుతప
రాగపరిభూతభీతారిరాజచయుఁడు
తాడిగోళ్లాపురీరామధరణివిభుఁడు. 49

మ. ధర రామక్షితిపాలు సెల్వున వసంతత్యాగకాలంబునఁ
వరమాణిక్యపురాసులెల్ల భటవిద్వద్యాచకు ల్వచ్చి యం
దఱునొక్కుమ్మడిఁ గొల్లలాడి కొనిపోఁ దచ్ఛేషముం దానిజో
దరమం దుంచుక రత్నగర్భ యను ప్రోద్యత్సంజ్ఞ చేమించదే.

క. ధామనిధితేజుఁ డగునా
రామనృపాలకుఁడు శరపరాభూతమవా

భీమరిపు స్తోమవపుఃస్థేముని రఘునాథవిభునిఁ జెల్వుగఁ గాంచెన్. 51

సీ. తనసదాచారంబు తనసదాచారంబు
సరణి నానాఘనోత్సవ మొనర్పఁ
దనశుభాలోకంబు తనశుభాలోకమ
ట్లతిలోక బాంధవోన్నతి ఘటింపఁ
దనకలావిభవంబు తనకలావిభవంబు
మాడ్కిని సర్వజ్ఞ మాళి నెనయఁ
దనసన్నిధానంబు తనసన్నిధానమ
ట్లనవద్యతర నిరంజనత వెలుఁగఁ

తే బరఁగు యుద్ధధరిత్రీద్ధపటుపటహవి
జృంభణార్భటీదళితదిక్సింధురాళి
కుంభముక్తోఘగుంభితకువలయుండు
రామభూపాలురఘునాథభూమివిభుఁడు. 52

చ. నరసుతమూర్తి యైనరఘునాథనృపాలునికీర్తిసంఘ మా
హరిశేరజన్మ హంసభన హారివిలాసము, తత్ప్రదాన మా
హరిశేరజన్మ హంసభవ హారివిలాసము, తత్ప్రతాప మా
హరిశేరజన్మ హంసభవ హారివిలాసము, ధాత్రి నెన్నఁగన్.

ఉ. ఆరఘునాథభూమివిభుఁ డంబరభూజసమీభవత్కన
ద్ధారవకీర్తియై కొలువఁ గంసహరాంశభవుండు రామధా
త్రీరమణుం డనేకజగతీపరిపాలతఁ బూనె సద్గుణా
వారణలీల సర్వజనవర్ణితదానకళాకలాపుఁడై. 54

క. ఆరామశౌరితమ్ముఁడు
నారనృపాలకుఁడు వెలసె నష్టత్రశర
ద్ధారాధరతారావర
హారామరతరుహిమాచలాంచదయశుఁడై. 55

మ. అరిపద్మంబులచే మహోత్పలకళోద్యద్వృద్ధిచిత్తంబులం
బరమాహ్లాదముఁ జెందవచ్చు మదిలో భావించి రేతేఁడు భా
స్కరతేజుండగు నారభూవిభుని సచ్ఛత్రాకృతిం దాల్చి తా
నరిపద్మంబుల మైత్రి గన్గొనియె నాత్మాలోకమాత్రంబునన్.

సీ. సురసరిత్పురహరస్థిరశరద్ఘనవయ
శ్శరనిధిచ్ఛవికనచ్ఛటులకీర్తి
ఘనరటత్పటహానిస్వనవినిర్ధళితశా
త్రవపుర ప్రకటవప్రనికరుండు
రణవిఖండితరిపుప్రభుగళస్రవదసృ
క్తతరసప్రకరపూరితపయోధి
సలిలభృజ్జలజభిజ్జలధికల్పకవిక
ర్తనసుతస్తవనీయదానయుతుఁడు

తే. మన్నెమాత్రుండె నిజపాదమంజుకటక
ఘటితపటురత్నపటల విస్ఫుటవిదృశ్య
మానమత్తారిరాజన్య మస్తకుండు
నారభూపాలుఁ డమితసన్నహనబలుఁడు. 57

శా. ఆపృథ్వీపతిసోదరుండు కదురత్క్షోణీశవర్యుండు యో
షాపంచాస్త్రుఁడనంతభూషణవిశేషస్ఫూర్తియుం బ్రాప్తల
క్ష్మీపాలత్వముఁగల్గి సజ్జనగణశ్రేయస్కరోద్యోగుఁడై
దీపించుఁ శివకేశవాంశజుఁ డనఁ దివ్యప్రభావోన్నతిన్.

సీ. పద్మాప్తపద్మాప్తపద్మాప్తతుల్యుఁ డే
ఘనుఁడు సంపత్కృపాకలితరుచుల
హరిణాంకహరిణాంకహరిణాంకసముఁ డేర
సానాయకుఁడు బలైశ్వర్యకళల
హరిరాజహరిరాజహరిరాజనిభుఁ డేనృ
పాలుండు శౌర్యోక్తిభక్తిరతుల
మకరాంకమకరాంకమకరాంకసదృశుఁడే
ఘనుఁడు దానాకారగౌరవముల

తే. నతఁడు గుణధాముఁ డభిరాముఁ డర్కధాముఁ
డమితజయభీముఁ డుద్దాముఁ డరివిరాముఁ
డతులవైభవసుత్రాముఁ డనఁగ భద్ర
నాముఁ డలరారుఁ గదురభూనాయకుండు. 59

శ. సంగరజయుఁ డగుకదురన్న
పుంగవువాక్కీర్తులలరె భూస్థలిఁ హరజూ
టాంగనటద్గాంగరట
ద్భంగాభంగోద్ధనినిదధవళద్యుతులన్. 60

చ హరనరవాహవహ్నిహరు లాకదురేంద్రుని కీర్తిదానశౌ
ర్యరసకృపావిశేషముల కల్కి కృశించి కురూపియై సదా
మెరయుచుఁ జాల నల్లనయిభూమిధరంబున మూలచట్ల సా
గరమున విశ్రమింప నొదుగం దిరుగంబడియుండఁ జూడరే.

క. ఆమహిమాఢ్యునకుఁ బురం
ధ్రీమణియగు కదురమాంబ దీనావనరై
శ్రీమెఱయ మహిని వర్ధిలు
తామరసాప్తునకు వార్ధితనయ యనంగన్. 62

సీ. తారత్నగర్భాభిధానయయ్యను విభు
నప్పల తొయి మోయంగఁ జేసెఁ
దాఁ గల్మి యొసఁగెడు తరుణియయ్యను నిజ
ప్రాణేశుఁ బసులకాపరిగఁజేసెఁ
దా జనకజయయ్య ధవునిఁ గారడవిలో
జనకవియోగాప్తి నెనయఁజేసెఁ
దా హైమవతియయ్యఁ దనమనోనాథునిఁ
బునుకపేరులు దాల్చుకొనఁగఁజేసె

తే. ననిధరాదేవి నిందిర నవనికన్య
నచలజాతను నిరసించి యాత్మపతికిఁ
గీర్తితాభీష్టవైభవస్ఫూర్తులొసఁగు
వదనజితపూర్ణశశిబింబ కదురమాంబ. 63

తే. పరమగుణశాలికదురన్నపాలమూలి
కదురమాంబికయందు శృంగారనిధుల
నందనులఁ గాంచెఁ గదురభూనాథు నిన్ను
వేంకటాగ్రణినతిదానవిబుధమణిని 64

చ. ఇననిభ తాడిగోళ్ల కదురేంద్రుని శ్రీకదురావనీశ నీ
యనుజుని వేంకటక్షితివరాగ్రణి నెన్నఁదరంబె ధాత్రిపై
ననయముఁ దత్ప్రతాపజలజాప్తునిచే వలయాద్రిరాడ్విలం
ఘనమగు శత్రుభూభుజులు గాంతురు సత్పథసౌఖ్యసంపదల్.

సీ. అనిమిషావాససంప్రాప్తిఁ జెందనివారి
కనిమిషావాససంప్రాప్తి యొసఁగె
విషధరస్థలినుండ వెగతైనవారికి
విషధరస్థలినుండ వెఱఁగుమాన్పె.

స్వస్థానవిహరణాసహ్యులౌవారికి
స్వస్థానవిహరణాసహ్య ముడిపెఁ
దతమహాబిలపదస్థలి లేనివారికిఁ
దతమహాబిలపదస్థితి గడించె
తే. నార తొలుదొల్త డాసి యొమ్మదిమి గదిమి
చించి చెండాడి గాసిఁజేసినదియయ్య
విమతతతిపట్ల కదురభూవిభుని వేంక
టాగ్రణికరాసి యెంతదయాంబురాశి. 66

చ. సరసతఁ దాడిగొల్ల పురశాసనుఁడైతగు వేంకటప్రభుం
డరివిజయప్రయాణ సమయానకనాదవిధూతతారకాం
బరమున కాత్మ ఖడ్గహరిమర్దితశత్రసహస్తిమస్తకో
ద్ధరుచిరమౌక్తికప్రతతి తారలపెక్కు ఘటించు నిచ్చలున్. 67

సీ. నవనవాగతశీతపవనవారమహోగ్ర
దవలవావళి చేత దర్పముడిగి
తలతలావృతసుకోకిలకులాననగళ
త్కలకలారభటిచేఁ గడుఁ గలంగి
ప్రసూనసారసితసారసరసాశనమత్త
భసలసాధ్వసముచే భంగమంది
స్మరశరాసనసముద్ధురశరాకులమన
స్సరసరాగముచేత శయ్య నొరగి
తే. ధరణి నెఱిఁగింతు రీరీతిఁ దాడిగొల్ల
కదురవిభు వేంకటేంద్రుని కదనథాటి
కలికి దుర్గమ కాననస్థలులఁ బడిన
యాత్మనాథులపైతమి నహితసతులు. 68

ఉ. శ్రీనిధి తాడిగోళ్లకదిరీపతినాయని వేంకటక్ష్మా
జాని జయప్రయాణఘటసంభ్రమసంభృత భూరిభేరికా
ధ్వాన మమర్త్యలోకవనితాజనము ల్వినినూతనప్రియా
నూనసుఖోన్నతుల్గలుగునో యని యెంతురు సమ్మదంబునన్.69

ఉ. ఆయనుజుం డఖండవిభవాఢ్యుఁ డమందముదం బొనర్పనా
రాయణపుణ్యమూర్తి వయి రంజిలితీవు శుభైకశాశ్వత
శ్రీయుత తాడిగోళ్లకదిరీపతినాయక వేంకటాంబయ
త్యాయతకీర్తి పూరితదిగంతర పట్టపుదేవి యై తగన్. 70

చ. అమితయశఃపయోధి కదురాధిపుశ్రీకదురక్షితీంద్ర చి
త్రము వినుమొక్కవార్త సమరస్థలి దుర్మదవద్విరోధిరా
ట్సమదభవద్భయంకరభుజప్రవిభాసికరాసిసంహతి [కున్.
న్వితులకంఠరక్తము స్రవించి ద్రవించు మనంబు రంభ

సీ. మేఘుంబు లేనిక్రొమ్మెఱుఁగులు కుముదారి
లేనియెండలు వార్ధి లేనిబాడ
బములు సురాద్రి లేని మణిసానువు లర
ణ్యము లేని దావానలములు కొలను
లేని కెందమ్ములు మ్రానులేనిచివుళ్లు
గనిలేని కెంపులు మనసిజారి
లేనికన్మంటలై లీల నిండెను ధరా
స్థలి నౌర యుష్మత్ప్రతాపరుచులు

తే. దహనసహకారకారాజదర్పహరణ
రణమహాభీమభీమాబ్జరమ్యకీర్తి
కీర్తితాలోకలోకైకకీర్తనీయ
ఘనగుణకలాప కదురేంద్రకదురభూప. 72

క. తతరణమున నీవిమత
క్షితినాథు లనంతథవముఁ? జెందరె భయసం
యుతులై నతులై హతులై
గతకల్మషతాడిగోళ్ల కదురన్మపాలా. 73

చ. అమృతము శీతభానుగత మన్నది కాదు తృణస్థితం బటం
చమలమతి స్వచింతురు మహాత్ములు కాదనిరేని నీరిపుల్
రమణఁ దదాప్తిమాత్రమున రక్షితులైమనుచెట్లుథాత్రిభూ
రిమహిత తాడిగోళ్ల కదిరీపతినాయక లోకపాలకా. 74

సీ. తనవేరురంబు ద్రొక్కినవాఁడు సిగ్గుచే
సరిగాక తలలెత్తవెఱవలేదొ
తనతలఁ దన్ని నిల్చినవాఁడు సామ్యంబు
జెందలేక కృశత్వ మందలేదొ
తన వాలుజడలనుండి నది దీటుకురాక
బెట్టుగాఁ బెను మొట్టవెట్టలేదొ
తనుమోచి తిరుగఁజొచ్చినదితుల్యముగాక
ఘనభయంబునఁబూరిగఱవలేదొ

తే. తాను సరిచనఁదలఁచి నీథవళకీర్తి
కెనయఁగాలేక సగమయ్యె నీశుఁడతఁడు
వసుధ సర్వజ్ఞుఁ డెట్లు సర్వజ్ఞమౌళి
కంజశరరూప కదురేంద్రకదురభూప. 75

క. ధర్మగుణకలితమార్గణు
లర్మిలి నీచర్య లెంచ నలరితివౌరా
ధర్మగుణకలితమార్గణ
నిర్మథితవిపక్ష కదురనృపహార్యక్షా. 76

సీ. కావ్యనైపుణిశబ్దగౌరవప్రాగల్భ్య
మర్థావనాసక్తి యతిశయోక్తి
నాటకాలంకార నయమార్గసాంగత్య
సాహిత్యసాహిత్య సరసముద్ర
సకలప్రబంధవాసన సువాక్ప్రౌఢిమా
న్వితచతుర్విధసత్కవిత్వథాటి
లక్ష్యలక్షణగుణశ్లాఘ్యతాపటిమంబు
నైఘంటికపదానునయనిరూఢి

తే. గనిననీకు నసాధ్యంబె గణుతినేయ
ధాత్రి శుకసప్తతి యొనర్పఁ దాడిగోళ్ల
ఘనకులకలాపకదురేంద్రకదురభూప
చెలఁగి వాక్ప్రౌఢిచేఁ గృతినేయుమవని. 77

వ. అని విద్వజ్జనంబు లానతిచ్చిన నేను నమందానందరసభర
భరిత హృదయారవిందుండనై. 78

క. కుంభిన్యాత్మభవాకుచ
కుంభపరీరంభణాత్తకుంకుమపంకో
జ్జృంభితసంకుమదాగురు
శుంభద్వ్యక్తునకు భానుసుతరక్తునకున్. 79

క. బంధురదశకంధరగ
ర్వేంధనజిద్గంధవాహహితునకుఁ బటుద
ర్పాంధకవైరబంధునకుఁ గ
బంధాసురనిబిడతిమిరభాస్వంతునకున్. 80

క. చండద్యుతినిభమణిమయ
కుండలున కజాండభాండ కోదండకళా
మండలపండితదనుజా
ఖండలఖండనసమర్థఘునకాండునకున్. 81

క. భర్గేష్వాసనదళనా
నర్గళదృఢబాహువీర్యునకుఁ బూర్వవచో
మార్గచరిష్ణుమునీశ్వర
వర్గప్రణుతానివార్యనరచర్యునకున్. 82

షడ్వదనజనకసుమనో
రాడ్వినుతచరిత్రునకును రాజద్దాత్ర
త్విడ్వితతాదిత్యునకు వి
రాడ్విగ్రహాధామునకును రఘురామునకున్. 83

కథాప్రారంభము.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన శుక సప్తతి యనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

క. వెలయు నలఘుప్రభావో
జ్జ్వలుఁ డింద్రప్రస్థపురి నసామాన్యమహాః
కలితదృఢబాహుబలని
ర్దళితాహితరాజు ధర్మరాజు ధరిత్రిన్. 85

చ. అతఁ డొకనాఁడు నిండుకొలువై బలవైరిమహోన్నతిన్మరు
త్సుతుఁడుఁ గిరీటి మాద్రితనుజుల్తనదండన యుండికొల్వరా
జతతికిరీటకోటివిలసన్మణిమంజులదీప్తిపుంజరం
జితచరణుండు ధర్మజుఁడు చెంత వసించినధౌమ్యు నిట్లనున్.

క. తెలివి గలభూసురుండవు
కులగురుఁడవు మాకు మానికుంజర! వినుమీ
యలఘుమతి నొక్కకార్యము
తెలియ న్వివరింపవే సుధీజనతిలకా! 87

ఉ. భామలచిత్తముల్దెలియ బ్రహ్మకునైన వశంబుగాదు త
ద్భామమితయత్నములలఁ ధాత్రి విచిత్రములండ్రు కావున
న్నామది యేతదీయకథనంబు వినం గడఁగె న్మహీసుర
గ్రామణి! యానతిమ్మనుఁడు రాజబిడౌజునితోడ వేడుకన్.

వ. అప్పు డాధౌమ్యమహర్షివర్యుండు నిరవధికకుతూహల
ధుర్యం డై యి ట్లనియె స్త్రీజనంబుల చిత్తంబులు లోకా
తీతదుర్వృత్తంబులు, తదీయకృతసాహసకార్యంబు లని
వార్యంబు లగుట నిక్కువం బిందులకు నొక్కయితిహా
సంబు గలదు. తొల్లి మహాదేవుండు పార్వతీవరారోహా కతి
రహస్యంబున నానతిచ్చినతెఱం గెఱింగించెద సావధానుండ
వై యాకర్ణింపు మని యి ట్లనియె. 89

సీ. సౌధాగ్రతలకేళిజాగ్రన్మృగేక్షణా
స్ఫుటదృశ్యమానేంద్రపురవరంబు
జగతీదిదృక్షుభోజగవర్గనిర్గమ
ద్వారాయితన్వచ్ఛవారిఖేయ
మబ్జినీకాంతశుద్ధాంతీభవత్ప్రాంత
సంతతోదారకాసారవార
మిందిరాసుతభవ్యమందురానీకర
మ్యామోదకారణారామసీమ

తే. యంద మగు మేరుమంద రాహార్యమధ్య
తలమహీమండలమున నుద్దామభీమ
మేదురోద్భటభటసింహనాదచలిత
దిగ్గజవరంబు పద్మావతీపురంబు. 90

క. ఆనగరి నీశ్వరప్రతి
భానగరిపుఁ డైన చిత్రభానుం డేలు
న్నానక మృడుకరడమరు స
మానకరవ మరుల గిరులయఱుతం జెర్పన్. 91

మ. కలలోనైనను బల్కి బొంకఁడు సమగ్రక్రోధయోధారిరా
డ్బలముం గన్గొని చీరికిం గొనఁడు దుష్పాండిత్యము ల్నేరఁ డు
జ్జ్వలదుజ్జృంభశుభాంగవై ఖరుల శేవన్నాత్మకందర్పుఁ డై
తలఁపం జొప్పడుఁ జిత్రభానుఁ డతఁ డేతన్నాత్రుఁడేచూడఁగన్.

సీ. చంద్రమతీనాథుచందాన నలునివై
ఖరిఁ బురుకుత్సునిగతిఁ బురూర
వునిమాడ్కి సగరులాగునఁ గార్తవీర్యుని
యనువున గయునట్లు లంబరీషు
పాటుపున శశిబిందువలె నంగుపోలికఁ
బృథునిభాతి మరుత్తురీతి భరత్తు
కరణి సుహోత్రునిహరువున రఘులీల
రాముని క్రియ భగీరథుని శైవ

తే. శిబి తెఱంగున మాంధాతచెలువమున య
యాతిరీతి దిలీపుమర్యాద రంతి
సరణిఁ బాలించి యలరు నాచక్రవాళ
వసుమతీచక్రవర్తి మహీవల్లభుండు. 93

మ. అకలంకప్రతిభాప్రతాపవిభవుం డారాజకంఠీరవుం
డొకనాఁ డంతిపురిన్సువర్ణవలభిప్రోన్నీలమై కెంపుమా
నికపుంబొమ్మల నొప్పు పెండ్లిచవిక న్నీలంపుటాగద్దియం
బికవాణీనికరంబు గొల్వ సుముఖాప్తిన్నిండుకొల్వుండఁగన్.

క. ఇఱుకువలిగుబ్బచన్నుల
యెఱుకుంజవరా లొకర్త యెఱుకో యవ్వా
యెఱుకో యని తనచందం
బెఱుకపడంగా మాజార మెలమిం గదిసెన్. 95

వ. అప్పు డప్పడంతుకతెఱుం గమ్మహీంద్రుండు పరిచారికాజనం
బులవలన విన నవధరించి సమ్ముఖమ్మునకు రావించిన. 96

సీ. సవరనిపనివన్నెయవిక పిక్కటిలంగఁ
గులుకు పాలుబ్బుగుబ్బలు చెలంగ
ముంజేతులను ముఖాంబుజమున నొకవింత
పొలుపు దెల్పెడు పచ్చబొట్టు లెసఁగఁ
గుఱుమాఁపుపయ్యెంటచెఱఁగులో నిడుకొన్న
ముద్దుఁబల్కులచిన్నిబిడుతఁ డమరఁ
దరతరంబులనుండి తనయింట వెలయు పు
త్తడిపైఁడిబుట్టి మస్తమున వెలుఁగ

తే. బొమలసందున నామంబుభూతిపూఁత
నెన్నొసటఁ బుక్కిట విడెంబు కన్నుఁగొనలఁ
గాటుక రహింప వచ్చి యాత్మోతలేంద్రు
చరణముల కోరగా మ్రొక్కి చక్క నిల్చి. 97

క. ఇది దారికట్టు మొనక
ట్టిది కాంతావశ్యకరణ మిది నీమది కిం

పొదవించు నోనరేశ్వర!
పదిలం బని తెల్పి కొన్ని బదనిక లొసఁగెన్. 98

క. తలఁపున నిది గారడ మని
తలఁపకుమా సింగఁ డల్ల తఱిగొండ దరిన్
దలమోచి తెచ్చినవి యివి
తలనుంచుము పసిఁడితాయితల నుంచి నృపా! 99

వ. అని విన్నవించిన యమ్మత్తకాశినీకరాంబురుహదత్తం బగు నయ్యుత్తమదివ్యౌషధత్రయంబు రయంబునం గ్రహించి కరుణావలోకనపరుండై ప్రియవినయగంభీరభాషణంబుల నిట్టు లనియె. 100

శా. ఏయేభూములు చూచినావె కొరవంజీ రూపలావణ్యరే
ఖాయుక్తిం దగు కొమ్మ లెందుఁ గల రీక్ష్మామండలిన్ హావభా
వాయత్తైకవిలాసవై ఖరుల మేలం దెవ్వరిం జెందు న [గన్.
య్యాయా వార్తలు తెల్పవే మది కమందానందముం జెందఁ

వ. అనిన విని యితండు చతుర్విధనాయికానాయకుండును బహు విధశృంగారశేఖరుండును సకలకలాధురంధరుండు నగు నని తనమనంబున వితర్కించుకొని యతని కిట్లనియె. 102

సీ. కల్కిచిల్కలపోల్కిఁ గనుపట్టు శృంగార
నటన గులెక్కడుతూర్పునాటి చెలులఁ
బులుగడిగిన ముత్యములఁ బోలి గరగరి
కలు వహించిన పాండ్యకమలముఖులఁ
జిత్రరేఖలఁ దారసిలుచక్కఁదనముల
రాణించు కన్నడరాజ్యసతులఁ

బగడంపు జిగిసొంపు తగుతనుద్యుతి పెంపు
నలరెడు యవనశీతాంశుముఖులఁ

తే. గుందనంపుసలాకలయంద మొందు
నంధ్రకన్యల నిదిగాక యంగవంగ
కురుసౌవీరసౌరాష్ట్రకోకకుచల
వింతలన్నియుఁ గనుఁగొంటి వినుము నరేంద్ర! 103

తే. దేవ నవఖండమండలశ్రీవిజృంభ
మాణ మగునివ్వసుధఁ గల్గుమానవతుల
వరుస నందఱఁ గనుఁగొంటి వారిలోన
రేఖ గలయొక్కచెలి నేర్పరింతు వినుము. 104

ఉ. ఈనగరీవతంసమున నే తగువైశ్యుఁ డొకండు శాశ్వత
శ్రీనిధిగేహుఁ డై మదనసేనుఁ డనంగలఁ డద్భుతైకశో
భానవమోహనాకృతి ప్రభావతి వానిపురంధ్రి యొప్పు నో
మానవతీమనోజ! యసమానవయఃపరిపాకవైఖరిన్. 105

మ. దాని ఘనాఘనద్యుతివితానకనద్ఘనకేశపాశముం
దాని లసద్విసప్రసవధాళధళీచకితేక్షణంబులుం
దాని సుగంధగంధిలసుధారసబంధురమందహాసము
న్నానవనాథ! మెచ్చుటకు మర్త్య లమర్త్యులునైన శక్తులే.

క. ఆమృదులోరువిలాసం
బామోహనముఖవికాస మాదరహాసం
బామెడ యానడ యాజడ
యామేని మెఱుంగురంగు నలవియె పొగడన్. 107

సీ. భుగభుగ వాసింపఁ బొసఁగు పుత్తడిబొమ్మ
మాటాడనేర్చిన మణిశిలాక
కలికిచేఁతలనొప్పు కమ్మఁగ్రొవ్విరిబంతి
తగుజీవకళల చిత్తరువుప్రతిమ
గమనశృంగారంబు గనుపట్టు లతకూన
కలదొలంగని తొలకరిమెఱుంగు
కరచరణాంగసంగతి గన్నశశిరేఖ
హావభావములఁ జెన్నలరు సరసి

తే. యగునని గణింప వినుతింప నలవిగాదు
దానిచరణాబ్జనఖరేఖతోనుబోలఁ
గలరె యీలోకమున నున్నకాంతలెల్ల
విను మహీనాథ యేమని విన్నవింతు. 108

క. ఒకపాటివేదసంపా
రికిఁ దగ దమ్ముద్దుగుమ్మ రిపురాణ్మణిమ
స్తకమకుటఘటితనవర
త్నకళాచకచకితచరణునకుఁ గాక నృపా! 109

క. అని విన్నవించినంతనె
మనమున నుప్పొంగి వైశ్యమహిళానవమో
హనరూపరేఖవిభవము
విని విస్మయ మంది మోహవిహ్వలమతి యై. 110

తే. ఎఱుకవగలాఁడి కోరినవెల్ల నొసఁగి
ప్రియవచోవైభవంబు గాన్పింపఁ బనిచి
కొలువు చాలించి బోటిక ల్లాలువ నంతి
పురి నొకానొక మణిసౌధమున వసించె. 111

ఉ. అంతట నవ్వణిగ్వరుని యంగనపైఁ దమి పెంచి యమ్మహీ
కాంతపురందరుండు రతికాంతధనుర్లతికావిముక్తదు
ర్దాంతశరాళికి న్మదమరాళికిఁ జండతరాళి కెంతయుం
జింతిలి వేదనావశవిశీర్ణమతి న్విరహార్తి నొందుచున్. 112

సీ. చెక్కిటఁ జెయి నేర్చి చింతాకులాత్ముఁడై
వనిత నేక్రియఁ దెత్తునని తలంచు
నిట్టూర్పు నిగిడించు నేఁ డయో శుకపికా
ర్భటి కోర్వలేనంచుఁ బలవరించుఁ
దనలోన తానేమొ తలయూఁచుకొని మెచ్చుఁ
గలవరించుచు బయ ల్దేఁగిలించుఁ
జిత్తరువుననున్న చెలువంపుఁబ్రతిమ న
ల్లదె ప్రభావతియంచు మదిఁ దలంచు

తే. నించు విలువంచి విరితూపు లేర్పరించి
పచ్చవన్నియచిల్కబాబావజీరుఁ
డుల్ల ముల్లోలముగఁ జేయఁ దల్లడించు
రాజముఖిమీఁదిబాళి నారాజమౌళి. 113

ఉ. ఎప్పుడు చూడఁ గల్గునొకొ యిందుముఖీవదనారవింద మే
నెప్పుడు విందునో తెలియ దేణవిలోచన కల్కిపల్కు లిం
కెప్పుడు గ్రొత్తగిలింతు నలయింతి కుచాద్రులురంబు సోక నా
కప్పుడుగాదె సౌఖ్యపర మందుటలంచు మదిం గణించుచున్.

క. ఉల్లము బెగడ ధరిత్రీ
వల్లభుఁ డి ట్లున్న వేళ వనితామణులం
దెల్లగుణంబుల కిరవగు
పల్లవి యను పేరుగలుగు భామ సుబుద్ధిన్. 115

ఏ. వసుమతీశ్వరుఁ డున్న దెసఁ జూచి పావడ
చెఱఁగున నెమ్మోము చెమట దుడిచి
సిగ పొందుగ నమర్చి చిన్నారివిడికెంపు
తాయెతుల్చుట్టి కుళ్లాయి వెట్టి
చెవులయొంటులఁ జక్కఁ జవరించి ముక్తావి
చిత్రహారంబుల చిక్కుఁదీర్చి
కలపం బలంది బంగరుగట్టికమ్ముల
వళిపె దుప్పటి వలివా టొనర్చి
తే. కేలుదమ్మికిఁ గపుర బాగాలుఁ బండు
టాకుమడుపులు నొసఁగి లోకాభిరామ
వార్త లొకకొన్ని నొడివి యప్పార్థివేంద్రుఁ
బలుదెఱంగుల నలరించి పలికె నపుడు. 116

క. స్వామి యవధారు మీమదిఁ
గామించు మనోరథంబుఁ గడతేర్చెద నిం
కేమిటికిఁ జింత యన విని
భామామకరధ్వజుండు పల్లవి కనియెన్. 117

తే. వైశ్యభామిని లావణ్యవైభవంబు
విని విరహావార్ధి మునుఁగున న్మనుప నెట్టు
లంటు చేసెదో యమ్మచ్చెకంటి ననుచు
నిచ్చకమొనర్చి యుడుగర లిచ్చి పనుప 118

మ. చని యప్పల్లవి వైశ్యవల్లభుని భాస్వద్దివ్యగేహాంతరం
బున వర్తిల్లు ప్రభావతిం గనఁ దదంభోజాక్షి రాజావలం
బనసౌభాగ్యము గన్నధన్యవు ననుం బాటించి యేతేఱు నే
మి నిమిత్తంబొ యటంచు నిర్మలసుధోర్మివైఖరిం బల్కినన్.

క. నినుఁ జూడఁగోరి వచ్చితి
ననవుడు సంతోషమయ్యె ననిమణిపీఠిం
దను నిలుప రాజదూతిక
యనియెఁ బ్రభావతికి సముచితాయత్తమతిన్. 120

తే. ఎల్ల సౌభాగ్యములు గలయింట వెలసి
మిగులఁ జక్కనివారిలోఁ దగినదాన
వగుదు నీబంధుజనము నిన్నభినుతింపఁ
గాఁపురము చేసితివి మేలు కమలగంధి. 121

వ. అదియునుం గాక పురాణదంపతు లగునీయత్తమామల సుమతిహరదత్తుల నాదరించు నీవివేకంబునకు మెచ్చితి సాహస్రనోజుం డగు నీమనోహరున కనుగుణం బగునంత రంగంబునకు సంతోషించితి గురుబుధ బాంధవదాసదాసీ జనంబులం బోషించునీమహత్త్వంబుఁ గొనియాడ శక్యం బగునే యని వెండియు. 122

సీ. గుట్టుతో సంసారి మట్టునఁ జుట్టాలఁ
దనియింతు వని హరదత్తుతోడ
ఘనురాల చల్లనికడుపుదానవు నీవు
సుకృతశాలిని వంచు సుమతితోడ
మదనసేనుఁ డనంగ మఱి నీకె తగు నెంత
చెలువుఁడ వని దానిసెట్టితోడ
విశ్వాసమున నింట వెలయుపాఁపల్లఁ బూ
నెద రంచుఁ దగిన బానిసెలతోడ

తే. నిచ్చక మొనర్చి హితవరియేపుచూపి
చొరవ గల్పించుకొని పరిశుద్ధురాలి

వలెనె కాఁ బోనిచో సారెపిలువనంపు
మచ్చిక యొనర్చి నమ్ముదిమాయలాఁడి 123

శ. అంత నొకనాఁడు రజనీ
కాంతశిలాఘటిత వేదికామధ్యమునం
గొంతతడ వుండి తగనే
కాంతం బగువేళ వైశ్యకామిని కనియెన్. 124

శ. ఓమధురవాణి నీమను
వేమిటనుం గడమ గాక యెంతయు నొప్పెం
దామసుఁ డగువాగ్వనితా
కామునిఁ డొకకొంత కొదవ గల్పించెఁ గదా! 125

వ. అది యెట్లంటేని. 126

సీ. బింబోష్ఠి నీచంద్రబింబాననము వాని
బెడఁగునోటను ముద్దువెట్టఁదగునె
కాంత నీ సిబ్బెంపుగబ్బిగుబ్బలు వాని
పరుసుచేతుల నొత్తిపట్టఁ దగునె
యబల నీకనకోపమాంగవల్లరి వాని
కఱకుమే నంటంగ నొఱయఁ దగునె
రామ నీమధురాధరప్రవాళము వాని
వికటదంతముల కొప్పింపఁ దగునె
తే. కొమ్మరో కుందనపుఁ గీలుబొమ్మకరణి
నొఱపుగలదాన వీవు వానరమువంటి
మగనితోఁ గూడి రతికేళిఁ బొగులఁ దగునె
తగదుగా ధాత యీరీతి తగులుసేయ. 127

తే. తాననుభవింప నేరక తగిన ఘనుని
దండ నుండంగనీక నిధానమునకు
బూచి కాచుక యున్నట్లు పుట్టువోఁబోఁడి
యెట్లు సంగత మయ్యె నీ కిట్టిమగఁడు. 128

వ. ఐనను గొదవ గా దిందుల కొక్క మహోపాయంబు
విచారించితి వినుము. 129

చ. వలపులతేనికి న్నవతువచ్చు విలాసము గల్గి యెల్ల వి
ద్యలఁ గలమేలిమిం దెలిసి యంగనలం గరఁగింప నేర్చి కో
ర్కులు సమకూర్పఁ జాలి కడుఁ గొండొక ప్రాయము గల్గు
వాని ని, స్తులతరభోగభాగ్యములు చొప్పడ నీకొనగూర్తు
మానినీ! 130

క. అతని వివరింతు వినుమీ
మతికి న్నమ్మతి యొనర్చు మనరాజు జగ
ద్ధితసుప్రతాపభాస్వ
త్ప్రతిభాభానుండు చిత్రభానుం డబలా! 131

సీ. భావజ్ఞమౌళి థాత్రీవరారోహావ
హస్తలైకైక బాహార్గళుండు
చల్లనిరాజీ సాక్షాత్కారనవమోహ
నాంగసౌందర్య లీలాంగభవుఁడు
దాక్షిణ్యశాలి యౌదార్యధైర్యావార్య
సకలసద్గుణగణార్జవపరుండు
చేపట్టుఁగుంచ మక్షీణరంగదభంగ
శృంగారశాస్త్రప్రసంగలోలుఁ

తే. డమ్మహారాజదేవేంద్రుఁ డంతరంగ
మెల్ల నీసొమ్ముగ నొనర్ప నేమితపము
చేసితివొ నాపలు కొకింత చిత్తగించి
తలఁపు నెఱవేర్చు కొనవమ్మ కలికి కొమ్మ. 132

వ. అనిన విని సంభ్రమభయవిస్మయాక్రాంతం బగునిజస్వాంతంబు
నం గొంతతడవు విచారించి దరస్మితప్రీడాభరంబు లీడుజో
డాడ వదనారవిందం బొకించుక వాంచి పంచశరశరప్రాయ
కటాక్షాంచలంబుల నొక్కించుక చాంచల్యం బంకురింప
నచ్చంచలాక్షి రాజదూతి కిట్లనియె. 133

క. ఏనింతనాఁటి నుండియు
మానవతులలోన మిగుల మానవతిని నై
యీనాఁటికిఁ గడచితి నికఁ
నానోఁచిననోము లే మొనర్పం గలవో. 134

వ. అదియునుం గాక. 135

తే. అత్తయును మామ తలవరులై మెలంగ
మగఁడు పులివంటివాఁడు నెవ్వగ యొనర్ప
నమ్మ! యోఁ జెల్ల! యిక్కార్యమమరుఁ బెట్లు
చాలుఁ జాలింపుమిఁక నీప్రసంగమనిన. 136

వ. విని తదీయవచనంబున స్వప్రయోజనావకాశం బయ్యె ననిం
తలంచి తదనుగుణం బగునట్లుగాఁ బల్లవి యిట్లనియె. 137

ఉ. ఎక్కడి యత్తమామలు నిజేశ్వరుఁ డెక్కడ వంశవర్తనం
బెక్కడ దొడ్డు కొంచెమను నెక్కడనోలలితాంగిమోహము
న్నెక్కొనఁ జక్కనయ్య నొకనిం బిగికౌఁగిటఁ జేర్చి పెంపుసాం
పెక్కని దేటి ప్రాయ మిది యెన్నఁటికిం గలుగంగ నేర్చునే.

సీ. మగని ప్రక్కనె యుండి తగఁ జేరి జోకొట్టి
మోసపుచ్చని దేటి ముద్దరాలు
పసులగోడలనైన వసుధనిచ్చెన లేక
యొక్కనేరని దేటి యొమ్మెలాఁడి
తలవరు ల్గనుఁగొన్నఁ దప్పు నొప్పు ఘటించి
బొంకనేరని దేటి పువ్వుఁబోడి
దొరలు గద్దింపఁ గల్లరివార్త నిజముగా
నిర్వహింపని దేటి సీటుకత్తె

తే. యత్తమామల గృహకర్త లగుచు మెలఁగు
నట్టిభూర్తుల నెల్ల నోరదిమి గదిమి
పొంచి యుపనాథుతోడఁ గ్రీడించి మించి
చక్కటికి దిద్దుకొనని దేసరసురాలు. 139

తే. ఆఁడుపుట్టునఁ బుట్టి యింతంతయైన
దిట్ట గాకున్న నది కడతేఱు చెట్లు
బేలతనమున నీవింత గోలవేని
మానుమోబాల యిఁక నిన్ని మాట లేల. 140

వ. అనినఁ బులకానుషంగం బగునిజాంగంబువలన నంగీకృతభావం బెఱింగింప నయ్యంగనారత్నంబునకు నంగనాచియగు రాజదూతిక మఱియు మఱియు బోధించి చంద్రికాసక్త చకోరకంబునుంబోలె వైశ్యభామ కెదురుచూచుచున్న రాజపుంగవునకుఁ దదీయకథావృత్తాంతం బెఱిఁగింప మరలి చనునెడ నవ్వణిగ్వరునకు దైవయోగంబున నతిదూర ప్రయాణంబు సంభవించిన. 141

చ. తనయిలువేల్పు లై మెలఁగు తల్లికిఁ దండ్రికి భక్తియుక్తివం

దనమొనరించి ప్రాణసమతం దగుపెంపుడు ముద్దుఁబిల్క నె
మ్మన మలరించి విద్యుదుపమానశుభాకృతి నాప్రభావతిం
గనుఁగొని పోయిరాఁదగిన కార్యముఁ దెల్ప నవీనదైన్యయై.

సీ. మలయుచో మధురాతిమధురాధరల వాఁడి
చిన్నారి గోరు నీచెక్కుమీఁద
నానుచో రంగస్థలాబ్జగంధులగబ్బి
మెఱుఁగుఁజందోయి నీయురముమీఁద
మించుచోఁ గాంచికాచంచలాక్షుల ముద్దు
మొనపంటిగంటు నీమోవిమీఁదఁ
జేరుచో నెల్లూరు నారీమణుల కెంపు
పసమించు నడుగు నీనొసటిమీఁదఁ

తే. నింట నుండిన నీసౌఖ్య మేల కల్గు
ననుచుఁ గన్నుల నూరార్చి యక్కుఁజేర్చి
మోవిచిగురంట నొక్కి తమ్ములమొసంగి
పోయిరమ్మని పనిచె నప్పువ్వుఁబోఁడి. 143

క. ఈరీతి వణిగ్వల్లభుఁ
డారూఢిగ నోడబేర మరిగినతఱి న
వ్వారిజముఖి కంతుశరా
సారవినిర్ధూతజాతసంతాపమతిన్. 144

చ. మునుకొని మేరమీఱు వలపుందనముంగల త్రోవమూఁగా
వెనుక రతీశ్వరుండు పదవే యని యెత్తులు వెట్ట నెమ్మదిం
బెనఁగొను లజ్జయుం బొడమభీతియుఁ దన్నిరికట్ట నంతలో
నినుఁ డపరాంబుధిస్నునిఁగె నీవెతలం గనలేని కైవడిన్. 145

తే. చరమదిగ్భామినీమనోహరతరాంగ
రాగవైఖరి మఱి సాంధ్యరాగ మెసఁగెఁ
గుసుమితనవీనజాతీనికుంజరీతి
నుడుగణంబులతోఁగూడ నొప్పె నభము. 146

క. తగనప్పు డజాండంబున
నిగిడెం గాఢాంధకారనిబిడమరీచుల్
జిగి కుందనంపుబరణి
న్మృగమదపంకంబుఁ గలయనించిన కరణిన్. 147

వ. అప్పు డయ్యిప్పులకుప్ప యగుప్రభావతీసతి విలాసవతీరతీ
శ్వరుం డగు నమ్మహీశ్వరునితో ననంగసంగరవాంఛ తరంగి
తంబై తురంగలించు తమకంబున. 148

సీ. నానావిధద్రవ్యనవ్యసంభారము
లల్లగృహాంబులకు బీగము లమర్చి
మొదవుల నన్నింటిఁ బిదికిన పాల్గాచి
యొనరఁ దోడంటుతో నుట్టిఁ బెట్టి
పనులు దీర్చిన తొత్తుపడుచుల నిష్టాన్న
తృప్తినొందఁగఁ జేసి యిండ్లు కనిచి
యత్తమామలు సుఖాయత్తులై పవళింప
మృదుపదంబులనొత్తి నిదురవుచ్చి
తే. జలక మొనరించి జిలుఁగుమేల్వలువ గట్టి
కలప ముఁదిమి మితాహారకలనఁ దేలి
వీడియం బందుకొని యొక్కయూడిగంపు
బుడుత తనవెంట నడువ నప్పువ్వఁబోఁడి. 149

క. తనకుం బ్రాణపదంబును
దనయనుఁగుం జెలియుఁ దనకు దైవం బగుచుం
దనరు తనరాజకీరముఁ
గని యవ్వలఁ జనుట తగినకార్యం బనుచున్. 150

తే. కనకమణిపంజరశుకాగ్రగణ్యుఁ జేరి
కోరి యాత్మీయగాథాప్రకార మెల్ల
మెల్ల మెల్లన దరహాస ముల్లసిల్ల
నంతయును దెల్పుఁ జిల్క యత్యాగ్రహమున. 151

క. కటకటఁబడి పక్షద్వయ
పుటచలన మొనర్చి మిగులఁ బొగులుచు మదిలో
నిటు నటు దెలియని చింతా
కుటిలస్థితి నింతి కనియెఁ గోప మెలర్పన్. 152

క. ఓహరిణనయన "స్వామి
ద్రోహ మిదంభార" మనుచుఁ దొలుతనె విబుధ
వ్యూహంబు పలుక వినమే
యాహా యీమాట వినఁగ నర్హ మె మాకున్. 153

ఉ. *ఓవరవైశ్యవంశకలశోదధికల్పలతా లతాంగి నీ
వోవనివారిముందఱ నయో మగనిం గడకాల్లఁ ద్రోచి నేఁ
డీవసుధేశునిం గలయ నెంచితి వెట్లు? పతివ్రతామణు
ల్వావులు పుత్తురమ్మ తలవంపులు చేయుదురమ్మ జాతికిన్.

సీ. దశకంధరుని మోహదశవిచారించెనే
సకలజగన్మాత జనకజాత

---

* ఓవరవైశ్యవంశకలశోదధిచారుహిమాంశురేఖ—శబ్దరత్నాకరము.

నవుషభూపాలు మన్ననఁ గొప్పుగొనియెనే
స్త్రీరత్నమైన శచీపురంధ్రి
యల సింహబలుని మాయలఁ జిక్కఁ జొక్కనే
విపులసద్గుణమాన్య ద్రుపదకన్య
శబరాధిపునిదురాశలకు లోనయ్యెనే
రతినిభాకృతి భీమరాజపుత్రి
తే. తొల్లిటి మహాపతివ్రతల్ దుర్మదాంధ
కాపురుషు లంగభవశరాహూత వికల
చిత్తులై తమ్ముఁ జేరి యాచించినపుడు
సిగ్గు వోనాడుగొనిరఁటే చిగురుఁబోఁడి. 155

ఆ. ప్రాణహాని మానభంగంబు నగు నన
కెంతపనికిఁ జొచ్చితే మృగాక్షి
జగతి నీమనంబు "తెగువయే దేవేంద్ర
పదవి" యనెడుసుద్దిఁ బొదలఁబోలు. 156

క. పతిభక్తి గలుగుసతికిఁ
వ్రతములతో గొడవ యేల వఱలుసుకృతముల్
పతిభక్తి లేని చెనఁటికి
వ్రతములు చను వేయి యొక్కవ్యభిచారమునన్. 157

వ. కావునఁ గులాంగనాతిలకంబునకుఁ గలకంఠీసముచిత కృత్యంబు పాతివ్రత్యంబు నీవు వైపరీత్యం బగుప్రయోజనం బాచరించితి విచ్ఛిన నిహపరంబులకు దూరం బగుదు వని సుభాషితంబులు పచరించిన నవ్వచనంబులు కర్ణపుటంబులకు బిలుగుటంపములుకులపొలుపు దెలుపఁ గలికి యులికిపడి రూ ఢోష్ణంబుల నాశుశుష్కణికణంబులు చిలుకఁ బిలుకం గనుం

గొనిన నప్పతంగపుంగవం బక్కటా! యిక్కురంగనయన
కనంగత త్త్వంబు సంభవించె నిది సామంబునం గాని చక్కం
బడ దని తలంచి లంబికావలంబనమహాయోగిచందంబునఁ
గొండొకతడవు నిశ్చలధ్యాన పరాయణం బైయుండి
వెండియు నయ్యంగన కి ట్లనియె. 158

క. వినవమ్మ భామినీమణి
మనమున నీ కితరసంగమము ప్రియమైన
న్నును గొంతి కమలబాంధవు
నెనసియుఁ బొన మెఱుఁగునట్లనే వర్తిలుమీ 159

తే. కాక తలవెట్టిగొని యల గౌతమాంగ
నామణి సురేంద్రు నొకనాఁడు నంటుచేసి
యాపదలఁ జెంది సకలలోకాపవాద
మొందుఁబెఱుఁగవె యట్లు గాకుండవలయు. 160

క. నీపట్టు గలుగువాఁ డై
చేపట్టుంగుంచ మైన చెలువుని నొకనిం
జేపట్టి రతులఁ దేలక
యేపట్టున రాజు నిచ్చయించితి వబలా. 161

సీ. రాజులు కుటిలసర్పమహోగ్రతరమూర్తు
లధరబింబము పంట నదుము బెట్లు
సార్వభౌములు చండశార్దూలసమచిత్తు
లించువేడుకఁ గౌఁగిలించు బెట్లు
*కువలయాధీశ్వరు ల్దవహుతాశనకల్పు
లండనుప్పొంగి పరుండు బెట్లు

---

* ఆవనీతలేశ్వరులాహుతాశనకోపులు—పాఠాంతరము.

నరవరేణ్యులు భద్రకరిమదాంధమనీషు
లెనసి బంధరతాష్టిఁ బెనఁగుచెట్లు
తే. చక్రవర్తులు మానినీచక్రవర్తు
లతులతరగాఢసురతవేళాతివేల
తాడనచవేటము లొసర్పఁ దలఁచుచెట్లు
తెలిసి కలయికలొనగూడ మెలఁగవమ్మ. 162

క. వారలగుణానుగుణముగ
వారక కనుగలిగి నడుచువారల కెలమిఁ
శ్రీరంజిలు జయ మొదవు ను
దారత నీపదు నెఱింగి యలపడు మబలా. 163

వ. ఇ'త్తెఱంగునఁ దత్తరంబులేక వర్తిల్లుమని విన్నవించిన. 164

క. అభినవవినీతివార్తా
విభవం బభిరామలీల వినుచున్న తఱిఁ
నభము నభమైనఁ గనుఁగొని
యిభగామిని నాఁటి కరిగి యిలుసేరుటయున్. 165

వ. అంత నద్ధరాకాంతుండు తదనంతరకథాక్రమం బెట్టిది
యానతిమ్మనుడు. 166

తే. అవధరింపుము సకలరాజాధిరాజ
నతపదాంభోజుఁ డగు ధర్మనందనునకు
సరసవైదికలౌకికాచారవిహిత
హితకథారమ్యుఁ డగు ధౌమ్యుఁ డిట్టులనియె. 167

క. ఆగుణవతి మఱునాఁ డను
రాగాష్టిఁ రాత్రివేళ రమణీయకళా

భోగశుభాకృతి రతిశు
శ్రీగులుక న్రాజసేవ నేయుట కెలమిన్. 163

చ. కలువలు కొప్పున న్నగు మొగంబునఁ గస్తురిబొట్టు పట్టుకు
చ్చలయును జంద్రకావిబురుసాపనివల్వయు మైరహింపఁగా
నలవడు మేల్తుంగుపయి నంగరుచిచ్చట లొప్ప నప్పు డా
కలికి రమాకుమారు తురగంబుకడం దగఁ జేరె నంతటన్.

తే. చిలుక ముద్దులు చిలుక రాజీవనయన
ననునయించి వచించు నోయబల నృపకు
లేంద్రుఁ గదిసెద నని వచ్చు టేనెఱుఁగుదు
నుబికి చనఁదగ దితిహాస మొకటి వినుము. 170

◆ మొ ద టి క థ. ◆

క. అనఁగా ననఁగా నొకపుర
మొనరుం జంద్రవతి యనఁగ నుద్యోతవినూ
తనఖద్యోతనికేతన
ఘనకేతనరుచిరకనకకలశం బగుచున్ 171

తే. అన్నగరమేలు రత్నాకరాహ్వయుండు
వికటమత్తాహితవిఫాలుఁ డొకనృపాలుఁ
డతని నగరున నోడకాఁ డగుచు నొకఁడు
వెలయు వసుమంతుఁ డనుగౌర చెలువుమీఱ. 172

వ. వెండియు నయ్యఖండతరసంపత్కుబేరుం డగునతండు. 173

శా. ఏయూరం దనయంగడు ల్నెఱయ నేయే బేరులెంపైన నా
త్తాయత్తైకథనంబు సంచిమొదలై యత్కార్యనం బొందఁగా
శ్రేయఃకీర్తులు సంటిపుల్లఁ దను శ్రీమించఁగా నిల్పె న[నన్.
న్యాయం బేర్పడఁ గోటికిం బడగ లెనైన్నం బ్రమోదంబు

చ. వలసిన జేరము లెలియవచ్చినవారును వాదుగల్గువా
రలు మఱి గుత్తగొల్లలును రత్నపరీక్షలవారుఁ గార్యము
ల్గలిగిన యింగిలీసుల ముఖాములుఁ జెంగట నుల్లసిల్లఁగాఁ
గొలువునసుండుఁ జూపఱులకుం గనుపండువు సంఘటిల్లఁగాన్.

క. *ఈళయు విళంగయును బం
గాళయు మొదలైన వేరుగలదీవులలో
మేలైనసరకు లాతని
కాలుననిగు మాటనిజము గలవాఁ డగుటన్. 176

తే. అతనివలన మహీదేవుఁ డచట నొక్కఁ
డలఘువిద్యాధురంధరుఁ డగుఘనుండు
తగుఁ గళావంతుఁ డనువాఁడు తలఁప నతని
సరసవాక్పాళి దొరలెల్ల సన్నుతింప. 177

సీ. వాళిపుట్టించు సుద్యత్సుధారసధార
లుప్పతిల్లఁ గవిత్వ ముగ్గడించి
రక్తిఁ గల్పించుఁ గర్ణరసాయనము గాఁగ
సమధికస్ఫూర్తి గీతములువాడి
యింపొనర్చు ధరాతలేశ్వరవరసభా
స్థలి సత్ప్రసంగవార్తలు ఘటించి
యద్భుతం బొసఁగు శబ్దార్థవైచిత్రిని
బంధనకావ్యవైభవము నొడివి

తే. యింతమాత్రంబె కాదు శ్రీమంతుఁడును ని
కాంతశుభవంతుఁ డగువసుమంతుఁ డలర

---

* ఈళయం నిళింద యును బం, గాళియం.

దండ నొకవేళ నీతిసంస్థానలీల
బుద్ధులన్నియుఁ దెల్పు నప్పుడమివేల్పు. 178

క. ఈరీతి సకలధర్మ*వి
చారుం డగునతనిమాట జవదాఁటక య
గ్గోర మనుచున్నఁ దన్నగ
రీరత్నం బేలునట్టి నృపవరుఁ డెలమిన్. 179

తే. మంతు కెక్కిన యవ్వసుమంతు ననున
యించి ప్రియభాషణంబుల హితవొనర్చి
జలధి కవ్వలదీవులఁ గలసమస్త
వస్తువులు బొక్కసముఁ జేర్పవలయు ననుడు. 180

ఉ. రాజొనరించు మన్ననకు రంజిలి యవ్వసుమంతుఁ డప్పటి
గ్రాజమనోభయంకరపరాక్రముఁ డానృపుతోడ నేన య
వ్యాజత దీవికేగి కలవస్తువు లన్నియుఁ దెత్తుఁ బంపుమో
రాజకులేంద్ర యంచు సుకరంబున మున్ను వచించిపిమ్మటన్.

క. తననగరుఁ జేరి సమధిక
ధనధాన్యసుపుత్రమిత్రదారాలయమం
డనమైన కాఁపురం బిది
యను వగునే విడిచి చనుట కని చింతిలుచున్. 182

ఉ. కారు మెఱుంగురాచిలుక కస్తురివీణ పదాఱువన్నె బం
గారము రస్తుకుప్ప లెలిగంబుర వెన్నెలలోని తేట యొ
య్యారపుఁడెంకి యందముల కన్నిటికిం దగుపట్టుఁగొమ్మ సిం
గారపుదొంతి యైనకుల కాంతన యో యెడఁబాయ నేర్తునే.

---

* వికారదుఃఖం—శబ్దరత్నాకరము.

తే. అనుచు మదిలోనఁ దలపోసి యడలునంతఁ
జెంతనాసీనుఁ డగుకలావంతుఁ డనియె
దొరలచెంగట వెనుకముందును దలంప
కార్యుఁడు వచింపఁ దగునె యేకార్యమైన. 184

క. మునుఁగొని తత్ప్రకృతంబును
దనశక్తియు దేశకాలధర్మము నృపువ
ర్తనమును రాణువసంచును
గని మాటాడంగవలయుఁ గద సభలోనన్. 185

వ. ఇత్తెఱంగునం బ్రవర్తింపక దైవయోగంబువలనఁ బ్రమా
దంబని తలంపక రాజసన్మానంబునకు నుబ్బి తబ్బిబ్బుగాఁ బర
రించిన భవద్వచనం బమోఘంబు గావింపవలయుం గాక
నిరర్థకం బొనరించినం గొదవ యగుంగదా సకలజనశ్రేయ
స్కరంబును స్వకీయ జనజీవనాధారంబును బహుప్రసిద్ధి
యునుం గలుగునట్లుగా రాజోచితకార్యంబు నిర్వహింపు
మని విన్నవించిన. 186

తే. సమ్మదంబున వసుమంతుఁ డుమ్మలించి
కూర్మిబంధుల నందఱఁ గుస్తరించి
గోలయుఁ బతివ్రతాధర్మశీల యగుచుఁ
బ్రాణపదమైన యిల్లాలిపజ్జఁ జేరి. 187

చ. మది వెతఁజెంద బేడిసల మార్కొనుకన్నులు నీరుబుగ్గలై
పొదలఁగ ఘర్మబిందుపరిపూర్ణతనూలత కంపమొందఁగా
మృదుమధుగోక్తి తొట్రుగొన మేలుకనంబడ వెచ్చనూర్చున
మ్మదవతి నాదరించి వసుమంతుఁడు దా నలనాఁటి వేకువన్.

క. పరికరముల మంకెనలును
బరిచారకు లరిదిపనులపట్టుగుడారుల్
సరిబేరు లైనగౌరలు
దొరయం జనవిప్రుఁ డతనితో ని ట్లనియెన్. 189

క. చనుము బహుశ్రేయస్థితిఁ
గని పునరావృత్తి మహిమ గలిగి శుభాప్తిఁ
మను మింకొక్కటి తెల్పెద
వినుము మదీయప్రసంగ వివశాత్ముఁడవై. 190

తే. అతిరయంబున నొకకార్య మాచరించు
నతనియవివేక మఖిలాపదాస్పదంబు
తెలిసి సత్కార్యభాగవర్ధిష్ణుఁ డైన
ప్రాజ్ఞుఁడు కృతప్రలబ్ధసంపదలఁ బొదలు. 191

మ. అని పల్కన్వని యేతదర్థకృతపద్యం బప్డు తాళీదళం, బున
వ్రాయించి మెఱుంగుకత్తి యొఱలోఁ బొందించి తానత్త
ఱిం, జని పొంతం గనియె న్మహానటజటాభూటస్ఫురన్నిర్ఝ
ర్ధునధారాపతనప్రకంపితమహాశ్మోభాగ భాగీరథిన్. 192

వ. కని యప్పు డప్పుణ్యతరంగిణీజలంబులఁ గృతస్నానదానా
ద్యనుష్ఠానుండై కృతకృత్యుండగుచు నచ్చోటివాసి యిలా
వృత హిరణ్మయరమ్యకభారతప్రముఖబహువిధవర్షంబు లవ
లోకించి తత్తద్విచిత్రంబుల కాశ్చర్యం బంది యవ్వలం
గడచి నడచి యనేక దుర్గవర్గకాంతారమార్గంబు లతిక్ర
మించి చనునప్పు డప్పురోభాగంబున. 193

సీ. స్వరునిష్ఠురాఘాతసంక్షోభమునకళ్కి-
మైనాకుఁ డెవ్వాని మఱుఁగుఁ జొచ్చె
మునికోపనిర్ధూతఘునతరైశ్వర్యంబు
నగభేది కెవ్వాఁడు మగుడ నొసఁగె
సకలజంతుత్రాత సంరక్షణఖ్యాతి
జలధరం బెవ్వానినలనఁ జెందె
సంపత్కటాక్షలక్షణకన్య నలరించి
దనుజారి కెవ్వాఁడు ధారవోసె

తే. నతఁడు ముంగలఁ గననయ్యె నంబుచరకు
క్షీరముఖసత్త్వచటులసంచారజనిత
బహువిధాభ్రంకషోర్మి కాభయదఘుమఘు
మారవశ్రీకరుండు రత్నాకరుండు. 194

క. అచ్చోటఁ గడలిరాయని
నచ్చుగ వీక్షించి కౌతుకాయత్తమతి
న్నెచ్చుకొని చేరనరిగె వి
యచ్చరజనవినుతమైన యవ్వలి దీవిన్. 195

తే. అందలివిచిత్రవేషభాపాభిరాము
లగుపరంగులతోడి నెయ్యమునఁ బిక్కి-
ల్లొక్కి బహువత్సరంబు లచ్చో వసించి
పిదపఁ బ్రభుకార్యభారంబు మదిఁ దలంచి. 196

సీ. నవవిధదివ్యరత్నంబు లేనుంగులు
గోవతేజి ల్పచ్చికుంకుమంబు
కస్తూరి వీణెలు కజ్జుజవ్వాది క
ప్పురము బన్నీరుచెంబులు పటీర

తరులఖండంబు లందలపుఁగొమ్ములు జల్లి
సవరము ల్పాదరసంబు జాజి
కాయ యింగువ లవంగంబులు నోడపోఁ
కలు పంచలవణము ల్గంధకంబు

తే. కొచ్చివేఁపులు మానిసిక్రోఁతు లాది
యైన వన్నియ నోడల కనువుపఱచి
కడలి దాఁటించి చెల్లెలికట్టఁ గడచి
యంత నెఱవేటి తనయూరిచెంతఁ జేరి. 197

తే. పటకుటీరాంగణములలో బహువిధైక
వస్తువులు కుప్ప లొనరించి వసుమతీంద్ర
చెంత కానుక లిడ నెంచు నంతలోన
నంబుజవనీమనోహరుం డస్తమించె. 198

మ. వసుమంతుం డపు డంతరంగజనితవ్యామోహభారంబున
న్వాసఁ బ్రాణేశ్వరిఁ జూడఁగోరి త్రిజగద్వీరుండు మూరుం
డు తీవ్రసుమాస్త్రప్రహతిఁ హాళాహళి యొనర్పం దద్వి
యోగవ్యథా, వ్యసనాప్తి న్నిలుపోపలేక విరహవ్యాప్తి
న్వగం జెందుచున్.

చ అడలుచుఁ దాళ రానివిరహార్తిమెయిం దురిటిల్లు దానికీ, ల్లడ
పస దాని బెడిసపిసాళికనుంగవ దాని యంచరా, నడుపులు
దాని మోవిపుచినాణెము దాని మెఱుంగు దాని ను, న్నెబడ
గును గుబ్బచన్నుఁగవ పెంపుఁ దనూలతసొంపుఁ జూడమిన్.

వ. వెండియు. 201

మ. ముకురంబుల్ నునుజెక్కు లక్కలికినెమ్మోమా మఱేఁజందమా,మకు మేలైతగు గుబ్బచన్నులకు ఱొమ్ముం జాల దాకన్ను లా,వికచాబ్జంబుల నేలు నయ్యబల నివ్వేళ న్వీలోకింపకే, నకటా యేగతి సైఁచువాఁడ నని మోహాక్రాంత చేతస్కుఁడై. 202

చ. ననునెడఁబాయ లేనియెలనాఁగ వియోగభరార్తి నిష్పుడే యనువున నున్నదో నిజగృహం బెటులయ్యెనో యొంటిపాటునం, గనఁదగునంచుఁ దీక్ష్ణతరఖడ్గధరుండయి గూఢవర్తనం బున వెసఁజేరె నంతిపురముం దను నన్యులెఱుంగనట్లుగాన్. 203

ఉ. ఆరసికాగ్రగణ్యుఁ డపుడయ్యవరోధవిచిత్రకేళికా, గార ము సొచ్చి చొక్కటపుఁగంకటిపై నొకమోహనాంగళృం గారునితోడ దీపకళిక ల్వెలుఁగ న్నిదురించుచున్న య,న్నీ రజగంధిఁ జూచి యెదనెగ్గురనంగఁడు విస్తి తాత్ముఁడై 204

క. కనుఁగొనల నిప్పు లురులగఁ
గనలుచు శివశివ యిదేమి కారణ మెటులం
గనువాఁడ నేరితో నే
మనువాఁడం గొఱఁతవచ్చెనని చింతిలుచున్. 205

క. కాంతల నమ్ముదు రే ధీ
మంతు లిసీ సుతసులతలు మాయామృగముల్
హంతలు జగజంతలు నిసు
మంతయు లోకాపవాద మరయరు మదిలోన్. 206

మ. నిలువెల్లం గనకంబు ముద్దుపలుకు ల్నిర్యత్నధాబిందువు ల్లోలపుంజూపులు చంద్రికారుచులటంచున్నమ్మి యున్నట్లు

లిక్కలకంటుల్మువి సాభిమానలని వక్కాణించితిం గానిదో
షలతాదోహదలై ప్రవర్తిలుట యోజం గానలేనైతిగా.

వ అని బహువిధంబుల వితర్కించి. 208

క. రెండొకటిగఁ గంటిఁగదా
దండించుట నీతి యగాఁగదా యని కడుఁను
ద్దండతరచండమతియై
ఖండా యొఱఁగుస్నివై చి కర మెత్తుటయున్. 209

తే. మును గళావంతుఁ డానతిచ్చినసుభాషి
తము లిఖించినచీటి దోర్దండచండ
మండలాగ్రంపుటొఱలోన మాటిమఱుండె
గాన నది నేల వ్రాలుటఁ గని యతండు. 210

క. ఇది యేమో యని కేలం
గదియించి ప్రదీప్తదీపకళిక వెలుఁగునం
జదువుచుఁ బ్రాక్తనవిద్వ
త్ప్రదనీతిశ్లోకమగుట భావించి వెసన్. 211

"తే. అతిరయంబున నొకకార్య మాచరించు
నతనియవివేక మఖిలాపదాస్పదంబు
తెలిసి సత్కార్యభాగవర్ధిష్ణుఁడైన
ప్రాజ్ఞుఁడు కృతప్రలబ్ధసంపదలఁ బొందలు." 212

వ. అని యివ్విధంబునం గననైనఁ దచ్ఛ్లోకం బరసి నిజవధూ
మణిం దిలకించిన. 213

ఉ. మాసినదీర్ఘవేణి కుటుమాసిన చేలచెఱం గలంక్రియా
వాసముగాని మేను వసివాఁడిన ముద్దుమొగంబుఁగాంచియ
య్యో సరసీరుహాక్షి మదయోగభరంబున నిట్లు ఖిన్నయై
గాసి వహించి యున్నదని కంది వెస న్వసుమంతుఁ డత్తఱిన్.

మ. మది నొక్కించుక శాంతినొంది యొఱలో మాద్యద్విరోధి
వ్యథా, స్పదశౌర్యంబగు వాలుసేర్చి సతిపజ్జంజేరి నిద్రించు
నీ, మదనప్రాయుఁడు నన్నుఁ బోలిన జగన్మాన్యైకరేఖాంగ
సంపదఁ జెన్నొందినవాఁ డిదేమొ యనుచుం భావించి
తానాత్మలోన్. 215

క. ఈనాఁ డయ్యెడు కార్యము
గానేరదె తేపటంచుఁ గడునెమ్మది న
మ్మానధురంధరుఁ డతఁడా
స్థానస్థలమునకుఁ జనియె జలజాతముఖీ. 216

ఉ. అంత లతాంతచాపలత యంగభవుం డపు డెక్కుడించెఁ ద
త్కాంత ప్రభాతమయ్యెనని కాంతనిశాకరకాంతమందిరా
భ్యంతరవర్తియై తపనుఁ డస్తగిరీంద్రముపొంతఁ జేరుప
ర్యంతము వేగి వేగ విహగాగ్రణి మ్రోలవసించి వేడుకన్

క. కడమకథ నుడువు మనినం
బడఁతికి శుకలోకపట్టభద్రుఁడు తెలిపెన్
వడి నాఘనుఁడు నిశీథిని
గడతేఱి ప్రభాత మగుటఁ గని యవ్వేళన్. 218

వ. యథోచిత నిత్యకృత్యం బగుసత్కర్మకలాపంబు నిర్వర్తించి
తదనంతరంబ. 219

తే. లీల రత్నాకరుండు నిండోలగమున
నుండి తనుఁ బిల్వఁబంప నమ్మండలేంద్రుఁ
జేరి నానావిధద్వీపచిత్ర దేశ
వివిధవార్తాప్రసంగము ల్విన్నవించి. 220

క. తెచ్చిన సమస్త వస్తువు
లచ్చుపడ నమ్ముఖమున నలవడ నిడి త
న్నెచ్చి కొలువెల్లఁ బొగడఁగ
నచ్చో వివరింపఁ దొడఁగె నధిపుం డలరన్. 221

రగడ.—

దేవ యవలోకింపుమిది తెలిదీవిఁ బొడమిన పద్మరాగము
పావనం బొనరించుఁ దను వనపాయరుచి నల పుష్యరాగము
తళుకుఁ దుమ్మెదతాళి కగునని తలఁపుమీ యీశాపునీలము
వెలఁదులకుఁ జేర్చుక్రొత్తుదనొదవించుమురువగునీప్రవాళము
గొప్పలగు చౌకట్లకని చేకొంటి మివెకట్టాణిపూసలు
చెప్పఁ జూపఁగరావు మక్కాసీమ వీగుజరీతివాసులు
ఎత్తుకెత్తు మెఱుంగుకుందన మిచ్చి తెచ్చితి మీసిరాజులు
హత్తివాయుమనోజవంబుల నలరు నీసామ్రాణి తేజులు
కురుచలైనను నిచ్చమదమునఁ గొఱలు నీయేనుంగుగున్నలు
దొరయ నొకపరిపాటి దొరలకు దొరకవీవిడికెంపుమిన్నలు
కలువడంబులఁ గలయ వివి చొక్కంబులగు కస్తూరివీణెలు
తెలిసి వేయివరాల విలువలు దీర్చితిమి యీరుద్రవీణలు
నిలువునిలివెడు సోగవగపెన్నెరులకివి సమకట్టు జల్లులు
పిలుపులను గడుఁబ్రోదిసేయఁగఁ బెరిఁగినవి జవ్వాది పిల్లలు
గమ్మరని పన్నీరుతోలఁకెడుఁ గంటివేయివి గాజుపనఁటులు

చిమ్మి రేఁగెడు కప్పురపుర వఁ జెందునీ యేడాకు టనఁటులు
వహిఁ దొలంగక నీటిపైఁ జను వరుసనీయందలఁపుఁ గొమ్ములు
బహువిధమ్ములఁ జదువు నివిగోఁ బంచవర్ణము లగుశుకమ్ములు
పంచలోహపుగట్టిపనులను భద్రమైనవి యివె పిరంగులు
కంచుమించుగ నడవి మెకములగదుమునివిగో బలుసివంగులు
అల్లనేరెడువాగుజలములనై నయవియపరంజిలప్పలు
మొల్లముగ రజతాద్రి కెనయై మొనయు నీ తెలివెండి కుప్పలు
పట్టుపిడికెఁడు నెనయు జీనువుపట్టురవలివె జవిడికట్టులు
యిట్టలపురతివేళఁ గవకివ లెసఁగునీ బకదారిపిట్టలు
చికిలిపుత్తడి క్రొత్తహరువులఁ జెందు నివిగో సూరెపానులు
ఒకటఁగస్తురిమెకము లుండుట కొప్పు నీదంతంపుబోనులు
ఎసఁగ నన్నములోని విసముల నేర్పఱుచునీ సింగిలీకలు
అసమశౌర్యధురీణులకు బిరుదందు రల్లవె హరిచెయీ కెలు
సొగసు పటికంబుల నమర్చిరి చూడుమీసొగటాలచందము
పగడముల నీలముల నిరుగడ బలములవె చదరంగమందము
గాలికన్నను వేగఁజను చులుకనివి యివె కొల్లారుబండులు
మేలిమిగ రాహుత్తులకు నియమించినవి సింగాణివిండులు
క్రొక్కినారు పదేసిమణుఁగులు తొలుత నీకుంకుమపుగోనెలు
మిక్కుటపుఁ గస్తూరివలపుల మించు పునుఁగిడఁదగినపూనెలు
మలయగిరికూటమునఁ గల వీమంచిసిరిగందంపుమ్రాఁకులు
తళుకుఁ దళుకున మించునివె నిద్దంపుమగతాపిడుల బాకులు
ఆనవాల్గోలుటకుఁ దగు నీయబ్బురపు నెలతాలగిన్నెలు
పూని యుడిగ మొనర్పనేర్తురుపాంత నీయుడిగంపుఁగన్నెలు

శీవి నలఖర్జూరములఁ బురుడించునల్లవె యోడపోఁకలు
శ్రీవెలయు గేదంగితెకులచెలువు గల వీపండుటాకులు.222

క. అని గౌర పలుదెఱంగుల
వినిపించి యొసంగు వస్తువితతుల నెల్లం
గొని యెంచుకొని నృపాలుఁడు
మనమున నుప్పొంగి సబహుమానప్రౌఢిన్. 223

చ. విడిగల కెంపురారవల వింతపనుల్గలతాళి వజ్రపుం
గడియములు స్ఫుపాణులచొ కాటపుచౌకళికట్టువర్గము
ల్గడుఁ బ్రియమొప్పనిచ్చి కుతుకస్థితినవ్వసుమంతు నప్పుడ
య్యోడయఁడుపంపనింద్రవిభవోన్నతుఁడై యతఁడింటికేగినన్

తే. అతనిపాణిగృహీతి మోహనతరాతి
రూపవిఖ్యాతి రతి రీతి నేపుఁజూపి
వెలయు గుణవతి తనప్రాణవిభునిరాక
కుబ్బి సంతోషరసవార్ధి నోలలాడి. 225

సీ. పసుపు నల్లుఘటించి పైకాణిసవరించె
జిగిమేని కొకవింత సిరి జనింపఁ
గడల రేఖ లమర్చి కాటుక దీర్చె వా
ల్గన్నుల కొకవింత కాంతి మెఱయ
నిలువుటద్దము చూచి తిలకంబు దిద్దె నె
మ్మొగమున కొకవింత ముద్దు గులుక
జవ్వాదిపదనిచ్చి క్రొవ్విరుల్ముడిచెఁ బె
న్నెఱివేణి కొకవింత వారువు లెసఁగ

తే. మఱియు నిలువెల్ల నొకవింత యొఱపు నెఱప
నింటఁగలచొక్కటపుసొమ్ములెల్లఁ దాల్చి
వినయలజ్జాభయంబులు నెనయఁ బ్రాణ
నాథునకు మ్రొక్కి నిలిచె నానలినయన. 226

తే. అంతనతిలోకచారిత్రుఁ డగుసుపుత్రుఁ
డతివినయభక్తి తాత్పర్యయుతము గాఁగ
పితబుధాశ్రితగురుపురోహితులతోడ
జనకుకడ నిల్చి సాష్టాంగవినతిసేయ. 227

ఉ. ఎత్తి దృఢాంకపాళిఁ గదియించియు నిన్నటి యర్ధరాత్రి నీ
చిత్తజరూపుఁ డీయబలచెంతఁ దమిన్ని దురించుచున్న వాఁ
డిత్తఱి నన్నుఁ జేరె భయ మించుక యేనియు లేక వీని దు
ర్వృత్తిసువృత్తులేనెఱుఁగు నెట్టులొకో యనిసంశయింపఁగన్.

క. కులవృద్ధు లప్పు డాతని
కళయొఱఁగి భవత్ప్రియాణకాలంబున నీ
కులకాంతాతిలకంబీ
యళికచ నెలమసలియుండు టది యెఱుఁగవొకో 229

తే. అంత నీశ్వరుకరుణాస్తి ననుదినప్ర
వర్ధనంబైన తద్గర్భవనధి వలన
నవతరించె నితండు నీయాఁరసుండు
కనుఁగొను మటన్న సంతోషకలితుఁ డగుచు. 230

క. సతిపాతివ్రత్యంబును
సుతునిగుణాఢ్యతయుఁ దెలిసి చుట్టపువారల్

మతి సమ్మతించునట్లుగఁ
జతురుండై మెలఁగెఁ నతఁడు సరసీజాక్షీ. 231

తే. ఇ త్తెఱుంగున మన సెట్టి యింటిమీఁది
బాళినైనను నిసుఁజూచు బాళినైన
నింతలో వచ్చె నేని నీవింట లేమి
కేమనుచు బొంకఁగలవు పూర్ణేందువదన. 232

క. ఈకథ వింటివి గద య
స్తోకమతిని దెలిసికొమ్ము సూత్రప్రాయం
బై కనుఁగొన నయ్యెడు కా
ర్యాకార్యము లని వచింప నటువేగుటయున్. 233

క. తెక్కలు విదిల్చి లావులు
ముక్కుకొనం దువ్వి మోదమునఁ గంధరముల్
మిక్కిలి దిక్కుగనుంగొనఁ
గొక్కురొకో యనుచుఁ గోళ్లు కూయం దొడఁగెన్. 234

క. ముడిఁగె దొగ లడఁగె తిక్కలు
విడిగెఁ బయోజమ్ము లుడిగె వెన్నెలటుగ్రుం
కడిగె నెలవడిగెఁ గత్తిం
గడిగె మరుం డినుఁడు తూర్పుకడఁ బొడమునెడన్. 235

తే. అంత నయ్యింతి యింత యంతనఁగరాని
వంతఁ దన యంతిపురిఁ జేరి కంతునిసిత
కుంతహతిఁ గొంతగుంది సాయంతనా ప్తి
నెంతయు దురంతవిరహసంక్రాంత యగుచు. 236

సీ. మెఱుఁగంచు కమ్ములు నిరసించు మితిలేని
వెలనొప్పు మణుల కమ్ములు ధరించి
సూలచేకటు లొకమూలవైచి సిరాజి
గనుపుల గళ్ళచేకటులఁ దాల్చి
యక్కచె వాదుల యరతుబొట్టట వెట్టి
పుత్తడి మెడనూలి బొట్టమర్చి
చిఱుతపొప్పళిరోసి సరిగంచుపసరు పొ
ప్పళికుచ్చెల చెఱంగు వలువగట్టి

తే. నేస కొప్పునఁ గపురంపుచిత్రకంబు
గళమునఁ గుచాద్రులను దళ్కుగందవొడియు
వలవు గులికెడు సింగార మొలుకముద్దుఁ
జిలుకకడ నిల్వో గోమటికులుకులాఁడి. 237

తే. చెంతనిటు నిల్చియున్న యక్కాంతఁ జూచి
చిలుక యొకవార్త వివరింపఁ దలఁచినపుడె
కలికి నన్న పుడారాజతిలకుఁగూర్చి
మిగుల నుపకార మొనరింపఁ దగుననుండు. 238

ఉ. కాంతరొ యెట్లు కాఁదగిన కార్యము లట్లగు మున్నళావతీ
కాంతకు మోహనాంగు నుపకాంతుని నమ్మణిమండనశ్రీమా
కాంతుని నేనె కూర్చి యుపకార మొనర్చితి నే తలంపనొ
క్కింతయు నంతరాయ మగునే విధివ్రాసినవ్రాత కిమ్మహిన్.

రెండవకథ.

వ. అది యెట్లంటేని వినుమీ ప్రకారంబునకుం దగిన జగద
సాధారణం బగునొక్క గాథకలదు వివరించెద నిది సావ
ధానంబుగా నాకర్ణింపు మని యిట్లనియె. 240

క. కమలాకరమను నొకపుర
మమరు సురవ్రజనుతధ్వజానీకమరు
ద్భ్రమదభ్రచయప్రమదా
సమదామకటాక్షజనితసూనశరంబై. 241

ఉ. ఆపురి రాజ్యలక్ష్మి కిరవై మణిమండనుఁడేలు రూప రే
ఖాపరమస్థుండు చతురబ్ధిపరీతధరాధురంధరా
రోపభుజార్గళుండు చతురుండు సమస్తమదాభియాతిసం
తాపకరప్రతాపుఁ డొకనాఁడతఁ డెంతయు సంతసంబునన్.

క. ఒక చక్కఁ జక్రసమకుచ
లోకదండం దండనాథు లోకచో శకచో
శకళింగ వంగ గూర్జర
కురు నృపుల్లొలువ నిండుకొలువగువేళన్. 243

ఉ. కొమ్ములమ్రోయ మంటితమకుల్వెస బోరుకలంగఁ బార్శ్వ
భాగమ్ముల నల్ల నల్ల ప్రజ గ్రమ్ముకొన న్వెస జాగిలంపు మొ
త్తమ్ములు ముంగలన్నడువ దర్పమెలర్పఁగఁ జెంచుపాళెగాఁ
డమ్మను జేంద్రు కొల్వునకు నచ్చెరువందఁగ వచ్చెఁ జెచ్చెఱన్.

తే. కుఱుచవగ కేలుగవమోడ్చి కోరసిగయుఁ
గూడ నొమ్మును మోఁకాళ్లుగూడ వంచి
కొలువు దొరలించుక హసింపఁ గువలయేంద్రు
చరణకంజమ్ములకు మ్రొక్కి చక్కనిలిచి. 245

సీ. నివ్వరిప్రాలు తేనియ పాలపండులు
కారెనుములపెర్గు చాఱపప్పు

పునుఁగుఁజట్టంబులు పునుఁగు కస్తూజవాజి
కస్తూకస్తురి పచ్చకప్పురంబు
నేకలంబులకోఱ లేనుంగుకొమ్ములు
బురుడుదింకలు పెనుపులుల గోళ్లు
హారిచ యీాకలు నెమ్మిపురి జొంపములు తెల్ల
సవరము ల్లల్లులు జాగిలములు

తే. పిగిలిపిట్టలు డేగలు బెట్టుడుతలు
పట్టుజిట్టలు ఫణిఫణాభద్రకుంభి
కుంభవరదంష్ట్రిదంష్ట్రికాకోటిగళిత
కలితముక్తాఫలంబులు కాన్క చేసి. 246

తే. సామి నావిన్నపము విని సారి వెడలి
యొక్కమలచెంత గడెతడ వున్నఁజాలుఁ
జెండు బెండాడి మెకముల బెండు పఱిచి
దేవరకువేడ్క వుట్టింతు దేవునాన. 247

క. అని విన్నవింప వినియ
మ్మనుజేంద్రుఁడు సభహుమానమహిమఁ బులిందుం
బనిచి నిజాంతగపురికిం
జని యాఖేటకవిధాన సత్వరమతియై. 248

సీ. పసరుపట్టుహిజారు మిసమిసలుఱుతకా
లైఱుగు టంగికి వింత యొఱపు నింపఁ
గాశ్మీరపంకసంకలితాంగదీధితు
ల్కప్పదుప్పటికిఁ జెంగావు లీన
జాళువాజిగి బిరాసరిపెణల మెఱుంగు
చిలుకతాళికి నొక్క సిరి యొసంగ

సిగతాయెతులనిగ్గు జిలుగు తాపిత సన్న
సరిగ జంటకుళాయి కొఱపు నెఱప

తే. నుదుటఁ గస్తురిరేక వీనులఁ గిరీటి
పచ్చరాపోగులుఁ గృపాణి పాణి నలరఁ
బాదముల జీవదంతపుఁ బావలూఁది
రాజకందర్పుఁ డంతఃపురంబువెడలె. 249

తే. సరిదొరలు దండ నొరయ నాస్థానమండ
పమున నిలుచున్న యంతలోఁ బాదరసము
జోక గలతేజి నిండుసంజోకఁజేసి
యెదుట నటు దెచ్చి నిల్పె సాహిణి యొకండు. 250

క. మనమలరఁగ నత్తురగముఁ
గని కనుదమ్ములనె మ్రొక్కి కర్ణపుటరసా
యనసోవిదల్ల సాహో
నినదం బెసఁగంగ నెక్కి నృపుఁడు నిపుణుఁడై. 251

సీ. భేరీమృదంగశంఖారావములు మ్రోగ
ధ్వస్తవార్ధటుల దిక్తటము ల్ద్రువ
బిరుదకేతనపరంపరలు శిలోత్తాల
తాలవృంతములతో మేలమాడఁ
దెల్ల పావడల దీధితులు ముక్తామణి
చ్ఛత్రకరుచులపైఁ జొకళింప
సాంబ్రాణి పొగలు నిచ్చలపు ధూమ్రంపుఁ ది
త్తుల దుమారములతోఁ గలసి మెలఁగఁ

తే. జామరద్వయచలనసంజాతవాత
కందళేంబులు వదనారవిందఘర్మ
కణము లడఁపఁగ వెడలె నల్లడలఁ గదియు
సేనతోనద్ధారాసునాసీరుఁడంత. 252

వ ఆఖేటసమయసముచితసముత్సాహసన్నాహబహువిధచమూ
సమేతుండై చనునప్పుడు. 253

సీ. వంకులు గుదియలు వలత్రాళ్లు మ్రోకులు
బిసలు మాఱుమ్ములు పెద్దవిండ్లు
పచ్చకట్టెలగురు ల్బలుతుపాకులు నెద్దు
లేనుంగులు సివంగు లిట్టిపోతు
పిడుకకుంపటు లాకుతడికెలు ప్రోగుత్రా
ళ్వాడిగొడ్డండ్లు మవ్వంపుటురులు
పాఁదిగువ్వలు మోటుపలకలు పోటుగుం
జలు చిక్కములునురుల్జాగిలములు

తే. బిగురుగండెలు గాలపుఁజివ్వెదురు
లాదియగుసాధనంబులు నలవరించు
కొని హుటాహుటి నడలతోఁ బినుఁగులెల్లఁ
గదిసి నడిచిరి యమ్మహీకాంతునఱుత. 254

వ. అప్పు డప్రతిభాప్రభావుండై. 255

సీ. మంజులద్రుమలతాకుంజపుంజస్థలీ
ఘటఘటార్భటిలుతత్కటికులంబు
బహుమహీధరగుహాగృహావినిర్ద్రమ
ద్రానిర్యదురుమృగేంద్రవ్రజంబు

గండమండలవినిర్గతగళద్గంధాను
చరదళిప్రోల్లసత్కరిఘటంబు
సరభసోద్ధతపరస్పరహతాహతభగ్న
ఖురవిషాణోగ్రకాసరబలంబు

తే. చండతరఘోరశార్దూలసంఘ చటుల
చంక్రమక్రమదృగ్గాత్రజాతహరిణ
థావనం బగు నొక్కమహావనంబు
మన మలరఁ గాంచి చొత్తెంచె జనవిభుండు. 256

తే. పాలము చోపుడు వెట్ట నన్నెలవరులకు
సెలవొసంగిన నృపమౌళిచిత్తమెఱిఁగి
చెంచు లాఖేటక్రియాచుంచు లగుచు
నట్లు లొనరింప నప్పు డత్యద్భుతముగ. 257

మ చకితేభంబు సముద్యమన్మృగమనాశ్వాసవ్యథాకీర్ణగం
డక మత్యంతహతాల్లుఠద్ధనయమాఢౌకాయమానస్థలా
వృక మాక్రోశనకృన్మృగేంద్రము రణద్భీభత్సకృత్కోలము
త్సుకభిద్భావతరక్షువైగహన మచ్చో ఘూర్ణతం జెందఁగన్.

సీ. వడిగాలివడి నిల్వ వసపోక బలితంపు
సరిపెణ ల్దునియ వేసరక నిగుడుఁ
బక్కెడ సడలించుపర్యంతమును దాళ
కతులరోషాప్తి నిట్టట్టుఁ బెనఁగుఁ
బదియు నిర్వదియు ముప్పదియు నల్వది చొచ్చి
కదుపులు చెదరఁ జీకాకు సేయుఁ
గటికి నెత్తురులతోఁ గంద లుర్లి పడంగఁ
జేరి పంగులపాల చేర్లు గఱచు

తే. నేలికలు వెంట వెస నంట నేపు రేఁగి
కోపు మీఱి జవోద్వృత్తిఁ గూడఁ బఱచి
యెందుఁ జొచ్చినఁ జొరనీయ కీడ్చి తెచ్చి
సలుగులనుగూల్చెనొక కొన్ని జాగిలములు. 259

తే. భటుఁ డొకఁడు వింటఁ జుఱుకంటఁ బంది నేయ
మిట్టిపడి మించు మెఱసిన ట్టక్లె తూఁటి
యది భయదఘుర్ఘురారావ మడర నతని
రెండుతొడలును వెసఁ గత్తిరిలఁగఁ జంపె. 260

క. కొంతాన నొకఁడు బెబ్బులి
గొంతానం *గ్రుచ్చి మెచ్చుకొని తను దెలుపఁ
వంతుకుఁ గడువడి నొకఁడొ
క్కింతయు బెదరక పిడెమున నెలుఁగుం బొడిచెన్. 261

క. బొతేయవడ వేఁపు లొకకిటిఁ
గఱచి కఱచి కూల్చెనపుడు కండలు ప్రేవుల్
మెఱయఁ దమయేలికలకుం
గుఱిమేరయుఁ బాళ్లమర్చుకొనుపొంకమునన్. 262

సీ. వల చంగునను దాఁటి వడి నేగు నొకలేటి
కొంకి కొంకక త్రొక్కి కూల్చె నొకఁడు
కలగుండు వడ రొప్పిగవినుండి కుప్పించు
పులి గుండెలవియంగఁ బొడిచె నొకఁడు
పాదహత్తుకొని సమున్మదవృత్తిఁ జనుహత్తి
కొమ్ములంటఁ బెకల్చి కొట్టె నొకఁడు

---

* బిడిమి మెచ్చికొనఁ జేసినచోట—శబ్దరత్నాకరము.

పేరెండ నొకకొంత నోరెండుకొనియుండు
గండభేరుండంబుఁ గదిమె నొకఁడు

తే. వెండియు నొకండు నిశితోగ్రమండలాగ్ర
చండతరధారసుద్దండశరభకాండ
శశగవయఖడ్గముల నెల్లఁ జక్కఁ జేయఁ
గండ లుకులఁగఁ గడుదులఁ జెండె నొకఁడు 263

క. ఈరీతి వేఁటకాండ్రని
వారణమృగపక్షి నెల్ల వడిఁ దఱిమెడిచో
ధీరుఁ డలరాజచంద్రుఁడు
గోరుకు లెసకొలుప సుభటకోటులకంటెన్. 264

మ పులులం ద్రుంచికడుందులందునిమిదుప్పుల్నుగ్గుచూచంబులై
పొలియం జేసి వరాహసంఘముల రూపుల్మాపి సింగంపుగుం
పులనెల్లం దెగటార్చి యేనుఁగులతోఁ బోరాడి భల్లూక మం
డలి నిట్టట్టొనరించియుండునెడ దండన్విస్మయంబొప్పఁగన్.

ఆ. ఒక్కనక్క వల గతుక్కునఁ గొఱకి తా
నవలఁ జనఁగ వెంటఁ దవిలె బలము
వసుధ నక్కఁ గన్నవాఁ డెల్లవేఁటకాఁ
డనెడువార్త నిక్కమయ్యె ననఁగ. 266

వ. అట్టి యెడ. 267

ఉ. కోఱలు చప్పరించి కనుగొల్కుల నిప్పుకలొల్క నల్కమై
బోరున రొప్పి పైఁబడినపోతరపుంగిటి నొక్కకేలున
న్మోరట బిగ్గఁ బట్టి దృఢముష్టిహతి న్వడినొంపఁజూచి కే
ల్జాఱుటఁ బాతె నమ్మెకము జాగిలము ల్వాస వెంటనంటఁగన్.

ఉ. వాలి నృపాలమౌళి చతురంగబలంబుల ప్రాపు గోరకం
జాలపరాక్రమించి జవసైంధవము న్వాడిఁ బోవ నూకిత
త్రోక్కలముపెంటనంటిచనఘోరపనిస్వేసమాయమయ్యెఁగాఁ
బోలు ననంగ నమ్మెకము పోవుటకున్మది జింతనొందుచున్.

క. మును వెనుక తెలియ కత్తతి
వనమండలిఁ దిరుగునతని వరవీరభటు
ల్మనుఁ జూడుఁడు ననుఁ జూడుం
డనువారలు వెంట నంట నర్వ్వాలు గామిన్. 270

సీ. దుర్దమసమ్మర్ద్దకర్దమస్థలములఁ
జనరాక మదసామజముల డించి
చటులనికుంజపుంజములఁ గాలాడని
కతనఁ గంఖాణసంఘముల నునిచి
తండోపతండమై గండోపలము లుండు
పథములందుఁ గొలాగుబండ్ల నాఁగి
వంకలౌ నలువంక లంకమల్లాఁట
సమకూడమికి నందలములు డిగ్గి

తే. దారి తెలియక ఘోరకాంతారభూమిఁ
జెట్టు కొకఁ డైరి యారాజసింధురంబు
పాలుపుఁ గనుఁగొనవలసి యుమ్మలికవొడమ
నక్కడక్కడ సామంతు లరసి యరసి. 271

క. కలగుండు వడి పాలంబున
నిలువంబడి మ్రాఁకులట్లనే యున్నతఱిఁ
జలరుహాబాంధవుఁ డస్తా
చలశిఖరముఁ జేరె నంత సంజ జనించెన్. 272

సీ. కకుబబ్బముఖులకుఁ గస్తూరిపూఁతలై
భూభృదౌఘముల కంబుదము లయ్యె
భూరి ఘోరారణ్యములకు గజంబులై
యారామములకుఁ బికాళు లయ్యె
హర్మ్యపఙ్క్తులకు నిర్మధూమరేఖలై
వరనదంబులకు శైవలము లయ్యె
భవనంబులకు నీలిపట్టు మేల్కట్టులై
కొలఁకుల కెలదేటిగుంపు లయ్యె

తే. ననఁగ సకలజగద్భీషణాయమాన
లీల వన్నియలను నొక్క నీలిమ్రింగె
ననుట నిజమై యశేషవర్ణాంతరములఁ
గప్పుకొని యొప్పు చిమ్మచీఁకటులు నెఱసె. 273

వ. అంత. 274

చ. పరువడి భేకము ల్మూఁయఁ బ్రాగ్దిశనుండి కడంగి తెమ్మెర
ల్నెరయఁదళుక్కటంచు నడునింగిఁ గడుమ్రెయ్యఘనౌఘ
ముల్, తఱుచుగ దక్షిణం బొరయఁ దత్తృణలక్షణము ల్గణించి
నేఁ, డరయ మహోగ్రవృష్టి గురియంగల దంచు నృపాలుఁ
డెంచఁగన్. 275

సీ. గళదనర్గళగళద్గళదుద్ధతధ్వను
ల్గిలకొట్టి మండూకములు చెలంగ
ధగధగత్ప్రజ్వలత్పటుతటిల్లతికాళి
మిసమిస నైఱసి యాకసము నిండఁ

జటచిటార్భటిసముద్భటనిరాఘాటసం
ఘటనమై కరక లొక్కటను రాల
ఘుమఘుమారావసంకులకులాచలగుహా
కుహరమై పెనుగాలిగుంపు వీవఁ

తే. బెళపెళారని బెడిదంపుఁబిడుగు లురల
ఘనఘనాఘనసంఘము ల్గ్రమ్ముకొనఁగ
ఝల్లుఝల్లునఁ బెనుజల్లు చల్లుచుండ
బోరుబోరున వర్ష ంబుధార లురిసె. 276

వ. వెండియు నయ్యఖండతరధారాపరంపర లొండొండ మెండు
కొని వసుంధరామండలంబు బెండుపడఁ గురియుచుండ
మహీధరశిఖరశిఖాభ్యంతరబిలం బొందు లురిలి పడు
బృహచ్ఛిలాతండంబుల మహారావంబునకు గహ్వరీస్థలసింహ
కిశోరంబులు గర్జించు కహకహారావంబులకు వెఱవక
యఱిణ మహానిష్పేషసంరభక బ్రహ్మరక్షోగణంబుల దురా
క్షేపణంబులకు భీతిలక శాకినీడాకినీ ప్రముఖ బహువిధ
భూతబేతాళగణంబుల కోలాహలంబులకుళింపకయ మ్మహా
రాజమార్తాండుండు కరాగ్రనిశిత శౌక్షేయకంబు నొఱ
వెఱకి జలిపించినం బొడము ధగద్ధగాయమాన ప్రభాపటలం
బులకుఁ దోడుసూపు విద్యుల్లతానికాయంబులవలనం జెట్టు
గుట్టల సందులం దెరువు కనంబడ నక్కుఱుంగట నొక్క
వటమహామహీరుహంబుం జేరం జని. 277

ఉ. ఆనృపపుంగవుం డటు మహాతరుమూలము డాసి తేజి నెం
తే నికటోర్వి డిగ్గి సముదీర్ణపరిస్ఫుటఖడ్గపాణియై

తానపు డేపున "న్వీపది ధైర్య మథాభ్యుదయే తు మే"తి వా
ర్తానిపుణస్థితిం ధృతిధురంధరుఁడై యొకఁ డుండె నెమ్మదిన్.

తే. ఆదిగ ర్భేశ్వరుండైన యవ్విభునకు
మ్రానుపడి మేను బహ్యంతరగ్లాని నొంది
కన్నుగూ ర్కెడునంత నగ్గహనభాగ
మేలు బేతాళుఁ డతిదుర్ని రీక్షుఁ డగుచు. 279

క. అనర ప్రచార మమితం
బనుపమగాఢాంధకార మతిఘోరతరం
బనఁదగు మత్కాంతారముఁ
గననోపునె నుదుటఁ గన్నుగలవాఁ డైనన్. 280

వ. అని యనేక రోషానలజ్వాలాభీల వికటీకృత భ్రుకుటీలతా
కుటిల వదనుం డగుచు నచ్చోటికిం గదసినతనిం గనుంగొని
తదీయావయవంబులం గననగు సార్వభౌమముద్రికాముద్రి
తంబు లైన సాముద్రికంబుల నిరీక్షించి సకలశుభలక్షణ
లక్షితుం డితం డెవండో యని తనమనంబున వితర్కించుకొని
స్వకీయానుచరులతో ని ట్లనియె. 281

ఉ. ఈసుకుమారదేహుఁ డిపు డీవని నుండ నుపేక్షచేసినం
దోసమువచ్చు మీరితనిఁ దోడ్కొనిపోయి చిరత్నరత్న శో
భాసమమైన యొక్క నృపహర్మ్యమునం బవళింపఁ జేసి సం
త్రాసము చెందకుండఁగొనిరండు ప్రభాతమువచ్చునంతకున్.

వ. అని నియోగించిన నంగీకరించి యతనిం గ్రహించుకొని
తదీయపరిచారకులాక్షణంబ శాంబరీవిడంబనంబునం గుకురు

కరూశ కాశ్మీర మగధ మత్స్య మాళవ మహారాష్ట్ర సౌరాష్ట్రాది బహువిధదేశంబు లవలోకించుచున్నంత నక్క లింగమహీమండలంబున. 283

క. కటక మనఁదగు నొకానొక
పుటభేదన మహితహృదయ పుటభేదనమై
కటకలిత దానధారా
స్ఫుటకరకరటీసహస్రములఁ దనరారున్. 284

క. అందు వెలుఁగొందు నయనా
నందం బగు రాచనగరు నముచిభిదుపలా
మందపరిస్పందరుచిం
గ్రందుకొనినసౌధమొకటిఁ గని యాలోనన్. 285

చ. చికిలికిరీటిపచ్చల రచించిన చిల్కలకోళ్లి నంద మా
సకినెలపట్టెమంచమున శయ్యపయి న్సుఖనిద్రఁ జెంది యిం
చుక తనుఁ దా నెఱుంగకను జొక్కెడు తన్నృపు నల్లుఁ
డైన పెంఫ్లికొడుకు నేచి చూచి యవలీలమెయిం గడనుంచి
యచ్చటన్. 286

తే. లీల మణిమండనుని బవళింపఁజేసి
కడకడల నుండునంతఁ దత్కటక మేలు
చారుచంద్రమహారాజచంద్రతనయ
కూర్మి మెఱయఁ గళావతీకోమలాంగి. 287

క. ఆరాత్రి పెండ్లి యగుట న
పారమహావిభవ మొప్ప బలవైరినిభుం

జేరుటకు నిజవయస్యా
ప్రేరిత యై మితము లేని శృంగారమునన్. 288

సీ. చలువ దువ్వలువకుఁ జ్చెలయంచు ముత్తెము
లదనఖప్రభకు సలాము సేయ
ఱవికకట్టడపు దోరపుఁ నిగ్గుజంటీలు
తనులతాద్యుతికిఁ గైదండ యొసఁగ
సొగసు నిద్దపుఁగమ్మమగఱాలధళధళ
ల్పబలాశిరుచికిఁ బరాకు దెల్పఁ
గమ్మనెత్తావి చొక్కటపుఁ గస్తురిబొట్టు
చికురసందీప్తి కిచ్చకము వలుక

తే. రవల మట్టెలసద్దు దుర్వారపాద
కటకనినదంబు మొలనూలుగంటరొదలు
నడఁచి కొనలేని నడలతో నధిపుఁ డున్న
కేళిసౌధంబు గదిసె నక్కరవాణి. 289

తే అపుడు తనవెంట వచ్చు వయస్యలెల్ల
నొక్కొకనెపంబుననె యొక్కరొక్కరుగ
వసుమతీంద్రు నిరీక్షించి ముసుఁగుతోడ
నిదురవోవంగఁ జూచి యన్నీలవేణి. 290

క. ప్రాణేశ్వరుండు కడునిం
ద్రాణత నున్నాఁ డిదేమొ తనకన్నులకు
న్రాణింపనొ యితనికి మగ
పోణిమియే లేదొ యనుచుఁ బొక్కుచు మదిలోన్ 291

ఉ. అండజయాన కూర్మివిభునండన యొక్క తివాసు మీఁదఁ
గూర్చుండి విపంచి మీటుకొనుచుండెడు నంతట నవ్వసుం

ధరా, మండలనాథమౌళిమణిమండలుఁ డొయ్యన మేలు
కాంచి యుద్దండత దండనుండెడు లతాలలితాంగి నొకింత
చూచినన్. 292

ఉ. అగ్గజగామినీమణి ముఖాంబుజ మించుక వాంచి తమ్మివూ
మొగ్గల నేలు వూపచనుముక్కులఁ బయ్యెదఁ జక్కఁ జేర్చు
చుం, దిగ్గున లేచి నిల్చి యువతీమక రాంకశుభావతారు స్రన్.
మ్యగ్గుణవారు నానృపకుమారుఁ గనుంగొన నాతఁడాత్మలో

క. ఈరామామణి యెక్కడ
నీరత్నవిచిత్ర సౌధమెక్కడ నిటకేఁ
జేరుట యెక్కడ నని యని
వారణను మహాద్భుతప్రవర్తన మతియై. 294

ఉ. ఈమదిరాక్షినేలు విభుఁ డెవ్వఁడొకో ననుఁజేరఁగారణం
బేమియొ దైవమా యనిన నెంతని మెచ్చెదఁ దెల్లవాతిన
న్నామక భాగ్య మెట్లయిన మంచిది నేఁటికి దీనితో రతి
శ్రీమహనీయవైభవముఁ జెందెద నంచు వినిశ్చితాత్ముఁడై.

తే. అలజగన్మోహనాంగి నొయారమెసఁగఁ
జూచి కడుదిట్టయగునట్టి రాచపట్టి
చెట్టవట్టి నిజాంకంబుఁ జేర్పఁ జూచు
నంతనయ్యింతి విభుతను శ్రాంతిఁ దెలిసి. 296

క. కుందనపు బిందియలనిర
వందిన పన్నీట జలక మారిచి బిలుఁగుల్
పొందుగ నమర్చి నృపసం
క్రందనునకుఁ గలపములఁది కడుభక్తిమెయిన్. 297

క. సారతరంబుగ మధురా
హారంబుల నానవాల నధికతుథార్తిం
దీఱిచి వేగమె రాజకు
మారుని కాతరుణి యాకు మడుపు లొసంగెన్. 298

తే. సరసురాలైన యలచారుచంద్రతనయ
నెలమి కళలంటి యలరించి యలవరించి
ప్రౌఢతర బాహ్యాసురతసంబంధములను
బొరవశ్యంబు నొందించి పార్థివుండు. 299

సీ. పూవుగుత్తులవంటి పూపచన్నులు గోళ్ల
నదిమినఁ గిచకొట్టు నట్టివేళ
మెఱుఁగనంటులవంటి చిఱుదొడ ల్పుడికిన
నంగంబు పులకించు నట్టివేళ
మృదుపల్లవమువంటి రదనాంశుకము పంట
నంట నొక్కినగెంటు నట్టివేళఁ
బొన్న కొవ్విరివంటి పొక్కిలిగిలిగింత
లలరింపఁ బిట్టాడు నట్టివేళ

తే. నదరనీయక యక్కున నదిమి చెక్కు
చిదిమి నెమ్మోము మోమునఁ జేర్చి బుజ్జ
గించి యుపలాలనారతిక్రీడవలనఁ
మగువ నలరించె నారాజమన్మథుండు. 300

క. అంత నవరసికుఁడగున
క్కాంతుని మన్ననలవలన గడిదేఱి వెసం
గాంతామణి తనమదిలో
నెంతయుఁ గసివోని వలపు పొచ్చినకతనన్. 301

ఉ. చెక్కిలి నొక్కిన న్మగుడఁ జెక్కిలి నొక్కు రదచ్ఛదా ప్తిఁ బ
లొ్నక్క చుఱుక్కునఁ నెవ్వెసఁగనుంగొనుఁ గ్రూరకటాక్ష
దీ ప్తిఁ జెఱకు్కనఁజేర్చి గుబ్బచనులంటఁ గవుంగిట నెత్తు
నప్పుడా, చక్కెరబొమ్మ మార్మలయు చైవులకు న్విభుఁడుల్ల
సిల్లుచున్. 302

సీ. కొఱికిన మడుపుటాకులు మోవి కందిచ్చి
యధరాధరము పంటనంట నొక్కి
కిచకొట్ట బకదారి కివకివ ల్చెవిఁగుల్కి
కుదురుగుబ్బ లురంబుఁ గదియఁజేర్చి
యతులితోత్కంఠఁ గంఠాశ్లేష మొనరించి
బహుబంధసురతసంభ్రమముఁ జూపి
పారవశ్యసుఖానుభవసంపదలఁ దేల్చి
యుపచారములఁ గొంత యుబుసుపుచ్చి

తే. వలచి వలపించి జీవితేశ్వరునికేలి
మెచ్చి మెప్పింపఁ జాలి యమ్మినయనయన
యండఁ బాయనిచో మణిమండనుండు
వెసఁ బునారతరతిసౌఖ్యవిభవుఁడైన. 303

చ. పులిపులియయ్యె నంగలత పొక్కె సుధాధరబింబ మింతికి
న్నలినలి యయ్యెఁ గౌను జఘనస్థల మెల్లను నజ్జునజ్జునై
గులగులయయ్యె గబ్బినుగుబ్బలు ముద్దుమొగంబు వాఁడె
గెం,దలిరుకటారివాని బెడిదంపు దురంబు విభుం డొనర్పఁ
గన్. 304

తే. రసికశేఖరుఁ డారాజు రాజవదన
కందికుందిన నెమ్మోముకళ లెఱింగి

కడుఁ బ్రియమెలర్పఁ గౌఁగిట నిడుముకొని సు
ఖానుభవలీలఁ బవళించె నంబుజాక్షి. 305

ఉ. అత్తఱిన త్తలోదరి రతాంతపరిశ్రమమొందఁ గావునం
జిత్తజువంటి నాయకుని చెక్కునఁ జెక్కు నురఃస్థలంబునం
గుత్తములైన గబ్బిచనుగుబ్బలుఁ గంఠమునం గరాబ్జముల్
హత్తుకొనంగఁ జేసి చెలువార వెస న్నిదురించె నంతటన్.

క. తెలతెలవాఱుటఁ గని ని
స్తులధృతి బేతాళభటులు తొలుతటి మగనిం
జెలిప్రక్కనునిచి సామ్రా
ట్కులమణి మణిమండలేంద్రుఁ గొని చని రబలా. 307

క. అని తెల్పునెడఁ బ్రభాతం
బెనయుట రవిరథతురంగహేషారవమో
యనఁ బటురవము సెలఁగె
న్వీని చింతాక్రాంత యగుచు వెస నిలుసేరెన్. 303

క. ఆకాంతామణి కుముద
వ్యాకోచంబెసఁగు వేళ నలనాఁడు ధరి
త్రీకాంతుఁ జేరనరుగుట
కేకమతిం బిలుకఁజేరి యిట్లని పలికెన్. 309

ఉ. ఓమకరందబిందునికరోపమరమ్యసుగంధమాధురీ
శ్రీమృదువాణి కీరకులశేఖర యల్ల కళింగరాజక
న్యామణివార్త యే లెఱుఁగునన్వీనయెన్ను దన్మనోవిభుం
డేమి యొనర్చెనో యెచటి కేగెనొకో మణిమండనుం డొగిన్.

క. అని పల్కఁ బిల్కదొర యి
ట్లనియెం బలి మేలు జాణవౌదువటంచున్
వనితారత్నంబున కా
వనితామణిమండనుండు వడి నేగుటయున్. 311

తే. మెల్లనె కళావతీసతి మేలుకాంచి
ప్రక్క వేలొక్క మగఁ డున్న బాగుఁ దెలిసి
యక్క యిది యేమి చోద్యమో యనుచు మిట్టి
పడి కకావికలై యొండుకడకుఁ జేరి 312

క. పువ్వారుఁబోణి మదిలో
నెవ్వెఱపడి చూచుచుండ నృపుఁ డుపవడమై
జవ్వాడులతిక యో యన
నవ్వెలఁది వడంకఁ జూచి యతఁ డిట్లనియెన్. 313

క. మదనాగయాన మగతు
మ్మెదయంటిన కమ్మదమ్మి మెఱుపుగలిగియు
న్నది నీముఖాంబుజంబిది
కొదవగదా క్రొత్త పెండ్లికూఁతున కనుచున్. 314

సీ. చికిలి చందురుకావి చిగురాకునునుమోవి
నంటిన మొనపంటి గంటుఁ జూచి
నెఱికురు లెచ్చరి క్రొవ్విరిసరు ల్వసివాడ
నొప్పు దప్పిన గొప్ప కొప్పుఁ జూచి
వలిచన్నుగవ యిక్కువల మిక్కుటంబులై
గుదిగొన్న నెలవంకగుంపుఁ జూచి
తెలివాలుగల డాలుగలసోగకనుదోయి
నింపుగుల్కెడు నిద్రమంపుఁ జూచి

తే. యిది సదాచారమే రాజసదన మిదియె
యిది కులాంగనయే యంచు మది నొకింత
సందియము దోప నారాచచంద మామ
యాగ్రహోదగ్రవిగ్రహుం డగుచు ననియె. 315

తే. నీజనని పుణ్యజనవర్ణనీయసాధ్వి
నీజనకుఁ డెన్న నభిమాననియతధనుఁడు
నీనగరు పోతుటీఁగకు నిలువరాని
దయ్యె వెల్లాటకత్తె వీవౌట యరిది. 316

శా. నీజాడల్గని యోర్చుకోఁ దగునటే నీలాహివేణీ మహా
రాజశ్రీజన మీవగ ల్వినిన నారా యంచు ని న్నెత్తుచే
యేజాతి న్నినువంటి దంట గలదే యిద్ధాత్రిలో నంచు వి
భ్రాజన్మానధురంధరుండు నృపుఁ డుగ్రవ్యగ్రరోషాత్ముఁడై.

క కుఱుచవగ చిక్కటారిం
బరికింపక గొంతుచిదుము పనిఁ దలఁచి నరే
శ్వరచంద్రుఁ డాతలోదరి
కురు లొయ్యన నొడిసి పట్టుకొనియె లతాంగీ. 318

తే. అప్పు డాబారి గడతేఱినగు ప్రయత్న
మెట్లు చింతింపవలయు రాకేందువదన
యడుగు దప్పినచోఁ దప్పుఁ బిడుగటంచు
నొడువ మును విందువే కద పుడమిలోన. 319

చ అన విని మందహాసరుచిరాస్య ప్రభావతి వల్కె నీవగ
ల్గని విని యున్నవారి నడుగందగు నోళుకసార్వభౌమ యే

మనఁగలదాన నీవ కలయర్థముఁ దెల్పు మటన్నఁ గీర మి
ట్లను నలభూభుజంగవరు నంగన యప్పు డవార్యధైర్యయై.

క. విడు విడువుమనుచుఁ గ్రొమ్ముడి
విడిపించుక బలిమి నొడిసి విభునికరాసిం
గుడుసువలిగుబ్బచన్నుల
నడుమను మొన సేర్చి తెంపునన్వా ల్గులతఱిన్. 321

తే. నృపకులేంద్రుఁడు వెఱఁగంది నెలఁతకేలి
వాలు కడఁ బాఱవైచి యో వాలుఁగంటి
గోల విటువంటి తెగువ నీకేల యనుచు
నెఱికురులు చక్కఁ ముడిచి కన్నీరుఁ దుడిచి. 322

ఉ. లాలనమాచరించి నవలానడుగన్న నృపుతోడఁ బల్కఁ బే
తాళునిబోలు నొక్క పెనుదయ్యము నన్నగలించి పట్టి యా
భీలతనింతచేసి వెఱపించి చనె న్నినుఁ బల్కరింప వా
గ్జాలత చాలదయ్యెఁ గలగంటినొ నెవ్వెఱఁ జెంది యుంటినో

క. నీవే మొకొలయొనర్చితి
వీవగనది సోకుడగుచు నేచఁ దొడంగె
న్వేవేగఁ దత్ప్రతిక్రియఁ
గావింపక యున్న నెట్లు కడచెద ననినన్. 324

తే. అట్టు లగునని తద్దోష మపనయింప
నభయకరమంత్రతంత్రము లాచరించి
రాజబింబాస్యఁ గూడి యారాజునేక
కంతత వహించె నోకంబుకంఠి! యనిన. 325

చ. విని వెఱఁగంది క్రొత్తకథ వింటిని నేఁడిది చిత్రమంచు నె
మ్మనమున మెచ్చునంతరవిమండలమయ్యుదయాద్రిఁజెందినం
గని కనుదమ్ములఁ నిదుర గ్రమ్ముకరా నిలుసేరి ప్రేమన
వ్వనరుహగంధి సంజకడవచ్చి శుకాగ్రణి చెంతనిల్చినన్.

క. మదిరాక్షీ యేతత్కథ
కొదవయగుట తగదు కడమ గూడఁ బలికెద
న్నుదమున విని పొమ్మని య
మ్మదనునిసామ్రాణి పలికె మధురతరోక్తిన్. 327

క. మణిమండనవిభునినభో
మణిచండనిభు న్విభాసమానైకవనాం
గణమునఁనిడి యవ్వీరా
గ్రణులాశుభవార్త యేలికకుఁ దెలుపుటయున్. 328

తే. అతఁ డతనిధైర్యచర్యాసహాయశౌర్య
బహువిధగుణంబు లెంతయుఁ బ్రస్తుతించి
సంధి యొనరించి యమ్మహాసార్వభౌము
ననునయించుట తగుకార్యమని తలంచి. 329

సీ. జనభయంకరసరోషజ్వలికాధగ
ద్ధగదుగ్రరుచుల నెమ్మొగము వెలుఁగ
సకలపిశాచశిఖిరక్షణాక్షీణ
కాక్షేయకము భుజాగ్రమునఁ దనర
శాకినీఢాకినీలోకలోకాతీత
బలపరంపర కెలంకులను నడువ
మనుజకోటికరోటిమాలికాభసితచ
ర్మాంబరంబులు మేన డంబు సూపఁ

తే. గోరమీసలు మిడిగ్రుడ్లుఁ గుటిలతరక
రాలదంష్ట్రాయుగంబు నుత్తాలబాహుజ
టాలజాలంబు నెరయ బేతాళుఁ డపుడు
నిలిచె నాభూవిభునిమ్రోల నలఘులీల. 330

ఉ. అంతకుమున్న యన్నరవరాగ్రణి మేల్కని విస్మయోదయ
స్వాంత మెలర్పఁ గన్నులవెసంబొడసూపుమహాప్రతాపుఁ డీ
యంతకరూపుఁ డీతఁ డెవఁ డంచు మనంబున నెంచునంత న
ప్పాంత వసించి యమ్మహిపవిభు న్వినయోక్తుల నాతఁ డిట్లనున్

క. బేతాళనాయకుఁడనో
భూతలవల్లభ మహాప్రభుత్వము గలని
న్నీతఱిఁ గనుఁగొనుటకుఁ బ్రే
మాతిశయత వచ్చినాఁడ ననిన సుముఖుఁడై. 332

వ. యథోచితప్రత్యుత్థానాభిగమనంబు లాచరించి కుశలంబడిగి
సుఖం బున్న యనంతరంబ యద్ధరిత్రీపాలునకు బేతాళుం
డి ట్లనియె. 333

ఉ ఓచతురాగ్రగణ్య భువి నున్ననరేంద్రులలో భవన్నిభుం
డీచతురబ్ధివేష్టితమహీ న్నహి యంచు జను ల్నుతింప నీ
యాచరణం బెఱుంగక మహాగహనాంగణభూమి నొంటివై
నేచి చరింప నీతి యగునే తగునే యిటువంటి కృత్యముల్.

సీ. అన్యరాజన్యరాజ్యస్థితుం డగువేళ
సరివోర ల్నంధింప దొరయువేళఁ
బౌరులు కనఁ బయల్పచరింపఁ జనువేళ
నారామములఁ గేళి నలరువేళ

సరగున దుర్గము ల్సాధింపఁ జనువేళ
వైరిభూభుజు లెత్తివచ్చువేళ
గుఱు లెఱుంగనిజను ల్గొల్వవచ్చినవేళ
మృగయావినోదా ప్తి మెలఁగువేళ

తే. మండలేశ్వరుఁ డుద్దండదండనాథ
చండభటవీర సామంతమండలంబు
లండనుండక వెస నొంటి నుండెనేని
గొదవ యగునంద్రు నీతికోవిదులు తలఁప. 235

తే. మత్తకరిదండ నెరయైన మావటీఁడు
బుద్ధియెఱుఁగని కొమరుని పొంతదాది
యతులగర్వాంధుఁ డగురాజునండ నా ప్త
మంత్రి యొకవేళ నైనసేమఱుఁ దరంబె. 236

క. బల మనఁగ నృపునిదేహము
బలమునకు న్నృపవరుండు ప్రాణం బగుటం
బలమును నృపుఁడును ధా త్రీ
తలనాయక భేద మనఁగఁ దగునే జగతిన్. 237

చ అనుపమధైర్యశౌర్యనిధియైనృపుఁడైనను జైత్రయాత్రగాఁ
జనునెడ దోఃప్రతాపబలసంఘములం ఘను లైనిజాప్తులం
జనువుఘటిల్ల గొల్లముదుసల్లఁ గులాగతనీతిమార్గవ
ర్తను లగుపెద్దల న్నగరిదండఁ బ్రచండతనుంచఁగాఁ దగున్.

వ. అదియునుం గాక దినదినప్రవర్ధమానుం డగుభూనాథుండు
ధారుణీతలంబు నిర్వైరమండలంబును నిశ్శేషజారచో
రంబును నిబిడీకృతగ్రామకూపతటాకకుల్యారామంబును

గావించి సన్మంత్రిమంత్రాలోచనంబునఁ బ్రవీణుండై యేకా
తపత్రప్రభావంబుఁ గాంచి ద్వివిధవిరోధిశిక్షాదక్షుండయి
శక్తిత్రయాలవాలుండగుచుఁజతురుపాయసామర్థ్యంబునుం
గలిగి పంచతంత్రంబుల మర్మంబు లెఱింగి షడ్గుణైశ్వర్య
ధుర్యుండన వెలసి సప్తవ్యసనంబుల వర్జించి యష్టభోగంబు
లకుం దగిన నవనిస్థానంబుల భాండాగారంబులు నియ
మించి పదిం బదియుఁగా రాజ్యపరిపాలనంబు సేయునతండు
పార్థివరత్నం బండ్రు కావున నీ వేతద్విధంబునం బ్రవర్తిల్లు
మని మఱియు ని ట్లనియె. 339

చ ఇది మొద లింక నెం దయిన ని ట్లొకరుండవుఁ బోకు పోయిన
న్మదనమనోహరాంగ మణిమండన నీగురువాన యంచుఁ బ్రే
మదొరల విన్నవించి నృపుమన్నన గాంచి యతండు వోవన
య్యదనునఁ బ్రాగ్వియోగబలమవ్విభునింగనిచేరి మ్రొక్కినన్.

క. అందఱుఁ గృపార్ద్రవీక్షా
మందరుచిం గప్పుకొని యమానుషమహిమం
జెంది ముదమంది రాజపు
రందరుఁ డతఁ డూరునేరె రాజీవముఖీ. 341

తే. అని శుకాధ్యక్షుఁ డీరీతి నద్భుతైక
గాథ వివరింప నంతలోఁ గమలబంధుఁ
డుదయపర్వతశిఖరాగ్రిఁ బొదల నంతి
పురవరంబున కరిగె నప్పువ్వుఁబోఁడి. 342

మూడవకథ.

చ. అలయలినీలవేణి విరహాతురయై మఱునాఁటిరాత్రి రా
చిలుకపటాణి నెక్కెఁడి వజీరునిఁ బోలిన యాఁనృపాలునిం
గలయఁ దలంచి మేన నయగారము గీలొ్కొనఁ జేసి చేరె ని
ర్మలగుణశాలి యైన శుకమండలమౌళి సమీపభూమికిన్.

తే. అప్పు డారాజకీర మి ట్లనుచుఁ బలికె
మగువ మగవానిమేలు నమ్మంగఁ దగదు
మది నొకానొక యెడ రోష మొదవె నేని
నేర్పుగలదూతి యొకరీతిఁ దేర్పవలయు. 344

క. పతి నేవగించుసతికి
న్నతి నొల్లనిపతికి బద్ధసఖ్యము గలుగ
న్నతి నిర్వహించి కూర్చిన
చతురిక యగు దూతికాప్రసంగము వినుమా. 345

వ. అని యి ట్లనియె. 346

తే. అభ్రచుంబితమణిగణాదభ్రవప్ర
మై విజయభవన మనువీ డవనిఁ గలదు
ములికినాఁడను సీమఁగోమలులచూపు
ములికి నాటిన మరుఁడు దా మూర్ఛ నొంద. 347

క. ఆరాజధాని వెలయు ను
దారుం డనురాజు ప్రోవఁ దన్న్యాయచెంతం
ధీరుఁడు తన ముక్కాకలఁ
దేటిన దళవాయి యొకఁ డలిస్థిరబలుఁడై. 348

మ. పతికిం బ్రాణపదంబు బంధులకు నాకల్పప్రకాండం బన
ల్పితశౌర్యబ్ధికిఁ గ్రేవ రాహుతులకు న్వెన్నాసయై శత్రు సం
తతి నెంతేఁ దెగటార్చి తన్మదమహోద్దండైక వేదండచం
డతురంగంబుల నెల్ల వస్తువులు దండన్నిల్పు నాథ్రకున్.

తే. భీమబలశాలి దృఢవర్మనాముఁ డైన
ఘనుఁ డతండు నిజస్వామి కనువుపఱచు
రాజపరమేశ్వరాష్టదిగ్రాజకుల మ
నోభయంకరబిరుదైక వైభవంబు. 350

క. ఇ'ట్లెఱుఁగున బహుమహిమో
దాత్తపరాక్రమము మెఱయఁ దగునాతనికిఁ
మత్తరిపుదమనశౌర్యా
యత్తుం డొకకొమరుఁ డలరు నతినిపుణుండై. 351

చ. చదువులమేలు సాముపన చక్కఁదనంబు లెఱుంగు సంపదం
బొదలెడు మేల్మి వేర్మిగల భూరిభుజాబలశౌర్యధైర్యము
ల్పదయతయు న్వివేకసరసస్థితు లాకృతిఁ జెందెనో యన
న్మదనమనోహరుండు సుకుమారవరుం డతఁడొప్పు నప్పరిన్.

తే. అతని కేలిక యైన యయ్యవనిభర్త
కూర్మికొమరున కొనరించుగో మొనర్పఁ
దల్లిదండ్రులు లోచనోత్సవము నొంద
నవ్విభుం డొప్పు జయకేతనాహ్వయమున. 353

వ. వెండియు నమ్మహాప్రభుకుమారుండు. 354

సీ. ఒకచేత యవనచోళకళింగళకవంగ
గూర్జరు ల్గొలువంగఁ గొలు వొసంగు

నొకవేళ విగళన్మదోద్దండవేదండ
హాయపరంపర నెక్కి యాడఁ దివురు
నొకవేళ దండనాయకచమూనాయకు
ల్వాళిమై నడువ వాహ్యాళి వెడలు
నొకవేళ రిపునృపాలకజాలసాలదు
ర్గమదుర్గహరణైకకార్య మరయు

తే. మఱియు నొకవేళ ధీరసామంతమంత్రి
పుంగవులతోడ విభునిసమ్ముఖము చేరి
తెలుపఁదగువార్తలన్నియుఁ దెలియఁజేయు
ననఘ గుణశీలుఁ డాబాలుఁ డహరహంబు. 355

క. కంతునిభరూపరేఖా
వంతుఁ డతం డిట్లు మెలఁగ వనితాజనతా
స్వాంతమనోహరకరమై
యంతట యౌవనముఁ దోఁచె నవ్విభు మేనన్. 356

ఉ. బొర విలోచనాంబుజము లద్దిర ముద్దుల నెమ్మొగంబు సిం
గారము బాపురే బవరిగడ్డము మేలు నురఃస్థలోరు వి
స్తారము చాఁగురే యెగుభుజంబులపొంకమటంచుఁ బ్రేమచె
న్నారఁగ నారులెల్ల ననయంబుఁ గనుంగొని సంతసింపఁగన్.

తే. వానిఁ దనివారఁ జూడనివనజగంధి
చూచి తలయూఁచి మెచ్చని సురుచిరాంగి
మెచ్చి విరహార్తి నొందని మానసయన
గలుగ దొకతైన నవ్వీటిచెలులలోన. 358

క. ఈలీల నతఁడు వర్తిల
బాలిం దన్నృపతిమౌళి పరిణయకార్య
శ్రీలలితుని జేయుట కిది
వేళ యితని కగు నటంచు వెసఁ దలఁచుటయున్. 359

తే. అతని జననీజనకు లపు డంతరంగ
మున మహోత్సాహమునఁ బొంగి యనుపమాన
మానసంపత్కులాభిజాత్యానుకూల
మమరు సరిమన్నె దొరలయిం డ్లరసి యరసి. 360

క. లావణ్య మంగరేఖయు
శ్రీవిలసల్లక్షణంబు శృంగారకలా
ప్రౌఢిమ్యంబును గలకుల
పావనయగు నొక్కకన్యఁ బరికించుటయున్. 361

చ. అలజయకేతనుండు రుచిరాంగతిరస్కృతమీనకేతనుం
డెలమి మదిం దలిర్ప దయనేలికయుం దలిదండ్రులయ్యెడం
దలఁచిన కార్యభాగ ముచితజ్ఞులచే విని నీతికార్యవ
ర్తులగు నియోగిపుంగవులతోడ రహస్య మొనర్చియిట్లనున్.

ఉ ఎక్కడిజోలి పెండ్లియగుఁబెట్లు సదుగ్గతరాజవంజవం
బక్కజ మే సహింపఁగలనా లలనం గలనైనఁ జూడఁ దా
దృక్కథలాలకించి విను చెన్నుఁడు లేదిది మీ రెఱుంగరే
యక్కట భామినీజనవిహారత మానధురీణుఁ డోర్చునే.363

సీ. కాలకూటజ్వాలఁ గబళింప నగుఁగాని
యతివలతోడ మాటాడ నగునె

పులులమీసముల నుయ్యలలూఁగ నగుఁగాని
వారిజాతులచెంతఁ జేర నగునె
దంభోళిహతిసముద్ధతి ఘోర్వనగుఁ గాని
లేమలపల్కు లాలింప నగునె
బడబాగ్నిఁ బిడికిఁట నొడియంగ నగుఁ గాని
కుసుమగంధులపొందుఁ గోర నగునె

తే. కటకటా మూర్ఖమర్కటకరతలస్థ
కల్పతరుసూనమాలికాకల్పుఁ డగుచు
సరసుఁ డగుమర్త్యుఁ డంగనాజనమహోగ్ర
ఘోరసంసారవిషధిలోఁ గూలనగునె. 364

క. అని విడనాడఁగ నాతనిఁ
గనుఁగొని యోనృపకుమారకంఠీరవ యే
యనువున నొనరింతుము నీ
మన మలర నటంచు మంత్రిమణు లవ్వేళన్ 365

సీ. గార్హస్థ్య మిందిరాకాంతాకటాక్షవీ
క్షణలబ్ధికిఁ బ్రధానకారణంబు
సంసార మర్థార్థిజనమనస్సంతాప
కార్పణ్యము లడంపఁ గల్పశాఖి
దాంపత్య మతిశుభ్రతరజగత్పరిపూర్ణ
వరకీర్తిలతికాలవాలభూమి
యాజవంజవము దివ్యైకలోకానీక
పథము నందించుసోపానరేఖ

తే. ఘనతరకుటుంబ మఖిలోపకారకంబు
గాన సుచరిత్ర యగుకన్యకను వరించి

మానవిఖ్యాతిలాభసంపన్నుఁ డగుట
యెం తయిన నొప్పు నట్లు గా దేని హాని. 366

తే. హరిహరహిరణ్యగర్భాదు లగుమహాత్ము
లెల్ల నెప్పుడు సంసార మిచ్చగించి
పుత్రపౌత్రపరంపరాభ్యుదయవంతు
లగు నెఱుంగవే యేకవీరాగ్రగణ్య. 367

వ. అని యనేకప్రకారంబులం బచరించిన నమ్మనీషివరుల విశేష
వచనంబు లంగీకరింపక దురంతచింతాపరతంత్రస్వాంతంబునం
గొంతతడవు విచారించి యంతఁగపురంబుఁ బ్రవేశించి యావ
నారంభసంరంభంబునం బొడముదురాలోచనంబున విజృం
భించి దూరం బరయక యతం డర్ధరాత్రంబున. 368

తే. వేగఁ జనియెద నిక నొక్కవింత దేశ
మునకు భామాజనంబుల మోముఁజూడ
నోపలేనని తీవ్రసంతాపహృదయ
మున రయోద్ధతి నయ్యంతిపురము వెడలి. 369

చ పలుచనిదంతపుం దళుకుపాదుకల న్నడలించి కుంచితాం
ఘ్రుల వలిపంపుఁ జేల మునిగొంగొక యించుక యొత్తిచి త్త
మిం, పలరఁగ నొక్క యందలము నందుఁ దగం జనియె
న్నిభుండు క్రేవలఁ దగ నొంటరీలు గొలువం గరదీపతతు
ల్వెలుంగఁగన్. 370

వ. ఇవ్విధంబున. 371

క. జనపాలునకును జననీ
జనకులకుం జెప్పకతఁడు చని కనియెను గం

ధనిబంధనేంథనాచల
మునకు సమీపంబు పాండ్యభూమండలమున్. 372

తే. కాంచి యచ్చటఁ బాండ్యభూకాంతరత్న
పాలితంబైనవరత్నకీలితైక
గోపురం బైనగంధవతీపురంబు
వెలయు నప్పాంత నొక దేవనిలయ మొలయ. 373

మ. కని యంతం భ్రమరస్ఫురత్కమలినీకాసారతీరంబు నం
గనువిందై యనువొంది చైత్రరథశృంగారంబు గన్పట్టు ది
వ్యనవీనద్రుమపుంజరంజితమహోద్యానంబునుం గాంచి స
జ్జనమాన్యండతఁడందు నిల్చెనొక ద్రాక్షాకాయమానస్థలిన్.

తే. అప్పుడయ్యెలదోఁటలో నతనిసరసఁ
బరిజనంబులు పరిపక్వఫలసుగంధ
కుసుమరసపల్లవంబులఁ గొల్లలాడి
యుల్లముల్లాసమును బొంద నుండువేళ. 375

క. తుకతుకనపుడలవనపా
లిక యగుబాలికమృగాంకలీలారేఖా
ప్రకటితకోపవిశేషకట
వికటనటద్భృకుటీసువిభ్రమ ముఖియై. 376

సీ. నిండారఁ బొడమిన బొండుమల్లియతావి
క్రొవ్విరు లెవ్వరో కోసినారు
ప్రబలంపు గాడ్పుచే రాలిన యెలమావి
దోరపం డ్లెవ్వరో యేఱినారు

వాటమా దవనంపుదోఁటకంపవెలుంగుఁ
దొలఁగిపో నెవ్వరో త్రోసినారు
దట్టమై నులిగొన్న యట్టిపందిరిద్రాక్ష
తీవ లిం దెవ్వరో త్రెంచినారు

తే. కంటి మాయయ్య రావలెఁ గద యి దెవ్వ
డిందునేనెత్తు వెలిపువ్వు లెత్తుకేలఁ
బట్టుకొనె నంచుఁ జిడిముడిపడుచుఁ గాఁపు
బడుచువగలాఁడి యప్పుడప్పజ్జఁ గదిసి. 377

క. తనతేజీ లున్నవి యని
వనవాటిం గనుఁగొనంగ వచ్చిన లక్ష్మీ
తనయుఁ డన నొప్పు జయకే
తనవిభు వీక్షించి మోహతరలేక్షణ యై. 378

క. తనతండ్రి యున్నయెడకుం
జని తద్వృత్తాంత మంత చతురతరోక్తిం
గనినట్లు తెలుప విని య
వ్వనపాలకుఁ డద్భుతైకవశమానసుఁడై. 379

ఉ. ఎచ్చట నుండునో మొదల నెవ్వఁడొ యెవ్వరివాఁడొ వీఁడు నేఁ, డిచ్చటి కేగుదేరఁ గత మెయ్యదియో యని తత్కథా క్రమం, బిచ్చజనింపఁ బాండ్యజగతీశ్వరు నీశ్వరసన్నిభు న్నము,ద్యచ్చతురాస్యుఁ గాంచి వినయంబునఁ దద్విధమెల్లఁ జెప్పినన్. 380

తే. ధన్యుఁ డా రాజలోకమూర్ధన్యుఁడతని
రూపయౌవన విభవప్రతాపములకు

నాత్మ మెచ్చి తదాలోకనాభిలాష
నప్పుడుద్యానవనవాటి కరుగునంత. 381

చ. మితపరివారుఁడై రణసమిద్ధభుజుండు జయధ్వజుండు త
ల్లితిపతిమౌళిసమ్ముఖముఁ జేరి విధేయత మ్రొక్కి నిల్చిన
న్నతిఁ గుతుకం బెలర్ప నసమానలసత్కుసుమానమన్మహీ
జతతియెడ న్వసించి సరసస్థితి నాతని కాతఁ డిట్లనున్. 382

క. ఓవత్స నినుఁ మనంబున
భావింపఁగ సార్వభౌమపర్యాయశుభ
శ్రీవిభవము గననయ్యెడు
నీవెవ్వరివాఁడవయ్య నృపకులతిలకా. 383

ఉ. నీపరిణద్ధకంధరయు నీదువిశాలవిలోచనంబులు
స్నిగ్ధపటుదీర్ఘబాహువులు నీవిపులోరుకవాటవక్షముల్
బాపురె సర్వభూవలయపాలనముం గలిగించి మించఁగా
నోపుచునున్న వేల యిటు లొంటిఁ జరించెద నంచుఁ బల్కినన్

తే. అప్పుడాజయకేతనుం డతనితోడఁ
దనకులాచారగోత్ర సూత్రములు నొడివి
ప్రేమఁ దనతల్లిదండ్రులు పెండ్లిసేతు
మనఁగ విని యొల్ల కేవచ్చి తవనినాథ. 385

చ. అనవిని పాండ్యమండలమహాప్రభుఁ డల్లన నవ్వి యోసుధీ
జనవర పెండ్లియొల్ల మనుజాడ్యమతు ల్గలరే జగంబునఁ
విన నిది వింత యిందు కొకవేఱు నిమిత్తము గల్గియున్న నె
మ్మనమున సంశయింపక క్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా.

వ. అని యడిగిన నప్పాండ్యమహీమండలేశ్వరున కప్పుణ్య
చరిత్రుం డిట్లనియె. 387

తే. వినుపరాకింతలేక నా విన్నపంబు
పూర్వభవమున నే నొక్కభువనమోహ
నాద్భుతసరోవరంబులో నధివసించి
రాజహంసంబు నై యుంటి రాజచంద్ర. 388

క. అప్పుడు మత్కులకామిని
తప్పనిప్రేమం బతివ్రతారత్నమున
న్నెప్పు డెడసనక కంటికి
తెప్పవలెం గాచి తిరుగు రేలుం బవలున్. 389

వ. అదియునుం గాక. 390

సీ. ఆఁకలి గొనునప్పు డబ్జనాళములలో
నూటి కొక్కటితెచ్చి నోటి కొసఁగు
గమనించుతఱి మందగమనళ్ళంగారా ప్తి
నంటు వాయక వెంటవెంట నెయిదు
నుబుసుపోవనివేళ నుల్లోల కల్లోల
డోలికామాలికాకేళిఁ దేల్చు
బడలియుండినవేళ నొడలితాపము దీఱ
వలితెక్కసురటిగా డ్పలవరించు

తే. ముచ్చటలు దెల్పు రతికేలి కెచ్చరించు
సన్న దెలిపి విలాసప్రసన్నవదన
యగుచు వర్తించు నేను నావగఁ జరింతు
వరట మదికింపు దొలఁక భావజ్ఞతిలక. 391

తే. ఇట్లు వర్తించుచున్న చో నెలమి నన్నుఁ
గొలిచి విహరించు రాయంచ బలఁగమెల్ల

గెలన నొకపైఁడి నెత్తమ్మికొలను జూడ
నొప్పునని తెల్పఁ దద్వీక్షణోత్సుకమున. 392

మ. చని యద్దివ్యసరోవరంబున యథేచ్ఛాలీలవర్తించు హం
సనికాయంబులతోడఁ గొంతతడ వంచల్లీల వర్తించి త
త్కనకాంభోరుహావిభ్రమద్భ్రమరఝంకారధ్వనిం దత్తటీ
వనవాటీవిహరద్విచిత్రవిహగవ్యావృత్తి నీక్షించుచున్. 393

తే. మతియు నచ్చోట విహరించు తతిని మంద
మందగంధవహాప్తి మై మఱచియుండు
నంత ననుఁ నెచ్చరింపక యరిగె బంధు
తతి మనంబున నిల్లాండ్రఁ దలఁచికొనుచు. 394

ఉ. అంతట నాశకుంతబల మవ్వరటాతతిఁ జేరి మోహాసం
క్రాంతత నంబుజోత్పలకులాయముల న్విహరింపఁ జూచి వి
భ్రాంతతనొంది మత్ప్రియుఁడు రానితెఱంగిది యేమొ
యంచు మ,తాక్రాంత ననుంగనుంగొననితాపమున న్విరహాబ్ధి
మగ్నయై. 395

తే. అమ్మ నేఁజెల్ల; నెవతెయొయవలనొక్క
ఱొమ్మ నాప్రాణవిభునేలుఱొనియె నేమొ
కాకయుండిన ననుఁ జేరరాక యున్నె
యని ప్రలాపించి కనుమూసె నాతిణంబ. 396

క. ఈవార్తలు సవసవగా
నే విని ప్రాణేశ్వరి యిదే ననుఁ నొంటిం
జోవిడిచి చనుట తగదని
భావించి వియోగవహ్ని పరితప్తుఁడనై. 397

తే. నాఁటి యలహంసజన్మంబు వీటిఁబుచ్చి
మగుడ మానుషవేషసంభవుఁడనైన
నేఁటికిని దద్భూటిపై నెనరువాయ
నైతి నిఁక నేమనందుఁ బాండ్యక్షితీంద్ర. 398

ఉ. కావున నాఁడు నేఁ డితరకాంతల నేరిఁ బరిగ్రహింపనో
భూవర యంచుఁ దెల్ప నృపపుంగవుఁ డౌనని మెచ్చి బంధుసం
భావితలీల నాఘునుని భావ మలర్చి విశేషవస్తు సం
భావన లెల్ల నిచ్చి యులుపా లొనరించి పురంబుఁ జేరినన్.

వ. అంత. 400

తే. గరిమఁ దత్పాండ్య రాజన్య కన్యయైన
శాలికానామబాల యవ్వేళ నిజపు
రోపవనభూమి మునివృత్తి నొదిఁగియుండు
నలజయధ్వజవిభు వార్త లాలకించి. 401

చ. నలనిభుఁ డీజయధ్వజుఁడె నావిభుఁ డంచుఁ దలంచునంతలో
వలపులఁదోఁడు కెంపుజిగివంపు మొగంపుఁబటాణినూకి క
న్నులు గలవింట నప్పుడు వినూత్నశరావలు లేసి యార్చె న
మ్మెలఁత మెఱుంగుగబ్బిచనుమిట్టల హారలతల్ చలింపఁగన్.

క. అంత నలయింతి విరహా
క్రాంతమతి న్నిమిష మొక్కకల్పంబుగ న
త్యంతతరదురవగాహన
చింతం దంతన్యమాన చిత్తాంబుజయై. 403

ఖా. మారుం బేర్కొనిదూఱు గంధవహుఁ బల్మాఱుం దుటా
రించి వే,సారుం జైత్రునిఁ గేరుఁ గేళివనసంచారార్థ మై

తెల్పినం, జాఱుం గేకి పికాళిసంఘములు వాచాపైఖరిం
బోరుఁ ద,న్నారీరత్నము తజ్జయధ్వజసమున్నద్యన్మోహసంక్రాం
తయై. 404

తే. అలహరిద్రానిభాంగి సౌధాగ్రసీమ
నుండ కవనికి డిగియె రేయెండ కళికి
ప్రాణసఖు లెల్ల నెండకుఁ బఱవు దలఁకి
నట్లు నీవేల తలఁకెద వనుచుఁబలుక. 405

*క. భావమెఱిగింప నేరక
యూవెలఁదుక యున్నఁ జెలువ లవ్విధ మెల్లఁ
భూవల్లభునకుఁ దెలిపిన
నావేళ నమాత్యహితకృతాలోచనుఁ డై. 406

ఉ కన్నియ యీజయధ్వజునిఁ గాని వివాహ మొనర్ప నొప్పదే
ధన్యుఁడు నైనవాఁడు వనితాజనతైకపరాఙ్ముఖుండు సా
మాన్యమనీషి కీవగ యొనర్పుట కెద్ది తెఱంగు తెల్పుఁడో
మాన్యచరిత్రులార! యనిమంత్రులతోఁ విభుఁ డానతిచ్చినన్.

క. పాసఁగ దిది యనుచు మంత్రులు
గుసగుసలంబోవ రాజకుంజరుతోడఁ
వెసమృదులవాణి యనఁదగు
బిసరుహాముఖి యొకతె విన్నవించెం బ్రీతిన్. 408

ఉ. ఏలవిచార మింతుల నొకింత యెఱుంగని ఋష్యశృంగునిం
బాలికలండఁ జేరి యొకబాలికఁ బెండ్లి యొనర్చి భామినీ

*క. ఆవివరమెల్లఁ బాండ్య, క్ష్మావల్లభుఁ డెఱిఁగి కాలికాబాలికకుఁ
దీవివివాహ మొనర్చుట, కావేళ నమాత్యహితకృతాలోచనుఁ డై.

లోలునిఁ జేయువార్తమహిలో నుడువన్వినరే మొ యట్లనీ
శాలిక నాసమగ్రగుణశాలికిఁ బెండ్లి యొనర్తు నావుడున్.

తే. ఆవిభుండు ప్రమోదసద్భావుఁ డగుచు
నెలవొసంగిన నిరుమ్రోలఁ జెలులు గొలువ
నవ్వరారోహనాందోళికాధిరోహఁ
జేసి కార్యప్రవర్తనోల్లాస మెసఁగ. 410

సీ. నేల జీరకయుండఁ గేలఁ గుచ్చెలఁ బూను
కొని యూడిగపుసతు ల్గునిసి నడువ
మడమెత్తు పర్వతో మంత్రాక్షతము లీయఁ
బాల్పడి భూసురభార్య లెదుర
నొక్కకీ లొరఁగునై నునిచి యేకాంతంబుఁ
దెలుపుచుఁ గూర్మి నెచ్చెలులు సనఁగ
జయకేతనునివార్త సారె విచారించి
వచ్చి ప్రగ్గడకత్తె లెచ్చరింప

తే. సొంపుతోఁ బౌరకామినుల్గుంపుగూడి
యమ్మ యిదిగాక సౌభాగ్యమనుచు మెచ్చ
నప్పు డుద్యానవనవాటి కవ్వధూటి
నెలమిఁ దోతెచ్చి యాచెంత నిలుచునంత. 411

చ. పిలపిల నాజయధ్వజుని బెద్ద లెదుర్కొని రాకురాకుఁడో
యళికచలార భీతహరిణాయతనేత్రల మత్ప్రభుండు నా
వలనను జూడ నోడుననువార్త వచించిన మందహాసకం
దళవదనం బెలర్పఁగ ముదం బలరన్మృదువాణి యిట్లనున్.

క. మునుమున్న తద్రహస్యము
వినియున్నదిగానఁ బ్రౌఢవృత్తి నలసుధీ
జనములతోఁ ననుఁ గాంతా
జనరత్నము మధురరసవచస్ఫుటఫణితిన్. 413

ఉ. ఈయెలదోఁట నుండఁదగ దింకొకచక్కి వసింపనేగుఁడో
ధీయుతులార! పాండ్యనరదేవతనూభవకేళికాగృహా
ప్రాయత నిందునెప్డు నిరపాయమున న్విహరించుచుండు నే
డాయెలనాఁగ గ్రమ్మరుటకై యదెవచ్చెఁ దలంగుఁడిత్తఱిన్.

తే. ఇంతమాత్రంబెకాదు పూర్ణేందుముఖులు
సమ్ముఖంబునఁ గార్యప్రసంగవశతఁ
బెండ్లియనుమాటఁ బేర్కొన్నఁ బెనిమి టనిన
మిట్టి మీనైయదల్పు నమ్మీాననయన. 415

క. ఇది యేమినిమిత్తమొ యని
మది నెంచితి రేనిఁ దత్కథాసంబంధయు నీ
యదన వివరింతు వినుఁడిం
పొదవం దొల్లింటిజన్మ మొదవినవేళన్. 416

ఉ. తానొక హంసియై సరసతన్నిజవల్లభుఁ డుల్లసిల్లఁ జి
త్తానుగుణోన్నతి న్మెలఁగు నంతటిలో నొకనాఁడు చెంత నిం
పైనసరోవరంబుఁ గని యచ్చటికేగి విభుండు నిర్నిరో
ధానుపమానసౌఖ్యవిభవా ప్తి మెయి న్వెసరాక చిక్కినన్.

క. మగఁ డేల రాఁడొ యొండొక
మగువం దగులుకొని నన్ను మఱిచెనొకొ మనం
బగలెడు నని దిగులొందుచుఁ
దెగువం బ్రాణములు విడిచె దీనాననయై. 418

ఉ. వావిరి నప్పత్త్రికులవార్ధిసుధాకరరేఖయీధరి
త్రీవరకన్య యై యవతరించి విభుం డొనరించి నయ్యపే
క్షావిధ మెన్ను చున్న దని సారె వచించిన మంత్రి లద్భుతం
బై వెలయం జయధ్వజున కత్తెఱఁగెల్ల నెఱుంగఁ జెప్పినన్.

క. వినినంతఁ బెన్నిధానముఁ
గనుఁగొన్న దరిద్రుఁ బోలి ఘనుఁడా జయకే
తనుఁ డలతలోదరీమణి
తనసొమ్మని తలఁచి యతులితత్వరమతి యై. 420

తే. సమ్మదాశ్చర్యమోహాము ల్నిండడింప
నుద్దవిడి లేచివచ్చి యమ్ముద్దుగుమ్మ
యొద్ది యొద్ది యటుంచు నయ్యించుఁబోణు
లలరఁ జని పాండ్యనృపకన్య యండఁగదిసి. 421

చ. నినునెడఁబాయఁజాల దరుణీ యని నీయనివార్యవిభ్రమం
బనిమిషులందునైనఁ గలదా యని దాయనిరూఢి నెంచి న
న్మనసిజబాధఁజోర్వఁదరమాయని మాయనిమోహదాహమే
యనువునదీర్చువాఁడనహహాయని హాయనిచేరి మ్రొక్కినన్.

క. వనితాలలామ లజ్జా
వినమన్ముఖ కమలతం బ్రవీణత లేమిఁ
గని రాజదూతి యనియెం
గనికరమున నక్కుమారకందర్పునకున్. 423

చ. పసిరికపాముపంటి దని పల్కుదురీయలివేణివేణి న
ప్పసమును నిండుఁగుండలయి భాసిలు నీలలితాంగి గుబ్బ లీ
ముసిముసినవ్వులాడి కరము న్వెసమూసిన ముత్తియంబు నీ
కుసుమసుగంధి కేవలము గోలసుమీ యనమీఁదలంచుమీ.

చ. అనుటయు దండనాథసుతుఁ డానృపకన్యకనాదరించెఁ ద
జ్జనకుఁడు సమ్మతించె సరసస్థితిఁ బెండ్లి యొనర్చి వైభవం
బెనయఘటించి యొక్కవిమలేందుశిలామయసౌధమందుఁ జే
ర్చిన నెనరొప్పఁగా విడిద చేసుక యంత వసించి వేడుకన్.

క. మును నేనొనర్పు నేరము
మనమున నెంచంగఁ దగదు మగువా యనుచుం
గనకాంగి నూఱడిలఁగా
నని సెజ్జం గారవించి యధికప్రౌఢిన్. 426

సీ. కాశ్మీరపంకసంకలితాంక మై పొంక
మగుబాహుమూలంబు లంటియంటి
వరమృగీమదపత్రవల్లరీరుచి నొప్పు
నుదుటుసిబ్బెపుగుబ్బ లొత్తియొత్తి
నానావిధబహుప్రసూనైకగంధంబు
నివ్వటిల్లెడుకొప్పు దువ్విదువ్వి
తాంబూలరసరక్తిమంబైన యమృతంపు
బింబాధరము ముద్దువెట్టిపెట్టి

తే. ఘనజఘనకంబు కంధరకదళికామ్య
దూరువులవాఁడి కొనగోళ్ల నొరసియొరసి
యెలమి నలయించి మించి యయ్యలరుఁబోఁడి
నతనుసామ్రాజ్య మేలించె నవ్విభుండు. 427

క. ఈమాడ్కి నమితభోగ
శ్రీమెఱయఁగ నొక్కనాఁడు చిత్తమున నిజ
స్వామియుఁ దలిదండ్రులుఁ దను
గోమించిననడతఁ దెలిసికొని యతఁ డెలమిన్. 423

తే. మామతోఁ దెల్పి కాంతాలలామయైన
శాలికాకన్యతోఁగూడ సకలసైన్య
మిరుగడలఁగొల్వఁ దనపురీవరముఁ జేరె
నేలికయుఁ దల్లిదండ్రులు నిచ్చ మెచ్చ. 429

క. పతి నేవగించుసతికిఁ
సతినొల్లనిపతికి బద్ధసఖ్యము గలుగఁ
మతినిర్వహించి కూర్పఁగఁ
జతురిక యగు దూతి వలయు జలజాక్షులకున్. 430

వ. కావున నేతత్ప్రయోజనసంధానకారిణి యగు నీరాజ
దూతిక తాదృగ్విచక్షణలక్షణోపలక్షిత యగుఁగదా యిత్తె
అంగెఱుంగక యున్నఁ గార్యభంగం బగు ననివచియించు
సమయంబున. 431

తే. విమలతరతారహారము ల్వోస నొకింత
చల్ల నగుటయు నలశరచ్చంద్రవదన
సదనసంచారమున కేగ జలజహితుఁడు
చరమగిరిఁ జేరె నంతలో నొరపుమీఱి. 432

చ. కులికెడుగుబ్బచన్నుసిఁడి కుండలు నిండిన కుంకుమంబు బొ
బ్బిలవలిపంపు మేల్రవిక పిక్కటిలఁ వెలిపట్టుచీర ము
ద్దులు వెలయింప వింతవగదప్పటి పైవలెవాటమర్చి పా
వలు మునివ్రేళ్ల మెట్టి శుకవర్యునిమ్రోలలతాంగి నిల్చినన్.

క. ఆతఁడే బుంద్రేఖురస
ఖ్యాతరుచిఁ రాజకీరకంఠీరవ మా
కాతరనేత్రకుఁ దెల్పెన
తీతంబగు నొక్కకథ యతిప్రీతి మెయిన్. 434

క. ఓనీలవేణి మదిలో
మానవుఁ డొక్కఁటి తలంప మఱేదైవము తాఁ
బూనుఁ బెఱకార్య మొక్కఁటి
కానఁ దదీయాజ్ఞవలయుఁ గార్యార్థులకున్. 435

వ. అత్తెఱంగునం బ్రవర్తిల్లనియట్లయినం దొల్లిటిసమయంబున గుణవల్లభుండను మహీసురవల్లభుండు భల్లూకనఖభల్లహతుండైన యట్ల యగు నది యెట్లనిన వివరింతు నాకర్ణింపు మని యిట్లనియె. 436

నాలుగవకథ.

సీ. అప్రతిమప్రభుం డగణితైశ్వర్యభు
ర్యత్వసాహస్రమహారాజరాజు
రూపరేఖామన్మథోపమానాంగుండు
ధరణీధరోద్దండధైర్యశాలి
యార్తరక్షణుఁడు సత్కీర్తికల్లోలినీ
డిండీరితశుభ్రాంశుమండలుండు
నత్యుద్ధతప్రభావాంకుండు సకలస
జ్జనవర్ణనీయశోభనచరిత్రుఁ

తే. డలరు నొకరాజు కర్ణాటకాంగవంగ
నృపమకుటఘృష్ట తామ్రపీఠోరుపాద
నఖరశిఖరుండు భువిఁ గీర్తి ముఖుఁ డనంగఁ
దనరి యంభుమతీపురాధ్యక్షుఁ డగుచు. 437

తే. అతఁడు కమలాక్షీయను ప్రియురాలివలనఁ
గన్న లీలావతీనామకన్య నెలమిఁ

బ్రోదిసేయంగ నలయించుఁబోణి వెలయు
మలయుపరువంపు జవ్వనం బలము కతన. 433

క. చిత్తరువు ప్రతిమయో తెలి
ముత్తియమో కమ్మపైఁడి బొమ్మయొ యన న
మ్మత్తచకోరాక్షీ శుభా
యత్తమతిన్మోహనాంగి యై యుండునెడన్. 439

చ. చెలి నునుగబ్బిగుబ్బలకు సిబ్బెపు తళ్కొకవన్నె వాలుగ
న్నులకు మిటారిచూ పాకవినోదము గెందలిరాకు మోవికిం
గలికి తనంపువొ్వకచొ కాటము మేని మెఱుంగు తీఁగకుం
దలఁపు వహింపఁజేయు నెఱతావియొకానొకవింతయైతగున్. 441

వ. ఆసమయంబున.

తే. అన్నగరమందు నెపుడు పురాశ్రితుండు
పల్లవాగ్రేసరుఁడు గుణవల్లభుఁడను
వేరు గలవాఁడు గలవాఁడు ధీరజనవి
రోహితుం డగు నొక్కపురోహితుండు. 442

వ. వెండియు నతండు. 443

ఉ. శాంతులొనర్చి గండకలుషంబుల నెల్లనడంచు శత్రుకా
లాంతకరూపమైన జపమాచరణం బొనరించి యమ్మహీ
కాంతునకున్శుభంబు లెసఁగఁ జయముఁ సమకూర్చుసారసి
ద్ధాంతి యితండటంచు విబుధప్రకరంబు మదిఁ గణింపఁగన్.

క. అలకాలజ్ఞకులాగ్రణి
యెలమిం దద్రాజకన్య నేలాగునినో

కలఁగన్నయట్లు లోకనాఁ
డలవోకం జూచి మన్మథాజ్ఞావశుఁ డై. 445

క. అందనిమ్రానిఫలం బిది
యందుకొనుట యొట్టులొక్కొ యనుచు మనమునఁ
దుందుడుకుచే ధరామర
కందర్పుం డతఁడు మేలు గలవాఁ డగుటన్. 446

తే. అంత నత్యంత కామకుం డగునతండు
చాందసుఁడు గానఁ దనమనస్తాప మెల్లఁ
దెల్లమి యొనర్పఁ దగదంచుఁ దెలియనేర
కల్ల నగరింట నొకదాది ననుసరించె. 447

ఉ. ఈనరనాథకన్యపిలుఁ దించుక ముట్టఁగనిచ్చి మేనునా
మేనున నంటఁ జేర్చి రుచి మించిన మోవి యొసంగె నేని భూ
దాన హిరణ్యదాన ఫలదానము లిచ్చినయట్ల వి ప్రుఁ డెం
తైనను దానయోగ్యుఁడుగ దాయని నన్నతికించునావుడున్.

తే. అది దిగుల్పడి యొట్లు నోరాడె నౌర
పలుక నీరీతి నో వెట్టి బాఁపనయ్య
ముక్కఱియుఁ గమ్మలునుదాల్చి మురియుచున్నఁ
జూడఁజాలక యిట్లాడినాఁడ వేమొ. 449

క. అన విని తత్పదయుగళం
బునఁబడి నీధర్మసత్రపుం బ్రాహ్మణునిఁ
నను మన్నించిన నీక నే
నొనరించిన ధర్మ మెల్ల నొసఁగెద నీకున్. 450

తే. అనుచుఁ గడతేఱి పోవుచో నజ్జడాత్ముఁ
డన్యభామారతోత్సాహు డగుటఁజేసి
లీలలీలావతీకన్యకాలలామ
నెత్తెఱంగునఁ జేకొందు నెట్లుమందు. 451

క. ఇవ్విధమునఁ దలఁచుచు నతఁ
డువ్విళ్లూరంగ శుభముహూర్తపుఁదఱి నా
పువ్వుంబోఁడికి బాల్యము
జవ్వాడి తొలంగునంత సమరతపొడమెన్. 452

మ. అపుడాకీర్తిముఖుండుఁ దత్సతియు నత్యానందసంధానతన్
నృపకాంతాజనముల్మహీసురపురంధ్రీరత్నము ల్లొల్వఁగా
రపణం బుప్పతిలం దదంతవిభవారంభంబుఁగావించి య,చ్చ
పలాక్షీమణికిన్వివాహ మొనరించంగార్యమూహించుచున్.

తే. రాజమౌళియుఁ దత్సతీరత్న మపుడు
తగుకులస్థుఁడు రూపకందర్పుఁ డైన
వరుఁ డెవఁడొకో యటంచు భావమున నెంచు
నంతఁ గపటాత్ముఁడైన సిద్ధాంతియనియె. 454

క. ఈబిడ సుముహూర్తకళా
ప్రాబల్యమునం జనించు భాగ్యంబున సు
శ్రీబలముఁ జెంది నీగృహ
మాబలిదిగ్భోగసమధికాస్పద మయ్యెన్. 455

వ. తదనంతరంబ. 456

తే బాలదుష్టవేళఁ బ్రభమరజస్వల
యయ్యెఁగాన దీని యవగుణమున

రాజ్యలక్ష్మీ బాసి అంపిల్లు నీయిల్లు
కలిమి పెంపు బాసి పొలియు ననఘు. 457

క. అనవిని గుండియ యదర
న్మనుజేశ్వరుఁ డాప్తులైన మంత్రులతో ని
ట్లను నేనేర్పునఁ దీర్చెద
రనవుడు నద్దుష్టమంత్రి లవివేకమునన్. 458

తే. సీతపుట్టి లంక చెఱచినచందానఁ
బుట్టఁదగనిముద్దుపట్టి యైన
బాలికాగ్రగణ్యలీలావతీకన్య
యిల్లుచెఱపఁ బొడమె నేమొ యనుచు. 459

చ. మును వెనుకేనియుం గనక మోసమునం గడుకార్యభంగ
మౌ, ననక సుకీర్తిహాని పద మంచుఁ దలంపక కన్యకామణి
న్వనధిపరీతయై పొదలు వాహినిలో నొక మందసంబునం
దునిచిరయంబున న్వెడల నొత్తుట నీతి యటంచుఁ దెల్పినన్.

క. కీర్తిముఖనృపవరుం డప
కీర్తి జనించునని మిగుల ఖిన్నతనపు డ
వ్వార్త వినలేక బహుళత
రార్తి న్నిజకామినీసహాయత వనటన్. 461

క. కడుపు చుమ్మలు చుట్టఁగాఁ గన్నకన్నె
చిలుక నెడఁబాసి యేరీతి నిలుచువాఁడ
నెక్కడివివేకమున మంత్రులెల్లఁ గదిసి
కువలయేంద్రునితో గువ్వకోలుగొనుచు. 462

మ. మునుగుంతీసతి కూర్మినందను మహాంభోవాహినిం జేర్పదో
మనువంశాంబుధిచంద్రుఁ డాదశరథక్ష్మాభర్త శ్రీరామునిన్

వనవాటి నివ్వారింపఁ బంపఁడొ కృపాస్వాంతైకవాత్సల్య వ
ర్తనముల్ చూడఁగ రాజనీతియె నరేంద్రాయంచు బోధించు
చున్. 463

తే. *మానుమీ మోహమని లెల్పి మానవేంద్ర
చిత్త మొగ్గించి యొకమాటఁజేసి రాచ
కొమిరె నిదురించుతఱి మందసమున నుంచి
వీడువెడలించుకొని తెచ్చువేళ నెదుట. 464

సీ. కలశోద్భవానీత కలితపుణ్యసమేత
యఖిల జగత్పూత యైనమాత
జడధినాయకు నేలుబడి గన్నయిల్లాలు
నిఖిలపుణ్యపుఁజాలు నిలుచుప్రోలు
అభ్రఘట్టనఖేలనాభీలకల్లోల
యఘతూలికాజాల మడఁచు కీల
ఫణిలోకవిజ్ఞానపాటవాంతర్మీన
వినుతసత్య వితానమునకు సోన

తే. యధిపతి సమాగమార్థప్రయాణసమయ
సమధికోత్తుంగ భంగసంచారజనిత
ఘనగరుత్ధ్వానపటుపటాత్కారసార
భూరిసితపక్ష భేరి కావేరి వెలయు. 465

ఉ. ఆవరవాహినింగని దురన్వయు లచ్చటి మంత్రులెల్ల లీ
లావతియున్న పెట్టియ నలంఘ్యతరం బగు తజ్జలంబునం
బోవిడిపించి భూవిభునిపొంతనె యెప్పటియట్ల యుండి రా
వో వివరం బెఱుంగని దురాత్ములకృత్యము లట్టివేకదా

---

* 'మంత్రులందఱుఁగూడి యామానమేంద్ర' అని పాఠాంతరము.

వ. కావున. 467

క. నృపతి యగువాఁడు విద్యా
నిపుణుఁ బవుఁ కార్యభారనిర్వాహకు శాం
తపరజనమర్మభేదన
కపటమతిన్మంత్రిఁ జేయఁగానగు నబలా. 463

వ. అది యెంతైనం గల దత్తెఱంగునకు నిమిత్తంబేమి యట్లుండ నిమ్ము తదనంతరవృత్తాంతంబు వినిపింతు నని యిట్లనియె.

క. జనకుఁ డగువార్ధిరాజుం
గనుప్రేమం దల్లియైన కావేరికడం
జనుకమలపాణి యనన
వ్వనజాయతనేత్ర యేఁటివడి నేగుటయున్. 470

చ. తను మునుజూచి మోహపరితాపము గన్న పురోహితుండు గ్రక్కున నిడివేళ యాకుసుమకోమలితో రతికేళివైభవం బనువుగఁ గోర్కి దీర్చుకొన నంచు మనంబున నెంచి తత్తటీ వనతలకుంజమంజులనివాసము నన్వెస నొంటి నుండఁగన్.

వ. ఆసమయంబున. 472

తే. ఒదిఁగి యలమందసములోన నున్నరాజ
కన్యకామణి మేల్కాంచి కలవరించి
బవుఁవిధంబుల విలపించెఁ బంజరమునఁ
జిక్కువడియున్న కొత్తరా చిలుకవోలె 473

సీ. జనకు నెమ్మనము వజ్రప్రాయ మాయెఁగా
మాయగావించి యీమాడ్కిఁ బనుపఁ

దల్లికి వీనులెంతయుఁ జల్లనాయెఁగా
నాయగాధప్రయాణంబు విన్న
దాదియపఖ్యాతిఁ దలఁపలేదాయెఁగా
దాయగాఁబోలు నింతయు సహింప
నాళీజనశ్రేణి కాత్మ కింపాయెఁగాఁ
బాయఁగారాని యీబారినొంద

తే. నకట! నాయీడు రాచకన్నెకలకెల్లఁ
గడఁగి నన్నాడుకొన నోరు గల్గె నేమ
నందు నిఁక నెందుఁజొత్తు నాహావిధాత
వ్రాత యవిలంఘ్యమనియెంచు వడిఁ దపించు. 474

క. అన్నీలవేణి యివ్వగ
నున్నంత సమీపభూమి నొకరాజు శుభా
భ్యున్నతుఁడు రశికశేఖరుఁ
డెన్నఁగ హిమధామనామముఁ డేపుదలిర్పన్. 475

తే. అతులితోత్సాహమున వేటలాడియాడి
కడఁగి యచ్చోటనే వీడువిడిసెఁ గానఁ
గర్ణయుగమునఁ దత్కన్యకాప్రలాప
కలకలధ్వను లాలించి జలదరించి. 476

మ ఇదియేమో మనపాళిమెల్ల వగ నట్టి ట్టై వెతం జెంద ని
న్నదిలోన న్వినయెన్యె నాఁడు మొఱ కాంతారత్న మిందెవ్వ
తో,మది నూహింపఁగరాని దుర్దశ వహింపంబోలు నేఁడీవిప
త్పద మేమో వివరించుఁ డంచుఁ గరుణాపారీణచేతస్కుఁడై.

ఉ. భూరిజలప్రచారులగు బోయలఁ బంపిన వారలాపయఁగి
పూరమున స్మెలంగు కలముం బలె నుండెడు మందసంబు న

త్తీరము సేర్చి యందు సుదతీమణి యుండు కొఱంగి యద్ధరి
త్రీరమణుం గనుంగొని విధేయతఁ దక్కఁగ మెల్లఁ దెల్పినన్.

క. విని యప్పు డానృపాలుఁడు
కనుకనినమ్మందసమునఁ గలకలవాణిఁ
మన మలరఁ దోడి తెండని
తనదాదులఁ బంపె నోసుధాకరవదనా. 479

ఉ. అంత నతిత్వరైకమతి నజ్జరతాంగన లేగి యమ్మహీ
కాంతుననుజ్ఞఁ బెట్టిఁ బిగఁగట్టుల నెల్ల సడల్ప రోహిణీ
కాంతుని రేఖఁ గ్రొమ్మెయిలు గప్పుటఁ బాసి రహించినట్లు త
త్కాంతతనూవిలాసరతికాంత తళుక్కనఁ జెంతనిల్చినన్.

క. కని యత్యంతకుతూహల
మునఁనజ్జరతాంగనాసమూహము వెసన
వ్వనితారత్నము కులగో
త్రనిరూపణమున్వచింపఁ బ్రార్థించుటయున్. 481

చ. కరతలసక్తగండఫలకస్థలయై చిగురాకువంటి వా
లెఱవసివాఁడ ముద్దువగఁ దిన్నని మో మరవాంచి దీనతఁ
సురసురస్రుక్కి యుస్సురనుచుం దనవర్తన మెల్లఁ దెల్పినఁ
సరసతఁ గొందఱందు నృపు చక్కటి కుద్ధతి నేగి వేడుకన్.

క. ఓరాజకులశిఖామణి
యారాజీవాక్షి చెల్వ మతిచిత్రము శృం
గారవతి యువతినృపక
న్యారత్నము దానిఁబోల నతివలుగలరే. 483

చ. చిఱుదొడలంద మాచికిలిచెక్కుల చొక్కుట మామెఱుంగు
వా, లెఱసొబ గావినీలమణిదీధితులన్ను నుఁగొప్పుచంద మా
గురుతరశాతకుంభమయకుంభకుచంబులగుల్కుబింక మా
లెఱవకె యొప్పు నత్తెఱవ దేవరకే తగనొప్పు భూవరా.

క. అని తెలిపి రాజు చిత్తము
కని క్రమ్మఱిరాజకన్యకం దెచ్చుటకై
వినయోక్తుల నంతయెల
ర్చినఁజింతాజలధిమగ్న చిత్తాంబుజ యై. 485

సీ. ముకురద్యుతికపోల మకరికాలతలతోఁ
గమ్మకస్తురి చిత్రకమ్ము చెదర
వక్త్రగంధానుధావన్మిళిందములతోఁ
గప్పుపెన్నెఱికొప్పు కంప మొందఁ
గర్ణికాకుసుమరింఖన్మరందంబుతో
నిడువాలుఁగనుదోయి నీరు చిలుక
గళదనర్గళఘర్మకణపరంపరలతో
నఱుతము త్తెపుసరుల్దొరసి యాడఁ

తే. బీనవక్షోరుహమును లేఁగౌను ఘనని
తంబ మలరఁ బదంబు లందంద వడఁక
నడఁకువదలిర్ప నన్న రేంద్రాగ్రగణ్యు
కెలని కేతెంచె నలరాచకలువకంటి. 486

క. వచ్చుటయు రాజు చూచి వి
యచ్చరవరకన్య యేమొ యని మెచ్చుతఱిన్
మచ్చరమున నమ్మదనుఁడు
పచ్చని విలుఁబూని పంటఁబగవట్టెఁజెలీ. 487

తే. ప్రేమ నవ్వేళ నేకాంతసీమకరిగి
సరసుఁ డైనట్టి యమ్మహీశ్వరవరుండు
లీలదళుకొ త్త లీలావతీలతాంగి
నించువిలుకాని రాజ్యమేలించి మఱియు. 488

క. ఆరామయండఁ బాయక
యా రాజవరుండు నిజపురాంతఃపురమున్
జేరి సుఖంబున నుండె ను
దారతరోత్సాహుఁడై సుధాకరవదనా. 489

మ. అని రాచిల్కలతోఁడు పల్కునెడ నుద్యద్ఘోరగాఢాంధకా
రనివృత్తిఁ జగమొప్ప నూరుజవధూరత్నంబు వీక్షించి యొ
య్యనఁ గేళీగృహసీమకేగి రవియస్తాద్రిప్రవేశంబునం
దినవేళం దమిరేఁగి భూవిభుని నర్థింజేరఁ జారుక్రియన్. 490

క. శృంగారరస మెసంగఁ
బంగారపుబొమ్మవంటి బాలిక యపుడ
య్యంగజరాజతురంగము
చెంగటి కేతెంచి వాగ్విచిత్రప్రౌఢిన్. 491

క. శుకసార్వభౌమ నేఁ డీ
సకలజ్ఞుం డైనరాజు చక్కటికరుగఁ
సుకరమయి యున్న దీదిన
మిఁక వేగమ తెల్పు మవలి యితిహాసంబున్. 492

మ. అనుచుం జిల్కలకొల్కివల్క వినియత్యానంద మింపొం
ద ని,ట్లనియెం గీరకులప్రభుండు హిమధామాఖ్యుండు తా
నూరికిం, జనుచో నెచ్చెలియున్న మందసములోనం గ్రూర

సక్రోధచండనిరాతంకము నొక్కభల్లుకము నుండం జేసి
గరోవ్వెన్నతిన్. 493

తే. అమ్మహావాహినీజవాభ్యంతరమున
విడిచి చనేఁ గాన నది నీటివెంట నరుగఁ
దొలుత నమ్మందగమనపై వలపుఁజెంది
పొంచికొనియున్న యవ్విప్రపుంగవుండు. 494

క. కనుఁగొంటి నదె నిధానము
గనుఁగొన నొక మాళ్లబిందె గలిగెఁ గదా యే
మనఁచ్చు దైవయత్నం
బని తలఁచుచు మోహవశత నవ్యగ్రమతిన్. 495

మ తనశిష్యుల్వెనువెంటరా నడిచి యుద్దండస్థితిం దన్నదీ
వనమధ్యస్థలినున్న మందసము లేపం దెచ్చి తత్తీరమం
దునవీనద్రులతానికుంజమున మెచ్చుల్లుల్కుచో నుంచి య
త్యనురాగంబునఁ గామినీగమనమోహానూనచేతస్కుఁడై.

సీ వలుదలై మెఱయు పార్వణపు ముద్దలవంటి
వలిచన్ను లెన్నఁడు వ్రచ్చికొందుఁ
బుణ్యాహపల్లవంబులఁబోలు కెమ్మోవిఁ
గడువేడ్క నెన్నఁడు గఱచికొందుఁ
గొనలు గల్గిన దర్భకోటి నేలెడునెఱు
ల్గట్టిగా నెన్నఁడు పట్టుకొందుఁ
బంచామృతముఁ గ్రిందుపఱచు వాక్కునఁ జెవు
ల్తనివంద నెన్నఁడు ద్రావికొందు

తే నను చు నేఁగోరికొని యుండు నట్టితలఁపు
లన్నియు ఫలించెఁగా నేఁటికని తలంప

వీని జన్మంబు కిష్కింధలోన నేమొ
కావలయునంచు శిష్యవర్గము గణింప. 497

క వేదము చదివినఫలముఁ
వాదించినఫలము సంధ్యవార్చినఫలముం
బైదలి నీకు నొసంగెదఁ
గాదనినం బ్రహ్మహత్యఁ గట్టుదుఁ జుమ్మీ 493

తే అని యనన్వయరీతి నెనైన్న వదరి
పదరి యొక్కింతయును నీతి మది గణింప
కతనుఁ డనుమృత్యు వెసకొల్ప సల్లపుంద
సమునఁ గల చీలలన్నియు సడలఁజేసి. 499

సీ. అవునమే నను వివాహముగమ్ము విద్వాంసు
రాల వయ్యెదవు శీతాంశువదన
వివరింతు నొక పిన్న విన్నపం బాలింపు
మభిమతార్థంబు నీకగు మృగాక్షి
యలయింపనేటికే యకట నీశిష్యప్ర
శిష్యుండ నగుననున్నఁ జిగురుఁబోడి
పంచాస్త్రుఁ డిదె నేఁడు బాధించుచున్నాఁడు
బ్రదికింపవే ననున్నఁ బంకజాక్షి

---

* రాజాపేటదగ్గఱ మద్దిరాలలోఁ దెచ్చిన ప్రతిప్రకారము.

సీ. అవునషే నను వివాహముగమ్ము విద్వాంసురాలవయ్యెదవు శుభ్రాంశువదన
అవునషే నను మనోభవకేళి నేలవే సోమిదమ్మవునువె కోమలాంగి
అవునషే నామాటలాలింపవే పురోహితురాలవౌదువే యిగురుఁబోణి
అవునషే ననుబొందు మువిరళశ్రాద్ధాలయామాశనము తిందు వబ్బవదన

తే. బ్రాహ్మణోత్తము నిపు డింత భంగపఱిచు
టెంతయు నధర్మ మని చెంత కేగునంత
నుల్ల మలరంగ నయ్యుగ్రభల్లుకంబు
గుటగుట మటంచు రొప్పి యక్కుటిలుఁ గదిసి 500

క. మెడఁబట్టుకొని తనూలత
జడియం గుదియించి నేలఁ జదికిలఁబడి య
మ్మడియఁడపుడెంత పొరలిన
విడువక మృత్యువుకొనర్చె విందు లతాంగీ. 501

క అని కీరకులశిఖామణి
యనుగాథ కృతావధాన యై విని యయ్యం
గన యిది విచిత్రతరమా
ననుచుం దరహసితవదనయై యుండు తఱిన్. 502

తే. యేల నన్నింత యేచఁగ నేల వినుము, వనిత నీధర్మసత్రపు బ్రాహ్మణుఁడను
మనలనమ్మినవాడు బ్రాహ్మణుఁడటంచు, నేటికైనను దయఁజూడు నీరజాక్షీ.

వ. అని మఱియును.

సీ. గోదానఫలదాన భూదానఫలములు చేరునంతటికైనఁ జేరుఫలము
వివరించి తెల్పెద విన్నపం బాలింపు మభిహితార్థంబు నీ కగుమృగాక్షీ
ఆలయింప నేటికే యకట నీశిష్యుండ నగు నన్నుఁగాఁ జూడు మిగురుఁబోఁడి
పంచాస్త్ర డిది నేఁడు బాధించుచున్నాఁడు బ్రతికింపవే నన్నుఁబంకజాక్షీ.

తే బ్రాహ్మణోత్తము నిపు డింత భంగపఱిచు
టంశయు నధర్మ మని చెంత కరుగునంత
యుల్ల మలరంగ నయ్యుగ్రభల్లుకంబు
గుటగుట మటంచు రొప్పి యక్కుటిలు నొరసి.

మ. ప్రకటాకాశవిభుం డహార్ప్రభుని మత్ప్రాప్తైకనక్షత్రమా
లిక నీవేటికి దాఁచినా వనుచు హాళిం బల్కుచో నాతఁడ
త్యకలంకస్థితి నగ్నితప్తచటులం బౌలోహఖండంబు సా
త్వీకరీతిఁ వెసనె త్తినట్లు రవి తీవిం బ్రాగ్దిశం దోఁచినన్. 103

క. అంతటఁ దననగరుకుఁ జని
కాంతాతిలకంబు ప్రొద్దుగడుపవమి నెంతో
చింతిలుచు నుండునెడ భా
స్వంతుఁడు పశ్చిమపయోధి పడిఁ గ్రుంకుటయున్. 104

క. కలధౌతరత్నరశనా
కలితబహుశుద్ధఘంటికాతతి మెఱయన్
వలఱేని భద్రగజమనఁ
జెలి యారాచిల్క చెంతఁ జేరినయంతన్. 105

చ. కనుఁగొని యోసఖీజనశిఖామణి నేఁడొక గాథఁ దెల్వెదఁ
విని చను మన్యనాయకుని వేడ్క మెయి న్రమియింపఁ బోవు
చోఁ, బెనిమిటిఁగన్నయంత నొకబింబఫలాధర ధైర్యవ ర్త
నం, బనువుపడంగఁ దెల్పు టరయ న్వివరింతు నటంచు
నిట్లనున్. 106

ఆయిదవకథ.

క. *కనువిందై యొకపురవర
మనువందున్భువి మదేభహాయభటరథ రం
జనమై యఖర్వరిపుభం
జనమై పొలుపారుచు న్విశాలం బనఁగన్ 107

---

*కనకాంగీ కనకస్థల,మనఁగా నొకపురము గరము నలరును వార్తా ర్థి
గ్రనిహతహరిమణితిమిరో, జ్జ్వలితరహఃకేళిసౌధజాలంబగుచున్. అని పా.

క ఆనగరీవరమేలు మ
హానటనిటలస్థలీబృహద్భానుమహా
శ్రీనిర్జితసమదరిపు
స్తోనాథుండు భీమసేన జనపతి కడఁకన్. 508

క. ఆరాజు రమ్ము పొమ్మని
గారామొనరించి మనుపఁగా మోహనుఁడ
న్నేరుగలవాఁడు తగుగుణ
వారిధియగు నొక్కఁబచ్చువాఁ డవ్వీటన్. 509

ఉ. మైనపుటంటు పల్వగలమచ్చులచా లొరగల్లు కల్లెలుం
దూనిక నాలుగేనొబ్బరలతోఁ దగువట్రమునోననున్న నా
నానగరోద్భవంబులగు నాణెము లుండెడుసంచిఁ గొంచు బే
రానకువచ్చు నన్నయధురంధరుఁ డంగడికిం గణింపఁగన్.

తే. *అతని కనుకూలవతి రూపవతియునైన
భామినీమణి దనరు సౌభాగ్యసీమ
యాత్మనాయకపాదసేవాభిరామ
నవ్యగుణవతి శుభవతీ నామ యొకతె. 511

ఉ. ఆలలితాంగి పుష్పవతియై దివసత్రయముం గ్రమించినఁ
నాలవనాఁడు దాగురుజనంబులు కుంకుము సంకు పొంకముం
బోలెడు చల్వయుంబసుపుముద్దయుఁగైకొని తోడరామహా
కేళిరథాంగరైన నదికిం జని మజ్జనమాడి వేడుకన్. 512

---

*అతనికులకాంత నవమోహనాంగవిజిత, కాంతరతికాంత రుచిరరేఖానికాంత
వణులు వరపాదకమలసేవానిధాన, ప్రియగుణనిధేయ శుభవతీనామధేయ.

ఉ. అత్తయొసంగ నొక్కకబళాన్నముఁ గైకొని వీటికారుచుల్
క్రొత్త మెఱుంగులీను రదకోరకము ల్గబళించి తేని ప
ల్లొత్తులు బట్టబైట నిడనోపుచు వాతెఱ నీనె గట్టఁగా
నత్తరలాక్షి చూపులు నిజాంఘ్రుల నిల్పుచు వీథినేగఁగన్.

వ. ఆసమయంబున. 514

చ. చిటిలిన గంధముం దళుకుచెంపసువ్రేలు రుమాలు జాఱుదు
ప్పటియసునిద్ర దేఱుముఖపద్మముచెక్కిటికాటుమూఁపుచెం
గట నులిగొన్న జన్నిదము కన్నులకెంపు లతాంతవీటికా
పటిమ రహింపవచ్చె వరభద్రుఁడునాఁటుఁడొక్కఁడత్తఱిన్.

ఆ. వచ్చి మదికి మెచ్చువచ్చు నచ్చెలి బడా
పగలఁ జూచి వింత పదమువాడి
కేకరించి కొన్ని పోకలఁ బోయి య
చ్చెఁదెచూపు దన్నుఁ జేరకునికి. 516

క. నొగులుచు మరుబరిగోలలఁ
బొగులుచు నయ్యిందువదన పొందునుగూర్పం
దగువారు లేరు దీనికి
నగువారేకాక యని ఘనం బగుచింతన్. 517

సీ. తనమాట యేమెఱుంగనియంగనకు జార
మమకార మొనరించు మందు గాఁగఁ
దనప్రౌఢి సందు గానని సుందరికి గోడ
చివ్వున దాఁట నిశ్రేణిగాఁగఁ
దనసేర్పు గుఱుభీతతనితంబకు సాహ
సక్రియ కభయహస్తంబుగాఁగఁ

దనబుద్ధి బొంకనేరని పంకజాక్షికి
ధవునివాకట్టు మంత్రంబుగాఁగ

తే. నమరు నవ్వీట నన్న పూర్ణాభిధాన
మదనమాయామహాస్థానమంత్రసాని
దానితో మాటలాడి చూతము విచార
మేల యని వేళగని దాని యింటికడకు. 518

చ. చని వరభద్రుఁ డల్ల గుణశాలిని జూచుటఁ దెల్పి దానిమో
హనమగు రూపమెంతకొనియాడెద నేఁడు దురంతకంతకుం
తనిహాఁజింతవంతఁబడితాఁతలతాఁతము చందమొందె నా
తనువి దెచూడు వేడుకొనెదన్న నుఁగూర్పుము దానినేర్పునన్

క. నాకనఁగాఁ గనకము భా
మాకనుఁగొనఁ బిల్లపెంకు మాత్రము దానిం
జేకూర్చిన నాతనువిడె
నీకుం గైవస మొనర్తు నీతోడు సుమీ. 520

మ.*అని సూచించినమంచిదంచు విని యయ్యబ్జాక్షినింగూర్చి నా
తనికిం బాసయొసంగివీడ్కొలిపితత్కార్యార్థమూహించిమో
హనుగేహంబునకుం బ్రయోజనశతవ్యాపారములఁ దెల్పికొం
చునిరూఢంబగు రాకపోక లొనరించున్నాయడాయింపుచున్.

క. అంతట నాశుభవతి కది
యంతింతన రాని యంతరంగంబున నా
ద్యంతమధుక్తచాతురి
సంతతము న్వింతసంతసం బెసఁగించున్. 522

---

* అని తెల్పిన్విని మంచికార్యమని పాఠాంతరము.

క. ఆలలనామణి కాగ
యాళి యొకానొక్క వేళ నక్కఱతో సు
వ్వాలునోలిభనములు థవ
ళాలు న్మొదలైన పాటలం దగ్ఘనేర్పున్. 523

చ. వనజదళాయతాక్షి మగవాఁడు పరాంగనపొందుఁగోరువాఁ
డని వినవేమొ యట్టిచపు లంటినచో మఱిచౌకసేయఁడే
నిను నటుగానఁ బూని మగనిం బెఱుతోవలఁ బోవనీకు నే
ర్పుననని బుద్ధిగాఁగఱపు ముద్దియ సందియమందకుండఁగన్.

క. అంతట నొకనాఁ డొక వెల
యింతియు మోహనుఁడు నప్పులిచ్చినపనికై
మంతనమాడఁగ నమ్ముది
జంతయు వెసఁబోయి వానిసతికిం జెప్పెన్. 525

తే. చూపి యిన్నాళ్ళు నిటువంటి సుద్దిగాదు
కాదటందువు గద దానికాళ్ళమీఁద
సాగఁబడి మ్రొక్కి యిల్లాలిఁ జక్కఁజూడఁ
గావుమని బొసలీయఁగాఁ గంటి నేను. 526

ఉ. బిడ్డయొపాపమో చిదిమిపెట్టినకైవడినున్న నిన్నుఁదా
సడ్డయొనర్పకవ్వలఁబిళాచమువంటి గరాసుఁగూడె నీ
యెడ్డెఁడు గుట్టుతోడ నిఁకనేనియు నాపలు కాలకించు నే
నొడ్డెద దీనికిం దగినదొక్కయుపాయము తోయజాననా.

క. తిట్టిన మెట్టినకైవడి
నెట్టింగని పొడిచినట్లు చేకూడమఱీఁ
నెట్టుకొని నేఁటినుండియు
గట్టిగ వేఱొకనిఁ గూడఁగావలె నీవున్. 528

చ. తెలియదుగాక నీకు సుదతీ రతినైపుణిఁ జూపవచ్చునో
కలకల నవ్వవచ్చునొ వికాసపుముచ్చటఁ దెల్పవచ్చునో
బలువగ పారువాపలుకు పల్కఁగవచ్చునొ కుల్కవచ్చునో
చెలువునిచెంగటం బరునిచెంగటఁ బోలెఁ గురంగలోచనా.

క. కొసరువగమాట లలుకలుఁ
గుసిగుంపులు తిట్లు మోరికొట్టులు జారుం
డసమసుఖంబుగఁ గైకొను
బసవెద్దగు మగఁడు మండిపడుఁ గుసుమాంగీ. 530

తే. నోరెఱుంగనియట్టి జంతువులునైత
మంబుజానన యిచ్ఛావిహార మందు
బ్రతుకనేర్చిన తనువొక్కపతికొసంగి
బంగరమువంటి మనసుఁ గెంటంగ నేల. 531

క. అని చెలి పుడకలు విఱిచినఁ
గనుఁగొని యదిక్రొత్తగుమ్మ కావున మనసా
గ్గిన నదియును నేనొక్కనిఁ
గొనివచ్చెద నూరిబైటి గుడికడ కనుచున్. 532

క. చింతాకు ముడుఁగుతఱిఁ ద
త్కాంతంగొనితెచ్చి మేసుకార్మకగేహో
పాంతమున నిల్పి మఱితా
నంతఁ వరభద్రుఁ బిలువనరిగె న్వేగన్. 533

తే. అరిగి యతఁడింట లేకున్న నాత్మఁబొగిలి
కొదవవచ్చె నటంచు నమ్ముదిపిసాలి

తిరిగి చనుదెంచుచోఁ గాంచెఁ దెరువులోన
వానిఁబోలిన నెఱనీటుకాని నొకని. 534

క. కని పొలివోవనిమగనా
లిని గూర్చెద నీకుఁ జాలలేవడిఁ బొల్మా
లినయది యనుచుం బిలిచినఁ
జని యాతఁడు కాంచె నాబిసప్రసవాస్యన్. 535

క. కనుఁగొని తనయిల్లాలని
మనమున నతఁడెఱిఁగె నంత మగువయు నాథుం
డని తెలిసెం దత్సమయం
బున నాశుభవతి మఱెట్లు బొంకఁగవలయున్. 536

క. తెలిసిన నేగుము తెలియని
యలవైనం బోకు కొంచెమా పరపురుషుం
గలయుటలు నిలువనాడం
గలదానికిఁ జెల్లుఁగాక కరివరగమనా. 537

వ. అని యివ్విధంబునం గీరసునాసీరుండు పలికి యూరకుండిన నవై శ్యాద్యదృశ్యమధ్య యతిథ్యానాధీనయై యలఱ్ఱ్యనిఱ్ఱి ప్ప వీక్షణంబున నున్నమిత్రభ్రూలతంబుగాఁ గొంతతడవు విచారించి భూతలాధిపానీతయగు రాజదూతిం గనుంగొని యిందేమైననుం దెలియునె యనియడిగి ముఖవికారంబునం దాని యజ్ఞానం బెఱింగి రెండవచంద్రమండలంబునుం బోని తన ముఖం బెత్తి చిగురాకుమఱుఁగునం బొడమొగ్గయుం బోలె మధురాధరంబుచాటునఁ దలపూపుదరహాసకందళం బుతో నచ్చిలుక కిట్లనియె. 538

తే. అరయ నిక్షేప ముంచినయట్టివారె
తెలియవలెఁగాక యొకరికిఁ దెలియఁదగునె
యింత యేమిటి కిపుడు నీయిడినచిక్కు
నీవె విడిపింపు మన శుకం బిట్టులనియె. 539

ఉ. అప్పుడు తద్వధూటి చలితాధరయై వరుఁ గుప్పలెప్పునం
జప్పుడుగా నదల్చి పరసారసగంధులఁ బొందనంచు నా
కొప్పనిబాస నిచ్చితి వహోయిటు లెంతకు నెత్తుకొంటి విం
కెప్పనికైన నమ్మఁదగునే ననుఁ జంపఁగఁజూతు వింతటన్.

ఉ. నీమదిఁ జూడఁగోరి తరుణీజనధర్ముఁగాకయున్న చో
నేమని దీనిచేత నిటకేఁ బిలిపించిన వచ్చి తన్యభా
మామతి నిప్పుడిట్లు పరమానినియైన రమింపవచ్చి నా
తోమదిమోహమగ్నుగతిఁ దోపఁగ నుండుట కిచ్చగించితో

క. చుట్టాలకుఁ దెల్పుదు మది
దొట్టినకినుకం దలాన్లతోఁ జెప్పుదుఁ గూ
పెట్టుదు దొరముందఱ నను
బట్టకు మని పఱువ నతఁడు బరువగుభీతిన్. 542

తే. పాదముల వ్రాలి నేనేమిపాప మెఱుఁగ
నీమహాదేవునాన పూర్ణేందువదన
రవ్వయొనరింపవలదంచు రమణిఁదోడు
కొనుచు గుట్టునఁ దనగృహంబునకుఁ జనియె 543

క. అని చిలుక పలుకఁ గుతుకం
బున నౌరా యెంతబొంకు బొంకెను మృగలో
చన యని ప్రభావతీసతి
యనుపమమతి మెచ్చుకొనియె నవనీనాథా. 544

వ. అనిన నద్ధరాకాంతుండు తదనంతరగాథాప్రకారం బెవ్విధం బని యనుడు. 545

శా. విశ్వామిత్రమనఃప్రియంకరకరావిర్భూతదానక్రియా
శశ్వత్తోషితధారిణీసుర సురేశస్తుత్యశౌర్యాతిల
బ్ధైశ్వర్యోర్జ్జ్వలవైభవోన్నత నతాయాసాపహృద్ధీమహో
త్సాశ్వాస్త్రీసవిరామ రామబలగర్వారంభనిర్వాపణా. 546

క. ధారాధరవర్ణ సుధా
ధారాపరిపూర్ణ వాక్యధారావిబుధా
ధారానిజకౌముయక
ధారాదళితాహితవసుధాధరధారా. 547

మాలినీ.—

జలధరనిభదేహా సజ్యకోదండబాహా
ఖలదనుజవిదారీ కంధిదర్వాపహారీ
కులగిరిసమధైర్యా కుంభినీనాథవర్యా
సలలితగుణజాలా జానకీకేళిలోలా. 548

గద్యము. ఇది శ్రీమత్ఖాదిరీనృసింహకరుణాకటాక్షవీక్షణసమా
గతకవితాధార పాలవేకరికులకలశాంభోనిధిసుధాకర తాడి
గోళ్ల కరియమాణిక్యనృపహర్యక్షపౌత్ర పవిత్రచరిత్ర కదుర
ధరామండలాఖండలపుత్ర విద్వత్కవిరక్షణానుసంధాయక
ఖదిరీపతినాయక ప్రణీతంబైన శుకసప్తతియను మహాప్రబం
ధంబునం బ్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

శు క స ప్త తి

ద్వి తీ యా శ్వా స ము.

రామాంక ధరాజా
తారామవసంతసంతతామితవిభవో
దారా మాధుర్యవచో
ధారా మార్తాండధామ దశరథరామా. 1

తే. అవధరింపుము సకలరాజాధిరాజ
నతపదాంభోజుఁ డగు ధర్మనందనునకు
సకలవైదికలౌకికాచారవిహిత
హితకథారమ్యుఁ డగుధౌమ్యుఁ డిట్టులనియె. 2

ఉ. అంతటఁ దెల్లవాఱిన దినాంత మొకానొకరీతిఁ గాంచి త
త్కాంత మెఱుంగు గుబ్బకవక స్తురిపూఁతను రంగుచెంద వె
న్నంతయు వేణికారుచుల నండగొనం గయిసేసి నీలచే
లాంతర దృశ్యయై హరిశిలావృతహేమశలాకఁబోలుచున్.

క. జనవరసురేంద్రకడకుం
జనఁ జూచినఁ జూచి చిలుకజాబిల్లి యనుఁ
మనమున నొకకథఁ దలఁచితి
విని పొమ్మా కొమ్మ యింత వేగిరమేలా. 4

ఆ ఉ వ క థ.

తే. అనుచుఁ దెలుపఁ దొడంగె నోయంబుజాక్షి
మదన మనుపట్టనం బేలు మదవదరిస
మూహములఫాలతలముల మోడ్పుఁగేలుఁ
బెనఁచ నేర్పినసందనుం డనెడురాజు. 5

క. ఆరాజశిఖామణి దే
వేరి శశిప్రభ యనంగ వెలయు న్నిగులం
బొరందరమణిబృందము
దూఱుం దరమైన నెఱుల దొరలెడు సిరులన్. 6

సీ. మగువసోయగపు నెమ్మొగ మెంచఁ గొలువున్న
వెలిదమ్మివానికిఁ దలము గాదు
పడఁతి నితంబబింబము నెంచఁ బుడమిమో
పరియైనవానికిఁ దరముగాదు
కలికి నెన్నడు మెన్న ఖచరుల కొజ్జయై
వఱలెడువానికి వశముగాదు
నలినాయతాక్షి లేనడ లెంచ నంచవ
య్యాళిక త్తెకు నైన నలవిగాదు

తే. భామినీమణి గబ్బినిబ్బరపుగుబ్బ
కవనుతింపంగ నల్లబంగారుకొండ
వింటివానికిఁ గూడ దవ్వెలఁదిమూర్తి
వర్ణన యొనర్ప నింక నెవ్వారు గలరు. 7

క ఆపడఁతియు నందనధర
ణీపతియు న్నిజమనోజనితసంతోష

వ్యాపారాపారసుఖం
బేపార నెలఁగుచున్నయెడ నప్పురిలోన్. 8

క. దేవాలయంబు కలదు త
దావాసమున న్వసించు నంతర్లలిత
శ్రీవత్సునకు రథోత్సవ
మావిష్కృతమయ్యెఁ బశ్యదఖిలామరమై. 9

వ ఇత్తెఱంగున నభంగనభోమధ్యరథ్యాధ్వనత్పముద్యధ్వజం బును నదభ్రమేరు భ్రమావలమానభానుకంబును నిజాంతర దంతురితమారజిక పాణవికదుర్దమమర్దలధ్వాననృత్యమాన వైమానికమానినీనికరంబును నగరథోత్తమంబుపై మధు విరోధి యధివసించినం దదుత్సవాలోకనాయాతనానాజన పదవ్రాతంబులతో నదృష్టపూర్వం బగుట నొగలందగు దారుకల్పితదారకాకారంబునకుదేవతామనీషం జేసి గోరంట యంటునం గెంపుసొంపుగ్రమ్మకొనుకేలుదమ్ము లెత్తిమ్రొక్కు నెడ నందులకుఁ గ్రొత్త గుమ్మలనియాతతాయు లొత్తు కాండ్రునుం దారును లేని జగడంబుల బహులంబు లగు తుములంబులు గల్పించి గుంపులు చేసిన నాసందునం దమ తమ జనంబులం గానక కాందిశీకులైనవారల మీవారిం జూపెద మని తోడుకొనిపోయి విజనస్థలంబుల నొడంబడ కుండినఁ బుడమిం బడవైచి యీలువుగొని విడిచినం గ్రమ్మరి తమ్ము నన్వేషించునత్తమామలం గలసికొని తేలుగుట్టిన దొంగలం బోలె మెలంగు ముగ్ధాంగనలును బూర్వాను భూతలగునుపభర్తలం బ్రయత్నంబులం గాంచి కనుసన్నలఁ గొన్ని చిన్నెలు నెఱపిన నదిగని రోషకషాయితాక్షులై

యాజ్ఞేపించుచు స్వజనంబులు సొచ్చి సమ్మర్దబాహు
ళ్యంబునం బోలి వెలమచ్చెకంటుల నటుగల్గుటం జేసి వారల
నవ్వలకుం ద్రోసిచనినఁ జేయునది లేక యిచ్ఛావిహారవిరోధి
యగు నిజకులాచారంబులం దలంచుకొని యుస్సురను
విదగ్ధముగ్ధేందుముఖులను, బరపురుషభోగాయత్తచిత్త
లగుటం గ్రందుకొను సందడిం బడి కంటికిం బ్రియంబైన
వానిం గామించియు గోరంజీరియుఁ గొంత యాసతీర్చు
కొని యంతట నతం డెఱింగినం గలంగి తొలంగి చన
వెండియు నతఁడు వెంటంబడిన నదరంట జంకించు కామిను
లును, దైవనమస్కారంబులు దూరంబుచేసి పదుగురైదు
గురు గుమిగూడుకొని కోడెకాండ్రరూపాధిక్యసైన్యంబు
లుపన్యసించు సామాన్యకన్యకలును మఱియుఁ గటిఘటి
తార్ధ్రవసనఖండంబులతోఁ బొర్లుదండంబు లిడువారలకు
మార్గద్రుశిలాకలాపంబు లవ్వలం ద్రోచివైచి యొండ మెం
డునం బెండుపడకుండ గడితంపుపచ్చడంబు లుల్లెడలవడువు
నంబట్టువారును నిట్టసిగలు మిట్టిపడ లలాటపట్టికలం బెట్టిన
పట్టెవర్ధనంబులు పర్ధమానఘర్మజలంబులం గరంగ భక్తి
పారవశ్యంబున నాయాసం బెఱుంగక వర్తించుభాగవతు
లకు వ్యజనవీజనంబుల దయాభాజనంబు లగుచు వీచు
వారును నాగంతులకు శీతలోదకంబులుం బొనకంబులును
నీరుమజ్జిగయుం దెచ్చి కైకొనుం డని ప్రార్థించి యిచ్చు
వారునుం గలుగు రాజపీథుల వేంచేయు నప్పుడు 10

క. చెప్పెడి దేమింక నొకచో
దెప్పరమగు నుక్కుజీను దిగ వైచిన వే

నెప్పుడొని కదలకుండెడు
కప్పలి తీరునను దేరు గదలక నిలిచెన్. 11

సీ. ఇఱుకుమ్రాఁకులవైచి యేలెల్ల యనుచుఁ దో
పించిన నింతైనఁ బెగల దయ్యెఁ
జూడవచ్చినవారిఁ బీడించి పెనుమోకుఁ
బట్టింప నింతైనఁ బాఱదయ్యెఁ
దమతమభక్తి యెంతయుఁ బురిగొల్పఁగా
జనులు ప్రార్థించిన సాగదయ్యె
నిమ్మొన్నతఱిని సమంబుగాఁజేసి
జన్నెలమీఁదెత్త సడలదయ్యె

తే. భాగవతులెల్ల నుపవాసపరత స్రుక్కఁ
దెరలి చూపఱులెల్లఁ బందిళ్ళ సేర
నేగుదెంచిన నృపులెల్ల నిండ్ల కరుగఁ
జేరి యధికారులెల్లను జిన్నఁబోవ. 12

క. ఆకార్యము విని నందన
భూకాంతుం డేను మ్రొక్కఁబోకునికిఁ జుమీ
యీనొదవ గలిగె ననితన
రాకాచంద్రాస్య వెంటరా నరుదెంచెన్. 13

ఉ. అత్తఱి భాటదార్ల్పరపైన భువిం బడువారి నెత్తకు
న్మత్త గజంబుఁగన్న గరిమన్మొలత్రాడని గట్టినట్టివా
రెత్తిరిత్రాణకొద్ది పరువెక్కఁడివేడుకలంచు నంతను
ద్యత్తర మయ్యె వీథి ధవళాతులచే నవరోధముం బలెన్.

తే. వెంటనరుదెంచు తనమచ్చెకంటితీరు
సొట్లు శోధించి క్రీగంటఁ జూచికొనుచు
నీటువాటిల్ల నరిగలనీడఁ బెండ్లి
నడల నవ్వీథి కరిగె నప్పుడమిజేఁడు. 15

క. ఆవేళ శశిప్రభ రే
ఖావిభవముఁ జూచి పౌరకమలేక్షణలా
హా వుట్టిపడిసయట్లన్
దేవునిఁ గన మఱచి యిట్లనిరి తమలోనన్. 16

తే ఆఁడుఁదనమెల్ల నొక్కటే యట్టిపట్ల
నింతి యొప్పులకుప్పయై యెసఁగకున్న
నిమ్మహారాజు చేపట్టునేల యిట్టి
పడఁతి గల్గుట నీతఁడే భాగ్యశాలి. 17

క. అని పొగడుచుఁ గనుఁగొన న
వ్వనితలలో డాఁగి యాభవళలోచనఁ గ
న్గొనియె నొకవర్తకుని నం
దనుఁడు ప్రవీణుఁడనువాఁడు తత్సమయమునన్. 18

క. చూచినయంతనె మదనుం
డాచపలుని నడ్డంగిచె నాతరువాతన్
వాచాగోచరదుర్మద
వైచిత్రిం బొగడ దండ వైచెం బెలుచన్. 19

క. ఈరీతి నతఁడు బవుమో
హారూఢిం బొగులునంత నానృపతి నమ

స్కారమొనరించి పోవం
దేరొకనిమిషంబులోన నెలపున కరిగెన్. 20

క. ఆతరువాతఁ బ్రవీణుఁడు
జాతరవాతతమిళిందసమితికి సుమరే
ఖాతతవారికి నిజకర
కాతరవారిజమరీచికలకే దలఁగన్. 21

క. ఆందోళన మొందుచు న
య్యిందుముఖం బొందకున్న నిందవుగద యీ
బొందికిఁ బ్రాణము లని య
మ్మందుం డొకనేర్పు తనదు మదికిం దోఁపన్. 22

క. ఆరూఢి యశోదయనం
బెరుపడిన వేదరాలి పెద్దమగృహముం
జేరం జని యాయష్వియు
రారమ్మని ప్రియ మెలర్పుఁ బ్రముదితుఁ డగుచున్. 23

చ. సడిగొడిగట్ట లేని కనుచాటుమెలంకువతీఁగబోడ్లకుం
గడుపులు దించ నింతులకుఁ గాంతవశీకరణార్థమంత్రముల్
నొడువఁగఁ బల్లవాళిగతి లోకపువూఁతలు మేఁతలీయనే
కడమయులేక నింటఁగడకట్టితి నిఁ గొనియాడశక్యమే 24

క. నీ కీవఱకెన్నఁడు వ
క్కాకున కీలేదు నిర్దయామతి నేలా
కోకొమ్మాయని పిడికెఁడు
రూక లొడింజల్లి యాతురుండై మతియున్. 25

క. నందననృపాలసుందరి
యందముఁ గనుగొంటి మొన్న నది మొద లెదలోఁ
గందర్పదర్పమార్పమ
దిందెఱుఁగ శరణుసొచ్చితి నీ కిచటన్. 26

క. అని దీనాలాపములా
డిన నవ్వుచు నయ్యశోద డెప్పరమగు నీ
పని యైన నే నృపాంగన
నినుఁగూర్చెదఁ జూడు నాదు నేర్పని పనిచెన్. 27

క. రాకాశశాంకవదన ప
రాకా యిఁక నయ్యశోద రాజాంగనతో
నేకై వడిఁ గూర్పఁగవలె
నాకామకుఁ దెలిసెనేని యానతియిమ్మా. 28

క. అని చిలుక తేనియలు బో
రనియెడు జడివాన వెలిసినటుల మెఱఁ బలుకం
దనయంతనె తానిచ్చిన
విని కోమటిచిటుకులాఁడి వెస నిట్లనియెన్. 29

క. ఓరామచిలుక మాకీ
మారాము వొట్లు తెలియు మగవారమె నీ
దారిఁ బలుపోకలం గడి
దేఱుఁ దరువాతిగాథఁ దెలియం జెపుమా. 30

చ. అనవుడుఁ జిల్క తేఁడు విడియంపుదువారపుఁ గెంపుఁగన్నుజ
వ్వని నునుదొండపంటి జిగివాతెఱజాతిన ముక్కునిగ్గు వా

సనసెడసేయఁ గుంకుమవసంతము సల్ల కథావిశేషమి
ట్లనిసెలుపందొడంగె వసుధాధిపుదూతికచిన్నఁబోవఁగన్.31

సీ. నడునెత్తి మట్టిపాలిడి తాలిక లొనర్చి
కడలుకొల్పిన గొప్పజడలదిండు
నలికభాగమునఁ జింతాకు వెడల్పుగఁ
బొసఁగించుకొన్న విభూతిరేఖ
సందిట నిరువంక నొందుపైఁడి కుసుళ్ల
నందంబు నొందు రుద్రాక్షపూస
కటితటిఁ గాసెపై గట్టిగాఁ బిరుచుట్టు
గట్టినకుఱుమాపుఁగావికోక

తే నాగబెత్తంబుఁ దామ్రపునందిముద్ర
యుంగరము జన్నిదపువాటు యోగపట్టె
యమరజంగమురా లయ్యె నఖిలపల్ల
వావలీకృతసమ్మోద యయ్యశోద. 32

క. ఈలీలఁ గ్రొత్తజంగము
రాలై తనవెంట శిష్యుఁడైయొక్కఁడు రా
నాలలన యిల్లు వెడలెఁ
గోలయుఁ బలె నొక్కపెట్టకుక్కఁగొనుచున్. 33

చ. వెడలి పురంబునంగలుగు వీథులవీథుల సౌధయూథముల్
బడిబడిఁజుట్టి యాశునకభామఁ గనుంగొని యిట్టిపుట్టు వె
క్కడనులభించె నీకుమమకారముగానము మేల్రహింపఁగాఁ
దడఁబడనన్నె అుంగవుగదాయనుచుంజరియించియెంతయున్

క. ఆనందనాఖ్యధరణీ
జానియగారంబు బలుహజారముఁ జేరం

గా నరిగి కృతప్రత్యు
త్థానత బహువిధములందుఁ దనుసేవింపన్. 35

తే. వారితోఁ గాశికాకృతావాస నియము
నిపుడు రామేశ్వరంబున కేగుచున్న
దాన నియము ఫలాహారమాననీయ
ననియు వసియింప వైరాగ్య మూర యనుచు. 36

తే. వారుచెట్టునఁ దనదాన యూరఁబండి
నట్టి పరువంపురసదాడియరఁటిపంటి
గొలలు చక్కెర నెయ్యి మక్కువ నొసంగ
నన్నియును సన్న చే శిష్యుఁ డందుఁకొనియె. 37

క. చూపట్టఁగ గోమయమునఁ
జేపట్టొనరించి జడలఁ జెక్కినలింగం
బాపోకలాఁడి గైకొని
వేపికడన్నిలిపి భక్తివివశయపోలెన్. 38

క. ధూపంబు కడ్డివత్తులు
దీపంబు నొసంగి తనకుఁ దెచ్చినఫలముల్
చూపి యుపహారమిచ్చి ని
శాపతిధరుఁ గుక్కనొక్కసరిగాఁ గొలువన్. 39

చ. గుమిగొని పైలపైలఁబడికొంచు భటావళిచూడఁబోవ వె
చ్చము గొనిపోవుదాదులు నిజంబు గనుఁగొని యాశశి
ప్రభా, రమణికిఁ దెల్ప నాయమ నిరంతరవిస్మయమంది చూ
తమా, క్రమమని వారిచేఁ బిలువఁగాఁ బనుపం జని మ్రొ్రల
నిచ్చినన్. 40

తే. ఆశశిప్రభ జంగమురాల యేమి
కారణం బిటు కుక్క లింగంబు నొక్క
సరిగఁ బూజింప నిది వింతసరణిగాఁగ
దోఁచుచున్నఁ తెల్పుమా దాఁచకనిన. 41

క. ఆమాయలాఁడి యపు డా
కోమలిమొగము గని గోడుగోడున నేడ్వం
గా మఱియు వెరవుదోపఁగ
నామంజులవాణి యనునయాలాపములన్. 42

క. ఊరార్చి యడుగ నమ్ముది
బేరజమిది విన్ననీకుఁ బెనుపుగఖంబౌ
నేరీతినైన మఱి వినఁ
గోరిన నన్నొంటిసఁగుఁ కువలయనయనా. 43

క అనుమాట విని నయస్థా
జనములు కడకరుగ నవ్వికాలేక్షణతో
మనకథ యవితథముగ విను
మని యంతెన్నాయజోగురా లిట్లనియెన్. 44

చ. మునుపటిపుట్టున న్మనము మువ్వురమొక్కఁ తె కుద్భవింప నం
దనఘచరిత్రయైన మన కగ్రజనాథునిఁగాని తన్నుఁగో
రినమగవారలం దననిరీక్షలకుం బ్రియులైనవారలం
దనివిదొరంగఁ గూడనికతంబున నీగతిఁబుట్టి గుక్కయై. 45

క. నీవపుడు వీఁడు వాఁడని
భావింపక గుడిసెవై చి పరులంబొందక
దేవేరి వైతివో వసు
ధావల్లభమణికిఁ గేలితత్పరమతివై. 46

క. వీనపుడు కోరివచ్చిన
వానిన్రమియించుట న్భవానీపతిసే
వానిరతియు జాతస్మర
తానూనత్వంబుఁ గల్గి హర్షముఁగంటిన్. 47

క. కావున సహోదరి మై
త్రీవిధి నీవేపితోఁ జరింతుఁ శివపూ
జావేళనైన ననియనఁ
గా విని యారాజముఖ వికాసోన్ముఖయై. 48

ఉ. గ్రక్కున మ్రొక్కి పూర్వజనికాలసహోదర లైనమిమ్ము నే
నక్కఱఁదీఱఁ గంటి నొకయక్కను నిట్టి యవస్థ వచ్చెనే
యక్కట నేసనన్యచితనై యొకరాజును గూడియుంటి ని
ష్కళ్ళెక్కడవచ్చునొక్కొ యిఁకనెత్తుభవంబున నిట్టిదుర్దశల్ 49

నీ అక్క నాకిచ్చావిహారంబు గూడ దీ
పట్టున దొరచెట్టఁబట్టియునికి
నింకొక్కజన్మమం దేనియు జాతిస్మ
రత్వవిఖ్యాతిచే బ్రబలనలయు
నప్పటి కన్యవ్రతాభానజనితమై
తనకిత్వ మెడలించుకొనఁగనలయు
నటుగాన ననుఁగోరినట్టి చక్కనిచిన్న
వాని దోషించి నావాంఛదీర్చు

తో పూతఁ డవరోధగమన మెట్లనుచు వెఱచి
యొడఁబడకయున్న నాప్రాణ ముత్తరింతుఁ
దనకుఁ గానని యేనంటి ననుచు ధైర్య
మిచ్చి తోడ్కొని రమ్మిప్పుడేగు మనిన. 50

చ. చని యదియొక్కనాఁ డరిదిజంగముఁ డాలయి శిష్యుఁగాఁగఁ
గైకొనుచుఁ బ్రవీణుఁ దెచ్చి యొనఁగూర్చినఁ బెచ్చుతమి
న్నశిప్రభా,వనరుహపత్రనేత్రయును వాఁడును వేడుకమీ
ఱఁ గేలికిం, బనుపడి సౌఖ్యమొందిరి ప్రభావతి వింఱ
యశోద నైపుణిన్. 51

క. ఈరీతి నేర్పుగలిగినఁ
బోరాదో మగనికన్నుఁ బొడిచినరీతిఁ
గారాదో లోకములో
వారికినీ కనుటగాదు వారిజనేత్రా. 52

మ.అని యూరీకృతమూకభావుఁడయి కీరాధ్యక్షుఁ డుండంగ వై
శ్యునియిల్లాలతివిస్రయాంబునిధియందోలాడుచి త్తంబుతో
డనిజంబొనె యశోదవంటిది నిరూఢప్రౌఢ చేకూర్చినఁ
జనితస్వైరవిహారధీరసుఁరతేచ్ఛాకామకిశ్రేణికిన్. 53

క. అని తెల్లవాఱవచ్చుటఁ
గని నిద్దురకరిగెఁ గీరకారణజన్ముం
డును నేఁటికిఁ దక్కెఁ గదా
కనకాంగికి మాన మని సుఖస్థితి నుండెన్. 54

ఉ. అంతటఁ జక్రవాకవిరహప్రదమౌ సమయంబు వచ్చినం
గంతుఁడు రాజదూతిసతికన్ను మున్నుగ నొచ్చరింప సం
భ్రాంతమనోబ్జయై యలప్రభావతి యింద్రశిలావిభూషణా
నంతరుచిచ్ఛటల్ పెనకులై తనచూపులనంటి కొల్వఁగన్.55

క. కలపంబునలఁది కస్తురి
తిలకము పొలుపొంద రత్నదీప్తము లగుపా

వలు మెట్టి మేలిమిం గురు
వలువమరం గట్టి వింతవగ గనుపట్టన్. 56

తే. రాజు తొలునాఁటిరేయి విరాళిఁగొనుటఁ
దెలుపుచును వెంటవచ్చుదూతికయుఁ దాను
సరస కేతేర నక్కోరసార్వభౌముఁ
డరిది యపరంజిపనులపంజరము వదలి. 57

క. చనువేళ నిలిచి పొమ్మని
యనరా దవశకున మనుట నైన న్నీపై
నెనరునఁ దెలిపెద నొకకథ
కనకాంగీ వినిన నేర్పుగలుగు న్నీకున్ 58

వ. అని పలికి యాభామినీమేదురావలోకనాసారంబునం దదీ
యాంగీకారంబు నెఱింగి యప్పతంగపుంగవుండు హాసం
బుతో నితిహాసం బిట్లని చెప్పం దొడంగె. 59

ఏడవకథ.

తే. అమర సౌవీరదేశంబునందు విటత
రంగితాభంగమోహాంబురాశి చంద్ర
కార్యకృద్వారభామాప్రకాశమాన
లపనమండల మగువిశాలాపురంబు. 60

క. ఆపురము నరో త్తముఁ డను
భూపాలుం డేలు నతనిప్రోపున వైశ్యుం
డేపారు నొకఁడు ధర్మ
వ్యాపారం బలర విమలుఁ డనునామమునన్. 61

ఉ. ఆతనియాలు డీలుపడసట్టినుగోజునివాలు వాలుకం
జాతముచాలు పూలుగలసంపగికొమ్మల గీలుగ్రాలు ము
క్తాతతిడాలు మేలుకొనుకల్వలతావల మేలు జాళువా
జోతులజాలు జాలుకొనుచూపులఁ జూపఱునేలుప్రోలునన్.

క. దానికి మోహనయను నభి
ధానము దగు విమలుఁ డాసుధాకరముఖితో
నానావిధసౌఖ్యప్రద
సూనాయుధకేళి నింపుసొంపు వహింపన్. 63

తే. వానికై చంద్రరేఖ యన్వారవనిత
మునుపు తొడసోక కుండియు మోహమందు
వానియిల్లాలికై ధనవంతుఁ డనెడి
వన్నెకాఁ డట్టి మదిసట్టి పలపుఁ జెందు. 64

క. అంతట నొకనాఁ డలధన
వంతుం డేరీతి వైశ్యనిధామణితోఁ
గంతురణకేళిఁ దేలం
గాంతుం డై సకృపకలిమిగా కని మదిలోన్. 65

సీ. అవ్వీట నమయగా హాలావికృతహాస
కహకహధ్వనిసంగ గ్రామగంగ
యాయమ్మపురుషుఁ డభ్యర్థియైనవధూటి
నబలకా ర్యార్థిని యైనపురుషు
బలివెట్టికొలువ వారలకోరుకు లాసంగు
నటుగాక నొకవెలయాలి నంపి
యద్దేవికర్పింతు ననియెంచె నాచంద్ర
రేఖాబ్జముఖియు నారీతిఁ దలఁచె

తే. నిష్ట మొనరించి తమి నెలయించి యొకనిఁ
గాలికాభ్యక్తిచేసి నాకాంక్షదీర్చి
కొందు నని చూచె మఱి యొనఁగూడె దైవ
ఘటన నయ్యిద్దఱకును సంగమసుఖంబు. 66

తే. కల్పితానోన్యవిరహంబు కంతుసమర
సముదితాళీక దైన్యవాచావిధంబు
సకలధనశాంబరీనిరాశాగుణంబ
ఖండగతినొప్పుఁ దద్ద్వంచకద్వయంబు. 67

సీ. కల్పితప్రణయవిగ్రహకాలవైదగ్ధ్య
జనితమాయాతాపసంభ్రమంబు
ప్రతివాక్యశపథపారంపరీవిజృంభి
తాత్మీయకృతకమోహాతిశయము
దంభేతరానుబంధనిబంధ నిహ్నవ
జల్పితసూనృతశపథశతము
కపటనిద్రాజాతకైతవోత్స్వప్న ప్ర
ణామవాచామిథోనామధేయ

తే. మురుతరచ్ఛద్మసప్రయత్నోపగూహా
నసకృదతులితకృతవశాంతరదశంబు
సౌఖ్యముఖ్యత్వవంచనాసమ్మదంబ
ఖండగతి నుండె నవ్వంచకద్వయంబు 68

తే. ఇవ్విధంబున నయ్యిద్ద ఱొనసినట్లు
యుండి యొకనాఁటిరేయిఁ బ్రచండకుసుమ
కాండభండనమున సరికట్లఁ బెనఁగి
సుప్తిఁబొందిరి తెమ్మెరల్చూరనాఁడ. 69

క. ఆమించఁదఁ జంద్రరేఖా
భామామణి లేచి యులికిపడి భయమున సు
శ్రీమించఁగ ధనవంతుని
తో మాటలఁ దొట్రుపాటు దొలకం బలికెన్. 70

క. ఓరీ నాయాకారము
కూరిమిపటమునను వ్రాసికోరా యది నా
మారుగఁ జూడర నాబం
గారయ్యా నీవు చల్లఁగానుండు మిఁకన్. 71

క. అనవిని మది నిది వంచన
మని కని ధనవంతుఁ డింతయాగడమే మ
య్యెనొకో నామీఁదానే
నను జంపితి లెలుపు మనమనం బలరారన్ 72

క. కలగంటి నీవు వేఱొక
కలకంఠిం గూడినట్లు గావున నిఁకఁగాఁ
గలుగును బ్రాణత్యాగం
బెలమిం జేసికొన నిశ్చయించితి మదిలోన్. 73

చ. కనుఁగొనఁజాల వేఱొకతె కాఁగిట నీవు సుఖింప నిప్పుడే
పనివిని వాసనావశత భావిభవంబుననైనఁ జెందెదన్
నిను నటుగా దటన్నఁ బరనీరజనేత్రలఁ బొందనంచు నిం
పునఁ జను దెంచి గంగగుడిముందఱ బాసయొసంగుమిత్తఱిన్.

క. అని చంద్రరేఖ పలుకం
గనుఁగొని నగవలర నట్లకాని మ్మని యా
ననబోఁడి వెంటరాఁగా
ధనవంతుఁడు గంగగుడి కుదగ్రత నరిగెన్. 75

సీ. కాఁపుగుబ్బెతలు పొంగళ్లువెట్టినపాల
కడవచాతికలపొక్కళ్ళతాలు
దొరలు దెప్పించి బంతులుగట్టి యర్పించు
పొట్టేళ్ళ నెత్తురు బురద రొంపి
కోర్కిచెల్లినభుజంగు లొసంగఁ బెఱికిన
కుక్కుటపటలంపు తెక్కగుంపు
మంత్రముల్ ఫలియింప మాంత్రికుల్ పయిజోతి
వన్నెయుంచిన పంచవన్నెకోళ్లు
తే పరఁగ గుగ్గులగురుధూపపరిమళంబు
శాకినీడాకినీభూతసంభ్రమంబు
చరదిత్రాణమృత్తికాతురగచయము
నలమ నాగంగగుడిఁజేర నరుగునపుడు. 76

క. తనుదునుమఁ దలఁచు తత్కా
మినికన్నను మున్నెయతఁడు మిసిమికటారిం
దునిమి బలియొసఁగె సాహస
మెనయం దలమొత్తిబాస యిచ్చెద ననుచున్. 77

సీ. బలుకప్పు నెరిగొప్పు పైనొప్పు బుడుతజా
బిల్లితోమృదుతనూవల్లితోడ
నునుపైఁట తెరచాఁటుగొనునీటుగుబ్బచ
న్నట్టుతోఁ గపురంపు బొట్టుతోడఁ
గరుణారస ముదారగతిమించు జూపట్టు
చూపుతో రతిఁగేరు రూపుతోడఁ
దలిరాకుబిగి జోక వెలినూకఁగల మేలి
కేలుతో నెలదేఁటి డాలుతోడఁ

తే. గెంపు పవడంపు జిగిసొంపు నింపుముద్దు
మోవితో గుమ్మరను నిండుకావితోడ
సంతసము వింతగా ధనవంతుచెంత
శాంతయై రుద్రకాంత సాక్షాత్కరించి. 78

క. మెచ్చితి వరమడుగుమనం
దచ్చిత్రదయాత్వమున కతం డలరి సము
ద్యచ్చరిత విమలునాకృతి
యచ్చొత్తినరీతి నొసఁగు మని వేఁడుటయున్. 79

క. ఇచ్చితిఁ బొమ్మని కాళిక
విచ్చేసిన యపుడె యతఁడు విమలునిరూపం
బచ్చుపడఁ దాల్చి యందుల
కచ్చెరుపడి యింటికరిగె నతిశూన్యగతిన్. 80

ఉ. అంతట నోడబేరమునకై విమలుండు చనంగ నెమ్మదిన్
వంత దొలంగఁజేసి ధనవంతుఁడు వాని గృహంబుఁ జేరె న
త్యంతధనంబుతోడఁ గల మంబుధిలోనమునింగె నయ్యెడన్
దంతురవీచికల్దరికిఁ దార్చిన వచ్చితి సంచుఁ బల్కుచున్. 81

క. ఊరిదొరబేరు లెల్లను
నూరార్పఁగ నిట్లు వచ్చియుండెడువానిం
జేరి నిజనాథుఁడని క
న్నీరు వడించొరఁగ మోహినీసతి పలికెన్. 82

ఉ. అక్కట ప్రాణనాథ ధన మంబుధిఁ గూలినఁ గూలనిమ్ము వే
ఱొక్కతెఅంగనం బడయనోపమె వి త్తచయంబు లేనిచో
నిక్కడిపేదవారి మన మెవ్వరిఁ బోలుదు మింతె చాలుఁ బో
గ్రక్కునఁనక్కఅన్మోగ మొగంబులు చూచికొనంగఁగల్గెగా

తే నేటి కీపాటి నీవు నాత్రాటిమహిమ
నింటి కేతేరఁ జల్లగాఁ గంటి నింక
నిదియె పదివేలు వైభవం బెల్లనాఁడు
నల్లపూసలు చెవియాకు నాకుఁ జాలు. 84

క. అని ధైర్యమిచ్చి తగమ
జ్జనభోజనములను దృప్తి సలిపి దినాంతం
బున నాతండును దాఁగే
లినిశాంతముఁ జేర నరిగె లీలాచరతన్. 85

క. ఈకైవడి నెచ్చెలి తన
యాకాంక్షలు దీర్ప నిర్భరానందముతో
నాకోడెకాఁడు చివురుం
జేక త్తిఁ జీరి సడ్డసెయక యుండెన్. 86

తే వచ్చె విమలుండు నిస్తులనస్తుచయముఁ
గొనుచు నింటికి వచ్చిన భూరకిలహా
మయ్యె ధనవంతునకు వాని కాగృహంబు
నాదియన నాదియనఁగ నేఁ గా దనంగ. 87

క. పురజనులు తమ్ముఁగనుఁగొని
యిరుపురియాకార మొకటి యేర్పుఱుపఁగ నె
వ్వరివశ మనుచుం జూడఁగ
దొరముందఱఁ బడిరి వాదుతోడ న్వారల్. 88

క ఆదొర యేగతి వారల
వాదుడుపన్వలయు వింటివో వినలేదో
పైదలి యనినఁ బ్రభావతి
మోదము వెలిఁబిలుకఁ జిలుక మొకరికిఁ బలికెన్. 89

తే. వింటి నంతయు మేదినీవిభుఁడు వారి
కలహ మేరీతి నుడిపెనో తెలియరాదు
ధర్మసంకట మిదియేల తడవు నేయ
కవలికథఁ దెల్పుమయ్య కీరాగ్రగణ్య. 90

చ. అన విని చిల్కపల్కు వినవమ్మ ప్రభావతి యన్న రేశ్వరుం
డనఘుత మోహినిం బిలువనంపి భవత్పతి నిన్నుఁ బెండ్లియా
డినతఱి నుంకువే మొసఁగె డెందమునం దలపోసి తెల్పుమా
కనవుడు నూఱుమాడలనె నావిమలుండును నట్ల పల్కినన్.

క. ధనవంతు నట్ల యడుగం
దన కది తెలియమికి నీళ్లు దా నమలిన నా
తని వెడల నడిచి ప్రమదం
బున నాదంపతులఁ గూర్చి పొమ్మని యనిచెన్. 92

క. ఇంతటి నేరుపు గలిగినఁ
గాంతా కడతేఱు జారుఁ గదియుట లేదా
కాంతుం డెఱిఁగిన నాతని
పొంతకు నే మొగముతోడఁ బోయెదు చెపుమా. 93

క. అని చిలుక యూరకుండినఁ
గనుఁగొని యక్కలికి దీపకళికలతోడం
దనమోము వెలుకపాఱుం
జనియెన్నిదురింపఁ గేలిసదనంబునకున్ 94

తే. పల్లవియుఁ దెల్ల వాఱి నప్పార్థివేంద్ర
కడకుఁ జని చిలుక నేయు విఘ్నములఁ దెలిపి

యతఁడు ప్రార్థించి పు త్తేర నరుగుదెంచెఁ 95
బొలఁతిచెంతకు నంతకుఁ బ్రొద్దుగ్రుంక.

ఉ. గందపుఁబూతఁబోలు నవికందగగుబ్బలమీఁటు హారపుం
జందెపువాటుమాటు బుసపాపని పయ్యెదనీటుఁ జాటునే
యందగు మేల్ముసుంగమరనల్లఁబ్రభావతివచ్చె మీనుడాల్
పొందినరాచవాని యొయిలోనికటారిఁ దుటారమాడుచున్.

ఉ. వచ్చినఁ జూచి కీరమురువారముమీఁద ముళారుణద్యుతుల్
బచ్చెనపన్న నానృపతిపాలికిఁ బోయెద వేమొ పొమ్ము నీ
యిచ్చకు వచ్చినట్లు రమియింపుమొకానొక మాటపుట్టినన్
నెచ్చెలి లేదుబంతియను నేర్పున దిద్దుకొనంగఁ జాలినన్. 97

చ. వదినెలపోరుమాన్పు నిజవల్లభు నిద్దుర పుచ్చు మామనో
రదమఁగ నత్త గారికి భయం బొనరింప మఱందినూరకే
గదమఁగఁ దోడికోడలి కొకానొకనిందఘటింపవచ్చుఁబో
కదిసిన నేర్పుచేత బెళుక న్వెరవొందిన జారకాంతకున్. 98

ఎనిమిదవకథ.

ఉ. ఇందులకొక్క గాథ గలదింతటిలోఁ బతిపాతిపోవఁడో
యిందునిభాననా వినుమ యిందిరకుం దిరమైన యిల్లు సం
క్రందనరాజధానికెనగాఁ దగుశూరవరావలోక మా
రందసమాఖ్యచే నొకపురంబు పరంతపరాజు ప్రోవఁగన్. 99

తే. అచట జనవల్లభుండన నమరు నొక్కఁ
డంగసౌష్ఠవమున రతి యూనినంగ
నలరు మెండైన నిండుప్రాయంబుకలిమి
రస్తుమీఱుచు నాతని గేస్తురాలు. 100

తే. వీటఁగల గోడెకాండ్రెల్ల వింతరతుల
జ్రాలమగరించి భయము లజ్జయును వీడ్చి
జారవిద్యలఁ గడు గడిదేఱి యామి
టారి విడిఁడ్డమరుతేజి దారిమీఱి. 101

క తిండికితంబునఁ గండలు
మెండుగఁ దాఁ బెంచి మగఁడు మెదలఁ డనుచు ను
ద్దండత నది మిండనికిఁ
వండిన కుడు మనఁగ దుడ్డుపై ఖరి మెలఁగున్. 102

చ. పలుమఱు నేటినీటి కని బొనిసిఁ బిల్చెద నంచు ఓలుఁగో
కలికిని కూరగాయి కొనఁగావలె నంచొకలేనికార్యమే
పలుకుచుఁ గోడెకాండ్రకనుపండువుగా నడయాడువీథిన
వ్వల నిఁక మాట లేలతలవాకిటఁ గాఁపుర మయ్యెఁ దానికిన్.

చ. కలయని వింతవాఁ డెదురుగానడతేరఁగఁ డాసి యవ్వలం
బెళుకుచు నమ్మచెల్ల తనుఁ జేఱఁగించుక పోకె దానికిం
దలఁపున నేమిసేయుదొకఁ డా యని నెచ్చెలిగోడఁ బిల్కి మె
చ్చులు దులకింప వాఁడుతనుఁజూచినఁబక్కనవవ్వ వీథులన్.

తే. తనదుచిన్నెలకై యాసఁ దడవుసేయ
నడుగవచ్చిన మనసురానట్టివారి
రట్టుగావించి మగనాలిఁ బట్టఁ డాసి
తోర మొట్టోయటని దుమ్ము తూరుపెత్తు. 105

క. కంటికిఁ బ్రియ మగువానిఁ
గెంటని తమకమునఁ గామినీభూత మనఁ
బెంటఁబడి కొఁగిలింపక
నింటికిఁబో దవ్వధూటి కెంతటి తమియో. 106

క. పతిఁ బ్రక్కఁబండినప్పుడు
రతికొంగక నిమరవోదురా యయ్యో నా
చతురుఁడ గుఱుకలు చాలున్
గత చెప్పు మటంచు వానిఁ గనుబొధించున్. 107

క. ఇట్టివగనడుచుతనవగఁ
జుట్టములకుఁ దెలుపు మగని సుద్దులు విని యా
దిట్ట చని వారితో మఱి
యెట్టువిడుం దన్ను నాథుఁ డొల్లఁడటంచున్. 108

తే. మఱియు నమ్మాయలాఁడికోమటి నెలంత
లందఱును గువ్వకోల్లాని యగుపసేమ
వారిఁ గూర్చుండఁ బెట్టి నావర్తనంబు
దెలియఁ దేకద మీఁకుంటి బలుకఁ గొడఁగు. 109

ఉ. అన్నెముపున్నె మేనెఱుఁగసమ్మ మతిం బలనాచుపాలికిం
బెన్నిధిగాఁగఁ జూతు మెఱమెచ్చులుగావొసగెట్టివానినేఁ
గన్నులనైనఁ జూడ నిదికిల్లయొ సత్యము చూచుచున్న వాఁ
డన్నలేనాఫ్తుఁ డింకొకటి యూరజ ముట్టిపడ న్నెలంగుదున్.

తే. అట్లు మెలఁగుట యేమిటి కంటిరేని
నింక నెక్కడిసిగ్గు మాయింటి యతని
కాసపుట్టింప మెలఁగుదు నట్లు లక్ష్య
మూచివలేఁ జూచుననుఁ వానిఁ బొడిచి త్రోయ. 111

చ. కలిగినవాఁడుగా మనునికన్నను వన్నియగల్గువాఁడుగా
కులమున మేటిగా సుపతిగోరము గానమటంచునెంచి వే
డ్కలకెదురేగుదు న్మగఁడుగల్గియు లేని విధంబునేసి తా
నెల గలనైన నన్నుఁ గరుణింపఁడు భోగము వారిపొందునన్.

క. నాసుద్ది యింతగనిమది
దోసమనక తనదునెట్టి తొత్తులకేమో
బాసలఁట బండికండ్లఁట
చేసన్నఁట విన్న వారు చెప్పిరి నాతోన్. 113

తే. పాన్పు కెక్కించి తనప్రక్కఁ బవ్వళింపఁ
గోరినేఁ జూడ తేలు తాఁగుడిచి కట్టి
యూరకే యిల్లు వెడలునాయసుఱుతాఁకి
దీపములుసైత మల్లాడుఁ దెఱవలార. 114

సీ. పతిపత్ని నని మేనఁ బసుపువూసికొనంగ
సొగసులాయని ముంతపొగ ఘటించుఁ
బెనిమిటి గలదాన నని కాటుక ధరింప
వేడుకలాయంచు విఱిచికట్టు
ముత్తైదువనటంచుఁ బత్తి బొట్టువహింపఁ
జిన్నెలాయని కాలఁజేతఁబొడుచు
ధవసంగత నటంచుఁ దులదువ్వి ముడిచిన
మురుపులా యని ముడ్డిమూతి నులుచుఁ

తే. బొలుపు దిగనాడి నేచిన్నఁబోయి యున్న
నతని కెక్కడ కీడొనొ యనుచు నాతఁ
డెంతచేసిన నేమాన కింటఁగలుగు
సొమ్ముమెయిఁబూని కానని చోటుఁ గందు. 115

క. ఇల్లిలనుండ నింటం
బల్లియు ననుఁ జొకనేయు పలుకులు వినరే
యెల్లెడ లోకములో మగఁ
డొల్లనియాసతిని మారి యొల్లదనంగన్. 116

ఉ. నాకనరాదుగాక మలినత్వము పోగయి నేయు జోకలక్
రేకల నన్నుఁ బోలఁగలరే కలకండలు నేరరా యయో
పోకలు వారబాలికల పోలిక వారలమాయచేత నక్
జోకయొనర్చు నాథుఁ డది చాలక దిట్టును గొట్టు నెప్పుడున్.

చ. కటకట నన్ను దూతెదరుగాక వివేకము లేక మీకు ని
చ్చట మగవారు లేరెకద చర్చయొనర్పఁగ నాఁడుదానికే
మిటికని నాథుఁ గూర్చువిధి మీరలెఱుంగరెయిట్టిపోఁడిమే
యటమటమైనఁ దాళవశమా నెఱప్రాయపుఁబూవుఁబోడికిన్.

క అని చిత్తిని మగఁడొల్లని
తనువేటికిఁ దనకటంచు దయవుట్టఁగ బో
రున బాష్పంబులు తెలిగనుఁ
గొనలం గురియంగ గోడు గోడున నేడ్వన్. 119

తే. వార లెల్లను బంగారువంటి నిన్నుఁ
బాసి పలుగాకులకుఁ గొంగుపఱచు చెలుల
నంటివర్తింప వానికేమాయె ననుచు
నంతయు నిజంబనుచు నిండ్లకరుగు నంత. 120

క. జనవల్లభుండు బాంధవ
జనముల వెసఁగూర్చి భార్యచందము దెలుపన్
విని వారంద ఱిదేమని
నెనరున గద్దింపఁ జిత్తినీసతి కడకన్. 121

తే ఇంత యేటికి నీరేయి నితఁడు పడుక
టిల్లువెలువడి యొక్కఁడిక్కేగుఁ దలుపు
మూసి గడియ బిగించెద మోసపోక
తెల్లవాఱిన మీరది తెలిసికొనుఁడు. 122

క వీనిల్లు వెడలిపోయినఁ
దానుఁ గవాటంబె మూయఁ దలఁపఁడె యంతక్
దానం దెలియుదె తనవగ
నానేరము సెప్పఁడేటి నగుఁబాటిచటన్. 123

క. అన విని వారిది యగునని
చనుటయు నానాటిరేయి శయ్యపయిన్నా
థునిప్రక్కనుండి తమిరేఁ
గినఁ జిత్తిని చనియెఁ దలుపు గిఱు కనకుండన్. 124

తే. అంత నిద్దురలేచి వైశ్యాగ్రగణ్యుఁ
డనుఁగుటిల్లాలు లేకుంటఁ గని కవాట
బంధన మొనర్చి తానుండెఁ బొన్నుమీఁదఁ
బంత మీడేఱ ననుచున్న యంతలోన. 125

చ. చనుఁగనజోడుపోటొఁభుజంగునకుం బరభూతమొక్క జా
యనకుఁ గటాక్షనిలయవిశోధు లగా కానొకా తేరకానికి
స్మనసిజకేళి యొక్కయుపనాథునకు స్గలిగించి వేఁగ జా
మునఁ జనుదెంచెఁజిత్తినిసముజ్జ్వలకేళిగృహంబుఁ జేరఁగన్.

తే నచ్చి యగగనిరోధంబునలనఁజూచి
కాంతుచేష్టయొఱింగి చేగడిమ దినియఁ
గూడ దెత్తఁగరాదింకఁ గోరినచ్చు
చెనఁటిపుట్టాలచేత బజీతనగుమ. 127

క. అని యెంచి వగుని వాకిటిఁ
గసుపుం జానిల్లుసొచ్చి యరరముమూయం
దనతప్పుఁ దప్పుఁ జిత్తిని
వనితా యేత్రోవ త్రొక్కవలయుం జెపుమా. 123

తే. అనఁ బ్రభావతి రసభంగ మగు నిదేల
మాటిమాటికి నడిగి నామన్కిఁ గొనఁగ
వినఁగఁ జిడిముడి పడియెడువీనుదోయి
చిలుక నాతోడ నీవది తెలుపు మనిన. 129

ఉ కీరము కెంపుసొంపునడఁగించు మెఱుంగులమక్కు టెక్కు చె
న్నారఁగఁ బల్కుఁ కల్కి వినుమ త్తఱి జిత్తిని చిత్తవీథిలో
ధీరతఁ బూని లేనితెగ దెంపు వహించుచుఁ బల్కె నల్కతో
నేరము లేనిదానికరణిన్బతి యింపున నాలకింపఁగన్. 130

తే వెడలిపోయితి నివ్వీధి వెంట నరుగు
పెండ్లివారలఁ జూడ నాపిన్నతనము
గూల నింతటిలో వట్టి గోపమెత్తి
తెలుపు బిగియించె మగఁడేమి తలఁచినాఁడో! 131

క. మిట్టాలచెంత నాకుఁ
బుట్టొనరింపంగఁ బిలఁచెనా యందుకు వా
రెట్టును జాలరె కా నడి
గట్టఁగలరె నొసట గన్ను గలవారైనన్. 132

ఉ. ఏనటువంటిదాననె మహీనపతివ్రత నేను గల్గఁగా
వానలుఁ బంటలుం బుడమిసర్తులు నింతగొఱుంగ లేక తా
నేను రప్పించేసినఁ బృణీకృత మింతె శరీర మొక్కమ
క్షైస నినూనదుర్గిఖ మెనయ్ దసకాఁపుర మెత్తిపోవదే.

క. కాసీ బహుతరతోయా
నూనంబైనట్టి బావి యున్నది నేను
న్నానంచు మిగులఁ జప్పుడు
గానపుడే యుగ్గయాళి గ్రక్కునఁ జనియన్. 134

క. చని నూతిలోపలగుభు
ల్లన నొకగుండెత్తి వైచి యల్లనఁ గనుచా
టున నిలువఁబడియె నిజమని
జనవల్లభుఁ డాత్మలో విచారముమీఱన్. 135

క. ఎత్తెదగాకని చనియె
న్మత్తచకోరాక్షీ కేళిమందిర మపుడు
ద్వ్యత్తీ జొరబాటే మూసిన
ముత్తెమువలెఁ దలుపుమూసి మొక్కలమిడియెన్. 136

క. అదిగని నివ్వెరఁగున నె
మ్మదిగానక తద్వరుండు మ్రాన్పడి యుండెం
జదికిలఁబడి యంతట రవి
యుదయించిన వచ్చి బంధు లొక్కటఁ జూడన్. 137

తే. వారితో నది యోయన్నలార కంటి
రా వితవితగ నన్నింత ఱట్టు సేసి
తానె తొత్తులకాంక్ష మదంబుకతన
నిల్లుపట్టక తిరిగెడు నివ్విధమున. 138

క. అని పలుక వార లలుకఁ
జనవల్లభుఁ దిట్టి వానిజాతికి వెలిగా
నొనరించిపోయి రోచ
క్కనిమొమ్మా యింతనేర్పు గలిగినఁ బొమ్మా. 139

క. అనినఁ బ్రభావతి తనయా
త్మనె యారా యాఁడువారి తల్లియ యనిచి
త్రినిఁ బొగడి తెల్లవాఱుటఁ
గని చనియెంగేళిలసదగారంబునకున్. 140

వ. చని యథోచితవిధంబునం బ్రవర్తిల్లే దదనంతరంబ క్రమక్రమంబున. 141

చ. హారనటనాతివేగగళితాలికలోచనవిస్ఫులింగమై
సరసిజబంధుఁ డస్తగిరిచక్రటివ్రాలఁ దదీయకీచకో [నం
త్కరములు గాలు క్రొందగుపొగల్బలెఁ జీకటి పిక్కటిల్లె
బరమునమించుఁ దత్పటితమాక్తికముల్బలెఁజుక్కలొప్పఁగన్

చ. అపుడు ప్రభావతీరమణి హారమణీఘృణి ధోరణీప్రసూ
నపటలయు న్వినీలవసనభ్రమరాళియు నై లతాకృతిం
గపురువహించి వచ్చిన శుకంబు "మనోరథసిద్ధిరస్తు తే
చపలవిలోచనే" యని యసహ్యపు దీవననిచ్చి యిట్లనున్. 143

తొమ్మిదవ కథ

ఉ. వింటివె యొక్కవింతకథ వీనుల కింపు ఘటింపఁజాలు ని
ష్కంటకరాజమౌళి దొరగా విదిశాపురి మించు నందునే
వెంటఁ గొఅంతవోని పృథివీసురుఁ డొక్కఁడు సోమశర్మ వే
రింట నెసంగు భార్యయయి· రేవతిపేరి పధూటి గొల్వఁగన్.

సీ. గాదెలఁ గొలుచు ముక్కారుఁ బండెడు మళ్లు
నత్తోఁపు నడబావు లండ దొడ్డి
యాకుదోఁటలగుంపు పోకమ్రాఁకులుగు త్త
చేలు గొట్టెలకదుపాలమంద
చెఱుకుగానుగమొద ల్దొడకవర్ధిలు నేర్పు
బానిసె ల్బడవాల్లు బంటువైద
పారిగోడలు గొప్పపడసాల మేల్మచ్చు
గారముంగిలి వింతగాని పారుగు

తే॥ రాగి నగలు సదాచారరతియు దేవ
పూజ నిత్యాన్న దానంబు, బూసబొట్టు
చిదురఁ జల్లిన తులసెమ్మచిన్ని తిన్నె
గలిగి కనుపట్టు నాతని కాఁపురంబు. 145

తే॥ ఇట్లు వర్తింప నాతని యింతి గర్భ
కలితయై చిట్టముల బయకలు మొగమునఁ
దెలుపుఁ గనిపింపఁ దొమ్మిది నెలలు నిండి
పసిఁడి రేకనఁదగు నాఁడుపడుచుఁ గనిన. 146

తే॥ పురుడు వెడలిన వెనుక నాభూమిదేవుఁ
డాశిశువు జన్మనక్షత్రమనసి ఖిన్నుఁ
డై సుధార్చసు మొసరింప సరుగుదేర
కున్నఁ గనుఁగొని రేవతియువతి చేరి. 147

క॥ ఇదియేమి మీరు లిత్తఱిఁ
జదివితి రేమీ మొ పడుచుజాతఁ మునకై
†యిది మొదలు చిన్నఁబోయితి
రెవ నడ రెఱిం ధ యుము నుపుపుఁ డేలా నాఁడున్. 143

క॥ అన విని యిట యేమిటయుఁ లే
దనఘగుణా! మీఁదఁ జారయుగునిది మొటుగా
వుసఁ జొలంచి చెవనఁ బతిఁ
గనుఁగొని చిమ్మగువ నగవుగల మొగ మలరన్. 149

---

*గీ॥ కలికి యాతని కులకాంత గర్భచిహ్న
కలితయై చాలముద్దులు గులుకు మొగము

† యది మొదలు చిన్నఁబోయితి
రిదియంతయు నాకుఁ బలుకుఁ డేలా దాఁపఁ

క *పొలెండ యేటి మాటలు
మేలే యిది బ్రదికి ట్టిమ్మాదటుఁగద యా
జోలి యెట్టులైన నైదవ
రాలై మనఁబడుచుఁగాఁగ నమరిరఁ జాలున్. 150

క. అని చని యాయన జనకీ
జనకులకుఁ జెలుప సంతసంబున వారల్
విని మనుమరాలుగావున
ననువారము దాని జారయని పిలుచుటయున్. 151

తే. ఊరివారెల్ల రావె యోజార యనఁగ
నదియె పే రయ్యె నాజార కంబుజాక్షి
యంత నది యింతయై యంతయై విసూత్న
వేశలాకారయై మించి పెండ్లి కెదుగ. 152

తే. అడుగవచ్చినవార లయ్యబలరూప
శీలకులగుణ విఖ్యాతి చాల మెచ్చి
జారయనువేరు విన్నంతఁ జాఱుటయును
బీట మీఁదటిపెండ్లిండ్లు పెక్కు లెడసె. 153

చ. పొలుపుగ మోసులెత్తుచనుపూఁగలు ఱొమ్మున నిక్క నాఁకట
న్మలమలమాడఁగా జెఱుఁగుమూసిన దోసము వచ్చునంచు న
గ్గలికలతల్లి కూడఁడఁగఁగఁ బ్టి మహీసురజాతిధర్మముల్, దెలు
పుచుఁ బెండ్లిపేరకట దేవుఁ డెలుంగు మెఱుంగుబోఁడికిన్.

క. *పోలెండ యేటిమాటలు, జాలిం బడఁజేల మనము సరగునదీనిం
బోలంగ నొక్క లెఱుఁగునఁ బాలింప నటన్న సతికిఁ బతి యిట్లనియెన్.

క. బాల యిది యాయం వలరుచు.మేలిమిగా బ్రతికినట్టి మీఁదటఁ గదయా
జోలి యెటులైన నైదున, రాలై మనఁబడుచుఁగాఁగ నమరినఁ జాలున్.

క. వేఁడేపనులకువచ్చిన
వారిం గని పడుచు నడుగ వచ్చిరటంచున్
గారాబుకూఁతునకు సిం
గారించుం దల్లియాస్యకమలం బలరన్. 155

క. ధరణీసురమాత్రుఁడు వే
రరయక యరుదెంచి పెండ్లి యాడినఁజాలున్
వరదక్షిణతో నిచ్చెదఁ
దరశేషణ ననుచుఁ దండ్రి తలచున్నదిలోన్. 156

తే. వార లీరీతి నుండిరో వామనయన
యంత బుధవంత మనునగ్రహారమునను
వినయవిఖ్యాతి మించు గోవిందుఁ డనెడు
బ్రహ్మచారి చతుర్వేదపారగుండు. 157

తే. ఆతఁ డుపనీతుఁడైన యనంతరంబ
తల్లిదండ్రులు వోవ సంతాప మెడలి
యప్పరివరమందె విద్యార్థి యగుచు
నఖలవిద్యలుఁ దనకుఁ దానభ్యసించె. 158

క. అంతట నవ్వటుమణికిం
గంతుపరబ్రహ్మతావిఖండనచణవే
దాంతతిరస్కృతికరణా
నంతం బైనట్టిజవ్వనం బరుదెంచెన్. 159

వ. ఇవ్విధంబున సంప్రాప్తయౌవనుండై యతండు సమావర్తన
హోమంబుల వ్రేల్చువారలం గనుంగొని మోమువ్రేల్చియుఁ
గల్యాణకంకణధారులం గనుంగొని యేకారియు నాకబలి
సంవిధానంబు లాచరించువారలఁ గనుంగొని గ్రుక్కిళ్లు

మ్రింగియు నూతనవధూయుక్తు లై యూరేగువారి నిరీ
క్షించి మనంబునం గుందియు నార్తవశోభనపరాయణులైన
వారలం గనుంగొని ఖిన్నత్వంబునొందియు వివాహ
వాంఛాధీనుండై కన్యార్థియై పోయి యొక్కచోట నక్ష
త్రానుకూల్యంబులేక మనోవైకల్యంబునందుచు నొక్క
యెడ జాతివిరోధం బైన వెలవెలం బాఱుచు నొక్క
చాయ రాశిమిత్రత్వంబు చాలకుండినం బెండువడుచు
నొక్కదారి గణవైపరీత్యంబైన నత్యంతం బనుతాపించుచుఁ
బుడమి యెల్లం జెల్లందిరిగి యలబ్ధమనోరథుండై యుండి
వెండియు. 160

తే. మునుపు చదివిన శాస్త్రసమూహమెల్ల
నూఁచమట్టుగ నొజ్జల కొప్పగించి
యుద్వహనకేళి చింతింపుచునికిఁ జేసి
పలుకు నిద్దురలోఁ బెండ్లికలవరింత. 161

క. ఊరెల్లఁ బిలిచిరేని య
పారంబగుచింత మునిఁగి పలుకం డదిగోఁ
జేరె వివాహమఁటన్నం
దోరంబగు కాంక్ష నోరునోరే తెఱచున్. 162

తే. ఇట్లు చింతించి యవ్వటుఁ జేగుదెంచి
సోమశర్మగృహాలిందభూమి కొక్క
నాఁడు గ్రాసార్థమైరాఁగ వానినామ
మన్వయంబును నడిగియు నక్కుటుంబి. 163

క. మనయింటఁ గన్నెయున్నది
యనఘా యిదియేమి పెండ్లియాడెదవే మీ

కును మాకును బంధుత్వం
బనుతరమై బ్రహ్మనుండి యమరిసదరయన్. 164

క. అని యనియు ననకమునుపే
యనమా యే బ్రతికితిని మదన్వయ మిదిపా
వనమయ్యె ననుచు నన్వాటుఁ
డనితరగతిఁ దత్పదద్వయంబున వ్రాలెన్. 165

తే. ఆతఁడును బొంతనము లెల్ల నరసి లెస్స
యున్నవని పల్కి యూరేయి యొక్కలగ్న
మేర్పఱిచి యిరుగుపొరుగు నెఱుఁగకుండఁ
దనతనూభవ నతనికి ధారవోసె. 166

ఉ. అంతట దానిపేరు విని యల్లుఁడు మెల్లన మామగారి నే
కాంతమునందుఁ జేరి వినయంబున నీయభిధాన మెట్టులో
కాంతకుఁ గల్గెఁ దెల్పుమనఁగా విని యాతఁడుదానిపూర్వవృ
త్తాంతముఁ దెల్పి దీనిఁ జెడుగై పడనీయక కాచికొమ్మనన్.

తే. మంచిదని నాగవల్లట మించినపుడె
యాలిఁ దోడ్కొని తనయగ్రహారమునకుఁ
బోయి తనగృహమధ్యంబు పోతుటీఁగ
కైన బొలయక యుండంగ నలవరించి. 168

క. తలయంటు నలఁగుఁ బెట్టుక్
జలకములార్పు న్నెఱుంగు చలువలు గట్టుం
దిలకంబుదీర్చుఁ గలపం
బలఁదుంగోవిందుఁ డయ్యెయారికి దినమున్. 169

తే. ఇట్లు పోషింప నాశారదేందువదన
కెలమి దళుకొత్తు బెళుకుఁగన్నులను ముద్దు
లొలుకు నవ్వులు గులుకుగుబ్బలమెఱుంగుఁ
జిలుకు బెక్కులుఁ దగువయశ్శ్రీనెసంగె 170

వ. అంత. 171

సీ. వీథి నేగెడు ప్రౌఢవిటుఁడు పాడెడువింత
యేలపదా లట్టె యాలకించుఁ
బొరుగింటిమగవాని పొలుపైనఁ బెనుగోడ
యివ్వలతోటిపై నెక్కిచూచు
నాయివారములకై డాయువారలతోడ
జోలిద్రవ్వుచుఁ బెక్కుసుద్దులాడు
వరుసతో మాటాడవచ్చువిప్రులమ్రొక్కు
రాకపోకల నొయారంబు నెఱపు

తే. నింటికేతెంచు నెదురింటి యింతితోడ
దానిహృదయాధినాథుపర్తనము లడుగు
రతు లెఱుంగకమున్నె యారాజవదన
వ్రాత తప్పింపఁజేయ నెవ్వరితరంబు. 172

తే *ఆగృహంబున నిచ్ఛావిహారమునకు
మనసు పరువులువాఱ నేమాడ్కి నైన
సందు గానక యినుపపంజరములోని
చిలుకపోలికఁ దలఁకు నక్కులుకులాఁడి. 173

క. ఆలలన జారలీలా
లోలితమతి యుడుపుపెట్టులో జాణవు నీ

* ఆనుదినంబును నిచ్ఛావిహారమునకు.

వాలోచన మెయిఁ దెలుపుము
బాలాయనఁ జిలుకతోఁ బ్రభావతి పలుకున్. 174

క. *మగువయె విడిచెద ననిన
న్మగవాఁడా నిలుపువాఁడు మానము నీవే
వగఁ జెప్పెదవో విని తగుఁ
దగ దనియెదఁగాని తెలుపు తత్కథ యెల్లన్. 175

చ. అన విని మంచిదంచు విహగాగ్రణి యిట్లను నట్టిభార్య వ
ర్తనమున కార్తినొందుమతిఁ దద్ధరణీసురమాళియొక్కనాఁ
డనుపమవైభవం బలర నార్తవశాంతి యొనర్చి నిత్యశో
భన బహులాభకారి యగు బ్రాహ్మణభోజన మైనపిమ్మటన్.

తే. చిఱునగవ్రుతోడ నిజకాంతఁ జేరఁ బిలిచి
నీకు నేర్పెదువారలు లేక యునికిఁ
దెలుపవలెఁ గద కేళిమందిరమునొకట
తోయజామోద లెల్లను డాయువిధము 177

క. మొగమున మసిబొట్టులు కర
యుగమునఁ గప్పెరయుఁ గత్తియు న్వ్రేలునెఱుల్
దిగమ్రింగెద ననుపలుకులు
దగఁ జేరఁగవలయుఁ గేళిధామంబునకున్. 178

తే. అనిన నంగీకరించి తానానతిచ్చి
నవ్వి యే తెంచుదానితో నతనుకేళి
దేలి ప్రతిరాత్రమును నట్టి తెఱఁగుమీఱఁ
బడుకయిలు సేరఁగా నేఱుపఱిచె నతఁడు. 179

---

* మగువలవగలనువలపులు, మగవాఁడా నిలుపువాఁడు మానమునీవే.

ఉ. అంతటఁ గొన్ని నాళ్లరుగ నయ్యురగాయతవేణి యేటికిం
గాంతుఁడు వోవ వీథిఁబొడకట్టిన కేశవనామభూసురుం
జంతతనంబునం దలుపు చాటున నుండి కరారవిందసం
భ్రాంతిని సన్న చేసి వలరాయనిఁబారికి లోనొనర్చినన్. 180

తే ఆతఁ డదియాదిగాఁగ నయ్యబలమగని
మొఱఁగి చావడిలోనిల్చి మొగముసూపుఁ
జిన్నలకు లోఁగు కంచంబు చెంత పిల్లి
కరణి నెదురింటివాకిటఁ గాచియుండు. 181

క. గోవిందుఁడు సవసవగా
నావిధ మించుక యెఱిఁగి యాత్మోపాయ
శ్రీవెలయింపఁగఁ దలఁచిర
సావేశమ్మున మెలంగు నంగనతోడన్. 182

శ. ఎల్లుండి సమారాధన
చిల్లరవెచ్చములు గొనఁగ శీఘ్రమె యిదె యీ
పల్లియసంతకుఁ జనియే
నెల్లిటి కరుదెంతు పదిల మిల్లని పలుకన్. 183

చ. అది మదిఁదోఁచు వేడుక బయల్పడనీయక వేఁడికంటినీ
రొదవఁగ మోమువాంచనతఁ డోచెడుఁ ద్రిమ్మరిసమ్మదాశ్రువు
ల్లద యివి యంచు నాత్మను దలంచుచుఁ జింతలనేలతెవ
చ్చెదనని బుజ్జగించి యతిశీఘ్రమునం బురి నిర్గమించినన్.

క. అతఁ డూరు వెడలిచను డ
య్యతివ ఫదింబదిగఁ దెలిసి యపుడామెదుటన్

ధృతినిల్చినకేళవుతోఁ
బతి యరుగుట తెలిపి మూఢభంగిన్మతియున్. 185

క. ఈరేయి నన్ను నిలువున
నీరుగఁ గరఁగింపవలయు నేఁడున్నవి నీ
నేరుపు లన్నియు ననినయ
గారపువగలాఁడి యనుపఁగా నతఁడరిగెన్. 186

క. రవిగ్రుంకెఁ బంకజాత
చ్ఛవి డొంకెఁ జక్రవాకచక్రోల్లాసా
రవ మింకె జారరతమా
నవిబొంకె న్నాథునీతి నాథునితోడన్ 187

క. అంతట నగ్గోవిందుం
డెంతయుఁ గనకుండఁ బడుక యిలు సొచ్చి తద
భ్యంతరమున వస్తుసమా
క్రాంతం బగు నటుకమీఁదఁ గదలకయుండెన్. 188

తే. అంతటను గేళవుం డూరి యలబలంబు
మట్టుపడఁ జూచుకొని మాటుమణిగె ననుచుఁ
గటికి చీఁకటి నెఱనేస్తకాఁడుఁ దాను
ధృతి యొసంగఁగ దాని మందిరముఁ జేర. 189

చ. ఎదురుగ వచ్చియు స్బడుకటింటికిఁ దెచ్చియు మోవి యిచ్చి
యుం, గుదురు మెఱుంగు గబ్బివలిగుబ్బల గ్రుచ్చియు నాత
గానికిఁ, ముద మొదవించి యమ్ముదిత మున్నటికైవడిఁ గేళి
గేహముం, గదియఁ దలంచి లేచి చని గ్రక్కున రాకటు
తామసించినన్. 190

క. నన్నిచట నుంచి చనియెం
గన్నియ మఱి రాక తడసెఁ గపటోపాయం
బెన్నెనొకో యెవ్వఁ డెఱుఁగుఁ బ్ర
సన్నాంబుజముఖుల యింద్రజాలము లెల్లన్. 191

తే. అనుచుఁ దదూహసుఖం డెంచునంతలోన
సురియ నిప్పులు రాలుక ప్పెరయు మొగము
మీఁద మసిబొట్లుమించ నమ్మెలఁత రాగఁ
జూచి దిగులొంది యిదిగోఁ బిశాచి యనుచు. 192

తే. అతఁడు పరువెత్త నిదియేమి యూర పోకు
పోకుమనుపల్కు-తోడ నప్పుడది నడచి
వెంటనే యంట నీదయ వేగఁగాలి
పోవనిమ్మంచుఁ దనగేహమునకు నేగ. 193

తే. అంతలో దానిపెనిమిటి యటుక డిగ్గి
గూఢముగ నేగి పెరటి బల్గోడదాఁటి
వెలుపటికి వచ్చి యెవ్వరే తలుపుతెఱవ
వేయనుచుఁ బిల్వనచ్చెల్వ వేషమడఁచి. 194

క. గడియ సడలింప నతఁడ
య్యెడ నవ్వగలాఁడిఁ దప్పకీఱించి యిదే
మడరెఁ బరపురుషవాసన
చెడుగా నొడువుమని కాలఁజేతం దన్నెన్. 195

చ. అదిమొద లవ్వధూమణి పరాప్తికి దండము వెట్టె వాసనా
భ్యుదయము నాయకుం డెఱుఁగునో యని యెంతయుఁ గేళ
వాఖ్యసం, విదితతదీయమూర్తులయి వేడుక కాండ్రది తల్లి

తోడుగా, మది గణియించిరోచెలి సమర్పణమయ్యెనె వాని
నైపుణుల్. 196

క. అనినఁ బ్రభావతి యిదిగా
దనవచ్చునె పురుషులే యుపాయపరుల్ వా
రిని గెలువఁ దరముగా దని
యినుఁడుదయింపంగఁ బడుకయింటికి నరిగెన్. 197

క. అంతఁ గ్రమంబున నలినీ
కాంతుం డపరాబ్ధి మునుఁగఁగాఁ బుణ్యజనా
త్యంతా ర్తికరణపాపం
బంతయు వెడలె ననఁ దిమిరమడరెం దఱచై. 198

చ. అనుపమలీలనప్పు డసితావరణాంబరదీప్తిగుప్తయై
తనులత మబ్బులోని తెరతళ్కులమించు నదల్చుదూతిఁ దో
డ్కొని చనుదేరవచ్చునల కోమటికోడలికొమ్మఁ జూచి యి
ట్లను శుక ముత్పలాశ్మముకుళాంచలచంచలచుంచుచంచువై.

చ. పనివడి రాజుఁ జేరఁ జలపట్టినదానవు చేరకుందువే
విను మజీ రాచవారు మదవిహ్వలు లించుక నేరకున్నఁ గో
పనియతిచేత మొక్కఁబఁపం దమకింపుదు రట్టులైన నా
థునియెడ బొంకఁగా వెరవు దోఁచినఁ బొమ్ము సరోజలోచనా.

ఆపదియవకథ.

తే. అమ్మ దీనికి నొకయితివాసమలరు
వినుము ధనపాలుఁ డనురాజు వెనుప వెలయు
మేదురోద్భటభటసింహానాదచలిత
దిగ్గజవరంబు పద్మావతీపురంబు. 201

క. అందు సువేషుండను ధృతి
మందరనిభుఁ డొక్కఁ డమరు మరుత్ప్రోవ్వితూ
పుం దెగడి సుమతియను వే
రందినసతి యందగ త్తె యై వ ర్తింపన్ 202

తే. ఆతఁ డిల్లాలిపై మోహమతిశయిల్లఁ
బెల్లుగాఁ జెల్ల విడిచి వ ర్తిల్లు కతన
నరయఁ బాటించుకొని గణనాథుఁ డనెడి
బంటువానికి మానముఁ బ్రాణమిచ్చు. 203

తే. కూర్మిఁ జూపట్టుఁ జేపట్టుఁగుంచ మగుచు
వాఁడు వ ర్తింప నెఱనీటు వగలుపూన
నెంచి యించుక యైన నాసించదొరుని
రతుల కాసించదా చేడె ప్రాణవిభుని. 204

క. తలనొప్పి కడుపుకుట్టుం
బలుగురుపుం గాళ్లుతీపు పాటించుచు న
చ్చెలి మూల్గుఁ బొన్పుమీఁదం
జెలువుఁడు ద త్తచ్చికిత్స చేయన్నగుచున్. 205

క. *మున్నె కొలువున్న వానికి
జన్నె విడిచి యన్నెలంత చక్కనివరు నే
మన్నా రావన్నా పో
వన్నా యనుఁగాని యోయి యన దెంతైనన్. 206

క. కనుచాటుతిండి నడిపిన
పనులం గండలును బెరిఁగి బకుతం డ్రిహిడిం

---

* తిన్ననిప్రాయమువానికి.

బుని కొడుకన గణనాథుఁడు
ఘనబలమున బిరుదుజెట్టి కైవడి మెలఁగున్. 207

సీ. చెప్పనిపని నీళ్లు చేఁదెదనని పోవు
సంతకుఁ బొమ్మన్నఁ జింతసేయుఁ
జేటఁ గైకొని యాళ్లు చెరిగెదనని పోవు
దండు వొమ్మన్న సంతాపమందు
వలదన్నఁ గందులు గొలిచిచూడఁగఁ బోవు
నగరికిఁ బొమ్మన్న దిగులుపడును
నొనరవేఁపగ నెండు సెనఁగ లెత్తఁగఁ బోవు
నూరికిఁ బొమ్మన్న నులుకుఁ జెందు

తే. నింటిలోపలి పనుల నెనై న్నఁ జేయుఁ
గడపదాఁటెడు పనియైనఁ గళవళించుఁ
బెట్టుపోఁతల సొగసాని సెట్టిసాని
యింటికడనుండి నట్టాడు బంటువాఁడు. 208

క. యిది యేమి సెట్టి యెఱుఁగఁడె
కద పెంచినచనువుబలిమికడఁ బనిముచ్చె
యెదురాడుచున్న వాఁ డని
మది నెంచుచుఁ బొడము కినుక మగుడ నడంచున్ 209

తే. అంతనయ్యూరిదొర ముత్తియములఁ జూచి
తెమ్మని సువేషు దవ్వులదివికేగు
మనుచుఁ గట్టడసేయఁగా నతఁడు వచ్చి
పయనమెఱిగింప సుమతి సంభ్రమమునొందిం. 210

సీ. *మలయుచో మధురాతిమధురాధరలవాఁడి
చిన్నారిగోరు నీచెక్కుఁమీఁద
నానుచో రంగస్థలాబ్జగంధులగుబ్బ
మెఱుఁగుఁజందోయి నీయురముమీఁద
మించుచోఁ గాంచికాచంచలాతుల ముద్దు
మొనపంటినొక్కు నీమోవిమీఁదఁ
జేరుచో నెల్లూరు నారీమణులకెంపు
పసమించు టడుగు నీనొసటిమీఁద

తే †నింటనుండిన నీసౌఖ్య మేల కలుగు
ననుచుఁ గన్నుల నూరార్చి యక్కుఁజేర్చి
మోవిచిగురంట నొక్కి తాంబూల మొసఁగి
పోయిరమ్మని పనిచె నప్పువ్వుఁబోఁడి 211

తే. అంత బుడిబుడి యేడ్పుతో నడలుదాని
బుజ్జగించి సువేషుఁ డప్పుడె ప్రయాణ
భయసముత్కంపితగ్లాని బంటువాని
నింటికడ నిల్పి పైనమై యేగుటయును 212

చ. ఇపుడుగదా తపంబు ఫలియించెనటంచు మహోనురక్తిభా
వపరత రేబవళ్లు తలవాకిలి వేసినయట్లు లుండ స
న్నపువిరిదమ్మితేకువసన స్మరుతూపులఁదుప్పు మించఁగా
నపరిమితప్రమోదరసులై రమియించిరి వారలిద్దఱున్. 213

---

* ఈపద్యమె 39-వ పుటలో వాడినాఁడు

† నింట నేయుండఁ బెఱుమచ్చెకంటినంటఁ, గూడకల్లాడు నీకనుకూలుఁడయ్యె
నృపతి పయనంబు చెప్పుట నీవుఁగోరు, పోడుములుగల్లు నీక నేమి పోయిరమ్ము.

క. ఇంటి మగఁడయ్యె దానికి
బంటుతనం బుడిగి వాఁడు బొనిస యయ్యెఁ
నంటున బోఁటియు వానికి
నింటఁ మేలువడి సాఁగ నిచ్చుం బరఁగున్. 214

క. ఈరీతి మెలఁగువారల
దారుల్విని రాజుకొడుకు ధవళాఖ్యాకుం
డౌరా గగ్గోలుగన
న్నారిపయింబడుదు నని ఘనం బగుప్రేమన్. 215

క. ధనముల జాలెలు రతనపుఁ
బనితగు నొకవరుససొమ్ముఁ బనిచిన గణనా
థునకీవచ్చుఁగదాయవి
యని కోమటికొమిరె వాని యప్పనఁగొనుచున్. 216

ఉ. అమ్మక చెల్ల నేను వెలయాలనొ త్రిమ్మరినై పురంబునం
ద్రిమ్మరఁ జూచెనో తనకుఁ దేటమిటారపునిండుఁబ్రాయపుం
గొమ్మలు లేరొ నాముదుకగోకయుఁ గోమటియెడ్డివీఁకయున్
సమ్మతమయ్యె నే యని యసత్యపుఁదక్కులితక్కి వెండియున్.

క. రమ్మను మిచ్చుటికిది
కానిమ్మని యనకున్న నగరమేలెడివారా దా
నెమ్మదిఁ గనలుచు దండుగఁ
దెమ్మనినన్నెట్టి యేడఁ దెచ్చు న్వెఱతున్. 218

క. అని పనిచిన దూతికయుం
జని తెలుపన్రాజసుతుఁడు చరమాంబునిధిఁ
మునుఁగ రవి నెఱయుచీఁకటి
గనుఁగొని కేలుట్టిపడఁగఁ గట్టాయితమై. 219

చ. తలవరులింతనంత వెడచాఁటులతో గగనంబు చించులీ
లలవిలసిల్లి వెంటఁ బదిలంబుగ రాఁ జని యాడిగంబులఁ
వెలుపలనిల్పి తానొకడ వేగ నగారము సొచ్చి యోరవా
కిలియయియున్న తల్లలితకేళినిశాంతముఁ జేరి యచ్చటన్.

క. కనియెం బొన్పునఁ గినుకం
బెనఁగొని కాట్లాడుపికిలిపిట్టలచందం
బున సుమతియు గణనాథుఁడు
మనసిజరణకరణకేళిమగ్నతనుండన్. 221

క. కనుఁగొని యిది ననుఁ బిలువం
బనిచియు వేఱొకనిఁ గూడఁ బాడియెయని యె
ట్లనికనుఁగవతో ముడిచిన
కనుబొమ్మలతోడఁ జేరఁగాఁ జని వేగన్. 222

క. బెడిదపుటడిదముఁ గైకొని
గడితపుటొఱుసిన్ వాఁడిఖడ్గముచేతం
దడఁబడ మొదలంటంగా
జడఁగోసి యతండు వేగఁ జనియెం లతాంగీ. 223

క. అమ్మఱునాఁడె సువేషుఁడు
క్రమ్మరి యయ్యూరియేటికడనుండి ప్రమో
దమ్మునఁ దనరా కనుగుం
గొమ్మకుఁ దెలుపుమని బంటుకొడుకుం బనిచెన్. 224

ఆ. వాఁడువచ్చి మగఁడువచ్చినాఁ డనువార్తఁ
దెలిపినపుడె భీతిఁ గలఁగె సుమతి
నెఱులపోకకింక వరునితో నేమని
బొంకవలయుఁ దెలుపు పువ్వుబోఁడి. 225

చ. అనినఁబ్రభావతీరమణి యద్దిర యయ్యెడ బొంకుఁజెల్లు నే
కనినదిగాదు విన్నదియుఁగాదది తెల్పినఁ దెల్పు లేకయుం
డిన మఱియూరకుండెదవు నేనిటువంటివెఱుంగఁజాలుచాల్
దినమును రాజుఁజేరఁజనఁదీరక నీకథ వించునుందునే. 226

మ. అనినంగీరము కోపమేల వినవమ్మా కొమ్మ యమ్మాడ్కిఁదె
ల్పినబంటుంగని యూరుజాబ్జముఖ మేల్వోయేఁడ్లు వర్ధిల్లు చ
క్కనినానాథుఁడువచ్చెనంచుమునుగల్గన్వచ్చియూమేలు వా
ర్తనిజంబొందఁగఁ దెల్పితంచు మదిమేరల్మీఱుధైర్యంబునన్.

తే కాకి కడ్డునేఁ దోడనె గొళి పలికెఁ
బొలిచె నట్టింటఁ గుమ్మరిపుర్వు మెలఁగి
యిన్నియును గల్ల గాకుండ నేఁగుదెంచె
హృదయనాయకుఁడోయన్న యిదియొచాలు. 228

క. అని పతితో నేనటకుం
జనుదెంచినదాఁక మీరచటనే యుండం
బనిగలదనుమని పనిచినఁ
జనియెన్వాడంత నవ్విశాలేక్షణయున్. 229

క. ఇల్లలికి మ్రుగ్గువెట్టి మ
హోల్లాసము పల్లవింప నొక్కమెఱుంగుం
బల్లెమునఁ గోసివైచిన
యల్ల జటాఖండ మిడియు నలరులతోడన్. 230

ఉ. ఐదువరాండ్లతోఁగదలి యాత్మమనోవిభుఁడాయఁబోయి య
ప్పైదలివేణితోఁ జెలఁగుపల్లెర మారతిథంగిఁ ద్రిప్పి యా
మోదముఁజూపెనాతఁడదిముందఱఁ దెల్పుమటంచువేడఁగా
నాదయితుం గనుంగొని దృగంచలమం దుదయించు సిగ్గునన్.

చ. చెడుకలగాంచి దానిఁ జని చెప్పితిఁ బెద్దలతోడ వారల
య్యెడననుఁజూచి నీదుహృదయేశుఁడువచ్చెనటంచు విన్న నె
క్కుడు నెనరొందఁ గీలుజడఁగోసి నివాళియొనర్పు మప్పుడే
కడమయు లే దటంచనిరి కావునని త్తఱి నట్లు చేసితిన్. 232

క. నెఱులనఁగ నెంత తపే
పురిగొని తెగ బారెఁడేసి పొడమెడు మీఁ రే
మురువుగ జడ యల్లెదరీ
కరణిన్మీరరుగుదేరఁగాంచుఱె చాలున్. 233

చ. అనఁతఁడింతభక్తిగలయంగన యింట వసించి నాకుశో
భనములు గోరఁగాఁగదయపాయము చెందక క్షేమలాభము
ల్గని యిలుచేరుటంచును దలంచి వధూమణియుక్తుఁడైనికే
తనమునకేగె వింటివి గదా సుమతీస్ఫుటచాతురీస్థితుల్. 234

చ. అనవుడుఁ జిల్కఁజూచి వణిగగ్రణి రాణి సుపాణిము త్తెపు
న్నిసుకులురాల నవ్వి యొక నీరజలోచన యట్లొనర్పినఁ
వనితలకెల్ల నచ్చునపవాదశతం బని పల్కునంతలో
నినుఁ డుదయించుఁగాఁ బడుకయింటికినేగె నసిద్ధయత్నయై.

ఉ. అంతఁ గ్రమంబునన్నవి నిజాంతరశౌరిని మామగారిగే
హాంతముఁజేర్చుదారి నపరాంబుధిఁ గ్రుంకనవారితోత్సుక
స్వాంత ప్రభావతీవికచవారిజలోచన చేరి నిల్చినం
గంతుపరాణియుం గతలకారితనంబున మీఱి యిట్లనున్.

క. చనియెద వక్కఱతో న
య్యానుప్రక్కకుఁ ద్రోవ నొక్కఁ యిక్కఁ త్తైనం
గని మొక్కవోక గ్రక్కునఁ
జనుదేఱ నుపాయ మెఱుఁగఁజాలుదె బాలా. 237

వ. ఏతదర్థసమాయాతం బగునొక్కపురాణవృత్తాంతంబు గల దంచు మాటలఁ బీఁటవెట్టి యాసెట్టిపట్టితోఁ జలపట్టి పచ్చ చట్టుపలపిట్టదిట్ట యిట్టనియెం. 238

పదునొకండవకథ.

క. *నలినావాసం బనఁగాఁ
గల దొక పుర మబ్ధికన్యకామణికిం దా
వలమై మదసారంగో
జ్జ్వలఘీంకారవిదళితదిఙ్ముఖాభాగంబై. 239

క. ఆనగర మేలు దుర్దమ
సేనుం డనునృపతి యతనిచెంతను శూరా
ఖ్యానుఁ డనునొక్క రౌతు మ
హానతరిపుభీతిహేతు వై వర్తిల్లున్. 240

సీ. గీఱునామము చిన్నికోరమీసలు చెంపఁ
బనిమట్టుసిక బొందు పట్టునూలు
వెనుకకట్టురుమాలు వెడఁదగాయపుఁగాయ
దారిఁ గాన్పించు గందంబుఁబూఁత
కమ్మిపంచెయు గట్టికమ్మిదుప్పటి వల్లె
వాటు కెంగేలిలో వంకవంకి
పట్టుచేనపరంజిపరుజుతోఁ దగుకత్తి
పలుచని బచ్చెనపావుకోళ్లు

---

* క. గంగాతీరముచెంతను, బొంగెడుసంపదలచేతఁ బూర్ణంబగుచున్
శృంగారఖనియెయి యిదియనఁ, జెంగల్వపురంబు పేరఁ జెలఁగుచునుండున్.

తే. చికిలిచొక్కట్టు సరిపెణ ల్రక మెసంగు
నుంగరంబులు నొకవింత యొఱపు నెఱప
నేలి నాతనికొలువున కేగు దెంచుఁ
జూపఱు నుతింప నయ్యాయుధోపజీవి. 241

క. అతనికిఁ గలహాప్రియ యను
సతి గల దయ్యతివ నడచుచందములెల్లన్
మతినరయ నతనిపాలిటి
ప్రతిబంధపుఁ బేరటాలు పంకజవదనా. 242

క. ఆరమణినడత యొకటియుఁ
బేరొకటియుఁగాక యుండఁ బెనుదుగ్ధముగాఁ
బోరాడ విసివి వేసరి
శూరుఁడు స్త్రీహత్యఁజేయఁ జూడనికతనన్. 243

తే వెడలనడిచినఁ బ్రతిరాజవీర మనెడి
పురమునందున్న పితృగేహమునకుఁ బోవఁ
దలఁచి యయ్యింతి డింభకద్వయముతోడ
నరిగెఁ బథికులచే మార్గ మరసికొనుచు. 244

వ. ఇవ్విధంబునం గతిపయప్రయాణంబుల నరిగి యొక్కనాఁటి పయనంబున నది మార్గంబుదప్పి కాలిత్రోవంబడి యత్యుద్ర నిద్రావిరామసమయసముదితహార్యక్షకిశోరక్షుధారావసమా కర్ణనాతిభీతగర్భస్రవదర్భకానవలోకిపలాయమానధేనుకా వితానంబును, దదీయశ్రవణపవనచలితకీచకానోన్యకర్షణసం జనితధనంజయశిఖాభిముఖధావనాశార్దూలంబును, దదీయ భీషణాకారవికారావలోకనమాత్రత్రస్తటాకగాహనప రాయణవరాహంబులును, దదీయపతనచలితజలజాగ్రసము

త్పతద్ర థాంగసముత్తుంగపటుపుటపటాత్కారసంభ్రాంత సకలశకుంతంబును, వెండియు వలీముఖపరికంపితశాఖాగళిత కుసుమరసవిసరంబులపై ముసురుకొనునసమభసలంబుల వినీలంబైన నేలయుఁగురంగనాభికాసద్యస్స్నానమృగమదపంకిలం బైనభూమియు నభేదత్వంబు జూపఁ బరిస్రుతప్రసవపరాగంబును, సప్తచ్ఛదరంభాస్తంభపతితరజోవ్రజంబును వేఱులేకమీఱఁ దరణికిరణవిదారితవేణుముక్తముక్తామణులును నచిరప్రసూతకుండలినీతాండంబులు నఖండంబులై మెండుకొనఁ గాసరంబులకు వాసరంబులును, గవయంబులకు నిలయంబులును, దుప్పులకునెప్పును, జమరవాలంబులకు విభ్రమస్థానంబును, భల్లుకంబులకు నుల్లోకంబును, ఖడ్గసంతానంబునకు నిశాంతంబును, మయూరంబులకు జయూరంభస్థానంబును నై సురసరణ్యానీతాగ్రయగు నొక్కయరణ్యానిం బ్రవేశించి కించిచ్ఛలనఁబులేక యయ్యాకాశమధ్యయభ్యగ్రఝరీమధ్యంబునం గూర్చుండి మార్గాన్వేషణంబు సేయుచున్న సమయంబున. 245

తే. చెంతబారెడులోనికుంజాంతరమున
నొక్కబెబ్బులియుండి యయ్యువిదఁ జూచి
కూర్చెనాహారమాఁకలిగొన్ననాకు
దైవమని యంతలో వేఱుతలఁపు వొడమ. 246

క. ఖదినాపద మిదినానద
మిదినాపొద చేరవెఱుతు రెవ్వరు నేఁడీ
మదవతికి నెన్నిగుండెలొ
కదలకనే యున్న యునికి కార్య మెఱుంగన్. 247

ఉ. ఈవన మెల్ల నేలెడు మృగేంద్రుఁడు సై తము సాపరాధుఁ డై
సేవకుఁ డా ర్తినామఱుఁగుఁ జెందిన చో మదనుజ్ఞ మీఁదసం
భావితుఁ జేసి వాని బహుమానము తోఁ గొనిపోవుఁగాని తే
జోవిభవంబు చూప నెఱుచుం బలవంతుఁడ నేనుగావునన్.

తే. అట్టినన్నునుఁ జేరి భయంబు లేని
పొలుపుతోనున్న దీపువుఁబోణి చెంత
ననుచుఁ గవుకునఁ బట్టరా దరయవలయు
యోజనయెనర్చి సేయుట రాజనీతి 249

క. కార్యాకార్యము లెఱిఁగిన
యార్యుఁడు నామంత్రి జంబుకాగ్రేసరుఁ డా
ధైర్యనిధి సుమతినాయకు
డర్యమపదభక్తుఁ డెచటి కరిగెనో యెఱుఁగన్. 250

తే. అతని రావించి నావిచారానువృత్తిఁ
జెప్పుదునొ దీని నేటి విచార మింకఁ
గమిచి నామేనిర క్తమాంసములఁ బీల్చు
సాఁగె నతిగాఢతరలుళజ్జాళరాగ్ని. 251

క అని తెంపు చేసి కనకనఁ
గనుఁగొనల నిప్పు లురలఁగా వాలము భూ
మినిఁ దాటించుచుఁ దద్గళ
మును జూచుచు గుఱుక యుఱుకఁ బోనటు లున్నన్ 252

క. అబ్బెబ్బులిఁగన వచ్చెం
దబ్బిబ్బు లిఁకేమిసేయుదాన ననుచున
బ్బిబ్బోకవతి మనంబున
నబ్బురమును భయముఁ ద్రొక్కు-లాడఁగ నుండెన్. 253

క. ఆకలహాప్రియ పులిచే
నేఁరణిం బ్రదికి యూరికేగఁగవలయుఁ
రాకేందువదన తెల్పఁగ
దే కందముగాని నీయతిస్థిరబుద్ధిన్. 254

క. అనినఁ బ్రభావతి యిఁకనే
మని తెల్పుదు నాకుఁజూడ నగపడియెన యా
వనితపులివాతి; కేగతి
వినిపించెదొ దాని బ్రదుకువిధ మిఁకమీఁదన్. 255

ఉ. నావుడుఁ జిల్కపల్కు లలనా విను మత్తఱి నవ్వధూటి ప్ర
జ్ఞావతియాట నిష్పలి నిజంబుగ నన్నగుఁగొన్నయప్పుడే
చేవదలిర్పఁ బ్రేఁబడక చింతయొనర్చుఁ బేలుపోయె నే
నేనగదాననో యనుచు నీయెడ భీతియుఁ జూపఁగాఁదగున్.

క. అనుచుఁ దనూజులనిద్దఱఁ
గొనగోటంగిల్లి వారు కోయనియేడ్వం
గనుఁగొని యూరార్చువిధం
బున నిట్లను విసివినట్టిపూనిక దోఁపన్. 257

తే. ఏలయేడ్చెద రాఁకటి కేమియొల్ల
రకట పులిమాంసమేకాని యన్నలార
మీఁకొఱకు వ్యాఘ్రములఁ జంపిమీఱుకతన
దూఱుమఁతేవ్యాఘ్రహంతయు నేర్పఁగంటి. 258

క. ఇలువాసి మీకు గ్రాసపు
పొలవాసిం గూర్ప రోసి భువిఘోరమృగా
వలికిందలఁకక యడవిం
బులికిం బులినగుచుఁ దిరిగి పులిపులినైతిన్. 259

తే. ఐననేమయ్యె నిచ్చోట నరయుచున్న
దానఁ బులులున్న వో యని కాన నింక
రెండుగలిగిన మాయిద్దఱికిని జాలుఁ
గాక యొకటుండినఁ జెఱసగంబు గలదు. 260

క. అని పలుక జళుకు మదిఁబెనఁ
గొనఁగా మేనెల్ల ముచ్చికొనుచుం బులిమె
ల్లనె యవలికిఁ జని వెసఁ జం
గుననచ్చటిలతలు ద్రెంచికొనుచుం బాతెన్. 261

క. అనినఁ బ్రభావతి మదిఁబ
ర్వ్వనినివ్వెఱ ముక్కుమీఁద వ్రేలిడి తలయూఁ
చి నిజంబుగ మగువలెపో
ఘనసాహస లనుచుఁ బ్రొద్దుఁగని పల్లవితోన్ 262

క. కనుఁగొంటివె యదిచక్కఁ
మనసిజనృపకీర్తిరుచిసమాజపు మొక్కఁ
మినుకులకులములయిక్కఁ
వినుచక్కిఁంజొక్కమైనవేగుంజుక్కన్. 263

తే. అనుచుఁ గేళిగృహంబున కరిగె మఱి గ్ర
మక్రమంబునఁ దరణిబింబంబు వ్రాలె
నపరవారాశిఁ దనుఁజూచి యచటిమాన
కోటిపలలం బటంచు ముక్కులను బొడువ. 264

మ. తనమేనం దగఁదోఁచుసొమ్ము లయినం దజ్జ్యోతి లోఁగొం
చు న,ల్లనిమేలౌ బురునీసుకప్పడము చాలన్మించ నేతెంచెఁ
బ,చ్చనివిలాఁకనిజయాస్పదం బగుజిరాసంజోకతేజీవిధం,బున
నవ్వేళఁ బ్రభావతీసుదతి చూపు ల్వన్నెలంబర్వఁగాన్. 265

క. చనుదేరఁ బిల్క-తత్క-ర
మున వ్రాలి మెఱుంగుబోఁడి ముక్కు-కొనఁ జూఱు
క్కున గీరి కడమకథయుఁ
విని పోయినలెస్స గాదె విమలేందుముఖీ. 266

వ. అని పలికి రాజసంభోగసమారంభవిజృంభమాణాధీనం బగు
నమ్మానసతీమానసంబుఁ ద్రిప్పి చెంగటం జెలంగు మెఱుంగు
టపరంజిపీఁటపయిం గూర్చుండిన యక్కు-రంగనయన తరం
గితనిజవాంఛాఫలరసవీచికలం బ్రార్థింప నింతింతతరితీపు
చూపుచుఁ గీరపుంగవం బిట్లనియె. 267

మ వినుమారీతిఁ బదాభిభూతపతితోర్వీజాతమై భీతివీ,డని
శీఘ్రంబున దూరమేగి దగదొట్ట వ్యాఘ్రమాదండ ను,
న్ననిగండోపలమెక్కి యక్కలికి యందం బందు నల్దిక్కు-లం
గనుపింప న్వెడగుండెకాయ లదరం గాలూఁదలేకున్నెడన్.

తే కనియెఁ దన్మంత్రియైనసృగాలమౌళి
సుమతినామకుఁ డారీతిఁ జూచి యచట
కేమిటికి వచ్చెనో వానినేలినాతఁ
డనుచుఁ జెంగటిపొదఁజేరి యాత్మలోన. 269

సీ. తనయున్కి యెఱుఁగ కుద్ధతిఁ జెంతఁ జను లేటి
కొదమపైఁ బెట్టదు క్రూరదృష్టి
దగ్గఱ గంతులు తగవేయుచున్నట్టి
కుందేళ్లఁ బట్టని యందమేమొ
చెంగటఁ దిరుగుచుఁ జెంగునదాఁటెడు
దుప్పులఁ బట్టక తప్పెనేమొ

మొక్కలంబునఁ జేరి సొక్కుచుఁ దిరుగాడు
మనుబోతుఁ బట్టంగ మఱచె నేమొ
తే. యనుచుఁ దనలోన నూహించి యాత్మఁ జెదరి
చూచి ధైర్యంబు పదలక చోద్యమంది
చెంతఁ జేరఁగ భయమంది చాలఁ గలఁగి
తఱుచు భ్రమయొంది యంగటఁ దానె తెలిసి 270

ఉ. నాలుక వ్రేలవైచి పదనంబు విపన్నవిధంబుఁజెందఁగామ్రోలఁ,
జెలంగియాడెడు రురుప్రముఖంబుల మీఁదనేమియుఁ
వ్రాలనిచూడ్కి గుండెయదర న్నిలుపోపక యున్నయట్టిశా
ర్దూలకులేంద్రుఁజూడ భయదోషముఁజెందినరీతిగన్పడన్.

క. నాయంతమంత్రి యుండి య
పాయం బగునట్టివేళ నధినాథుసుఖ
శ్రీయుతుఁ జేయక యుండుట
నాయమె యిదిపోదు పతిమనంబలరింతున్. 272

క. అని తలఁచి సుమతి చేరం
జని పులికిం గేలుమొగిచి సవినయముగ న
వ్వనినుండి యుబుసుపోకం
జనుదెంచితి రేమొ యిచటి జాడలుచూడన్. 273

క. దొరయైనయతఁడు మఱచియుఁ
బరభూమికిఁ బోవరాదు పనిగల్గినచో
నురుతరనిజభటయుతుఁడై
యుసుగందగు లేకయున్న నాపద లొదవున్. 274

క. అసహాయశూరులరు గను
క సముత్సాహంబు వొడమఁగా వచ్చితిరి
వ్వసుధయును గంటిరేకద
వసతికిఁ బోవుదము తడయ వలదిచ్చోటన్. 275

చ. అనఁ బలి యాతఁ డచ్చటిమృగాజినకోరవచో విశేషముల్
వినినది లేదుగాన బహువింతలు తెల్పెద వంచు నెంచి నె
మ్మనమునఁ దోఁచుభీతిని నమందతరస్వర మొప్ప నాతనిం
గనుఁగొని పల్కు దైన్య మధికంబుగ దిక్కులు పాఱఁ
జూచుచున్. 276

క. విను తల్లికి నే మరలం
జనియించితి నేఁడు నీదుసల్లాపకథా
వనధిం దేలఁగఁ బుణ్యం
బునికిం బ్రదికితిని కీర్తిభూషణమూర్తీ. 277

ఉ. సిగ్గులచేటు సుమ్మది వచించిన నాప్తుఁడ వౌట నీకు నే
నిగ్గురుభీతిహేతు విపుడింతయుఁ దెల్పెద నన్యు లెవ్వరీ
డగ్గఱలేరుగా మనదిటంబుఁ గనుంగొన నంచు మెల్ల నే
యగ్గజయాన పల్కిన మహాకటుభాషలు విన్నవించినన్. 278

క. ఆఁటదిగాదది మృగముల
వేఁటాడ న్వచ్చుమృత్యువే తప్పదు నో
రాట మిదియేల యిచ్చట
నేఁటి కెడయొనర్చుకొనుట నీతియొ కాదో. 279

క. అని పలుక సుమతి యెంతయు
విని యకటా యెవ్వఁడెయొ వివేకవిహీనుం

డని యితని బెలుపఱిచెం
జనదు గదా పిఱికిదొరల సరసం గొలువన్. 280

క. పతికి భయమడరుచో నది
యతిశయముగఁ జేసి మాన్యుఁడై బ్రదుకుం గు
ల్సితమంత్రి యతనిఁ గైకొను
నతిదుర్మతి యైన నాథుఁ డాపద్దుఁడుగాఁగన్. 281

వ. కావున నేకాచారంబగు నమాత్యపథంబునం బ్రవర్తిల్ల నాకు
నకారణభయభ్రాంతుండైన యతని కనుగుణంబుగా నడు
చుట కర్తవ్యంబుగాదు బహుకాలం బెతదర్థంబునఁ బోషి
తుండనై యుండి యివ్వెరవుఁ దెలుపకుండిన సామాన్యులలో
గణ్యుండనగుదు నితండు మదీయ వచనంబులు వినియెనేని
మే లట్లు గాక దుర్బుద్ధియై మదీయస్థానహానిపర్యంతంబుఁ
దలంచినఁ దలంపనిమ్మని నిశ్చయించి యాసృగాలంబు శార్దూ
లంబున కిట్లనియె. 282

తే. ఎలుఁగులకు వేరువిత్తు దుప్పులకు గండ
మేదులకు మిత్తి లేళ్లకు నెదురుచుక్క
కాసరంబుల పాలిటికంటినొప్పి
యసదు గాదుగదా భవదన్వయంబు. 283

చ. అలవి యెఱుంగ కొక్కపులి కల్గిన వాఁడయి భీతిఁ జెందయ
క్కొలపగఁదీర్చుకోఁదలఁచి కోడెవయాళివజీరుఁ డెప్పుడుఁ
మెలఁగెడు వ్యాఘ్రచర్మమనుమీనెఱుఁ గాగుధరించిశూరతా
కలనభవత్కులంబునకుఁ గల్గదు జోడు మృగాన్వయంబునన్.

క. భిన్నేతరమగు సకలస
మున్నతవిభవాభిజాత్య మున్నదె కద ని

న్నెన్నుతఱిఁ గొంచగాఁడవె
యన్నన్న నఖాగ్రనిర్జితారివి గావే. 285

తే. ఇట్టినీవొక్కభామ యేమేమొ పలికె
ననుచు వెఱచితి ననుఁబెల్ల నరయ నాకు
బుద్ధి శోధింపఁగాఁ బోలుఁ బొసఁగ దొరలు
తలఁప నేనకహృదయభేదకులు గారె. 286

తే. కాక వెఱచినమాట నిక్కంబ యేని
నేఁడు నీవంక శార్దూలనికరమునకుఁ
జెల్లఁబో మాంసకబళంబు చెల్లమయ్యెఁ
బ్రాఁతపరివారముల నోట బగ్గిపడియె 287

క. మనుజాంగనయఁట తనయుల
కనవరతము ఫులులఁ ద్రుంతు ననెనఁట యిదియే
వినినంత శరీరముతోఁ
జనుదెంచితె యకట నీదుశౌర్యము గూలన్. 288

తే. రమ్ము నావెంటఁ గొంతదూరముననుండి
దంటతనమున ననుఁ బెన్ను నంటి చూడు
నీకుఁ గై కాన్కఁజేసెద నేఁడు దానిఁ
దత్తనూజులకంఠరక్తంబుఁ గ్రోలు. 289

క. అన విని శార్దూలం బను
వినుఁ మిచ్చటఁ బ్రేలవచ్చు వెస దానిఁ గనుం
గొననంత మాట వెడలునె
నినుఁబోఁటికి నే నెఱుంగ నే నీబలమున్. 290

క. తగిలించుకొన్న పిమ్మట
నిగిలించుఱు కాని కార్యమే మున్నది యా

మగువఁ జననిమ్ము పోవుద
మగునె యసాధ్యమున సాహసాదృతి సలుపన్. 291

క. చలమున నది వైఁబడినం
జులుకనివాఁడ నని యుఱుకఁ జూతువు మఱి మాం
సలదేహుఁడ థావనచే
నలసితిఁ బరు వెత్తఁజాలనో నిటమీఁదన్. 292

క. నావుడు గోమాయు వనుఁ
నీవిటు తప్పించుకొన గణించెదు కాయం
బీవగల డాఁచికొని యా
హా విను మెన్నేండ్లు బ్రదుకుదయ్య మృగేంద్రా. 293

క. బలవన్మృగమంత్రులయెడఁ
దలవంపుల శౌర్యలేక తఱిమెద మదిలోఁ
దలఁపకు బహుభీతిని లె
మ్మలఘుపరాక్రమ మొనర్పు నందుం గీర్తుల్. 294

క. నను నమ్మవేని యిచ్చటి
వని తీఁగెలు చుట్టి పెనఁచి నామున్నీకుం
బెనవైచికొమ్ము ర మ్మిఁక
నిను జూచిన నవ్వధూటి నేలం గూలున్. 295

తే. అనుచు నక్క నిజాధీశు నతులశౌర్య
మెనయ బోధించి పెనవైచికొనుచుఁ దెచ్చెఁ
గురుబలావళిఁజేర ను త్తరుని ధైర్య
శోభితుని జేసి తెచ్చు నర్జునుఁడు వోలె. 296

క. ఈలీల వచ్చు నాశా
ద్రూలసృగాలముల భయముతోఁ గనఁ జేయం

జాలుట గలహాప్రియ కిం
కేలాగునఁ గలుగవలయు నిందునిభాస్యా. 297

తే. అనుచుఁ జిలుక పలుక నాప్రభావతి యిట్టి
యవగడంబు మాన్ప నది యొఱుంగు
నిపుడు నీవెఱుంగు దింతియేకాని యీ
తెంపువగలు మాకుఁ దెలియ వనిన. 298

శా. కీరంబిట్లనునట్లు ఘోరతరభంగిన్ వ్యాఘ్రగోమాయువుల్
చేరన్రాఁ దిలకించి యవ్వనిత కించిద్భీతియున్లేక ధై,ర్యా
రూఢిన్ మృగధూర్తముంబలుకు నాహా సత్యవాక్యత్వమిం
డేఱుం దబ్బఱకాఁడ వైతి గద యిం కేరీతి నై రింపుదున్.

తే. పులులరెంటిని దెత్తు నీపుత్రయుగళ
మునకు ననినమ్మిక లొసంగి పోయియిప్పు
డొక్కశార్దూలమును దెచ్చి యొప్పగించె
దొల్లఁబో కాననేఁడు నీయుసుఱుఁ గిసురు. 300

మ. అనుచుం దిగ్గునలేచుదానిఁగనియవ్యాఘ్రేంద్రమారోరచ
ద్మనసేసెం గద నక్క యొక్కరణి నమ్మన్వచ్చు నంచున్భయం
బున దానిన్వెస నీడ్చికొంచుఁబఱచెఁ భూభాగ మల్లాడఁగాఁ
దనకంచుం బరువెత్తుచోఁగలవె కాంతావంచనాసంపదల్.

క. అనఁ జిలుక కాప్రభావతి
మునుపటి వగకన్న నధికముగ వెఱపించెఁ
వినుమా కలహాప్రియ యిం
తనిరూఢం బైన నేర్పు దానికె చెల్లున్. 302

వ. అని పలికి విరహిజనమథనంబున మనసిజుండు పట్టించు *ధర్మ
దారోదయంబునుంబోలి మిక్కుటంబగు కుక్కుటారవంబున
నరుణోదయం బగుట యెఱింగి యక్కురంగనయన యంతఃపు
రంబునకుం జనియెఁ దదనంతరంబ. 303

క. వనజరుచిఁ గొనఁగ సమయం
బనుచోరుఁడు రోదసీగృహాముఁ జొచ్చి భయం
బునఁ బఱవ నడఁచుదీపం
బునఁ బోల్పంబడుచుఁ బ్రొద్దు పొటుకునఁ గ్రుంకెన్. 304

చ. ప్రవిమలమౌక్తికంబుల తురాయి నిగన్నిగల న్మెఱుంగు చ
న్నవ మనుగెంపుదండల దగద్ధగలం బయ లొందనీక నీ
లవసనపు స్తుసుంగు పొదలంగఁ బ్రభావతి వచ్చె నత్తఱిఁ
గవిసెన లోపలం జకచకల్గల దర్పణలక్ష్మిఁ గేరుచున్. 305

క. వచ్చుటయు నిచ్చలంబుఁ
బచ్చలపంజరము వెడలి పడఁతీ యిదె యే
నిచ్చట నున్నా ననీ యను
పచ్చనివిలుకాని తేఁజి బరికించి వెసన్. 306

క. నిన్నటికథ మఱి యింకను
నున్నదియో యుండెనేని యుచితవచస్సం
పన్నతఁ దెలిపెదె గ్రక్కున
నన్నరపతిపొందు నేటికైన న్వలయున్. 307

క. అన శుక మిట్లను గుతుకం
బునఁ గథ కొదన యన నెంత మూఁడేమాటల్

---

* ధర్మదార=యుద్ధమున్నుటకై పట్టించుకాహళధ్వని.

వినిపొమ్ము పోయి యచ్చట
జనపతి రతిఁ జొక్కి తామసము చేయకుమీ 308

మ. అని యాశావశఁ జేసి యాశుకసుధాశాధీశ మీశానశీ
ర్షనదీశోభికుశేశయాంతరరసశ్లాఘావిశేషాపనో
దనశీలాతివిశాలశీతలగుణోదారోక్తిధారానిగుం
భనగంభీరముగాఁగ నిట్లనుమఁ దెల్పంజొచ్చె నచ్చెల్వకున్.

క. కాంతా వింటివె కద వి
భ్రాంతపుఁబులి నక్కఁగొనుచుఁ బఱుచుట మునుపే
యంతం గలహప్రియ త
త్కాంతారము వెడలి తల్లిదండ్రులఁ జేరెన్. 310

శా. నిద్రాతీర్ణ్యమనస్క యవ్వనిత యంఁటె న్వెంటనే యంచుఁ ద
చ్ఛార్దూలం బతిభీతిఁ బాఱెను లతాసంబంధ మాట న్మహా
దుర్దాంతోగ్రశిలాభిభూతవిగళద్ధో రాస్రధారాతిసం
మ్మర్దాధ్వంబగు నక్క నీడ్చుకొని సంభ్రాంతాన్యజంతుత్వరన్.

క. ఈరీతిఁ బఱచి పఱచిం
తారంభము మఱచి భావనాయాసమునన్
నోరెండ నిలిచె నొక్కకాం
తారమునం బితికిగుండె తటతట నదరన్ 312

క. నిలిచి దగదీర్ఘుకొని చె
చ్చిలుకోపముతోడ నింతచేసిన దీనిం
దలవ్రచ్చుక మ్రింగెద ననుఁ
దలఁపున జంబుకముఁ గ్రూరతరముగఁ జూచెన్. 313

క. అప్పుడు సృగాల మద్దెసఁ
దప్పించుకొనంగ నేమి తలఁపఁగ వలయుం

జెప్పుము ప్రభావతీయన
నప్పలుఁగున కాసుథాకరానన పలికెన్. 314

తే. కాలసంకెల లతికానికాయబంధ
మప్పలి యటన్న నాగ్రహావ్యగ్ర మింక
జాతిపోరాదు సాంత్వనసరణిఁ గూడ
దెట్లు తప్పించుకొను నక్క యిట్టియెడను. 315

వ. కావున స్మృగాలంబునకు శార్దూలవదనగహ్వరంబె యవశ్యంబు భావ్యంబని తలంచెదఁ గాని తత్పరిణగోపాయనంబునకు నుపాయంబు దోఁపదు మదీయ శేముషీవిశేషంబింతియ, యనంతరకథావృత్తాంతంబుఁ దెల్పు మనినఁ గీరం బిట్లనియె. 316

క. ఇది తెలియ కున్న బుద్ధికిఁ
గొదవనుట ల్గాదు జారుఁ గూడఁగఁ జనుతో
యదకచ కిట్టి విపద్దశ
యద నెఱిఁగి యడంపవలయు ననియనుట చుమీ. 317

క. అవ్వలి కథ వినుమా యెల
జవ్వని యారీతిఁ జూచుశార్దూలపతిక్
నివ్వెఱఁ గనుఁగొని జంబుక
మవ్వేళకు నొకనుపాయమాత్మందోఁపన్. 318

మ. పులికిం గేలుమొగిడ్చి పల్కువిను మంభోరాశిగంభీర నా
పలుకు ల్దోగ్ధిహ మొనర్చెరా యనుచు నాపైఁ గోపమే కాని
రాఁ, గలకార్యం బెఱుఁగంగ లేవు సముదగ్రక్రోధయై
యావధూ, తిలకం బిచ్చటి కేగుదెంచుఁ దనుజోద్రేకతు
ధల్ మాన్పఁగన్. 319

క. మన మున్న చోటఁ గుంగునె
యని తలఁప న్వలవ దుపలహాతి గళితాస్త్ర
త్తనుర క్తధారత్రోవం
గనుఁగొని యదె యడవిజాడఁగాఁ బఱతెంచున్. 320

క. మున్నొనరించిన నేరం
బెన్నకు తత్ఫలముఁ గంటినేకద యిఁకమీఁ
దన్నీకు శుభ మొనర్చెద
నన్నరయకు మింక వంచనాపరుఁగాఁగన్. 321

క. పెనఁ ద్రెంచి యెచటికేనియుఁ
జనుమా శార్దూలహంత్రి జాడమెయిం గ్ర
క్కున వచ్చిన నినుఁ బొరిగొను
ననఘా జైవాతృకత్వ మందుము నీవున్. 322

క. అని పలికినపుడె నఖములఁ
బెన పటుకునఁ ద్రెంచివైచి బెబ్బులి పఱచెం
జనియెన్నక్కయు వేఱొక
వనమునకుఁ దెలియ వింటివా తెలిగంటీ. 323

క. అనినఁ బ్రభావతి నివ్వెర
గున మ్రాన్పడి యుండి తెలిసికొని చిలుకా యీ
యనపాయోపాయస్థితి
నను నడిగిన నాకుఁ దెలియునా యొంతైనన్. 324

క. అని యంతఁ దెల్లవాఱుటఁ
గని యంతఃపురము నేరెఁ గాంతామణియా
దినకరబింబము గ్రుంకిన
దనుఁ కాకీరమణి యొప్పిదంబున నుండెన్. 325

క. అంతటఁ జీకటి గని య
క్కాంతామణినృపతిఁ జేరఁగాఁ బోవుతమిం
జెంతకుఁ జేరినఁ గనుఁగొని
కంతుని నెఱతేజి ముద్దుగాఱఁగఁ బల్కెన్. 326

తే. ఎంతవేగిర మమ్మ పూర్ణేందువదన
మాటుమడిగినఁ జనుమ యమ్మనుజవిభుని
ధామసీమకు నిపుడు నందాక నొక్క
యమలతరమైన కథ వినుమనుచుఁ బలికె 327

పంజ్రెండవకథ

క. ధరపై రాజపురంబునఁ
బరఁగెడు నొకరెడ్డి గలఁడు పరిహితనామ
స్ఫురితుఁడు కృషికార్యధురం
ధరుఁ డలరఁ హళికావతంసుం డగుచున్. 328

క. ఆరెడ్డి కిద్దఱాండ్రు ప
యోరుహబాణుని శరంబులో యనఁగా శ్యా
గారిణియు సువేషయు ననఁ
వేరుల మెలఁగుదురు సొంపు బెంపెసలారన్. 329

తే. చెలువుఁ డెప్పుడుఁ బగలెల్లఁ జేసి పనులు
కోరి మెలఁగుట రేలెల్లఁ గుంభకర్ణ
నిద్రఁ బొల్పుడి రతికి సంధింపకునికి
వార లిద్దఱుఁ గడిదేఱి జారలైరి. 330

ఉ. చామనిమేనులున్ననుపుఁ జల్లెడుమోములలోనఁ గల్గుబల్
గోములు మానపుం బొడవులుం బిడికింట నడంగుకౌనులుం

గోమలబావాంవుల్మరులుకొల్పెడుచూపులుముద్దుమాటలుం
గామునికొక్కచేవయెసఁగన్వీహరింతురువార లిద్దఱున్.

సీ. గొంటుపూసలు రెండుగుండ్లముంగరలు మై
జారుచీరలు పెనసన్నగొలుసు
పెద్దమట్టెలు మట్టిపిల్లాండ్లు బొబ్బిలి
కాయ లొత్తులతోడి కడియములును
గప్పుపల్వరుస లుంగరములు తూలెడు
గొంగులు బలుచెంపకొప్పు లంచు
కమ్మగవ ల్సన్న కాటుకరేకలు
నాభినామంబులు నానుచుట్లు

తే. పసుపుఁబూఁతలు గుబ్బలబాగుదెల్పు
బిగువుఱవికెలు చిగురాకుఁ బెదవులంటు
వీడియపుఁగప్పు లెప్పుడు వెలయ రతుల
బేరమాడుచుఁ గాఁపుగుబ్బెతలజోడు. 332

క. పనుల కొడ ల్వంగక కా
మిను లిద్దఱుఁ గూడి గోల్లుమాటుచు దాదుల్
దినదినము మిసిమియిడఁగాఁ
గనుపింతురు గున్నగచ్చగాయలకరణిన్. 333

చ. దిటమున రెడ్డి పాటుపడి తెచ్చి యిడంగను గూటిప్రొద్దు సం
కటితటివెన్నమజ్జిగలు కంకటి పైఁ బవలింటి నిద్రలున్
బెటుకులుఁ జెల్లి రా సొగసు వెట్టుచు మన్మథకేళిమీఁద నె
క్కటివడి జారసంగమసుఖంబునకే తమకింతు రిద్దఱున్. 334

చ పెనిమిటి చేని పాటుపడి పేర్చుశ్రమంబున నింటికేగుదెం
చినతఱి దాలితోఁకపయిఁ జేర్చిన కాఁగులనీరు మజ్జనం
బున కమరించి దేవతలపుట్ట మొసంగుచు బొడ్డుగిన్నెలో
మనుతురు రాగిసంకటి తలోదరు లద్భుతభక్తిఁజూపుచున్.

ఉ. ఒక్కతె రెడ్డిప్రక్క వినయోక్తుల వింతలఁ గౌఁగిలింతలన్
జిక్కులిగింతలన్ మెససి జంతతనంబునఁ బ్రొద్దుపుచ్చుచో
నొక్కతె జారుప్రక్క మెలుపొందిన కొక్కులఁజూపుచొక్కుల
న్నిక్కిలి చొక్కుచున్మదనునిం జరితార్థునిఁ జేయు రాత్రులన్.

చ చెలువుని ముందట న్నవతి చిక్కునఁ బోరు ఘటించిలేని యా
సలు ప్రకటించి మోసమునఁ జొచ్చెద రొండొరు మీఁది
చాడి మాటల మఱి మాటమాట జగడంబులు చూపి
యతండు పోయినం, గలకిల నవ్వుకొండ్రు తమ కౌశల
మాతఁ డెఱుంగలేమికిన్. 337

క. ఈరీతినుండి యొకనాఁ
డారెడ్డన పసికిఁ దలుగు లమరించుటకై
నారలు గావలె నని పో
గూరికినై పోయి మఱ్ఱియూడలు దేరన్. 338

వ. తదనంతరంబ. 339

చ. చిటిపొటిమబ్బు లాకసపుసీమఁ గనంబడ గొప్పగొప్పలై
పటపట మ్రోయుచున్నలినబాంధవబింబముఁ గప్పికొంచుఁ జీ
కటి ఘటియించి యధ్వగనికాయము బెండగిలం దటిల్లతా
కుటిలతఁ గొంచెపాటి చినుకు ల్దొరఁగించె ధరాతలంబునన్.

క. అనవధివనధివిహారం
బున నధికవ్యథల కార్శ్యమును బొందుతఱి

న్మనసిజుఁ డేయుశరంబుల
యనువున నవ్వేళఁ జినుకు లడరె న్నదులన్. 341

సీ. గొంగడిముసుఁగుతో గొల్లలు చట్రాతి
పైని బందారాకుఁ బఱిచికొనఁగ
నాలమందలు మేఁత కరిగి యేతెంచి యం
భారవంబులతోడ మందగొనఁగఁ
బొదుగుదూటుల మాని యొయ్యిఁగి క్రేపులగుంపు
జననీనికాయంబు చాఁటుఁ జేర
నొకటి నొక్కటి చూచి యుఱికి మేఁకలు చెట్టు
నీడలఁ గుమిగూడి నెమరువెట్టఁ

తే. దనరు నంబుదకాండవేదండయూథ
గర్జితోర్జితభూరిభూత్కారగళిత
వమధుశీకరవారదుర్వారమగుచుఁ
జలువతెమ్మెరలేతేర సన్నతూర. 342

తే. అప్పుడాకాఁపుచలిగుబ్బలాండ్రుపథికు
లుసుఱుమనముసుకొన్న యమ్ముసుకులోన
రాఁడు పతి యంచు నిర్భరరతులఁ దేల
మందిరమునకుఁ దెచ్చిరి మాఱుమగల. 343

తే. తెచ్చుకొని యిచ్చలోపల హెచ్చుకోర్కి
లెన్నిగల వన్ని యునుదీఱ నెనసిచతుర
రతుల కఱవునఁ బడినట్టు లతులసౌఖ్య
వారినిధి దేలుచుండిరి వారలంత. 344

క. పరహితుఁడు మిన్నుఁగనుఁగొని
దురుసౌనీకమ్మీఁద వానతూర ల్నిజసుం

దరు లెదురెదురే చూతురు
మరుబారికిఁ బిక్కఁ కాన మగుడన్వలయున్ 345

క. గ్రక్కునఁ జని యక్కఁఱితోఁ
జక్కెరవిలుకానికేలిఁ జతురుఁడనై నేఁ
డక్కాంతలనిద్దఱి నిరు
ప్రక్కలనునిచికొని మేలువడసెద ననుచున్. 346

క. తల్పై నూడలమోపుఁ
మొలఁగ త్తియు నింటిమీఁది మోహము మదిలోఁ
దలఁకొనఁ జలికిఁ జలింపక
బలుభూతమువోలి పెద్దపరువునవచ్చెన్. 347

తే. వచ్చి యాత్మీయమందిరద్వారసీమఁ
దెప్పనను మోపువై చిన చప్పుడు విని
నరకఁ డదె వచ్చెననుచు నొండొరులతోడ
గుసగుసలువోయి రాతని కూర్మిసతులు. 348

వ. ప్రభావతీ యనిర్గమసావకాశం బగునిజగృహాంబునం దల్ల
డిల్లు నుపవల్లభుల నప్పల్ల వాధర లెవ్వడువున వెడలింపవలయు
నిదియెఱింగిన యంగనలకుం బరపురుషసంగమంబును బతి
ప్రమోషంబును సులభంబగునని పలికినం దెలుపనేరక వెల
వెలంబాఱి నమ్ముద్దియనెమ్మొగంబుఁ గనుంగొని యయ్యనంగ
తురంగం బవ్విధంబును నేన తెలిపెదనని యిట్లనియె. 349

సీ. ఆరీతిఁ బతివచ్చె ననివేగ శృంగారి
ణీవధూటి సువేషతో విచార
మేటికి నీవు కవాటంబుఁ దెఱచి వా
డింటికి రాకుండ నేర్పుతోడఁ

గడప కడ్డముగాఁగఁబడి సివమాడుము
కొదవకార్యము చూచికొనఁగవచ్చు
నని యుపదేశింప నది యట్లనేయ వి
భ్రాంతుఁడై నిలిచినభర్తఁజేరి
తే మట్టియూడలనుండి యమ్మగునమీఁద
గాలిసోఁకెనొ యనుచు శృంగారిణియన
నంతలోన సువేషదంభాతికోప
ఘూషయై వానిపైఁ బండ్లు గొఱికికొనుచు. 350

శా. ఓరీ నాపదమైనమట్టిమద రేఖోద్వృత్తిఖండించి తీ
వేరా యిప్పుడెపోయి మ్రొక్కుఁబడిగా నీయాడలాచెట్టునన్
ధీరోదారతఁగట్టిరార మదిలో దేవేరిపైఁగోర్కెనిం
డారంగల్గిన నన్నె అుంగవె పిశాచాధీశవిఖ్యాతునిన్ 351

క. అనవిని పరహితుఁడాత్మ
వనితామణి బ్రదికియుండినం జాలు నటా
వనిరుహము కడకు నిటపో
యిన నేమగుననుచు దానికెరఁగివినీతిన్. 352

క. ఇదె మట్టిమీఁదనిడి వ
చ్చెద నూడల్నెరకేను జేసినసేతల్
మది నుంచకు వటభూరుహా
విదితనివేశా పిశాచ విబుధాధీశా. 353

క. అని యతఁడు మట్టిపైఁ గ్ర
క్కునినిడఁ జన మారుకేళికొదవల్దీఱం
బనిచిరుపనాయకులనం
గనలీక నిటువంటినేర్పుగావలె నీకున్. 354

తే. అనినఁ జిలుకఁజూచి యా ప్రభావతిచెల్ల
నేనెఱుంగ నయ్య యిట్టినేర్పు
లిద్దఱగుట వార లింతచేసిరి గాని
యొకతెకెట్లుగూడు నో శుకేంద్ర. 355

మ. అని యయ్యో మటికొమ్మ దేవనిలయప్రాంచన్మహామర్దల
ధ్వనిచే వేగుఱెఱేంగి యత్తఱినిశాంతంబొంది యాపంజ సం
జనితానంగశరార్తి వేగుచుఁదమిస్రస్ఫూర్తివీక్షించి త
జ్జనపాలాయతనంబుఁజేరఁజనుచో శ్రీకాళేశ్వరం బిట్లనున్.

ఏపదుమూఁడవకథ.

ఉ. అక్క పరాకు నీకుఁబ్రమదాప్తిఘటింపఁదలంచి పల్కు దే
నొక్కకథోత్తమంబు విను ముజ్జయినీపురి నొక్కజెట్టివాఁ
డుక్కునఁ దీరినట్లు కతినోగ్రశరీరముతోడ మీఱునే
దిక్కునమాఱులేక బలదేవుఁ డనం బలువేరుదాల్చుచున్.

సీ. శీర్ష వర్తులశిలాస్థిరమైనకీకినాఁ
జిన్నారిపొన్నారి సిగపొసంగఁ
దనుమేరుగిరిమీఁది తరుణాతపంబునాఁ
బలుచని మట్టిదుప్పటి యెసంగఁ
గమనీయముఖచంద్రుఁ గబళించుచిల్వనా
డంబైన బవరిగడ్డము చెలంగ
బావాళుభుజంగమపతినాలుక యనంగఁ
జేతసాణాకత్తి చెలువుమీఱ

తే. మ్రోల వీణయు సాధన ముఱుపునడలు
బిరుదు టందియ వెంబడి పిల్లజెట్లు

నమర దొరకొల్వుచేసి గేహమునకేగు
మత్తరిపుశైలదంభోళి మల్లమౌళి. 358

క. ఘనశ్రీబొందియు నాతఁడు
దినదినమును గొంతకొంత దిరుగుచురాఁగాఁ
దనవారు శత్రులై రట
గనుగొనఁగా వానిలక్ష్మి కడచనిపోవన్. 359

సీ. ధనవారములు చోరతతులపా లయ్యెను
సొమ్ములు కుదువను సొగిసి చనియె
గాదెలధాన్యమెల్కలకయ్యె గుత్తకై
యెనసినగ్రామంబు లెల్లనెండె
నప్పులిచ్చినచోట నటమటించిరి డాఁచి
కొనినపత్రంబులు చినిఁగిపోయె
వాడకంబులు గొన్నవార లేగిరి తోఁట
లెల్లను బరులచేఁ గొల్లవోయెఁ

తే. గప్పడంబెల్ల గాలిచేఁ గదిలి యురియు
నింట దొర్లెడు కుండలు నినుపకట్ల
మానిముంతలునిలిచె నమ్మల్లపతికి
వార్ధికన్యాకటాక్ష మవ్వలికిఁ జనిన. 360

వ. ఇవ్విధంబున నత్యుద్రదరిద్రత్వంబు వహించియు నతండు
కుటుంబభరణాదరుం డై. 361

ఉ. మాసికవైచికుట్టినరుమాలును జాలనిదట్టి బట్టయు
న్మాసినయెడ్డెదుప్పటి దనర్పఁగఁ గోమటివారిఁజేరి శం
కాసమవాప్తి నొల్లమనఁగాఁ దనుమర్దనమాచరించుచుం
గాసును గీసు దూసికొనుగాని విడం డతఁ డేమి చెప్పుదున్

ఉ. కూలికి నూనెలంటి కలగూరలకై పొలమెల్లఁజుట్టి పా
ల్తాలక యాత్మబంధుజను లందరియం జని ప్రాతబట్టకై
కూళతనంబునం బ్రభులకుం దనుమర్దనమాచరించుచుఁ
వ్రాలుడుప్రొద్దుతోడ గృహవాటికిఁ జేరు నతండు నిత్యమున్.

క. ఈరీతినుండు నాతని
గారాబుమిటారి తలిరుకైదువులదునే
దారికటారి సులక్షణ
వేరింటివధూటిలేమిఁ బిమ్మటగొనుచున్. 364

తే. కుడువఁగూడును గట్టుకోఁ గోకలేక
యితని కిల్లాలినై యుండనేల యనుచు
సొగసు గనిపింప వల్లంబుఁజూపి నిలుచు
జారులకు నయ్యెయారి యాస్పదమొసంగి. 365

తే. కలిగినప్పుడెల్లఁ జెలువునిచెంగట
నడఁగిమడఁగి యుండు టరిదిగాదు
చేరి లేమి యప్పు డారీతి నుండెనా
యది పతివ్రతాజనాగ్రగణ్య. 366

క. ఈరీతి జార రతివాం
ఛాలాంఛనమొంది పించసమకచవికచ
ల్లోలస్వాంతతసద్గుణ
శీలుంబ్రేమఁగల మగనిఁ జేకొనకలరున్. 367

సీ. చేయప్ప లడిగితెచ్చెదనంచుఁ జనికాంచుఁ
గోడెమిండనిఁ దప్పుకోలుమ్రొక్కుఁ
జెలువులో నీళ్ళుతెచ్చెదనంచుఁ జనితెల్పు
నుపభర్తకాత్మవియోగవహ్నిఁ

జీరచాకింటఁదెచ్చెదనంచుఁ జనిచేరుఁ
దరుణపల్లవుఁ డున్న తాపిచోటుఁ
బిక్కఁంబె యెరపు దెచ్చెదనంచుఁ జనియిచ్చుఁ
గమనాతురున కింపు కౌఁగిలింపు

తే. నిట్లు జారోపభుక్తయై యేగుదెంచి
మగఁడు వినలేమి చెంగట మందిరంబు
వెడలి తిరుగాడవలసె నివ్వీటవిధిని
దూఱవలదా యటంచుఁ గన్నీరునించు. 368

చ. పురమిది చూడనింత చెడిపోయెన యోమతియూఁడుతోడఁ
బుట్టరె ననునంటిసాధ్విని బడాపగలంగనుగొండ్రు జారులె
వ్వరుగనుఁగొన్న లేమిఁ దలవంచి రయంబున వత్తునమ్మయో
పొరుగుపొలంతియంచుఁ బువ్వఁబోఁడి యను న్విభుఁ డాల
కింపఁగన్. 369

క. పడియుండఁ గంటి ననియీ
యెడల న్తామేనమామ యిచ్చెనటంచున్
బడఁతి యుపనాథుఁ డొసఁగిన
తొడవులు చీరలు ముదంబుతో ధరియించున్. 370

తే. నీవు మతియింటిలోన గుండ్రించుచున్నఁ
గడుపునిండునె దొరఁజేరి గ్రాసమడుగు
పొమ్మనుచుఁ బల్కునాథు నప్పాలఁతిజార
కాంతుఁబొందుటకై సందుగలుగవలసి 371

క. ఈగతి మెలంగునంగన
లా గాబలదేవుఁడెఱిఁగి లలనా రావే

బొగాయెంగద చిన్నెలు
నీగరితతనంబుఁగంటి నే నివ్వేళన్. 372

ఉ ఓసి గయాళికాన నను నుగ్రు నెఱుంగవె రోసమెత్తినం
దోసమెఱుంగ వీటఁ గలతో య్యలులెల్లను గుంపుగూడి సం
త్రాసము చెందనీగళము రాట్నమునంబిగియించి యొంతునో
కోసుకతిందునో యనినఁ గోమలి నిశ్చలధైర్యధుర్య యై 373

ఉ. గొంటుఁదనంబునం గులుకు గుబ్బలపయ్యెద చక్కఁజేర్చి యే
మంటివి నన్నువంటి సుగుణాకరకాచెడుబుద్ధి లెస్సగాఁ
గంటివిగాక వాదునడక ల్కలగంటివొ కల్మిలోవ వె
న్వెంటనెపోవు నే మఱి వివేకము లోకములోనివారికిన్. 374

ఉ. లేవడిమీఁద బొనిసలు లేనికతంబున నూరకుండినం
బోవమి నప్పుసప్పులకుఁ బోవుట వేఱుగఁ దోఁచె నేమొకో
కావలె నట్టులైన నవుఁగా దననేటికి నేఁటినుండినా
థా వెలికేగఁ బ్రాణవిభుఁ డల్గిన కార్యము సేయవచ్చునే 375

తే. ప్రతిన వలికెద నేను నీపాదమాన
యకట మోసంబు లేదు కొండంతపనికి
నైన బతిమాలి నీవు పొమ్మన్న వెడలి
పోవ నూరక యుండు మీపోరుచాలు. 376

క. అన విని ముదితల హృదయము
గని యెఱుఁగమి నతఁడు నిజముగా నెంచెం ద
ద్వనితయును మదనవేదన
దినశేషము దీర్చె యుగముఁ దీర్చినరీతిన్. 377

చ. లకుచకుచాలలామ శుభలక్షణలక్షితకాంతకప్రదా
యకమగు జారుగోరు దరహాసము మీసము మీఁదికేలు

నా,త్మకుఁ దమినించు మ్రొక్కు వగతక్కులు చెక్కులు లేని మోహమూ,రక కలహించి మించు పెనురాపులు చూపులు నేచ నెమ్మదిన్. 378

ఉ. ఎప్పుడుపోదుఁ బోయిహృదయేశ్వరుమాటలువానికెప్పుడేఁ జెప్పదుఁ జెప్పివాని మదిఁ బి;త్రపుమోహముచేత నెప్పుడేఁ గప్పదుఁ గప్పి వానియెద గబ్బిచనుంగవచేత నెప్పుడేఁ గుప్పదుఁ గుప్పి వాని రతికోరుట యెప్పుడటంచునెంచుచున్.

వ. ఇవ్విధంబున నూహించుచు నాచంపకగంధియు నొక్కయు పాయంబు పెంపున. 380

ఉ. ముంగిటనిల్చి యో పొరుగుముద్దియ నాపతి నెత్తిమానె నే నంగడి కేగలేనిపు డహర్ముఖ మాతతోఁ దెచ్చి యిచ్చెదం జెంగటిగోడఁ జేరి యొకచిట్టెఁడు నూనె యొసంగలేవె య భ్యంగ మొనర్తునంచడిగియూకె యొసంగఁగఁ దెచ్చివేడుకన్.

మ. తలమానెం గద రంగదా ప్తకులయూథా నాథ నాధన్యతా కలనాథర్మముచే నసంఖ్యముగఁ బ్రేంఖద్వైభవారోగ్యముల్ గలుగం గాంతునె యంచుఁ దేనియలు చిల్కంబల్కి యక్కల్కి వె,న్నెలలో నాయకు నుంచి నిల్చి తలయంఱెం దాళమానంబులన్. 382

తే. ఇట్లు తలయంటి యటకలి యిడి సులక్షి
ణాసగోజాతి యీకనెట్లు నాథ జలము
తెరలియున్నది దొరలింపఁ దెచ్చిపొనఁగ
బాగుగా దూరి యవ్వలిబావినీళ్లు. 383

క. వీనరుగరాదు గద నీ
పైనానలు పెట్టుకొనుటఁ బడుపాటులుగా

కేనాఁటివారికై నం
గానీ గేహమున భావి గలుగ న్వలదే. 384

క. అన విని బలదేవుండో
వనితా యానలకు నేమివచ్చెంబో వే
ఱొనితేవే జలములు గ్ర
క్కున నీచలిచేత నిలువఁ గూడ దటన్నన్. 385

క. ఓనాథ సతులగుణముల
నేనాఁటికిఁ బురుషు లెఱుఁగ రే నెచ్చటికిం
బోనేల నీకుఁ గోపము
రానేల యటంచు నదిపరాకై యున్నన్. 386

క. బలదేవుఁ డబల నాపైఁ
జలమా నానేరమెల్ల సైరించి జల
మ్ములు దెమ్ము వేగఁ బొమ్మని
పలుమఱు వేడుఁగొనఁ గపటభయ మెనయంగన్. 387

ఉ. మంచిది నీవు పంప ననుమాన మిదేటి కటంచుఁ బల్కి య
క్కాంచనగాత్రి రజ్జుఘటకమ్రకరాంబుజయుగ్మయై కటా
క్షించలచంచలాలత యొయారపుఁగొప్పు మెఱుంగునుబ్బుల
న్నించఁగ నేగె ముద్దునడ నీటునఁ గూపసమీపభూమికిన్.

మ. చని యాచేరువఁ జారుభూరుహలతాసంతానతంతన్యమా
ననవీనాళుల సూనసౌరభనిశాంతం బైనవూఁదోటలోఁ
దనమేలోలున వచ్చియున్న యుపనాథప్రౌఢు నాఢ్యోకమా
ననిరూఢద్రఢిమానురాగ మిగురొందంగూడి క్రీడింపఁగన్.

తే. అలరె వేగుఁజుక్క యది చూచి భయమందఁ
దనరెఁ బతివ్రతము దాని వినుచు

దిగులుపడఁగఁ దూర్పు తెలతెల గావచ్చె
వారి కిట్లు తెల్లవాఁ తె నంత. 390

క వినుమో ప్రభావతీ సతి
తనసేరం బెట్లు తప్పదాటన్వలయున్
మనమున దీని కుపాయము
గనసేరని నారి జార గారాదుసుమీ. 391

క. అని పలుకు చిలుకపలుకుం
గనుఁగొని వైశ్యాంగనాశిఖామణి యిచ్చో
నను నడుగు టుడుగు బెడఁగుగ
ననఘగుణా నీవె నొడువు మవ్వలికథయిన్. 392

ఉ. నావిని కీర మిట్లను ఘనాఘనవేణి సనాతనప్రవీ
ణావలిఁ గేరు నీకుఁ దెలియం బడకున్నదె యైన మద్వచఃశ్రీ
వెలయింపఁ గోరి తిఁకఁ జెప్పెద నప్పగిదిం బ్రభాతవే
ళావిభవంబు మీఱుచుఁ గలంగుచుజారుఁడు లేచిపోయినన్.

ఉ. అచ్చపలాక్షి యింటిమగఁ డంపఁగ నిప్పుడె బావినీటికై
వచ్చితి వచ్చి జారరతివాంఛలనుండితి నింతలోనఁ దా
నెచ్చటనుండి వచ్చె రవి యీతని కెక్కడఁ బ్రొద్దువోదు నా
యిచ్చ గలంగ సాఁగెనిఁక నేమనియేను గృహంబుఁ జేరుదున్.

వ అని వితర్కించి ధైర్యం బవలంబించి యొక్కకార్యంబుఁ గాంచి యీయపాయంబున కీయుపాయంబ యుచితం బని తలంచి నిశ్చయించి కుంభంబు జలపూర్ణంబుగావించి సరజ్జుకంబుగా దిగవిడిచి తానును మెట్లవెంబడిఁ గూపంబులోనికిం డిగ్గి కటీదఘ్నంబు లగు జలంబులం గలపడుకు లూఁది ప్రభాతసమయోచితంబుగా వికసించు కమ్మని తమ్మియుం

బోలె నెమ్మొగం బెగయించి మీఁదఁ జూచుచు దృశ్యం
బగు భయపారవశ్యంబున నున్న యవసరంబున. 395

ఉ. ఒక్కకృపీవలాచలపయోధర నాయకుప్రక్క నిద్రకుం
జిక్కి విహంగమధ్వనులచే వెడమేల్కని తాఁఅమాఁఅుగాఁ
గ్రక్కునఁ గట్టుకొన్న చిటికమ్ములచీర తగంగఁ దత్కటీ
భాక్కుచకుంభ కుంభమునఁ బొగొనరం జనుదెంచెనూతికిన్.

తే. వచ్చి జలములుచేఁద నవ్వామనయన
యాననాబ్జంబు వాంచి నిజాధినాథు
తోడిపాలయల్కఁ దోయంబుఁ దొలఁగివచ్చు
వరుణసతివోలు నమ్మల్లతిరుణిఁ గనియె. 397

క. కని మొఱవెట్టినఁ జెంగటి
జనులొక్కటఁ మూఁగ వారి సందడిపలుకు
ల్వినియాఁడువారు నేరం
జనుదెంచెం జెట్టి దట్టిచల్లడములతోన్. 398

తే. వచ్చి నిజభార్య చేసిన వగలు గాంచి
దిగులుపడి మున్నుగా నరుదెంచి యున్న
దాని యుపభర్తతోడుగాఁ బూని వెడలఁ
దిగిచి తోడ్కొనిపోయె నమ్మగువ నతఁడు. 399

క. ఏవంవిధ చాతుర్యము
నీవెఱఁగితివేని మేదినీవరుఁ జేరం
బోవచ్చుఁ బోయి క్రమ్మర
రావచ్చుఁ బ్రభావతీ పరాకా యనినన్. 400

క. నాకేమి తెలియు ననియ
క్కాకోదరవేణి కమలగంధాంధమరు

త్వాకము రాకనిశీథిని
పోకఁడ గని యంత నంతిపురమున కరిగెన్. 401

క. చని దిన మను వననిధినీఁ
దినయదియై రాత్రివేరి దీవిం గని య
వ్వనజాక్షి యూఁబడిలి నృపు
నెనయం జనుదేఱఁ జిలుక యిట్లని పలికెన్. 402

శా. కాంతా సంతసమయ్యె నామది వధూకందర్పుఁడౌ నద్ధరా
కాంతుం జేరఁగ నుత్సహించియును మద్గాథాసుధాలోలుప
స్వాంతత్వంబునఁ జేరవచ్చెదు భవత్సౌలభ్యసాద్గుణ్య మే
నెంతంచు న్నొనియాడ నేర్తు మఱి నీవే నీకు జోడిమ్మహిన్.

క. *క్రమ్మఱినొక కథఁ దెలిపెద
ధమ్మిల్లోత్ఫుల్లకుసుమధామంబులపైఁ
దుమ్మెదలు చిమ్మిరేఁగం
గొమ్మా తలయూఁచి మెచ్చికొమ్మా పిదపన్. 404

ఏపదునాలుగవకథ.

చ అని తెలుపంబొడంగెవిను మంబుధి మోహపురాణివాస్మై
తనరెడు కృష్ణతీరమునఁ దామ్రపురం బనుకాఁపుటూరుభూ
వనరుహగంధి నెమ్మొగము వైఖరిమీఱు విశేషకాంతి వ
ర్తనమువహించి మించు విదితంబుగఁజూపఱికింపానర్పుచున్.

చ. కొలుచు సమగ్రభంగి నొనగూడ దివాణపువారి చేతికాఁ
కలువాసివోవఁగాఁ గఱపుకాల మెఱుంగక పూసబొట్టులం

* ఇది వాంసవింశతిలోఁగూడఁ గలదు.

బలికలినీళ్లుఁ జందనపుమానికెఁ గొల్చినమాళ్లు గల్గి శో
భిలుదురు రెడ్డిబిడ్డలు కుజేరుని పిల్లలనంగ నచ్చటన్. 406

*తే అచట నొకరెడ్డి వెలయు హాలాంకుఁ డనెడి
పేరుగలవాఁడు కులములోఁ బెద్దయింటి
వాఁడు బొంక నెఱుంగనివాఁడు వాఁడు
పట్టినదియెల్ల బంగారు పనులపట్ల. 407

సీ. అచ్చుమై వాకిట రచ్చుఱాయి మెఱుంగు
పంచతిన్నెలు గొప్ప పారిగోడ
కంపలెట్టులును రాకట్టు ముంగిలి మల్లె
సాలెదేవరయఱచవికె యొకటి
కోళ్ల గూండ్లును గొట్టు కుఱుగాడి యేడికో
లులు కాఁడి పలుపులు గలుగు నటుక
దూడలు పెనుమూవకోడెలు కుఱుకాఁడి
గిత్త లీనినమేటిగిడ్డిదొడ్డి

తే యిఱుకుమ్రానుపెరంటిలో నెక్కుబావి
మునుఁగలును జొప్పపెనువామి జనము రుబ్బు
ఱోలు పిడకలకుచ్చెల దాలిగుంత
దనర నిరతంబు వెలయు నాతనిగృహంబు 408

తే. అతనికి సుకేశి యనియెడు నాలి వెనుక
నబ్బె గుణవతి యనఁగ నిల్లాలొకర్తు

---

*ఉ. అందునవానికెల్ల నుపహాలాంకుఁ డన న్నొకపెద్దరెడ్డిచె
ల్వొందు సుభోగుఁడై నగరిలోపల వన్నియగన్న యట్టివాఁ
డందునఁ బెద్దకాఁపనుచు నందఱు గొల్వఁగ లెక్కలేని వె
ల్లందగుమిన్నుఁలుం గలిగి యూతఁడు రాజిలుచుండు నవ్వురిన్.

చిత్తసంభవు చేకత్తి చివుకువోవఁ
జేవదొరకినమాడ్కి నచ్చెరువుగాఁగ 409

సీ. సాఁకొత్కరించిన జలదేవత యనంగ
నీలాటిరేవున నీటుచూపు
రథముపైఁ గనుపించు రతిదేవి యన జొన్న
చేనుఁ గాచుటకు మంచియ వసించుఁ
గేళికాగళితమా క్తికము లేఱెడు వనాం
బుజపాణినా నిప్పపూవు లేఱుఁ
గాలచక్రముఁ ద్రిప్పు కమలనాభునిశ క్తి
నా నూలువడుక రాట్నంబుఁ ద్రిప్పు

తే. మేఁతగొని వచ్చు తమ్మిరుమ్మిపిరంగి
దొరతురంగీవిలాసంబు దొరయఁగొల్చు
గంప లింటికిఁ దెచ్చు నాకాఁపుబిగువు
టొగవగల గుబ్బలాఁడి యొయ్యొక్కవేళ. 410

సీ. తిరునాళ్లకై పోయి తిరుపతిలోఁ గొన్న
నొక్కపూసలపేరు నెక్కుసూప
జిగికుందనముఁ గూర్చి మగఁడుచేయించిన
మెఱుఁగుకమ్మలు వింతయొఱపు నెఱపఁ
దనుఁ జూడవచ్చుచోఁ దల్లి తెచ్చిన యట్టి
యల్లికనాను సోయగ మెసంగ
మొదటికోడలి దంచుఁ దుది నత్తయిచ్చిన
చుట్టుమెట్టెలజోడు సొంపునింపఁ

తే. గడియములు కెంపురవలయుంగరము వెండి
కుప్పె సొరంబు కుఱుమాపుకూనలమ్మ
చీర కుడిపైఁటలోపలి సిస్తుఱవిక
యెసఁగఁ జరియించు నిట్టు లయ్యెమ్మెలాఁడి. 411

తే. దానివలలకుఁ జిక్కి మోదమునఁ జొక్కి
యుండెడుహాలాంకుఁ డొక్కనాఁ డుదయవేళ
మితి యెఱుంగక తుంపురు ల్మీఁదఁబడఁగ
జొన్నకూడును మజ్జిగ జుఱ్ఱిలేచి. 412

సీ. మొలకు సగంబును దలకు సగంబుగాఁ
గట్టిన యయగారి కరలచీర
పైనల్లకమ్ముల పచ్చడమ్మును దోలు
పావలు చేతిలోఁ బట్టుకఱ్ఱ
కత్తెఱగడ్డంబు కఱుకు జుంజురు మీస
ములు రోమశంబైన పలకయొమ్ము
మొలయుంగరము వ్రేల వలముగాఁ దీర్చిన
నాభినామము బీదనరము లమరు

తే. గడుసుఁబిక్కలు గలిగిన మడమలమర
వెంట నిరువంకఁ బెంపుడువేఁపు లరుగఁ
గెలనఁ దగు నెడ్లకొట్ట మీఁదించికొనుచు
నింటివెలుపలి తిన్నియ కేగుదెంచె. 413

చ. దుసికిలజాఱు కోరసిగ దుప్పటినీటు లలాటిపట్టికం,బొసఁగు
విభూతిపైఁ బసుపుబొట్టును దొట్టిన కల్లు చొక్కు వె,క్కసము
గ నెట్టివాతీన వికారపుఁ జూపులుగాఁ గనంబడ,న్వెసఁ
జనుదెంచె నొక్కబవనీఁడు తదీయసమీపభూమికిన్. 414

తే. వచ్చి జమలిక వాయించి వరుసతోడఁ
దాతతండ్రుల చౌదరితనము లెల్ల
నెన్ని వైవార మొనరించి యింపు నెఱప
నతనిఁ గూర్చుండనిడుకొని యాదరమున. 415

మ. కలలో దేవర చెప్పె రేయి యెదుటం గన్పించి నెయ్యంబు
వాటిల నీపాలికి దేవుఁ డింక బవనీఁడే యంచుఁ దానాఁడ
గా,వలె నేబాఁపనమొప్పెలైన సరియే వారెల్ల సాత్కా
లునీ,వలె గోరించిరె నిన్నె కొల్తు ననుచు న్వర్ణించుచో
నంతటన్. 416

తే. ముదుక తలపాగయును బాహుమూలమందు
గవిలె చర్మపుటొఱలోని కత్తిగంట
మలతి నీర్కావిదోవతు లమరి గ్రామ
కరణ మేతెంచి రెడ్డిచెంగట వసించె. 417

క. ఈరీతి నెల్లవారలుఁ
జేర హాలాంకుండు రచ్చసేయఁ దదీయాం
భోరుహాముఖ సరికాఁపుటొ
యారులఁ గూడుకొని నిజగృహాంతరసీమన్. 418

తే. దివసమంత వితాపోయె నవుర రారె
గుంపునంపును లేకుండ గుండుపోగు
గాఁ బదాఱంటితరమునుగాఁగ నూలు
వడకరే యంచు నొండొరు ల్నొడివికొనుచు. 419

క. వడిదారము చెవులుం ద్రొ
క్కుడుపలకయు దిండు కదురు గుంజలునుం ద్రొ

క్కుఁడుబొమ్మయునుం ద్రిప్పుడు
పుడకయునుంగలుగు రాట్నములు గైకొనుచున్. 420

తే. ఎడమదెస దొడ్డుగా వైచి యేకులెల్లఁ
గెలనఁ బలువగ వేఁపుడుగిండ లునిచి
చేవపీటలమీఁద నాసీనలైన
వారలై వావివరుసలు వదరికొనుచు. 421

సీ. గుంపుసంపును లేక కొనసాగఁ బ్రోగువెం
ట మెఱుంగుఁజూపు పేరెములువారఁ
బ్రాయంపుపడుచులఁ బనిగొంటివే దూది
యనెడి పాటలఁ దేనెచినుకు లీన
నేకుతోఁ జెలఁగుకేలెత్తుచో భుజమూల
కాంతులు బయలు బంగారు నేయఁ
బుడుకఁ ద్రిప్పెడురయంబునఁ బైఁటజూచుచో
మినుకుగుబ్బలు తళుక్కనిరహింప

తే. ముడిచికొన్నట్టి తెలిగంజి మడతచీర
లరిదితొడనిగ్గుచే పసుపంటినట్లు
పొసఁగఁ జరణాభ త్రొక్కుఁడుబొమ్మమీఁద
బచ్చెనఘటింప వడికి రప్పద్మముఖులు. 422

సీ. పోలిరెడ్డికి మగపోఁడిమి లేదుగా
గాది కేలాగునఁ గడుపునిక్కి
వదరకే మగవారు వచ్చెద రదె చక్కఁ
జెక్కుకో పయ్యెద చెఱఁగుకొండి

యోసి లేవే మల్లి వేసాలుసేయకు
మగవార లెఱుఁగని మర్మ మెద్ది
నీకేటి సిబ్బితి నెరరాగవై మించి
యడఁగఁ ద్రొక్కినదాన వత్త గారిఁ
తే. బెద్ది వినలేదె మనసుబ్బు పెరఁటిగోడ
దాఁటగా మామ గనెనఁట యేటిసుద్ది
యెసఁగి మగఁ డొల్లకున్న నదేమిసేయు
ననుచుఁ గసివోపఁ బలుమాటలాడికొనుచు. 423

తే. ఎన్నికలుపట్టి పుంజంబు లేర్పరించి
పంటకట్టలు మతితోడుపడగ లూఁచ
కండె లొనరించి చాలించి కాఁపుటింతు
లున్న యవ్వేళ నద్భుతం బుట్టిపడఁగ. 424

సీ. నునుపుగా దువ్వి తీర్చిన కెంపు బాలేందు
పసమిాఱు నొసటి కెంబసుపుబొట్టు
మెడతోలు పావాలు నిడుదగవ్వలదండ
సన్నంపు జికిలిదర్శనపు బేరు
నెడమచేఁ బల్లిక నిడినబండా రన్య
పాణిఁ బట్టిన నాగపడిగకోల
కటిఁ గాసెకట్టుగాఁ గట్టిన చెంగావి
నిద్దంపుగుబ్బల నీలిఱవికె
తే. పదయుగంబున గజ్జెలు బాగునెఱపఁ
బరశురాముని వైఁ బాటఁ బాడికొనుచు
సొంపుమిాఱంగ నెక్కలో జోగటంచు
ముంగిటికి వచ్చి నిలిచె మాతంగి యొకతె. 425

తే. దానిశై యిల్లుగల రెడ్డిసాని జోగు
పెట్టుటకుఁ బోయి పొదిగిలిపట్టి నిలిచి
గణకుఁ గని వాని ప్రాయంపు కలిమియెల్లఁ
గొల్లలాడుదునని యెంచికొనియె నంత. 426

సీ. మెలిపెట్టి చుట్టిన తెలిపఁగి ముడాసు
పైలపేటాడబ్బు పసులఁ జెలఁగు
బంగరు వ్రాతలపట్టు హిజారు కం
బరు చీనినిమతానిపాడునొసలు
తనుకాంతి గనుపింపఁ దనరు నంగీజోడు
వలిపెంపు శాలువ వల్లెవాటు
పడుదలలోన డాబాకత్తి వదలుపా
పోసులు గోరంటఁ బొలుచు గోళ్లు

తే. నడుమసీలున్న తోలుడా ల్బెడఁగుసూప
నభయముగ వెంట నరుదెంచు సభరువాఁడు
నమరు ముస్తైదుతేజితో నరుగుదెంచె
దారుణాకారుఁడైన యుద్దారుఁ డొకఁడు. 427

తే. వచ్చి యయ్యారివెలుపలి రచ్చరావి
క్రేవదుర్వారుఁడై 'తలారికి బులావు
ధగిడికే' యనుమాటకుఁ దలఁకి రెడ్డి
తోడివారలతోఁ జేని త్రోవఁబట్టె. 428

క. అంతటఁ దదీయగేహా
భ్యంతరముం జొచ్చెఁ గరణ మతిభయమునఁ ద
ద్కాంత తదాకృతి గొంతకుఁ
గొంత విలోకించి మించి గుణవతి యాత్మన్. 429

తే. కోరినప్పుడె యీతనిఁ గూర్పవచ్చె
నొక్కొ నాపాలి యాదేవుఁ డొకరిపాలి
బంటుగా కిట్లు తురకరూపంబు దాల్చి
యనుచుఁ దలపోసి యేకాంతమగుటఁ దెలిసి. 430

క. అళుకక రమ్మని భయముం
దెలుపుచుఁ దద్భూమిసురుని దేవర యఱలో
పలనుంచి కమ్మలూఁగం
గులుకుచుఁ దాఁ గడపమీఁదఁ గూర్చుండె వెసన్. 431

తే. కలికిచూపుల మాటల కందువలను
జేరిక లొనర్చి మేకొనఁ జేసి వాని
నెనసి యప్పుడె దేవరయిల్లు పడుక
యిల్లు గావించె నంతఁ బూర్ణేందువదన. 432

క. అది మొదలుగ నాతనిచే
వదలక మఱి తాననంగ వాఁడనఁగా నె
మ్మది వేఱులేక తమిన
మ్మదవతి మన్మథునిలంకె మానిసి యయ్యెన్. 433

సీ. కలికిమాటలు కిలకిలనవ్వు లోరచూ
పులు మోవివిఱుపులు గులుకునడలు
చెళుకునందములు గొబ్బిళ్లపాటలు కొప్పు
సవరించు నేర్పు చేసన్నవగలు
గోటిచిమ్ములు తెచ్చికోలు నివ్వెఱలేని
వెఱపును నెచ్చెలి వెన్నుచఱపు
మోముద్రిప్పులు బొమ్మముడి ఱొమ్ముతాటింపు
రానిజంకెన కావరంపుఁ బొవరు

తే. మొలకసిగ్గులు వట్టి కొంకులును వలపు
చాటునిలకడ లలఁతివేసటలుఁ జూపు
గడియలో వాని దారునఁ గన్నయపుడె
కొమ్మ మారుని జంత్రంపుబొమ్మకరణి. 434

సీ. పొరుగూరి సంతకుఁ బోవువారలచేతఁ
దెప్పించుఁ బోఁకలు తెల్లనాకు
మితిలేని కూలి చాకెత కిచ్చి కైకొను
గడియకొక్కటి గాఁగ మడుపుఁజీర
లూరినంబికి మోహా మూరించి తెప్పించి
పూను మాపటివేళఁ బూవు టెత్తు
లగసాలె కేమైన నర్పించి పలుమాఱు
మెఱుఁగువెట్టించుఁ గ్రొమ్మిసిమికమ్మ

తే. లనుదినంబును దలగడు గవధరించు
నరిది గందపు నెఱపూఁత లలవరించుఁ
గమ్మసారాయికై సంచకర మొసంగు
చిత్తజాయత్తయై కాఁపుచిన్నెలాఁడి. 435

వ. ఇవ్విధంబున నున్నంత. 436

క. ఆపల్లె నుల్లసిల్లెడు
కాపులకుఁ బురోహితత్వగౌరవమునకుం
బ్రాపగుచు నొకమహీసురుఁ
డేప్రొద్దు సుశర్మ యనఁగ నింపెసలారున్. 437

ఉ. అక్కట పొట్టచించిన నొకఱ్ఱ మైనను రాదు టెక్కులుం
డక్కులు గాని యమ్మనిన డమ్మనఁ నేరఁడు వేదమందు సాం

పెక్కిన యన్నివిద్యల నహీనుఁడ నేనని కాపువారిచే
మ్రొక్కులు గొంచునాతఁడు సమున్నతగర్వముహత్తివర్తిలున్

చ. తెరువరు లైనయట్టి పరదేశమహీసురు లర్థవాంఛఁ ద
త్పురమున కేగుదేర వెడదోస్యములం బచరించి వారిని
ర్భరగతినోడఁ గూయుఁ దమ బాపఁడె గెల్చెనటంచుఁ గాపుల
చ్చెరుపడ నాదు కంటికి దిసింతురె వీరని యాతఁ డుబ్బునన్.

క. జలముల మొసలియు గుహాలోఁ
బులి గందపుమ్రానిమ్రాఁది భుజగముబలె నా
హాలికగ్రామంబున నతఁ
డలరుం బరులెవ్వ రైన నడుగిడకుండన్. 440

క. అతని కుటుంబిని పతిదే
వతయై వర్తిల్లు శీలవతి యనఁగ నరుం
ధతికిం బ్రతియై గుణసం
తతికిం గతి యగుచుఁ బురజనంబులు మెచ్చన్. 441

తే. అమ్మహీసురుఁ డొక్కనాఁ డాహలాంకు
డెలమి వింతటి పండుగ కలిమి వెలయఁ
జేయునార్తలు వినుచుఁ దాఁజేనికడకు
నేగు తత్తఱ మొనగూడ నిల్లువెడలి. 442

సీ. అటుతఁ గీలొక్కన్న ముత్తరములథావళి
యంసాగ్రమున గోనె యసిమిసంచి
కట్టినముతకసీరాఁకవిధోవతియునా
పై బిగించినయది ప్రాఁతబట్ట
తలచుట్టుకొన్న చింపులపైర వాసంబు
చెమటచేఁ గరఁగెడు సేసబొట్టు

మా రేడుబుట్టలో మంత్రాక్షతంబులు
పదములవిజ్జోడు పాదరక్ష
తే. లొడిసి పంచాంగ మొకకేలఁ బొడుపువ్రేల
వెండియుంగరమును మెడవ్రేలుముతికి
జందెములు నవ్యయాచ్యుతస్మరణమాస్య
సీమఁ గనుపింపఁ బఱతెంచెఁ జెనికడకు. 443

ఉ. వచ్చినఁబెద్దరెడ్డి సుగవాసివి మేలిపుడైన నీడకుఁ
వచ్చితె యంచు బావయనువావిని ద్రస్తరలాడి బాపఁ డా
యిచ్చటఁ జల్లువిత్తు ఫలియించునె వేళగుణం బెఱింగి నా
యిచ్చకు మెచ్చుగా వదరు మిప్పుడ నన్వని యాతఁ
డుబ్బుచున్. 444

ఉ. చెప్పిన నేమిలేదుగద చింపులదోవతిఁ జూడు మేను మీ
కెప్పుడు మేలుఁగోరి మఱియొక్కలిదేవికి గ్రామగంగకుం
జప్పిడిఁ దించు మ్రొక్కుకొనుజాడ లెఱుంగవె యిట్టిపట్ల నే
చొప్పున నాశ్రితుం గరుణఁజూడరుగా కదియేల యిత్తఱిన్.

ఉ. నిన్నటిరేయి నాయెదుట నిల్చేఁజుమీ కలలోన మీకు మే
ల్పన్నెడు పేరటా ల్నిలిచి బాపఁడ రెడ్డికిఁ దెల్పరాదె న
న్నెన్నఁడు దిన్నె బెట్టి నుతియించుచుఁ గొల్వరటంచుఁ బల్కి
నా, కన్నుల నీరుదొట్టి పులకల్గనుపట్టెడుఁ జూడు మిప్పుడున్.

క. అన రెడ్డిమనసు గరఁగం
గనుఁగవ నీరొదవి జాఱఁగను బాపఁడ నే
వినలేను తాళు చెప్పకు
మని మునుపటి దానిచిన్నె లాత్మకుఁ దోఁపన్. 447

క. ఆలని యొంచక మనియెడు
కాలంబునఁ దల్లిమాట గడవక దానిం
నేలనిడి కాలరాచితి
నీలాగున వచ్చు ననుచు నెవ్వఁ డెఱుంగున్. 448

తే. అనుచు ధైర్యంబుఁ దాల్చి యాయమ్మసత్య
మప్పుడేకంటి నింకఁ దా నడిగినట్లి
తీనెఁబెట్టుక కొలిచెదఁగాని నేఁడు
మొదలు నామాఱుగా నీవు మ్రొక్కి కొనుము. 449

తే. అనియె నీరీతిఁ దానికై యవనిసురుఁడు
సివముపుట్టించి యపుడు చేఁజేతఁదీసి
కొనియెఁ బుట్టుఁడు విత్తులు కొలుచు మంచి
వేళవచ్చితి ననుచు భావించుకొనుచు. 450

వ. అయ్యవసరంబున. 451

చ. తలపయిఁ బైఁటచుట్టపయిఁ దాల్చినపుట్టికలోనఁ బొల్చునం
బలిగల పంటియుంబిలుమువాయఁగ దోమిన కంచము న్నము
జ్జ్వలమగుచూపుఁడాలు ముఖవారిజవైరికి వెల్ల పావడ
ల్బలెఁ దగరెడ్డికోడలు విలాసముతోడుత నేగుదెంచినన్.

తే. అప్పు డవ్విప్రుఁ డలికఘుర్ణాంబుపటలి
జాతి వీడెంపుచొళ్లుతో సంధిసేయ
బెరుఁగు నివ్వెరతో నోరు తెఱచికొనుచుఁ
దప్ప కీక్షించె దానిసౌందర్యమహిమ. 453

తే. చూచినప్పుడె విలుపాఱవైచి సరస
తామరసభీమతరగదాదండమెత్తి

దండహ త్తి మనోజుండు దండవెట్టె
నమ్మహీదేవు నెమ్మది రిమ్మవొడమ 454

ఉ. అంతట రెడ్డిపంపఁగ మృగాక్షి గృహంబున కేగ దాని యా
ద్యంతశరీరసౌష్ఠవమునందు మెలంగు మనంబులోపలం
గంతులుగోరి కోరికలు గంతులువైవఁ గృపీవలాజ్ఞ గే
హాంతర మొంది చెందు విరహాజ్వర ముజ్జ్వలమైనఁ
గుందుచున్. 455

తే. అద్ధరాదేవుఁ డామాలికాబ్జవదన
గన్న కన్నుల కింటిలో గరితరూప
మెట్టులుండునొ కాని సహింపఁడయ్యెఁ
దద్భవాకృతోపచార విధంబులెల్ల. 456

సీ. కీలుగం టిదియేల పోలఁగా నునుఁగొప్పుఁ
గీలొక్కల్పు కొమ్మంచుఁ గీజుపోరుఁ
బసుపుబొ ట్టిదియేల నొసటవిభూతిరే
ఖ యమర్చికొమ్మంచుఁ గంటగించుఁ
గాసెక ట్టిదియేల కపురుగా మైజారు
చీరఁదాల్చు మటంచుఁ జిమ్మరేఁగు
లక్కాకు లివియేల చొక్కంపుటంచు క
మ్మలు ధరించు మటంచు నలుకఁ గాంచు

తే. భార్యతో నాయమయ వెట్టిపట్టె నేమొ
యనుచు నాలాగె కావింప నతఁడు హాలిక
లికుచకుచవేష మేకాని యకట దాని
యొరపులేదని యాత్మలోఁ బరితపించు. 457

తే. గేస్తురా లొక్కపరి రతికేళిమీఁద
మనసుపాఱేనఁ గంకటి మైలచీరఁ
బఱచి విడె మొల్ల రే యంచుఁ బలుకరింపఁ
గుక్కకూఁతుర వలదంచు వెక్కిరించు. 458

సీ. ఒడిలోనఁ బంచాంగ ముంచుకొన్నది గాన
కెటుపోయె ననుచు నూరెల్ల వెదకుఁ
బని లేనిపని వీథిఁ జనుచుఁ గ్రమ్మరు నాత్మ
గృహమంచు నెంచి యిల్లిల్లుఁ దూఱు
నపుడు భుక్తి యొనర్చి యవునమే సంకటి
తింటినా యని యింటి తెఱవ నడుగుఁ
గుచుచదోవతి గట్టికొని యెవ్వరో యిట్లు
గట్టిపోయి రటంచుఁ గలవరించు
తే గడియలోఁ దెల్లవాతె భాస్కరుఁడు గ్రుంకె
జాగు లేలంచు సందెపై సందెవార్చుఁ
గంతుమాయల నుమ్మెత్త కాయదిన్న
పొలుపు సారెకుఁ దెల్పు నప్పుడమివేల్పు. 459

వ. ఇవ్విధంబునం బునఃపునఃప్రవర్ధమానమన్మథోన్మాదుండై యమ్మే
దినీదేవుం డొక్కనాఁ డహర్ముఖంబున సంధ్యావందనార్థంబు
తటాకలితవిటపిచ్ఛటాకం బగుతటాకంబున కరిగి తదీయ
తోయజామోదమేదురమధువ్రతవ్రాతతీవ్రాతతారవంబులం
బొలుచుచున్న సమయంబున. 460

క. మేలికడానిసడాకల
పోలికగల యిరుగుపొరుగు పొలఁతులతో నా

హాలికబాలిక శశిరే
ఖాలిక యచ్చటికి నీటికై యరుదెంచెన్. 461

క. వచ్చిన మేనికిఁ బ్రాణము
వచ్చిన యచ్చిన మెచ్చి వసుధావిబుధుం
డచ్చపలాక్షీమణికిఁ
ముచ్చటతోఁ జేతులెత్తి మ్రొక్కినయంతన్. 462

తే. అయ్యవారెవ్వరిక్రమ్మి క్కి నంచుఁబలుక
నెవ్వతెకు నేలమ్రొక్కునో యెమ్మెలాఁడి
నమ్మియే దేవరకు మ్రొక్కినాఁడొయనుచు
నవ్వుచేడెలఁ గూడియన్నాతి చనియె. 463

క. వాలాయము దినదినమును
బాలామణి వచ్చుననుచుఁ బాఱుఁడు ప్రాతఁగి
కాలమునఁ దత్తటాకము
కూలంబున ముక్కుపట్టుకొని కూర్చుండున్. 464

తే. ఉండి నీటికివచ్చున య్యువిదఁజూచి
సన్నఁగామ్రొక్కుమ్రొక్కఁ దజ్జలజనయన
తనకుమ్రొక్కుటఁ దానాత్మ దలఁచితలఁచి
యేటి యాలోచనయటంచు నింటికరుగు. 465

క. అంతట వినుమొకనాఁడ
కాంతామణి యతని మనసుఁగనవలె ననుచుం
జింతించి జోడుప్రాయపు
టింతుల నెడఁబాసి నీటి కేతెంచుటయున్. 466

తే. అతఁడు గనుఁగొని యిదిసమయంబటంచు
మఱియుమఱియును మ్రొక్క నమ్మందగమన

కడవయటడించి తెలిసెదఁగాక యనుచుఁ
జెంతకేతేర నాతఁడు చేర నరిగి. 467

క. ఆశీర్వాదము మేరుధ
రాశాసిభవత్కుచద్వయంబునకు సుధా
పేశలవాసాననరా
కాశశికీనీకు మేలుగావలె నబలా. 468

క. ఇన్నిదినంబులు సనియె
న్నన్నన నీవెన్నఁడైన మము నమ్మినవాఁ
డున్నాఁ డీ బాఁపండని
వెన్నెలచూపులను జూడవే కద నన్నున్. 469

చ. అనవిని నవ్వి యవ్వికసితాంబుజలోచన పైఁటకొంగుకే
లునసులివెట్టుచుం దళుకుతళుక్కునఁ జూపులఁజూచి రెడ్డినీ
ఘనతయెఱింగి తానడవఁగా నదిగాదని యేను జేయఁగ
ల్గినపని యేమియున్నచవులే దయఁబల్కితివేమొ యీగతిన్.

క. అదియుండనిమ్ము నేనడి
గెద నొక్కటి నీవు దినముఁగేలెత్తి ముదం
బొదవఁగ మ్రొక్కుఘటింతువు
గద యదియెవ్వరికిఁ దెలుపఁగావలె ననినన్. 471

తే. ఆతఁడిట్లను నోజనజాస్య నీకుఁ
గాక యింకెవ్వరికి మ్రొక్కఁగాఁగడంగు
సతులధర్మపవిత్రంబులైన నాక
రంబులనుమాట లీకనేల త్రవ్వవలయు. 472

క. అతిథినయివచ్చినాఁడ
నతిభిక్షయొసంగి నన్నురక్షింపఁగదే
సతినీపితృదేవతలకు
గతిగల్గెడుననిన హాలికకామిని కలఁకన్. 473

తే. అమ్మనేఁజెల్ల బాఁపనయ్యామతేమి
రజ్జులాడెదు మంచిగురస్తువగుదు
చేరిమాటాడినపుడె నాసిగ్గువోయె
నౌరయంటివి లెస్సబాగాయెఁ గాదు. 474

తే. ఓడ కిటువలె నీవింతవాఁడ వేని
మించి తగినట్టి బుద్ధిచెప్పించవచ్చు
గ్రామమునకెల్ల మాలిమికాఁడ వగుట
బ్రతికిపోతివి పోర బాఁపనగరాస. 475

క. అనుమాటలు చెవినిడకా
యన యిట్లనిపలుకుఁ దన్మృగాక్షీ మణితోఁ
జనుమనుచుఁ ద్రోయవి స్తరి
చినిగెడునన్నట్లు వలపుచెడ్డదిసుమ్మీ. 476

సీ. పట్టెవర్ధనము నీపాదాబ్జములు సోక
మ్రొక్కినఁగాదమే ముద్దుగుమ్మ
జంబెమల్లీగుబ్బచన్నులంటఁగఁ గౌఁగి
లించినఁగాదమే మించుఁబోఁడి
వేల్మి వేల్చినచేత వెసనీకువక్కాకు
లిచ్చినఁగాదమే యిందువదన
వేదముల్గడుఁ జదివిననోట నీమోవి
యానినఁగాదమే యబ్జనయన

తే. యింతకంటెను నన్ను నీవేమినేయు
దనుచు నొండాడవేని ప్రియంబుఁగంటి
నీవు తెచ్చినకడవలో నీళ్లు దెమ్ము
థారవోసెద నావిప్రధర్మ మెల్ల. 477

క. వేదము చదివినఫలము
న్వాదించినఫలము సంధ్యవార్చినఫలముం
బైదలి నీకునొసంగెదఁ
గాదనినం బ్రహ్మహత్యకట్టెదసుమ్మీ. 478

తే. అని యతఁడువల్క నచట నేకాంతమగుట
మరుఁడు ప్రక్కలుపొడిచి సమ్మతముఁజెందు
మనుచు నిర్బంధమొనరింప నతనికినియొఁ
గలికి నాలుగుదిక్కులుఁ గలయఁజూచి. 479

క. నసగొట్టు బాఁపనయ్యా
పిసవెట్టికిఁ దగులువడి తపింపఁగనేలా
బసవెద్దు గదలకుండెడు
వసతికి రమ్మచటికేను వచ్చెదఁబొమ్మీ. 480

తే. అనిన సంభ్రమమంది యయ్యవనిసురుఁడు
శీఘ్ర మేవత్వదీయేష్టసిద్ధిరస్తు
స్వస్తిరస్తు తథాస్తు తథాస్తు హాలిక
వనజగంధి యటంచు దీవనలొసంగి. 481

సీ. వలుదలై మెఱయు పార్వణపుముద్దలవంటి
వలిగుబ్బ లెన్నఁడు వ్రచ్చికొందు
బంచపల్లవముల మించినపెదవి యాఁ
కలిదీరనెన్నఁడు గఱచికొందుఁ

గొనలుగల్గినదర్భకోటినేలిన కురు
ల్గట్టిగానెన్నఁడు పట్టుకొందుఁ
బంచామృతముఁ గ్రిందుపఱచు వాక్సుధచవు
ల్తనివంద నెన్నఁడు ద్రావికొందు

తే. ననుచుఁ గోరుచు నవ్వుచు నాడికొనుచు
సారె గేరుచుఁ జూచినవారు వీని
పుట్టు కిష్కింధలోను గాఁబోలుననఁగ
నాసుశర్మయు నాత్మగేహమున కరిగె. 482

తే. ఇవ్విధంబునఁ దనయింటికేగి హాలిక
కాంత రమ్మనె బసవెద్దు గదలకుండు
చోటికక్కట యదియెట్టుచోటు తెలియ
నడుగలేనైతినని ఖిన్నుఁడై కృశింప. 483

ఉ. శీలవతీశిరోమణి విచిత్రతరంబగు భర్తహర్ష మ
వ్వేళనుదోఁచు తద్వ్యథయు వేమఱుగన్గొని చేరి దీనతా
శ్రీలలితంబుగా నతఁడుచెప్పిన నించుక చింతసేసి వా
చాలసమానమాధురి విశాలము గాంచి రహించ నిట్లనెన్.

క. బసవెద్దుగదలకుండెడు
వసతియు నన్నిది యన్న వనజారికళా
లసమానమాళికోవెల
మసలక యటు పొందు నేటి మాపటి కనినన్. 485

క. పరమామోదత నెంతటి
వెరవరి విది తెలిసినపుడె విద్వాంసునికూఁ
తురవగు దని యతఁ డా సుం
దరి వడ్డింపంగ భోజనముదీర్చి వెసన్. 486

సీ. సోలనీటను నీడఁ జూచుచుఁ బట్టిన
ర్ధనను నిండఁగనశ్రుతలను మెత్తి
యడుసులోఁబడు వరాహముచందమొదవంగఁ
దగ వేఁపచెక్కఁగందంబలంది
నరసినసిగలోన నంబివాఁడిచ్చిన
గన్నేరుపూవులు కొన్ని తుఱిమి
తడియాఱి యూఱుకుండెడు ప్రాఁతదోవతి
బట్ట వేమఱుఁ బింజవెట్టి కట్టి
తే. కూర్మిసతి పెట్టెలో దాఁచికొన్ననల్ల
గరలపండుగుచీరఁ బైఁ గప్పుకొనుచు
నతనుఁ డెసకొల్ప దేవాలయంబుఁ జేరి
ప్రొద్దుగ్రుంకకమున్నె సొంపులు జనింప. 487

క. ఈదారిఁజేరి యేచెలి
రాదాయె నిదేమి యనుచు బ్రాహ్మణుఁడు బహి
ర్వీధికి వచ్చుచుఁ గోవెల
లోఁ దూఱుచునుండె నంతలోనఁ దలారుల్. 488

తే. అతని తపాతపా గనుఁగొని యాఁత యీతఁ
డేవధూమణి రాకకో యిచట నున్న
వాఁడు మంచిది యదియును వచ్చినపుడె
పట్టుద మటంచుఁ బొంచిరో పద్మనయన. 489

ఉ. వాలికబాలికామణియు నంత నిజాంగముమీఁదనున్న ని
ద్రాళుమనోధినాథుని కరమ్ముల మెల్లనె డించి సాహస
శ్రీలసమానయై వెడలి శీఘ్రగతిం జనుదెంచి చొచ్చె దే
వాలయము స్మనోరథపరాయణుఁడైన సుశర్మ మెచ్చఁగన్.

క. గురికాఁడు రాక మన మీ
తరుణీభూసురులఁ బట్టఁదగ దని చుట్టుం
బురిగొనుచుండిరి యాతల
వరు లంతట నదియు నతనివాంఛలు దీర్చెన్. 491

క. ఆలోన యామికావళి
యాలోచన యెఱిఁగి మగని హాలికాళికచం
జాలిబడకుండఁ గావఁగ
శీలవతీకాంత కొంత చింత యొనర్చెన్. 492

క అని మఱియు నాప్రభావతిఁ
గనుఁగొని యచ్చిలుక పలికెఁ గలికీ యిఁక న
వ్వనితామణి వారలనే
యసువునఁ గాపవలెఁ దెలియ నడిగెదఁ జెపుమా. 493

క. అని యడిగినకథ కద్భుత
ముస మునుఁగుటఁ బలుక లేని ముద్దియ మొగముఁ
గనుఁగొని యదియుం దెలిపెద
వినుమనియెం జిలుక యమృతవిధమధురోక్తిన్. 494

తే. అట్లు తలపోసి యొకయుపాయంబుఁ గాంచి
బల్లిమునఁ బెద్దజోతి యేర్పఱుచుకొనుచు
నిల్లు వెలువడి దేవతాగృహము చేరఁ
దెగునమై వచ్చె శీలవతీలతాంగి 495

క. ఆనాతిఁ జూచి తలచరు
లేనెలఁతయొ గండడీప మెత్తఁగ వచ్చెం
బోనిమ్మని కనుఁగొన స
మ్మానిని గుడిసొచ్చి కనియె మగనిన్మగువన్ 496

క కని వచ్చితి వెఱవకుఁ డని
తనచేలము దాని కిచ్చి దానిపటంబుం
దనకటి ధరియించి రయం
బునఁ బల్లేర మీవుగొంచుఁ బొమ్మని పనిచెన్. 497

క. *పనిచిన మెచ్చుచు హాలికాం
గన యీశ్వరుమ్రొక్కు చెల్లెఁగద యింక మము
న్నునపటివలె మనుపుము దయ
నని చని పతిప్రక్క ముగ్ధయై పవళించెన్. 498

ఉ. అంతఁ దలారు లాత్మవిభుఁ డచ్చటికిం జనుదేర జారవృ
త్తాంతము దెల్పఁ బట్టుఁడని యాతఁడనం గుడిసొచ్చి దివ్వటీ
ల్చెంతకుఁ దెచ్చి చూచి యిది శీలవతీసతి యీతఁ డెంచఁ ద
త్కాంతుఁ డటంచు సిగ్గువడి తప్పెఁ బ్రయోజన మంచుఁ
బోయినన్. 499

తే రమణుఁ దోడ్కొని తనమందిరమునకరిగె
శీలవతియంచు వచియించు చిలుకఁ జూచి
యాప్రభావతి యప్పుడే యదిగొఁ దెల్ల
వాయెనని యేగె నంత నగారమునకు 500

క. చని నాఁటిరేయి నరపతి
నెనయం దద్దేహసీమకేగెడుదానిం
గనుఁగొని యొకకథ వినుమని
యనియెం గీరంబు పలుకు లమృతము దొలఁకన్. 501

---

*క. అప్పుడాశీలవతికేల నొప్పుపల్కె, మెలమి తానందుకొని కాఁపుటింతి శివుని
మ్రొక్కు చెల్లించువిధమున ముద్దునడల, గుడిసెవెడలిచేర నిల్లుల్కు గుబ్బలాఁడి.

పదునైదవకథ.

క. *కుముదబిలం బనునొక పుర
మమరు సురవ్యజనితధ్వజానీకమద
భ్రమదప్రమదప్రమదా
సుమదామకటాక్షజనితసూనశరంబై. 502

---

*క. జగతిఁ బొగడొందు విద్యా
నగరంబునఁ బరమధూర్తనాయకులగుచుఁ
నెగడుచు రిద్దఱుభూసురు
లగణితులై విందుఁడనఁగననువిందుఁడనన్.

సీ. తల్లిబిడ్డలు నన్నదమ్ములకైన నాఱునిపోయుగల్పించి రట్టుసేయ
యామికావళికన్నఁబ్రామి యంతఃపురాంగణములైను జొచ్చికన్నపెట్టఁ
బతిభక్తి సతి నరుంధతివంటివాల్గంటికైన బెల్లించి వెల్లాలిసేయఁ
దప్పక శకునియంతటివానికైన జూదంబునఁగెల్చి పందెంబు గొనఁగఁ

తే. జీరకును గొత్తొకును లంజవారికల్లి
పూఁటకొప్పించి తియ్యనిమాటలాడి
రాయి గరగించుచును నప్సరమున వార
లాకనికొక్కఁడు మెచ్చకయుండు రెపుడు.

సీ. పగడసాలలఁగోడిపడవులఁ బుట్టచెండాటల నిష్కారణాగ్ర్యనింద
మదిభోగములఁ జేరి మగఁడాలిచక్కటికథల దుర్వ్యవహారకర్కశలన
దీవుల సీరాటరేవుల రచ్చల మాటలజనవశ్యమంత్రశక్తి
బొమ్మలాటలవట్టిఁ బూటకంబుల పంతుపాటిల కొక్కపతనశక్తి

తే. పగటినిద్రల వెలయాండ్రఁ బట్టుపనులఁ జూడికూతల పరిహాససరణినడక
లేనిమడుకుల బెట్టుటఁబూనికొనుచుఁ బ్రొద్దుపోనిత్తు రెపుడును భూమినురులు.

తే. అందుఁ దనరారు వీరాఖ్యుఁడైన యొక్క
రౌతు వానికి దోసిటి ప్రాలముద్దు
గుమ్మ మదనవతి యన నొక్కకొమ్మఁ గలదు
కమ్మపూవుల రెమ్మ బంగారుబొమ్మ. 503

క. ఆలలన నాయకుని యుప
లాలనమునఁ దనివి లేక లలితాకారా

తే. వారలంతట నలకంచి వరదరాజు, గరుడసేవ నిరీక్షింప నరిగి పోవు
వరుస వెంబడి జని యన్యభామినీవి,లోకనాపేక్ష నెమ్మదిలోన హెచ్చు.

సీ. వృద్ధవేశ్యతనూజవిటుఁడిట్టుమాటల
వెలపువ్వుఁబోండ్ల నవ్వించుకొనుచు
నత్తకోడండ్ర కాట్లాటమాటలఁ
గులస్త్రీలసిబ్బితిచూపి చెప్పికొనుచు
వరునితో నిల్లాలు ప్రతిరాత్రి యాడుమా
టలఁ గులాంగన గుట్టు కలఁచికొనుచుఁ
గొట్లకే గొణిగెడు గుందనిమాటల
కొమిర బానిసెగుంపు గూర్చుకొనుచుఁ

తే. గోడెకాండ్రిల్లఁ గూడిరా గొంతతడవు
కథలు మఱికొంతతడవు శృంగారవతుల
చిత్తము లెఱుంగు నేర్పులుఁ జెప్పికొనుచు
నరుగుచోఁ ద్రోవఁగడపి రయ్యవనిసురులు.

తే. వరుసడిగ్గినచోఁ దమవంతువగల
కాసపడి చూచు కొమిరయిల్లాండ్రచెంత
నగుచు నన్నేలవేల్పు లన్నంబు వార్చి
కొండ్రువారలు వండినకూరలిడఁగ. (పాఠాం)

వాలములగు జారుల కను
కూలముగా మెలఁగుచుండుఁ గోర్కులుదీరన్. 504

సీ. అత్తగారికిని దీర్ఘాయువిచ్చినయట్టి
బ్రహ్మదేవునిమీఁదఁ బడ్డలుకొనుకు
భర్తకుఁ బొరుగూరుపయనంబుఁ జెప్పని
ధరణీధవునిమీఁదఁ దప్పులెంచుఁ
జంద్రసూర్యులప్రకాశము మాయఁ జేయని
కటికిచీఁకటిమీఁదఁ మెటికవిఱుచు
బసులగోడలునాన్పి వసుధవైఁగూల్పని
ముసురుపానలమీఁదఁ గసరుఁజూపు

తే. వదినెలకు రేలు మఱి పారవశ్యగరిమ
నెనయఁజేయని నిద్ర నేమేమొ దూఱుఁ
దవులుకోర్కులచె వెలిచవుల కరుగ
సందుగానక కుందు నయ్యిందువదన. 505

చ. కడకుఁ దొలంగినం గెలనఁగాఁపుగనుండెడు చేడెతోడ నీ
వెడపక వింతవానిరతికేగతి నేగుదువమ్మచెల్ల యె [మె
క్కుడుభయమయ్యెడుం దలఁచికొన్న నెయంచని యిట్టిసాఖ్య
క్కుడఁగలదంచు విస్తరముగా నదిచెప్పినఁ గోపజారులన్.

చ జననము నందినం బురుషజన్మము కావలెఁ గాక యాఁడుదై
నను గుడిముద్రవైచికొనినం దగులేక కులాంగనాస్థితిం
దనరినఁ గామరూపమయిన స్వలదాయని చింతసేయు న
వ్వనరుహపత్రనేత్రతలవ్రాతకుఁ దప్పులుగల్గనేర్చునే. 507

క. పెనిమిటియు నత్తవదినెలు
కనుఁగలిగి మెలంగ వెడలఁగా నెడలేమిం

దినదినముఁ దత్తలోదరి
మనమునఁనే యిట్టి నేలమాలెఁద్రవ్వున్. 508

చ. వరునింగన్ను మొఱంగి యిల్వెడలి పోవం బోయి జారోప
భో,గరతింజొక్కఁగఁ జొక్కుచోఁ దలవరుల్దద్దించినం డాఁ
గ డాఁ,గి రయోదారత నిల్లునేరి సతిభంగింగుట్టుతోబంధు
మో,హరముంజెందఁగ నవ్వధూమణి యుపాయం బెంచు
నెల్లప్పుడున్. 509

మ. ఇది జారుం డిలునేరఁగాఁ దగినతా విచ్చోటఁ దత్సంగమా
భ్యుదయార్హం బిది యిఁటివా రెఱిఁగినం బొమ్మాఁపు వాని
న్నయం, బొదవం బంపఁగవచ్చు త్రోవయని తానూహించు
గేహంబున, న్మదవత్యంబుజలోచనామణి మదోన్మాదం బుదా
రంబుగన్.

క. ఈరీతినుండి యయ్యం
భోరుహముఖి మగఁడు మోసపోవనికతనఁ
జారరతికొకమహోపా
యారంభముఁ బూని దీనయైనదిపోలెన్. 511

క. ఒకనాఁటిరాత్రి నిజనా
యకుతో గురుభూమిఁ దగుమరంబ జనానం
దక యెటువలె నున్నదియో
యకటా మాయన్న ధవళుఁ డరుదేఁడేమో. 512

తే. తొమ్మిది పదేండ్లు గావచ్చెఁ దోఁడుఁ జూచి
గురుతుసైతంబు మఱచితిఁ గోరి యటకు
మీరు నన్నంపఁగాఁబోరు వారు నిటకు
రారుగా చూచుకొట్లు వారలను నేను 513

క. అని పలుక న్వారుఁ డూరా
ర్చినమాటలు వారితిన్నెఁజేరిన పథికుం
డనుపమధూ ర్తుం డొక్కఁడు
విని చూతము గాక దీనివిధ మని యంతన్. 514

తే. వేగ మఱునాఁడె యంగటివీథి కేగి
పచ్చడము చీరయును బండ్లుఁ బసుపుఁగొనుచు
వచ్చి వారింటి కేగి బావా యటంచు
వీరునకు మ్రొక్కి యతని నివ్వెరగుఁ గాంచి. 515

క. తివిరి జనానందక గా
రవమున నీయనుజఁ జూచి రారా పోరా
ధవళాయన వచ్చితి నన
నవహితుఁడై వీరుఁ డద్భుతానందమునన్. 516

క. ధవళుఁడ వీవేనా యని
కవుగిటఁ గదియించి నెనరుగలబంధుఁడవౌ
దువు నేఁటికైన వచ్చితి
వవసర మిపుడైనఁ గలిగెనా యని పలుకన్. 517

తే. వారిమాటలు విని మచవతి మదీయ
వచన మేజాణయో విని వచ్చి యిట్లు
సందుకొన్నాఁడు కార్యంబు చక్కనయ్యెఁ
గాంక్ష యొనఁగూర్ప ధవళుఁడే కలఁడటంచు. 518

తే. వచ్చి కల్పితసంభ్రమావార్య యగుచు
మ్రొక్క దీవించునాతనిమోముఁ జూచి
యన్న యాశీర్వదించినయంతఫలము
నీవు వచ్చినకతమున నేఁడు గలిగె. 519

సీ. మనయమ్మ కడుసుఖమ్మున నున్నదే యయ్య
పెద్దవాఁ డయ్యెఁగా వేర్మి నతనిఁ
బోషింతురే మీరు పొర చూపు లేక నా
యరిది చెల్లెలి వచ్చి యత్తవారు
తోడ్కొ ని పోయిరే దూరంబుగాన యే
వార్తయు వినము మూవదినె వేక
టని వింటి నే బిడ్డఁ గనియెను మగవానిఁ
గనియెనో యది మేలుగాక యూఁడు

తే. దాన నై పుట్టి మిముఁ జూడఁ గానకిట్లు
లేను బడుపాటు చాలదా యెన్నఁడైనఁ
దలఁతురా నన్ను మీరు డెందంబునందు
నేల తలఁతురు మఱచిపోయితిరి నన్ను. 520

చ. చెలియలి పెండ్లి చేసితిరి చిల్లరపబ్బము లెన్నియైన శో
భిలె నను నెన్నఁ డైనఁ బిలిపించితిరే పిలిపింపకున్న నే
మలరెడుకూర్మి నాఁడుఁబడు చాసపడుం గద యంచుఁ
బచ్చపోఁగులు గలచీర యంప నొనఁగూడకపోయెనె
యేమిచెప్పుదున్ 521

తే. ఇపుడు మీపుణ్యమున నాకు నేమి కొదవ
యుండె నేను ధరింపఁగా నొకరి క్షీయఁ
గలదులే యందులకు నంట గాదు మీద
యాతిదాక్షిణ్య మిటువంటి దంటి నింతె. 522

క. అనవలసి యంటి నిన్నుం
గనుఁగొనుటే చాలు బడలికలు కనుపించెం

జనుదెమ్ము కంచ మిడినది
యనుచుం గను గీటి పిలువ నాతఁడు మదిలోన్. 523

తే. కల్లవగజూదక త్తెలఁ గంటిఁగాని
యింతమాయల జగజంత నెందుఁగాన
నెట్లు నమ్మెడి దొర యీయింట దీని
కడమనడతలు తెలుతముగాక యనుచు. 524

క. చని యది నడ్డింపఁగ భో
జనకృత్యముఁ దీర్చి యంతఁ జలజాప్తుఁడు గ్రుం
కిన దానికన్ను సన్నం
గని కూటములో వసించెఁ గంకటిమీఁదన్. 525

చ. మదవతి యంత నాత్మవిభు మన్మథకేళిని దేల్చి కూటి చొ,
ర్కొఁదవఁగ నిద్రఁజెందు పతి నొయ్యన నారసి లేచి చెఁబు
తో,నుదకముఁ గొంచు ధూర్తమణి యుండెడిచోటికి నేగి
మాయపు, న్నిదురవహించి యున్నయతనిం గరసంజ్ఞల
లేపి యి ట్లనున్. 526

క. ఏమోయి నిన్ననడిచిన
నామాటలు పొంచి విని ఘనంబై తగుమ
త్ప్రేమ యొనఁగూర్పవచ్చిన
సామివి గద నిన్ను మెచ్చుఁ జనదే నాకున్. 527

ఆ. అందగాఁడ వగుదు వప్పుడె కంటి నీ
దారి మగఁడు నిద్రఁ దేఱి నన్ను
వెదకు వటకుమున్ను వేగఁ బోవలయు నీ
జోలి యేల ప్రక్కఁ జోటొసంగు. 528

చ. అన్నవిని వాఁడువల్కు భవదద్భుతచాతురిలో శతాంశమై
నను గలదా మదీయనిపుణత్వము నేర్పరులందు నిన్ను నె
న్నినఁ దగు మున్ను నాగుఱుతు నీవు నెఱుంగవు నిన్ను నే
నెఱుం,గనెకద యిట్టిచో నిజముగా నిలనాడితి గాన
మాననీ. 529

క. అది యెంతయైన నున్నదె
కద యీయద్భుతము జోక గలుగుట మే లా
ముదిత కొఱగానివా వి
ట్లొదవినచో మదనకేళి కొడఁబడఁ దగునే. 530

క. అన విని యది యి ట్లను నా
మనముఁ గనన్వలసి పలుకుమాటలు చాలు
న్మన యిద్దఱి ఘనసాహస
మునకు న్నల మతనుకేళి మోదము గాదే. 531

క. చక్కనివనితాపురుషుల
కెక్కడివావులు మనోజుఁ డెక్కడనున్నాఁ
డక్కడఁ దగవులు నడచునె
మొక్కలితన మేల మేలములు వల దింకన్. 532

క. అని పలుక మఱియు నాతఁడు
మనసీయక యున్నఁ జూచి మంచిది పతిచే
నినుఁ దునిమించెద ననుఁ గనుఁ
గొనరా యని బోఁటి పోటుకూఁతలు వెట్టెన్. 533

క. గడగడ వడంకి యతఁ డో
పడఁతీ నీవానతిచ్చుపనిఁ జేసెద నా

కడ నెగ్గుఁ దలఁపవ ద్దని
యొడఁబడిన న్మంచి దని సముత్సాహమున్. 534

క. మది నాతని రక్షింపఁగ
నది యించెఁ బ్రభావతీ మహామతి వాదే
కద యెట్లు కావవలెఁ బది
పదిగ విచారించి తెలియఁ బల్కు మ టన్నన్. 535

క. ఓమటిమిటారి చిలుకా
నామతివిస్తార మేమనన్వచ్చు వచ
శ్శ్రీమెఱయ నీవె తెల్పుము
నా మంచి దటంచుఁ గీరనాథుం డనియెన్. 536

వ. ఇవ్విధంబున నమ్మదవతీవరారోహ యుపాయపరాయణయై యుండె నంతకమున్న కర్ణనిర్భేదనం బగుతదాక్రోశంబు నిద్రాభంగంబుఁ గావించుటయు నవ్వీరుం డదరిపడి లేచి కృపాణపాణియు వికటీకృతభ్రుకుటినిటలుండును నగుచు వచ్చునంతకమున్న యయ్యింతి సమంతికప్రవర్తియగు నా ధూర్తుని సవికారంబుగాఁ బడియుండు మని బోధించి యగాధవ్యథాబాధితయుం బోలె నిజనాథుని కెదురుగాఁ బఱతెంచి సాక్రందనంబుగా ని ట్లనియె. 537

క పని గల్గి నీరపాత్రము
గొని ముంగిటి కేగుదెంచి కోయనుహాత
ల్వని చేరిన వికృతాకృతిఁ
గని యున్నాఁ డన్న యేమి కతమో యెఱుఁగన్. 538

క. ఇన్నాళ్లు రానివాఁడే
యెన్నిక లొనఁగూర్ప నిచటి కేతెంచెనో మా

యన్నను గనుఁగొన రావే
నిన్నని వచ్చుట నుపేక్ష నించుట తగునే 539

క. అన విని వదరకువే యా
తని కేమియు లేదటంచు దాని పిఱుందం
జని వీఁడఁ డతని యాకృతిఁ
గని త్రోవలఁ గాలి పోఁకె గావలె ననుచున్. 540

తే వెన్ను చఱచి ధవళ వీఱనకురా యంచుఁ
బలుక నంత నతఁడు తెలివి నొంది
వారిఁ జూచి లేచి మీ రేల వచ్చితి
రేమి యెఱుఁగనైతి నింతతడవు. 541

చ అనవుఁడు నవ్వి వీరుఁడు నిజాంబుజలోచనఁ జేరఁబిల్చి మం
తనమున నీతఁ డొంటికి మనంబున భీతివహించె నేమొ నీ
వినుఁ డుదయించుదాఁక వసియింపు సహాయముగాఁగ
నంచుఁ బో, యిన నగి ధూర్తతోడ రమియించె వధూ
మణి యాస దీఱఁగన్. 542

క. అంతటఁ దెలతెలవాతెం
గాంతాయని పలుక వైశ్యకామిని యిచట
న్వింత గదె తెల్లవాతె శ
కుంతల యని యంతిపురము గుట్టునఁ జేరెన్. 543

తే. చేరి రేయి మహీకాంతుచెంత నరుగు
దానితోఁ బూని తోయజోద్యన్మరంద
ధార లూరఁగఁ గీర మొతరుణి యొక్క
కథ విను మటంచు వెస నరికట్టి పలికె 544

పదానువకథ.

క. ఏలానగరంబున గో
పాలుం డొకఁ డమరు విష్ణుభక్తుఁడు ధర్మా
లోలమనస్కుఁడు తంత్రీ
పాలుం డనువాఁడు నిఖిలబంధుప్రియుఁడై. 545

సీ. పులుల వాకట్టుమందులు పామువదనిక
ల్పొదుగుచేపుఁడుమంత్రములను గోడె
దా మెనపగ్గము ల్తలత్రాళ్లు నురిత్రాళ్లు
చిక్కంబులును జల్దిచిక్కములును
మాఱుమానిసిఁగన్న దూఱువేపులజోళ్లు
కొలికి చెప్పులు జమ్ముకూడ లలఁతి
పిల్లగ్రోవులు నెక్కువెట్టినవిండ్లు కం
బళ్లు దుప్పట్లును వల్లెత్రాళ్లు

తే. మొదలుగాఁగల పరికరంబులఁ గొఱంత
లేక భూమీరుహచ్ఛాయలే గృహాళి
గాఁగ వాఁడాలమందలఁ గాచుబాళి
నడవిమానిసి యై తిరుగాఁడు నెపుడు. 546

చ పిడికిన యాలపాల్వెదురుబియ్యము కావడికుండ నించి యా
య్యనుపతికిం బ్రియంబుగఁ దదాహృతవహ్ని సమిత్పరంపరా
భ్యుదయము నొందఁజేసి పయిపొంగలి వెట్టి భుజించునాతఁ
డిం, పొదవఁగఁ జేకుటాకుల వనోర్వ్వని మందలఁ గాచువేళ
లన్. 547

సీ. మేరలెంచక నూరివారిండ్లకేగి పా
లెరుఁగు వెన్నలు మ్రుచ్చిలించె ననుచు
నీరాడుతలి నాఁడువారుకట్టినపాఁత
లెత్తుకపోయి చెట్టెక్కె ననుచుఁ
బ్రతుకుభాగ్యము క్రిందఁబడఁగ బాఁపన యిండ్ల
కరిగి యాఁకటికిఁ గూ డడిగె ననుచుఁ
గడపటఁ జుట్టాల గరితలపైఁటలోఁ
జెయివేసి యేమేమొ చేసె ననుచు

తే. వ్రాసికొన్నారు బాపనబైసిగాండ్రు
కొలముస్వామి విచారించుకోక యిట్లు
చేయునే యంచుఁ బెద్దలచేత వినెడు
కృష్ణకథలందు నిటునంటి వెల్ల వినఁడు. 548

సీ. తులసిపూసలు బోడితలయు నడ్డాదిడ్డి
పట్టెనామములు సంభ్రమమునొప్పఁ
బరువులెత్తిన యెద్దుపై నొంటి తముకురా
నములును వేణునాదములు పొసఁగ
రచియించు తప్తముద్రలును బైఁపైఁబల్కు
గోవిందలును హాస్య మావహింప
నతిరసంబులఁబుట్టి యవనతులైన వా
రలకొసంగెడు దీవనలు సెలంగఁ

తే. గొలమువా రెంచఁగల గొల్లకొడుకుఁ గనఁగ
బంటులును వోలె జుట్టము ల్వెంటనంటఁ
గోరి మ్రొక్కులు చెల్లించుకొఱకుఁగాఁగ
నాతఁ డేఁటఁ దిరుపతి కరిగివచ్చు 549

క. వానికి మనోహర యనం
గా నొక యంగన యెసంగుఁ గంతునితేజీ
కూనయన వానిగేదగి
జీనీజముదాళి యనఁగ నేమ మెసంగన్. 550

క శోభితముఖదారితశశి
వైభవ యాలోకన గురుప్రవర్ధితమదన
ప్రాభవ యెవ్వరితరమ
య్యాభీరగభీరనాభి నభినుతిసేయన్. 551

చ. చనుగవయొప్పు నెన్నడుము సన్నదనంబు మెఱుంగులీనుమో
మునఁగలతేట నెన్నడలముద్దును మాటలనేర్పు కోపుచూ
పునఁగల యందముం బిఱుదుపొంకముఁ గల్గినదానిఁ జూడగో
బ్బునఁ బదివేలమన్మథులు పుట్టుదు రప్పురిఁ బల్ల వాత్మలన్.

శా. మైనిగ్గు లొత్తరయె త్తగా నమృతకుంభంబంది యేతెంచు మా
యానారాయణిలీలఁ దక్రఘట దీప్యన్న స్తనై చూపుల
జ్ఞానమ్రత్వముఁజెందఁ జల్లఁగొనరో చల్లంచు నేతెంచుచో
దానింజూచిన కంతుఁడైన రతిమీఁదం దప్పు గల్పింపఁడే.

క. ఆలీలావతి తండ్రి
పాలుఁడు దినదినము మందపాలై తిరుగఁ
జాలివడి మనసుఁ బట్టం
జాలక పరపురుషభోగసంగతిఁ గోరెన్. 554

సీ. అరిది సిబ్బెపుగుబ్బ లన్యుచేతికి నిచ్చి
నప్పుడే చనదె శుద్ధాన్వయంబు
పవడంపుజిగిమోవి పరుపంటి మొన కిచ్చి
నప్పుడే చనదె గుణార్జవంబు

మితిలేని మెఱుఁగుమే నితరుకాఁగిటి కిచ్చి
నప్పుడే చనదె మహాభిమాన
మతనిఁ గన్గొఱఁగి యీగతి జారుఁబొందిన
సుద్దెఱింగిన రాజు బుద్ధిచెప్పు
తే. నింత యేమిటి కాజారుఁ డేలుఁబంత
తెవులుగొన నమ్మరాదంచుఁ దెలిసికొనరె
యకట తిమిరంపునిండు ప్రాయంబు కతన
నెఱుఁగ రింతియొకాక రాకేందుముఖులు. 555

ఉ. అమ్మహిళాలలామ వినుమాగతి జారులఁ గోరి కానికా
ర్యమ్మగునైన మాకొలముఁ రాధకు వచ్చినదూఱు నాకు రా
నిమ్మని నిశ్చయించి యెదురింటి గుణార్ణవనామధేయునిం
గ్రమ్మినబాలినంటి యెలప్రాయము చూఱలొసంగె వానికిన్.

సీ. ఒకతెల్వి వొడము నయ్యోఱపులాఁడికిఁ గమ్మ
తమ్మియందము గ్రమ్ము నెమ్మొగమున
నొకనవ్వు వొడము నయ్యురగవేణికి మిన్న
గన్న కెంపులవన్నె చిన్నిమోవి
నొకతళ్కు వొడము నయ్యువిదమిన్నకు మంచి
యంచగుంపులసంచు మించునడల
నొకనీటు వొడము నయ్యురునితంబకు మేటి
రంగుబంగరపుబెడంగు మేన
తే. నత్తయానతి మజ్జిగలమ్మువేళ
దానిదారున నీఱీంచె నేని యింక
జాలిమాటలు తలమోఁది చల్లకడవ
పడుటసైతము నెఱుఁగ దప్పడఁతి యపుడు. 557

సీ. *ఆగుణార్ణవునియిల్లాలికి మెఱుమెచ్చు
కూర్మితో వండినకూరవెట్టుఁ
గమ్మనేతులు చల్లకడవలోపల డాఁచి
కొనిపోయి పురయామికుల కొసంగు
నేరంబులో మెడు నియతికానికి గట్టి
మీఁగడ కానుకగాఁగ నిచ్చు
నాజ్ఞ వెట్టఁగఁ గర్తలై నబంధులకు నె
య్యంబున నడుగని యప్పులిచ్చు

తే. దనవిధంబంత మెల్ల నేతప్పదార్చు
వలసి యీలీల మెలఁగు నవ్వనజగంధి
జారవిద్యల కొడిగట్టు సతుల కింత
యెచ్చరిక యుండవలయుఁ బూర్ణేందువదన. 558

క. వినుము ప్రభావతి నేమ
న్ననఁ దెలిపెదఁ జూపి మోపి యనుటయుఁ గాదా
యని తలఁపకు మీక నీకై
నను హెచ్చరి కింతలేక నడువం దగునే. 559

తే. తగనవధరింపు మవలికథావిశేష
మమ్మనోహార యిట్లు గుణార్ణవునకు·
మేలువడియున్న నొక్కనా డేలినాతఁ
డనుప నాతఁడు పొరుగూరికరుగుటయును. 560

క. ఆఘోషాంగన మదన
జ్యాఘోషం బితరవరసమాక్రమనిష్ఠా

---

*ఇంటవండినకూరలిడి సారెకును గూర్మిచెలువునితోడ మచ్చికలు సేయుఁ·

ద్రాక్షిష్ఠంబై మించెని
దాక్షుసమవియోగవహ్ని తనమది ముంచన్. 561

సీ. అదలించి పిదుకని యావులుండఁగ వేగ
దోహనధేనువుదూడవిడుచు
బానలోపలఁ బచ్చిపాలుండ మించిచే
మిరియిడ్డ పాల్పొయిమీఁదఁబెట్టుఁ
బేరి పక్వంబైన పెరుఁగుండఁ గవ్వంబు
పులిచల్లలోనుంచి చిలుకఁబోవు
వెసలలో మూనాళ్ల వెన్నలుండఁగ నాఁడు
కాఁచి డించిననెయ్యి కరఁగఁబెట్టు
తే. దివమునను సంజకడయంచు దివ్వలెత్తు
దద్దరిలినట్లు నడురేయి ప్రొద్దుపొడిచె
ననెడుమతిఁ బాచిపనులు చేయంగఁబూను
వలపువెట్టేకిఁ జిక్కి యవ్వనజగంధి. 562

క. ఈరీతినుండ మచ్చిక
దేరన్వలసినవియెల్లఁ దెప్పించుటకై
వారసతు ల్బాజుగులతోఁ
బోరామియొనర్పఁ బసులపొంగలి వచ్చెన్. 563

సీ ఇంక నాల్గావంబు లిడనైతిఁగా యంచుఁ
గుమ్మరి నెమ్మదిఁ గుందికొనఁగఁ
గుడుమురూకలకెల్లఁ గొననైతిఁగాయంచు
బేరి తేరని యారివేర మొంద
గొటియమందల నించుకొననైతిఁగాయంచు
గొల్ల వాఁడూరకే క్రుళ్లుకొనఁగఁ

చెనుపసుపే విత్తు కొననై తిగాయంచుఁ
గాఁపు నిద్దుర లేక కళవళింప
తే. మొనసి వెలచూపిచూపకమునుపె వారి
సరకు లమ్ముడువోయె నేజాతివారి
కేని బాటింపవలసి పేరెక్కినట్టి
యాదినంబున నంబురుహాయతాక్షి. 564

తే. అపుడు పొంగటికైన బియ్యంబుఁ దెమ్ము
శీఘ్రమునసంచు నొకరూక చేతికిచ్చి
యత్త పొమ్మన నమ్మనోహరతరాంగి
సాంద్రమైనట్టి చెంగటి సుతకరిగె. 565

క. తండులములు గొని పుట్టిక
నిండం బెట్టుకొని రాఁడె నేఁ డైనను జా
రుం డని మదిఁ దలఁచుచు న
మ్మిండం డేతేఱఁ దన్నమిాహిత మొదవన్. 566

క. కనుచూపు మేర దానిం
గనుఁగొని యమ్మగువ యగునొ కాదో యనుచుం
జనుదెంచి గుణార్ణవుఁ డే
గినకార్యము చక్కనగుటఁ గెరలిన తమితోన్. 567

క. అంత మనోహరుఁ గనుఁగొని
సంతసమున మనసు నిలుపఁ జాలక యపుడే
కంతురణకేళికై యుప
కాంతునితో నచట వల్లికాగృహసీమన్. 568

తే. చేరి పుట్టిక వెలుపలి చెట్టునీడ
డించి పొదలోని కరిగి యమ్మించుఁబోఁడి

జారుతోఁ గూడి తమ్మినేజావఁబీరు
దురమునను దన్మయావస్థతో రమించె. 569

చ. అదిగని యొక్కధూర్తవరుఁ డబ్బెర పొంగటి కంచు నెమ్మ
దిం, బెదరక మెల్లనే యరిగి బియ్యము గైకొని యెంచరా
నినే,రొ్వఁదవఁగ గంపలోన సికతోత్కరము న్వేస నించి
పోయిన, న్మదవతి జారుఁ బొందెడు సుమాళమె కాని
యెఱుంగ దేమియున్. 570

తే అంతఁ బొదరిల్లు వెడలి గుణార్ణవునకుఁ
బురముఁ జేరంగఁ బెఱుత్రోవఁబోవఁజెప్పు
సందడిని గంపయె త్తి మస్తఁబు మీఁదఁ
దాల్చి కొనివచ్చె నది యాత్మధామమునకు. 571

ఉ. వచ్చిన నత్తగారు తలవాకిటికిం బఱతెంచి యింతసే
పెచ్చట నేమి యంచని శిరోగ్రమునం దగుగంప డించి నే
మెచ్చితిఁ గోడలా యిసుక మేదినిఁ బుట్టదటంచు నెంచియో
తెచ్చితివంచు నాగ్రహమతి న్నెమకె న్వలెత్రాఁడుముంగిటన్.

క. ఆయెడ నాగోపాంగన
యేయనువున బొంకవలయు నెఱిఁగింపఁగదే
కాయద్యుతినిర్జితశం
పా యన నచ్చిలుకతోఁ బ్రభావతి యనియెన్. 573

క. చిలుకా యీచిక్కులు సం
ధిలుగాథలు నాకుఁ గానె నేర్పితివో కా
వలసి తలంపునఁ దలఁచితొ
తెలియదు గద యవలికథయుఁ దెల్పుము వేగన్. 574

వ. అనిన విని యాభామాలలామంబునకుఁ గీరసార్వభౌముం
డి ట్లనియె. 575

క. ఆదారి నత్త కినిసెనొ
లేదో యాలోన నుమ్మలించుచు నేనిం
కేదియుఁ జెప్పిన నిక్కము
గాదే కద యనుచు గోపకామిని యేఁ జ్చెన్. 576

క. ఆమాటలు విని యత్త ద
యా మేదురహృదయయై ప్రియంబున నడుగం
గోమలి యి ట్లను గోకిల
కోమలకాకలిని గేలిగొనియెడి పగిదిన్. 577

తే. ఓపలేనన్న వినక కెం పొదవు చూడ్కి
నంపఁగా నేను మీకు మాటాడ వెఱచి
సంతకేగితిఁ గద యందు సరఁగఁ జెఱుగు
ముడి విడువ రూక వెస జాఱి పడియెనమ్మ. 578

క. వెదకితి నచ్చోఁ గానక
కద యంతటఁ బ్రొద్దువోవఁగా భయమున నె
మ్మది నింటికిఁ జని తూర్పె
త్తెద నని యచ్చోటి యిసుము దెచ్చితి గంపన్. 579

చ. వెలుపల వడ్డి కిచ్చినను వీసము వచ్చును నట్లు లాయెనో
బలబలవేగ వచ్చు నలబాపని కిచ్చినయట్లు లాయెనో
యలయక నాల్గుచట్ల పెరుఁ గమ్మినఁ జేతికి రానిరూక నా
వలె నలసంతలోనఁ బడవై చినవారలఁ గాన నెచ్చటన్. 580

క. అని పల్క నత్త కనికర
మున రావే యెంత లేదు పోయిన యప్పుడే
మనసొమ్ముగాదు వగవకు
మని యూరార్పంగ నది గృహంబున కరిగెన్. 581

క. ఇట్టివగఁ గనినఁ జనుమా
గట్టిగ నని చిలుక పలుకఁగాఁ దమితోడ
నిట్టూర్పు నిగుడఁ గోమటి
పట్టపుదేవేరి కేళిభవనం బెనసెన్. 582

క. ఆపగలు గడవఁ బడుటయు
భూపతిభవనంబుఁ జేరఁబోయెడుతఱి నా
గోపనఁ గనుఁగొని సుమన
శ్చాపుని యొకిరింత సంతసం బుప్పొంగన్. 583

శా. ఘోగ్రగ్రావభిదాదికీర్తితగుణవ్యూఢోహ గాఢత్రినే
త్రగ్రావోద్ధరణోగ్ర బాహుబలగర్వగ్రంథిలంకాధినా
థగ్రీవగ్రసనోజ్జ్వలాద్భుతభుగస్త్రస్థేమ వాతూలభు
గ్భుగ్రాజత్పటుశౌర్యవైభవ హృతాంభోధిప్రభుప్రాభవా.

క. భోద్రేక బ్రహ్మవచః
కద్రుహ్భవభూరిభావుకప్రాభవ వై
తాఢ్యద్రివరధ్వంస సద
శుద్ర కృపావీక్ష భానుకులహార్యక్షా! 585

హంసయానవృత్తఖడ్గబంధము —

దారితారిభూరిధైర్యధామధామభూరుహా
భారతీశవంద్యశౌరి భాస్వదబ్జలోచనా

నారదస్తుతప్రభావ నవ్యమేఘసన్నిభా
భారతీశశాంకకీర్తిభా సుసూరిరంజనా ! 586

గద్య. ఇది శ్రీమత్ఖాదిరీనృసింహకరుణాకటాక్షవీక్షణసమాగత కవితాధార పాలవేకరికులకలశాంభోనిధిసుధాకర తాడిగోళ్లకరియమాణిక్యనృపహర్యక్షపౌత్ర పవిత్రచరిత్ర కదురధరామండలాఖండల పుత్రవిద్వత్కవిరక్షణానుసంధాయక కదిరీపతినాయక ప్రణీతంబైన శుకసప్తతియను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

శు క స ప్త తి

తృ తీ యా శ్వా స ము.

జానకీమయూరీ
రాజన్మేఘాయితాంగ రతిరాజశత
భ్రాజితసౌందర్యసుధా
రాజతగిరికీర్తిసాంద్ర రామనరేంద్రా! 1

తే. అవధరింపుము సకలరాజాధిరాజ
నతపదాంభోజుఁ డగుధర్మనందనునకు
సరసలౌకికవైదికాచారవిహిత
హితకథారమ్యుఁ డగుధౌమ్యుఁ డిట్టు లనియె. 2

తే. అటులు నిజగృహమున కేగి యబ్జవదన
పగలు గడపంగఁబడుటయుఁ బార్థివేంద్ర
కేళిగృహమున కరుగునవ్వేళఁ గాంచి
మరునియెకిరింత సంతోషభరిత యగుచు. 3

క. ఒకకథ వినియెదె మఱే పాం
దికతో నటు నిల్చి తర్జనీనాసాయో
గకరణధురీణ మిది యని
యకలంకసుధావిధోక్త లలరం బలికెన్. 4

క. ధర శాలివాహనుం డను
నరనాయకమౌళి పెనుప నలువై విభవా
కరము ప్రతిష్ఠానం బను
పుర మలరు శ్వేల్పుతేనిప్రోలుం బోలన్. 5

క. అప్పురిఁ గుబేరకలిమికిఁ
దప్పులు ఘటియించు సోమదత్తుం డనుపే
రొప్పు నొకవైశ్యుఁ డలరుఁ గ
కుప్పటలిని గీర్తివల్లికోటులు ప్రాఁకన్. 6

సీ. నవరత్నములు సువర్ణమును వెండియుఁను లో
హాంతరములు పటలాంశుకములు
గోవజవ్వాది కుంకుమపూవు పచ్చక
ప్పురముఁ బన్నీరుచెంబులుఁ బటీర
తరుఖండపటలి యందలపుఁ గొమ్ములు జల్లి
సవరము ల్పాదరసంబు జాజి
యింగువ లేలాలవంగము లోడపోఁ
కలును గోరోచనగంధకములు

తే. కొచ్చికుక్కలు మానిసిక్రోఁతులరిది
పంచెవన్నెలచిలుకలు బహువిధముల
పారువాతిన్నె లీఁకమీఁద బలుక నేల
పొదలు వానింటఁ బులిజున్ను మొదలుగాఁగ. 7

క. ఈళయు ముమ్మెంగియు బం
గాళము పైగోవ మొదలుగాఁ బొదలెడుద్వీ
పాళిఁగలసరకు లాతని
శాలున దిగు మాటనిజముగలవాఁ డగుటన్. 8

ఖా. వీయూరం దనయాపణంబు మఱియించకేశరిపేరైన నా
త్మాయత్తం బగువిత్త మేయడవియందైన న్నిజద్రవ్య మా
చాయన్నంపద వృద్ధిఁబొంద ధనదస్పర్ధాళుఁడై నిల్వెఁబో[నన్.
యాయూరవ్యుఁడు గోట్లకుంబడగ లేనైన్నం బ్రమోదంబు

చ. వలసిన భేరము ల్దెలియవచ్చినవారలు వాదుగల్గువా
రలు తెగగు త్తగొల్లలును రత్నపరీక్షలవారు కార్యము
ల్లలిగిన యింగిలీషులముఖాములు చెంగట నుల్లసిల్లఁగాఁ
గొలువొసఁగు న్మహీశుగతిఁ గోమటి యాత్మగృహాంగణం
బునన్. 10

క. ఆతఁడు ధూర్తచకోర
ఖ్యాతంబగు నొక్కచిలుక నతులితగమనా
యా తేరితవిజ్ఞాన స
మాతులశేముషిఁ గృపాళుఁడై పోషించున్. 11

తే ఆప్పురంబునఁ గామసేనాభిధాన
యైన వెలచాన మీఱు జయైకతాన
మానకేతననలినప్రసూనశరస
మానతానూనవీక్షావితాన యొకతె. 12

ఉ. కారుమెఱుంగురాచిలుక కస్తురిపీఁకె పదాఱువన్నె బం
గారము నచ్చుకుప్పె తెలిగంబుర వెన్నెలలోని తేట సిం
గారపుఠీవి లేనగవుగల్గిన చక్కెరకీలుబొమ్మ యొ
య్యారపుజీవగట్టి యన నచ్చెలి మెచ్చులు గాంచెనెంచఁగన్.

సీ. ప్రత్యక్షబాహాటపాంచాలనటనలు
గనుపట్టఁగాఁ బుస్తకములు చదువుఁ

గనుఁగొన్న రూపమచ్చున నొత్తినట్టులఁ
దళుకొత్త భాపచిత్రములు వ్రాయు
నట్టువకాని యందముగాక వింతగాఁ
గోపులు గల్పించుకొనుచు నాడుఁ
జేరి తంబుర మీటి సారసుధాసూక్తిఁ
దేటలూరఁగ వింతపాటఁ బాడు

తే. జాతివార్తలు దొలఁక రసంబు గులుకఁ
గవిత రచియించుఁ గల్పించి కతలు నుడువు
మనసు గరఁగంగఁ దీయనిమాటలాడుఁ
జిలుకరౌతుకటూరి యవ్వెలమిటూరి. 14

సీ. పలుకుముద్దులకుఁ గోవెలజియ్యగాండ్రెల్లఁ
గుంఱెనకాండ్ర వెన్వెంటఁబడఁగఁ
జనుజక్కవలు గన్న సన్న్యాసులైనను
దలవరివారితోఁ జెలిమిసేయఁ
దళుకుఁజూపులకు విద్వాంసులైనను నిజ
రామలతోడ రారాపొనర్వఁ
బొలుపున కాచార్యపురుషులైనను దమ
వేషభాషలమీఁద వెగటు పడఁగఁ

తే. దొఱఁగి పగని చూచినట్టి పతివ్రతలును
నిజకులాచారవృత్తిపై నెటికె విఱువ
వింత యొయ్యారమెసఁగఁ గోవెలకుఁ బోయి
మరలి యింటికి వచ్చు నమ్మచ్చెకంటి. 15

చ. తొలఁకెడుతత్తఱంబువగతోఁ దొడనిగ్గు హిజారుమీఁదమె
ట్రిలువడినొంటికట్టున ఘటించినచీరసగంబు మూఁపు పై

నలవడబోటి దట్టి మొదలై నవితేఁ దిరుమంజనంపువే
ళలు దఱితఁ బ్పెనంచు నవలా భయమందుచు నిల్లువెల్వడన్

క. కొడుమెత్తుకొఱకు గుడికిఁ
నడుచు న్వెలపడుచు నాభినామమునుం గ్రొ
మ్ముడిసొరు న్మడిచారు
న్వడిజాఱుంబైఁట వింతవగఁ గనుపింపన్. 17

సీ. తానున్న కేళికంతటికి గణాచారి
పెక్కుసుద్దులు మ్రోయు పెద్దబేరి
వేరుకోఁదగినట్టి యూరలేని యుటంకు
పరులబుద్ధులకుఁ జొప్పడనిమంకు
కల్లలు పచరించి గద్దించుతాటోటు
వూనియొక్కరి కీయలేని జూటు
కలహంబె కూడుగా మెలఁగెడుగయ్యాళి
నిష్ఠురత్వము సూపు నెఱకరాలి

తే. బేరజపుగట్టిజంత పాడూరిసంత
చలము సాధించు దిట్ట రోసాలపుట్ట
లోకములకెల్ల సూచి యల్లుండ్ర బూచి
యెంచఁగల యుచ్చమల్లి యయ్యింతితల్లి. 18

తే. దాని నుతియింపఁ దరమానె తాటకావ
ధూటితల్లియొ పూతనతోడఁబుట్టో
శూర్పనఖమేనగోడలో చూడ లంకి
ణీతనూజయొ యనఁగ వన్నియకు నెక్కె. 19

సీ. ఇరుగింటిదయ్యంబు పొరుగింటికినిగూబ
యెదురింటివారల కెదురుచుక్క
వాడకుఁబగ యూరివారలతలనొప్పి
పెంపుడుకూఁతుండ్ర పెద్దపిడుగు
పరదేశులకుఁ బులి బాఁపలగాలంబు
యాచకకోటుల కాసవిఱుపు
దాసర్లమిత్తి సన్న్యాసుల తెరబొమ్మ
జోగిజంగాలకు సొంటికొమ్ము

తే. పాఠకులకొట్లు నట్టువపాలియదురుఁ
గ్రోవి భరతంపుటయగారి గుండెదివులు
బట్టువాకట్టు బవనీలపాముకూన
యనఁగ విఖ్యాతిఁ గాంచు నాయాఁడుఁగూచి. 20

సీ. గూనివీఁ పనరాదు కోలమూతినిజాఁచుఁ
గొడిపెమో మనరాదు గొడఁగసాగు
బాకిమో మనరాదు పగసాటి బెదరించు
నొంటిపల్లనరాదు కంటగించు
నరవెండ్రు కనరాదు నాఁడెల్ల జగడించు
వాటుగా లనరాదు చేటుఁదెచ్చుఁ
జెవు డనఁగారాదు చేట యెత్తుకవచ్చు
గ్రుడ్డికన్ననరాదు గొట్టునేయు

తే. వెట్టి యనరాదు పైఁబడి వెక్కిరించు
గామి డనరాదు మొగమున గంటువెట్టు
పెంకి యనరాదు వట్టిగుంపెనలునేయు
ముద్ది యనరాదు గ్రుద్దు నయ్యెద్దుమొద్దు. 21

క. గడెతడవు వేసటలచే
సుడివడ కటు తనదు ప్రాతసుద్దులు విన్నక్
వడినిచ్చు నొక్కపుచ్చిన
యడగొంటుం బడుకక్రిందియాకులు రెండున్. 22

సీ. రమనేలినట్టి గురస్తునందు రదేమొ
నేలమిన్నులు గొల్వ నేర్చుటరుదె
మేనకాంగననంటుకాని మెత్తు రదేమొ
సృష్టికిఁ బ్రతిసృష్టి సేయుటరుదె
కడవఁబుట్టినవానిఁ గడునుతింతు రదేమొ
పాథోధిపుక్కిటఁబట్టుటరుదె
లంకఁగాల్చినవాని బింక మెంతురదేమొ
హెచ్చుమందులకొండఁ దెచ్చుటరుదె
తే. యనుచు మదితప్పితప్పి నీళ్లానివూని
తోడిముదుసళ్లఁ బెక్కండ్రఁగూడఁ బెట్టి
పట్టి తలనొవ్వ రవ్వగాఁ బవలురేలు
వట్టిపగ్గెలు ప్రేలు నవ్వారజరఠ. 23

క. అది నెమ్మదివదలని చల
మొదవఁగఁ దనసుతకుఁ బ్రౌఢి యొకనిద్దురకుం
పదివేలమాడ లీయక
కదియఁగ నీదెట్టి విటశిఖామణినైనన్. 24

క. ఆకామసేననవబి
బ్బోకము గనుఁగొనుట మదనభూతావేశ
వ్యాకులితమానసాంబుజుఁ
డై కుందుచు సోమదత్తుఁ డతివిరహమునన్. 25

క. అక్కలికి కొనఁగవలసిన
రొక్కము పురహరుఁడు దానరూపము రతిగాఁ
జక్కరవిలుతుఁడు వెఱపు
న్మొక్కలితన మెపుడుఁ దన్ను ముంపఁగ నుండెన్. 26

ఉ. అంతటనొక్కనాఁ డతఁడొయారముమీఱఁగఁ గామసేననే
కాంతమునందుఁ జేరి మనసారఁగఁ బుక్కిటిపీఁడె మిచ్చి గి
ల్గింత లెసంగు కోఁగిటి బిగింపుల నింపులనింపు పారువా
వింతరొదల్తుదంబునొదవించునటుల్కలఁగాంచి వేడుకన్. 27

చ తనచెలికానితోఁ బసిఁడిదార్పక యేనల కామసేనతో
నెనసితి నిన్న నంచు వచియించిన నాతఁడు దానియింటికిఁ
జని మది నిల్పఁజాలక ప్రసంగవశంబున సోమదత్తుఁ డా
డినవచనంబు లెల్లఁ బ్రకటించినచో వెలముద్ది యుగ్రయై.

క. ఏ నెఱుఁగకుండ నాసుత
తో నెనయుట యొట్టు లిట్టిదుడుకులు గలవే
కానీ రొక్కం బీయక
పోనో చూచెదము తనప్రభుత్వం బనుచున్. 29

సీ. శ్లేష్మంబు కుత్తుకఁ బిట్టుబుట్టున కట్టు
కట్టను దగ్గు లగ్గలముఁగాఁగఁ
జన్నులు తలఁగడ సంచులవలె వెల్లి
పయ్యెద మీఁద జంపాల లూఁగ
బీదనరాలతోఁ బెరుఁగువాఁగడుపులో
బల్ల నల్గడలందుఁ దుల్లిపడఁగ

బుగ్గలాహిరిమూటఁ బొడము వాసనతోడి
కంకినోటను జొంగ యంకురింపఁ

తే. దిరుకొళములోనఁబడిన క్రోఁతియనుబోలె
వడఁకుకొంచును నెపుట నెవ్వారిఁ గన్న
గుడ్లు మిడికించుచును గుడ్లగూబ రీతి
వేగఁ దనయిల్లు వెడలె నావృద్ధవేశ్య. 30

తే. అంతలోననె శాలివాహను దివాణ
మునకు నేగుటకై బంధుజనులు గొలువ
వచ్చునలసోమదత్తు నవ్వారవనిత
జనని వీక్షించి సందడి జడియ కరిగి. 31

తే. వెట్టి నీరానుకతమున వెడలునట్టి
చొక్కుబోఁదట్టి యొకకన్ను వెక్కఁబెట్టి
దడిగఱవఁబోవు వేసిచందమునఁ బట్టి
పరుసమెచ్చఁగ నూరుజప్రముఖుఁ బలికె. 32

శా. అయ్యా యల్లుఁడ యొంతపెద్దతికమయ్యా నిచ్చిమాటాడనీ
వియ్యంజాలని సెట్టివా నెనరులే దీపట్ల నిచ్చిన నీ, వియ్యా
లందతీ కేదిదిక్కు మతీ నీ వెన్నెంటనేవచ్చు మా,యయ్య
చ్చెప్పరె నీకు మాకుఁ దగవీయదాయమే కంటివో. 33

క. నలుగురిలో ని ట్లాపని
పలుకఁగఁ దగదైన వెట్టిపట్టినకతనం
దెలిపెద నీకే రోసము
గలిగిన బ్రతికితిమి మంచికార్యం బిదియున్. 34

క. ఇయ్యెడఁ గలిగిన రోవెల
యియ్యక నాకెఱుక లేక యిటు నే నింటం
దయ్యమువలె నుండఁగ మా
తొయ్యలితో నెట్లు కూడితో నే నెఱుఁగన్. 35

క. పైఁడేమి భ్రాఁతి యిచిగో
నేఁ డిచ్చెదు మ్రుచ్చు వగల నెలఁత రమింపం
బోఁడిమి చెడదే మఱే బురి
కాఁడవుఁ దగ కొదవలే జగంబు లెఱుంగున్ 36

తే. నిన్ను నే నన్ను మొఱఁగి నాచిన్న దాని
నక్కటా యోడరేవున నమ్మికొందు
వేమిటికొ జాఱవిడిచితి వింతెకాని
యంత దబ్బఱకాఁడ వీవౌదొ కావొ. 37

తే. మంచిమణులకు వెలఁ బొసఁగించువేళ
పెచ్చు వెలలకు సొమ్ముచేయించు చోట
నగరి జాలెలు నీయింట నిగిడియున్న
వింత మాకేల మారొక్క మిచ్చిపొమ్ము. 38

క. అన సోమదత్తుఁ డద్భుత
మున నచ్చట నిల్చి వెఱ్ఱిముద్దియ కలలో
నెనసితి నీదు తనూభవ
ననుపమరతి నింతెకాని యన్యమెఱుంగన్. 39

తే. అనిన నమ్ముద్ది మంచి దప్పైన నేమి
నాతనూభవవలన ననంగసౌఖ్య
మబ్బెఁగద నీకు నిదియు లేదన్న నందు
వర్థ మిప్పించి యవ్వల నడుగువెట్టు. 40

క. అని రట్టుసేయ నచ్చుటి
జనములు సొమ్మాయకునికి చనదని వగదెం
చినదాని దోడుకొనిపో
యె నతం డింటికిని రొక్క మిచ్చెద నంచున్. 41

క. చని ధూర్తచకోరమునకుఁ
దనవృత్తాంతంబుఁ దెలుపఁ దత్కారము న
వ్వి నిజంబుగఁ గెలిపించెద
నిను వెఱవకు మనియె వైశ్యనీరజగంధీ. 42

క. ఆవైశ్యునిఁ దత్కారం
బేవిధి గెలిపింప వలయు నెఱిఁగింపఁగదే
నీవే జాణ వటన్నన్
భావించుచుఁ జిలుకతోఁ బ్రభావతి పలికెన్. 43

క. ఏలాగున గెలిపించెనొ
బాళిమెయిం బ్రహ్మలోకపర్యంతము నే
నాలోచన యొనరించితిఁ
జాలదు నాహృదయ మిది నిజంబుగఁ దెలియన్. 44

వ. అనిన విని యవ్విహంగమపుంగవం బనంతరకథావిధానం బిట్లని తెలుపం దొడంగె నవ్విధంబున నాధూర్తచకోరంబు దత్ప్రతిజ్ఞం బైనవిత్తంబు సోమదత్తుని చేత మూటగట్టించి దానికిం గట్టెదుర నొక్కనిలువుటద్దంబుఁ బెట్టించి పెద్ద లతో నవ్వెలముద్దిం బిలిపించి దర్పణప్రతిబింబితార్థంబుఁ గైకొనుమని పలికిన నచ్చటివారును స్వప్నదృష్టంబునకు నిదియె సమానంబని నిర్ణయింప నప్పణ్యవృద్ధయు నగణ్య

లజ్జానమ్రవదనయై సదనంబునకుం జనియెనని పల్కునవసరం
బునం బ్రభాతం బగుటయు. 45

క. అంతిపురంబున కరిగి ది
నాంతమున న్నృపతిఁ జేరి సఁగెడుతమితోఁ
జెంతకు వచ్చినకోమటి
యింతింగని చిలుకరాయఁ డిట్లని పలికెన్ 46

క. రమణీ యాధూర్తచతో
రముకథ యిఁకఁ గొంత కలదు రాజవియోగ
భ్రమమడఁచి తెచ్చికోల్మె
య్యము తోడుతనైన వినుమటంచుం బలికెన్. 47

క. ఆగతి నింటికిఁ జనియా
బోగము ముసలాపె యాత్మపుత్రికతోనా
జాగెల్ల దెలిపి పరిభవ
మొగంబున మదికి ఖేద మొదవఁగ నంతన్. 48

సీ. పుట్టలమ్మ యటన్నఁబో యెంతలేదను
సందివీరుల టన్ను జాముగొణుగు
నెక్కలమ్మ యటన్ను నొక్కటికొదవను
బోతురాజులటన్ను బూతు నుడువు
ధర్మరాజు లటన్ను దబ్బఱలే లిట్టుఁ
గంబమయ్య యటన్నఁ గ్రాసి యుమియు
గ్రామగంగ యటన్నఁ గాదామరో యను
దేవాదులన్ను గద్దించి చూచు

తే. నిన్ను దేవళ్లఁ గొలిచి నేనేమిగంటి
పోయి పచ్చని పులుగాసిపులుఁగుచేత

మోసపోయితి ననికుందు మొనయుఖేద
మారట మొనర్ప విసివి యయ్యారిబసివి. 49

సీ. నట్టింట దేవళ్లుపెట్టుఁ బెట్టినతిన్నెఁ
గొట్టించి వెసఁ బండిగూడు చేసె
మెడనున్న పాదాలు విడిచి యెవ్వరిఁగన్న
మొరుగుతలారికి ముర్రవు చేసె
బానలో దాఁచిన పట్టుపుట్టము చించి
పాదుగుడు కోళ్లకుఁ బొత్తిచేసె
దేవాదుల కడెంబు దిగిచి కమ్మతగాని
పట్టికానికి మొలకట్టుచేసెఁ

తే. గాటిజేనికి మీఁదుగాఁ గట్టి యున్న
గట్టివరహాని వరహానిగాఁగఁ జూడఁ
కాడఁబోఁగూడ కొక్కమాటాడకుండ
గుండనికి రంగుబంగారు గోరుసేసె. 50

తే. అంతఁ దత్పుత్రి కీరమా యంతచేసె
దాని నంజుడు దినకున్న నేను సాని
కూతురనె యంచుఁ దల్లిని గుస్తరించి
మఱియు నవ్వార్త యూరెల్ల మఱవనిచ్చి. 51

క. వలసిన సతికే చిన్నెలు
గలవో యచ్చిన్నె లెల్లఁ గనుపించుచు న
వ్వెలవెలఁది సోమదత్తుని
వలకు న్లోఁజేసి మేలువానిం జేసెన్. 52

తే. చేసి యొకనాఁడు మీయింటి చిలుక కతలు
చెప్పనందురు నామాట చిన్నఁబుచ్చు

కిపుడె తెప్పించరా దాని యెడను గలుగు
పాలుపు గనుఁగొని మరల నంపుదము గాని. 53

చ. అనవిని సోమదత్తుఁడు నిజాప్తులఁ బంచిన వారు దెచ్చినం
గనుఁగొని కామసేనయు వికాసపు మాటలుగా వచించి యొం
దును సరిలేక మించు నలధూర్త చకోరశుకాగ్రగణ్యముం
దనగృహసీమ మంచుకొని దబ్బఱ నెయ్యము నిబ్బరంబుగన్.

తే. కొన్ని దినములు చన రోషకుటిలహృదయ
వనజయై దీని మాంసంబు వండుమనుచుఁ
బిలుక నెవ్వరుఁ గనకుండఁ జేతికొసఁగ
బోనక త్తియ వెస పాకభూమి కరిగె. 55

మ. అపుడాధూర్తచకోరకీరవర మయ్యాపన్మహాంభోధి యే
నిపుణత్వంబున నీఁదఁగావలయు నీనేర్పెల్ల శోభిల్లఁగాఁ
జెపుమా చూతమటంచుఁ బల్కఁ దెలియం జింతింపఁగా నవ్వి
వైశ్యపయోజాస్యకుఁ జిల్క తక్కిన కథాంశం బిట్లు
తెల్పెం దగన్. 56

క. ఆరీతిఁ బాకగేహముఁ
జేరిన యావంటలక్క చిలుకం దఱుగం
గోరి పచనక్రియాచిం
తారతితో నీలకత్తి నలుగడ నెమకన్. 57

ఉ అత్తఱిఁ దాని జూచి శుక మంగన యెంతటిపుణ్యమూర్తివో
బత్తిజనింప నాదుచెఱఁ బాపెఁదఁ గావున నిన్నువంటి య
త్యుత్తమకేను నేర్పెడు ప్రయోజన మున్న దె యైన నామనం
బుత్తలమందె నీకిటులయో జరయింతటి పాటొనర్చెనే. 58

క. ఏను త్రికాలం బెఱుఁగుదు
మానిని పదినాళ్లలో సమంచితరేఖా
నూనవయి నిండు జవ్వన
మూనంగా నీకు హేతు వున్నది సుమ్మీ. 59

వ. ఇంత యెఱింగిన నీకీయపాయంబుఁ దప్పించుకొనరాదే యని యంటివేని యలంఘనీయంబగు విధివిధానం బిట్టి దని నిశ్చయించి యున్నదాన నది యట్లుండె నవయౌవనాపాదకంబగు నొక్కమంత్రంబు నా కభ్యాసం బైయుండు; నది నాతోడనె పోయెడుం గదా యను విచారంబు తీరకునికి నీకు నుపదేశించెద దానివలన నీకుఁ బ్రాయంబు వొడముట కడుగనేల నీవిచ్చినవారికిం గలదు కాలయాపనంబు సేయక యిచ్చోట గోమయంబున నలికి మ్రుగ్గువెట్టు మనుటయు నావృద్ధ సంభ్రమాశ్చర్యానురుద్ధయై యచ్చిలుకఁ జేని నచ్చట నునిచి తదుక్త ప్రయోజనంబులకుం బోయిన. 60

క. ఆధూర్త చకోరము గరు
దాదృక్పటపటనినాద మడరం బరదు
స్నాథంబై వరమానా
బాధత్వర మెఱయఁగా నభంబున కెగిరెన్. 61

తే. ఎగిరి చెంగట నీశానగృహములోనఁ
గూళ్లుపెట్టిన చిలుకలఁ గూఁకొనియె
దానిఁ గానక భయమంది బోనక త్రెళ్లి
కార్కవాకవపాకపాకం బొనర్చె. 62

క. ఆకామసేన మదిఁ జిం
తాకలుషత మాని సోమదత్తునితో నే

లేకున్నతఱి బిడాలం
బాకీరముఁ బట్టి చంపె ననుచుం బొంకెన్. 63

క. అటుకనుక నేర్పుగలిగినఁ
గుటిలాలక నేఁడు నీవు కోరినపనికే
గుట తగు లేకుండినచో
నిటనుండియె మరలు మని శుకేంద్రుఁడు పలికెన్. 64

తే. అంతలోనన యరుణోదయంబు మించ
నాప్రభావతి యంతగిపురాంతరమున
కరిగి యానాఁటి రేయి భూవరునిఁ జేర
నేగుచోఁ జిల్క యక్కల్కి కిట్లు లనియె. 65

తే. అతివ ధూర్తచకోరశుకానతంస
మంతఁ చేసినఁ గామనేనాంబుజాత
గంధిఁ జెఱుతు నటంచుఁ గంకణము గట్టి
నెట్లు చెఱుపంగవలయు నీవెఱుఁగఁ జెపుమ. 66

క. అని పలికి తెలియ నేరని
వనితామణిఁ జూచు కీరవల్లభుఁ డది దా
వినిపింపఁ దొడఁగె ననితర
జనితర సంస్తవ్యవచన సంభావ్యముగన్. 67

క. ఆరీతిఁ దలఁచి ధూర్త చ
కోరము తత్క్రియకు వేళఁ గోరుచు నుండఁ
మారునిచెలిఁ జెనకెడు నొ
య్యారముగల కామసేన యంతటిభక్తిన్. 68

క. ఒకనాఁడు కోవెలకు నే
గి కపర్దికి మ్రొక్క గర్భగృహమునఁ దన్మూ

ర్తికి వెనుక డాగికొని యూ
శుక మిట్లని పలికెఁ దద్వచోగతిగాఁగన్. 69

ఉ. మెచ్చితి నీదు భక్తికి సమిద్ధవిశుద్ధకళాభివృద్ధికిఁ
దచ్చనగాదు నాపలుకు దప్పదు చొప్పడుఁ గాయసిద్ధి యే
నిచ్చెద నీవుఁ దల్లియు మఱెవ్వరితో నెఱిఁగింపఁ బోక యీ
వచ్చుసరోజశాత్రవుని వారమునాఁ డిటు రండువేడుకన్. 70

క. తొలునాఁడు బోడలై ని
శ్చలభక్తిం జోగులకును జంగాలకు మీ
యిలు చూఱవిడిచి యిటురా
వలయుఁ వైష్ణవుల కొసఁగవల దేమైనన్. 71

క. వారు శివద్రోహులు గద
యీరసమున శైవమతము హెచ్చుఁగరా దం
చేరీతినైనఁ జెఱుతురు
నారీమణి వారిమాట నమ్ముకు మింకన్. 72

క. అని పల్కఁ నాల్గుదిక్కులు
గనుఁగొని శంకరునిమాటగా నమ్మి కృపా
వసనిధి హార త్రిభువనపా
వన ధీరస్వాంత యనుచు వర్ణించి వెసన్. 73

క. గుడివెడలి వైష్ణవులు గను
పడకుండఁగఁ జెలుల నరిగ పట్టుమటంచుం
బడఁతి తన యింటికడకుఁ
వడిఁజని నిజజననిఁ బిలిచి నగుమొగమలరన్. 74

క హరుఁ డానతిచ్చినాఁ డె
వ్వరితోఁ జెప్పకుము సోమవారమునాఁ డి

ర్వ్వరకు నెలప్రాయ మిచ్చుం
జరయు స్మృతిలేదు సంతసం బయ్యెఁగదా. 75

చ. అన విని వృద్ధవైశ్య ఫులకాన్వితయై నవయౌవనంబు నే
నెనసితినేని యీపడుకటిల్లు మదీయము నీవు వేఱె యిం
టను బవళింపుమన్న జగడాలకు రాకుమె యీర నీవునే
నునుగడియింపఁ జొచ్చినఁ దనూభవ గోడలుపైఁడిసేయమే.

సీ. ఇప్పుడే తెచ్చి నీ కిచ్చెదఁగాని యీ
తళుకుఁగమ్మలు నేనె తాల్చికొందు
నృపులచేఁ దెచ్చి నీకిచ్చెదఁగాని నీ
పెద్దముక్కఱనేనె పెట్టికొందు
నృపునిచేఁ దెచ్చి నీకిచ్చెదఁగాని నీ
బొగడలజోడు నేఁ బూన్చికొందు
నెటులైనఁ దెచ్చి నీకిచ్చెదఁగాని నీ
మట్టెలు నేఁగాళ్లఁ బెట్టికొందు
తే. నోర నీవు గడించిన వనుచు నాకొ
సంగకుండిన మఱి నేను సంతరించు
సొమ్ము మీఁదట నీకియఁ జూడు నాప్ర
తాప మని పల్క యుత్సాహచాపలమున. 77

సీ. కుఱుచ నెరు ల్దువ్వికొని కొప్పు సవరించుఁ
బరువెత్తి కాటుక బరిణవెదకు
సొంపుతో నద్దంబుఁ జూచి పండ్లిగిలించుఁ
బడఁబోవుచును ముద్దునడలు నడచు
గోరంబుగా సారె గుంటకన్నులు ద్రిప్పుఁ
జూపఱ నగు నోరచూపుఁ జూచు

గరిడి కేగెదనంచుఁ గాసె దాల్పఁగఁ బోవు
బాకినో రెగనె త్తి పాటపాడు
తే. నింటి కెవ్వారు వచ్చిన నెనయుఁ దనకు
నదిగొఁ బైఁడీయ వచ్చి రటంచు లేని
బింక మెక్కించుకొని సారె బిగియునపుడె
ప్రాయ మేతెంచె నంచు నప్పణ్యవృద్ధ. 78

తే. ఇప్పు డెట్లున్న దాన మీరేల చెప్ప
రాఁర లెస్సాయె నని యొద్దివారిఁ దిట్టు
గుంపుగొని చూచువారలఁ గొట్టఁబూను
వెరఁగుపడి యింటిబిడ్డల వెక్కిరించు. 79

వ. ఇవ్విధంబున బహుప్రకారదుర్వికారంబులు మీఱుగుమారిం జేరి. 80

క. ఏమో తెలుపఁగ వచ్చితి
భామా యీలోన మఱపుపాటిల్లెఁ గదే
యేమీ మఱవక తనకు
న్నేమంబును బ్రాయమిచ్చు శివుఁ డుండంగన్. 81

క. గడువీలో మన మేగతి
నడువన్వలె నేమిచెప్పినాఁడు శివుఁడు నీ
వడిగితివొ లేదొ తెలియం
బడుచువుగద నీకుఁ దెలియఁబడ దింతైనన్. 82

తే పడుచవే గాకయుండినఁ బ్రాయ మిపుడె
యిమ్మనఁగ రాదె సోమవార మ్మటంచు
గడు వొకటియేల యింతలోఁ గాల మేమొ
దేశ మేమొ కదా యంచుఁ దెలియునటవె. 83

క. అనిన విని కామసేనా
వనజానన విన్నయట్టి వచనములెల్లన్
వినిపించిన నేమేమీ
యని యమ్ముదిజంత చింత యాకులపఱుపన్. 84

క. బ్రదుకెల్లఁ జక్కనగునని
మదినమ్మితిఁ గూఁతురా ప్రమాదమురాదే
తుది నిల్లు చూఱవిడిచిన
నిదియేమో మీఁదికార్య మెవ్వఁ డెఱుంగున్. 85

తే. ఆశపడి బోడనైన నేనగుదుఁగాని
యింటిసొమ్మొక్కకాసైన నీయ నొకని
కొల్ల నే జవ్వనంబు మొట్టో యిదెట్లు
తగదు నీమాట నే వినుదానఁ గాను. 86

క. అనఁ గామసేన యంతటి
పనిరాదమ్మ కుముదబాంధవధరుఁ డా
డినమాటకుఁ దప్పటవే
యని సమ్మతిపఱిచి నిర్భరాహ్లాదమునన్. 87

క. త్యాగధ్వజ మెత్తించి స
మాగతయాచకుల కీశ్వరార్పణ మనుచున్
భోగముచెలి ధనమెల్లం
బ్రోగులుగా నొసఁగె సకలము న్వినుతింపన్. 88

సీ. పట్టెనామంబుఁ గీడ్పఱిచి సూతనవిభూ
తిని ద్రిపుండ్రంబులు దీర్పవచ్చు
ద్వయము పోఁబెట్టి శైవపురాణపద్యపా
ఠికల వేమాఱుఁ బఠింపవచ్చు

వనమాలికలు పాఱువైచి రుద్రాక్షపూ
సలపేరు లఱుత నెఱ్ఱులుపవచ్చు
విష్ణుసంకీర్తన విడిచి శంకర హర
శబ్దము లుచ్చరించంగవచ్చుఁ
తే. గాని భుజములు కాయలు గాచి యున్న
తప్తముద్రలు మఱుపెట్టుదరమె యనుచు
వైష్ణవు లభావవై రాగ్యవైభవంబుఁ
బొంద నది శైవుల కొసంగె భూరిధనము. 89

వ. ఇవ్విధంబుగా నిజాంశుకావశిష్టంబుగా గృహప్రముఖంబు
లగుధనంబులు సకలభూషణంబులును ద్యాగంబుగావించి
యమ్మించుఁబోఁడి జననీయుతంబుగాఁ బ్రతీక్షించుచు నయ్యిం
దువాసరంబు ప్రసన్నం బగుటయు. 90

చ. తిరుపతికొప్పు లందముగఁ దీర్చినబూడిదబొట్లు మంచి వే
ర్పఱిచిన మించునట్టి రుదురక్కల పేరులుఁ గావికోకలుఁ
హరశివశబ్దము ల్దగ మృగాంకకళాధరుగేహసీమకే
గిరి గుడిమేళము ల్పొదలఁ గిన్నరకంఠియుఁ దానితల్లియున్.

క. చని భావజారి సేవిం
చి నిజంబగుభక్తి నొంది చెంత వసింపం
గనుఁగొన వచ్చిరి బహుయో
జనదూరమునందుఁ గల్గు జనసంఘంబుల్. 92

తే. ఇవ్విధంబున భూజనులెల్లఁ జూడఁ
బ్రొద్దుకైవ్రాలుదాఁక నప్పాలఁతుఁ లుండి
యే మెయి సర్వేశ్వరుం డిట్లు తామసించె
ననుచుఁ జింతించుచున్న యయ్యవసరమున. 93

తే. గోపురముమీఁద ధూర్తచకోరకీర
మెక్కి ప్రజలార మీకేల తిక్కపట్టె
వీరిబగిసికి మఱే గారవించి హరుఁడు
కాయసిద్ధి యొసంగునే కల్ల గాక. 94

క. అని వారు తన్నుఁ దునుమం
బనుచుటయును వారికొంప చెఱచుటకై దే
వుని వెనుకనుండి తా నా
డినమాటకు వార లచ్చటికి వచ్చుటయున్. 95

క వినిపించిన నింతేనా
యని యందఱు నవ్వ లజ్జ నానతముఖులై
చని రవ్వేశ్యలు తచ్చుక
మునకుం గలనేర్పు నీకుఁ బొసఁగ న్వలయున్. 96

క. అనినఁ బ్రభావతి మది మిం
చిన వెఱఁగున నిన్నువంటి చిలుకలనేర్పు
ల్గననగునె యనుచు వేగుట
గనుఁగొని వెసఁ జనియెఁ గేళికాగృహమునకున్. 97

క. ఆనాఁటిరేయి బాళి
న్భానాయకమౌళిఁ జేరఁబోయెడుతఱిన
మ్లానాయతాక్షిఁ జూచిప్ర
సూనాంబకతురగ మతులసూక్తిస్ఫురణన్. 98

క. వేసారక మద్వచనసు
ధాసారము మెచ్చనీకె తగుఁగావున నీ
వీసారి యొక్కకథ విను
మాసారిజయస్తనద్వయా యని పలికెన్. 99

పదునెనిమిదవకథ.

క. కల దభ్రంకషకేతన
చలదభ్రంబైన నైమిశం బనుపుర ము
జ్జ్వలవిభ్రమపరిపూరిత
కలశుభ్రకరాననానికాయం బగుచున్. 100

క. రజకుఁ డొకఁ డప్పురంబునఁ
బ్రజ మెచ్చఁ దనర్చు వీరబంధుం డనఁగా
నిజవంశోచితధర్మ
ధ్వజమై తగుపాటి వైభవం బలరంగన్. 101

మ. బహిరభ్యంచితరాసభోత్కరముభౌభౌరావభాక్కుక్కురం
బహరీశోదయకాలధౌతవసనాయాతాచ్యుతాశీర్వచో
బహుళం బాయతకుంభకంబు గిరికాబాథార్థమార్జాలమై
గృహమొప్పున్ద్విజకాగ్రగణ్యునకు దూరీభూతదారిద్ర్యమై.

ఉ. వేళమె కోడికూఁత యగువేళలఁ జల్లి భుజించి బండ్లు గం
గాళము కూడునీరుచవుకారముఁదే విడియంపుఁ జొక్కుతో
మైలల మోపు వీఁపున నమర్చిన రేవుగుఱాని నెక్కి వ
య్యాళిగఁ బోవు వాఁడు విమలాపతటాకసమీపభూమికిన్.

క. ఆవీరబంధువునకు
న్భావజభుజవిజయసాధనం బగునిల్లా
లై వెలయు నొక్కకోమలి
లావణ్యవరేణ్య యై కళావతి యనఁగన్. 104

చ. మినమిన లీను మేను నెఱిమించుల కొంచెపుటంచుఁగమ్ములుం
గొనఁబగుముద్దుమోమునసమకొన్న మెఱుంగులకట్లదండయుం
గనుఁగవఁ గల్గుతేటి యొడికంబును సందికడెంబు మించ న
వ్వనిత యువాంతరంగమృగవాగురయై మెలఁగుం గృహంబు
నన్. 105

తే ఆకళావతి నిజనాయకాల్పరతుల
నీగి మారవికారంబు హృదయ మన్య
పురుషసంభోగవాంఛతోఁ బొందుఁజేయఁ
దద్వశంవదయై నితాంతంబు మెలఁగు. 106

క. వెలవెట్టి వేఱుకైకొన
వలదే కద యింటఁ బొరవనితలచీర
ల్లలుగఁగ నందులలోపల
వలసిన యటువంటి వింతవన్నెలు చూపున్. 107

మ ఘటసమ్మార్జనగీతరాసభచయప్రక్ష్వేనశబ్దంబులో
క్కుట నోర న్వెడలం బరున్న సతిసింగారంబు వీక్షించి నీ
విటు నిద్రింపు మటంచు లేచి చన నయ్యబ్జాక్షి యవ్వేళనూ
రట చేయు న్మదనాస్త్రకోటులకు జారక్రీడలం బ్రోడయై 108

చ తన సరిచాకెత ల్తనకు దాపుగ వారలకెల్లఁ దాను గుం
కెనలు వహించుకొంచు నెఱికెక్కులు నిండు విడెంపు
చొక్కులు, న్మనసుఁ గరంచు నేర్పువగమాటలు నేరని
తప్పపాటలుం, గనఁబడ నవ్వధూటి పతికన్నులు మూసి
చరించు నిచ్చలున్. 109

క. సొగసుఁ గని దాని పెనిమిటి
మగటిమి యెఱిఁగియును మాటిమాటికి నకటా

సిగవోయినఁ బోనిమ్మని
తగులుదు రుపనాథులాసుధాకరవదనన్. 110

సీ. మిహిరావలోకన మేటికి వీక్షణా
యాసదుర్దమదోష మడఁపకున్న
మృత్తికాస్నాన మేమిటికిఁ దదీయదే
హప్పృష్టికలుషాల నడఁపకున్నఁ
బమిపంచగవ్య మేపనికిఁ దదీయాధ
రాస్వాదనైర్మల్య మడఁపకున్న
వేలిమి యది యేల వింతఁగా దీనితో
భోగించు పాపంబు పోకయున్నఁ

తే. జటులగాయత్రి యేల తత్సంగమాది
నాంతమపహృతదోషంబు నడఁపకున్న
నిన్నియును నేటికని రజకేందువదన
వేదవిప్రులు తలఁతురు విదితముగను. 111

క. ఈరీతి మెలఁగుదాని యొ
యారమునఁ గనియొక్కఁ డాద్రుఁ డధ్వగుఁడు మహో
దారుఁడు చారణుఁ డనియె
వేరునఁ దగువాఁడు మదనభీతాత్మకుఁ డై. 112

క. చోరుని బుద్ధిది యైన
న్నారం బింటికడఁ దెలియఁ జని చూచెదఁగా
కీరమణి దారి యని యా
చారణుఁ డరిగెం దదీయసదనంబునకున్. 113

మ. చని కాంచెం గుసుమాక్షతంబు సదనాంచత్పానపాత్రంబు
భా,సినిజాసన్నసమున్న తాసనతదాసీనైకవృద్ధాక మ

స్థిన రాష్ట్రోదక రాతిసౌరభము మధ్యేకుండవిన్యస్త మ
గ్రనిచోదత్పరిమాణభాజనము నౌ కాదంబరీకుంభమున్.

వ. కనుఁగొని నితాంతోదకంబును నిస్తులంబు నగుట శా స్త్రో
యమతంబువారును బెద్దలమఱు.గున మెలంగు కురంగ
నయన లరుగుదేఱు దగిన మదిరామందిరం బని డెందం
బునం దలంచి నిజమనోవంచనాచుంచుచంచలలోచనాగ
మనంబుఁ గోరుచు నతఁడందుఁ బ్రచ్ఛన్నవేషంబున నుండె.

క. సివసత్తులును దలారులు
బవనీలు న్మతియు నాటపాటలవారుం
జవులు సుతించుచు మదిరా
సవముం గొని యొక్కఁ డొకఁడె జరగినపిదపన్. 116

సీ ఇంటివా రెవ్వరో యెందు గాన మటంచు
నదిగొ కూర్చున్న దాయమ్మ యనుచు
నమ్మిక తాను గానక వచ్చితి నటంచు
నిది యెవ్వరుండెడి యిల్లటంచు
నంగడి కరుగుచో నరుదెంచితి నటంచు
వచ్చి జామయ్యెఁ బోవలయునంచు
నరిది బిడ్డలకు మందడుగవచ్చితి నంచు
నే నందులకు వచ్చినా నటంచుఁ

తే. జేరి రవ్వేళఁ దమమునిచెఱఁగులందుఁ
గాసు దుడ్డును బంగారుపూస వెండి
తునక మొదలింటి చిఱువాఁడు గొనినదెల్లఁ
గొనుచు మగనాండ్రు తమకెల్ల గుట్టు మెఱయ. 117

తే. అట్టు లరుదెంచి తక్కువ యనుటగాని
దోసమాడుదురా యని యాసవంబు
మంచి దని యల్లవృద్ధ వర్ణించి లేఖ
లూసఁగి క్రోలిరి మైరేయ మోపిసట్లు. 118

చ. కనుఁగవదోరగల్లుల వికారపుఁ జూపుల కోపు లానుతో
డనె దళమెక్కు నాలుక తడంబడుమాటల పచ్చితేఱు మో
మునఁ బనిలేనినవ్వుల సముజ్జ్వలచంద్రిక లామతింప న
వ్వనరుహలోచన ల్సివము వచ్చినయందముఁ జూపి
రందఱున్. 119

తే. ఒకతె వృద్ధకు మధుమూల్య మొసఁగు టరయ
లేక కొమ్మని మఱియొక్కరూక యొసఁగె
నొకతె గ్రోలియు మైరేయ మొల్ల లెక్క
మరల నిమ్మని దాని వేమరునుగనలె. 120

సీ. కసినికోఁతలు గోసి గారింతు రని బూతు
తెలియఁగా వదినెలఁ దిట్టువారుఁ
బురిఁ బాసి వేఱు కాఁపురము సేయుద మన్న
వినఁ డని పతి దూఱి వనరువారుఁ
గడుపార మగనికే గంజిపోయ దటంచు
నత్త దుర్గుణ మెంచి యఱచువారుఁ
దా నెవ్వతెయొ నన్నుఁ దఱిమి యీడ్వ నటంచుఁ
దోడికోడలిఁ జెడనాడువారుఁ

తే. గేరి యొకకొంద ఱాత్మల మీఱినట్టి
మాట లెల్లను మధుమదోన్మాదగరిమ

నలుక మెఱయంగ లక్ష్యసంప్రాప్తవీక్ష
ణాబ్జముల హాసవిన్యాస మమర మఱియు. 121

సీ. మగని నిద్దురపుచ్చి మఱవచ్చెద విచార
మడఁచి యింటికి నేగు మనియె నొకతె
నినుజూడఁగా నిఁకే నిలువలే నొకసారి
యటుచేరి నిల్వరా యనియె నొకతె
యమ్మ నేఁజెల్ల సయ్యాట మొందాఁక నే
నరిగెద విడువరా యనియె నొకతె
బతిమాలి నేనె పైఁబడు టింతియే కాని
యాలిపై దయచూడవనియె నొకతె
తే య త్తవాకట్టుమంత్రంబు లడిగె నొకతె
విభుని జోకొట్టుమందులు వేఁడె నొకతె
మధువుచొక్కునఁ దేలి యామగువలందు
జారసాన్నిధ్య మపుడు సాఁకొత్కరింప. 122

క. ఈలాగున నాలాగున
లీలాలోలలగు నచటి లేమలతోఁ ద
త్కాళిం దగిలిన రజక వి
శాలేక్షణ వగలు గాంచి చారణుఁ డాత్మన్. 123

క. ఇది దాట్లమారి యగునని
పదపడి మఱునాఁడె యొంటిపాటున మేఘో
లూదవింపఁ దాపి యింటం
దుదగానని ప్రేమ దానితో రమియించెన్. 124

క. వింత లగు లాలనమ్ములు
సంతస మెసఁగించి మించు చారణరజనీ

కాంతునిసన్నిధి నపుడ
కాంతామణి మనసు చంద్రకాంతం బయ్యెన్. 125

తే. అంత నయ్యింతి తప్పక యతనిఁ జూచి
యెంతనెఱజాణయో కాన నిట్టివాని
వీనిఁ బోనీయరా దని మేనుమేను
నెనయఁ గూర్చుండి వానితో నిట్టు లనియె. 126

క. మగవాని నమ్మవచ్చునె
యగపడి తనకార్య మైనయందాఁక విరా
లిగదింతు రంత నెక్కడి
జగజోలి యటంచు నెరసి చనఁ జూతురుగా. 127

క. ఆఁటది వలచుట యరుదే
నాఁట న్మఱి వలచెనేని నాథుని బెనుపో
రాట మొనర్చినఁ గోసిన
గాటం బగుఁగాని యెడయఁగా లేదు చుమీ. 128

ఉ. అంత యెఱుంగనేర్చిన విటాగ్రణివౌ దటుగాకయున్న నా
యంతటిదానిఁబూని వెలయాలివలెం బతిమాలఁ జేయదే
యింతటిలోనె మీపురికి నేగక యిచ్చటఁ గొన్ని నాళ్లు నా
చెంతనె యుండి నీవలపు చెల్లుఁబడిం గడతేర్పరా యిఁకన్. 129

క. వెచ్చమునకు లేకుండిన
నిచ్చెద దిన మొక్కమాడ యిచ్చటి మఱినా
ముచ్చటలీ వీడేర్చినఁ
దచ్చనగా దేలమూలధనముం గరమున్. 130

తే. అనుచు మేకోలుగావించి యపుడెపోయి
తనగృహంబున గూటిలోఁదలుపుమూలఁ

చిడతలో నాయకుఁడు దాఁచిపెట్టినట్టి
మూడ లర్పించి వానితోఁ గూడి మెలఁగె. 131

క. ఆవీరబంధుఁ డంతట
భూవరు వెనువెంట దండు పోవుటయు నిజే
చ్ఛావిధిఁ జారణుఁ గూడి క
ళావతి బహుభోగలీలలం దేలంగన్. 132

క. త్రోవనిటు వచ్చి వచ్చియు
నీవెలఁది న్రతులయందు నెనసినవాఁడం
బోవలయు నూరి కనుచుఁ గ
ళావతితోఁ జారణుం డలంఘ్యప్రేమన్. 133

తే. వచ్చి బహుకాల మయ్యె మావారిఁ జూడ
నూరు నేరంగవలయు నీయొద్దవాసి
పోవఁ గాళ్లాడ వీక నేమి బుద్ధి యాన
తీయవే యన్న బెగడి యయ్యిందువదన. 134

క. ఏమంటి వ్రూరి కేగెద
వా మంచిది పోక నిలువవచ్చునె పొమ్మా
నామాటకు నౌ ననఁ గా
దీమిక్కిలిమాట లేల తెలిపెద వదియున్ 135

క. కాక నామీఁది తమి నీకుఁ గలిగెనేని
నీదువెంటనె పెట్టుకపోదు గరిత
నాత్తఁ గొంకుదువేని నీవరుగు మూరు
నెనసి నీవు సుఖంబుండు మింతెచాలు. 136

చ. అనుడు నతండు మోదమున కాడెద వింతియకాక నీవెవ
చ్చినఁ గనుసన్న నీపలుకుసేయుచునుందు జనంబు మెచ్చఁగా

నిను నఱచేత నుంచుకొని నేఁ బదిమాళ్లకుఁ గొన్నతొత్తు మ
ద్వనిత కలంచెనేని పెడవాడనె వైపనె యింత యేటికిన్.

తే. అనిన నంగీకరించి యయ్యంబుజాక్షి
యపుడె పైనంబు సంజోక లమరఁ జేసి
చారణుని వెంట నింటి విచార ముడిగి
చనియెఁ దొలికోడికూత ప్రొద్దుననె లేచి. 138

వ. ఇవ్విధంబున నవ్వధూమణి యుపనాథాదీనయై యరుగునెడఁ
దృతీయదినప్రయాణంబున. 139

సీ. పరికరోత్తరయుక్తపాథేయమును సజం
బీరమై యొకనాఁటి బియ్యమున్న
యసిమిలోఁ జలువ మాయక యుండ మడఁతవె
ట్టిన చల్లడము దుప్పటీరుమాలు
నొరపుగాఁ బొలుపొందు నురగవల్లి దళంబు
పూగపూరితమైన పొరలతిత్తి
వ్రేలఁ బ్రతిక్షణార్ద్రీకృతశంఖచూ
ర్ణంబైన లోహకరండకంబుఁ

తే. గాళ్లు బిడివాళ్లు నికటమార్గప్రపాన్న
రసనము స్నేహజనితమా రాగ మమర
నృపతిచే నంపకము గాంచి యిల్లునేర
వచ్చె నాదారిఁ దన్మనోవల్లభుండు. 140

క. అపు డారజకాంగన యే
నెపమున బొంకంగనలయు నీమదిలోన
న్నుప మగని చూచి తెలియఁగ
జెపుమా చూచెదము నీదు శేముషిబలమున్. 141

క. అనినఁ బ్రభావతి శుకపతిఁ
గనుఁగొని యపు డెట్లు బొంకఁగావలె నంచు
న్ననుడిగితి వింతేకద
వినిపింపుము తెలియ నట్టివిధమని పలికెన్. 142

క. ఈకథ తెలియ నెఱుంగుదు
నాకొకపెద్దఱిక మిచ్చినం గాదనరా
దేకద యైనను వినుమని
యాకీరం బనియె ననియతాదరగరిమన్. 143

శా. ఆరీతిం బతి చేరవచ్చుటయు నయ్యబ్జాక్షి వీక్షించి చిం
తారూఢం బగుభీతి దోఁచి దృఢధైర్యస్థైర్య యై వానికిఁ
నోన్నారాడింప నశక్య మాకరణిఁ గందోయిం జలం బబ్బిము
న్నీరైపాఱఁగ నేడ్చెఁ గమ్రకలకంఠీనాదభేదంబుగన్. 144

తే. వడ్వ నింతటి యపకార్య మేమి యనుచు
దిగులుపడి నిల్చుమగని నెమ్మొగముఁ జూచి
లెస్సనచ్చితి నినుఁ బాయలేను వేగ
వచ్చెద నటంచుఁ బల్కినవాఁడవయ్య. 145

క. మఱచితివె సుమ్ము శీఘ్రము
పఱతెంచెద ననుట యడుగువాసినచో న
క్కఱవాయు ననుట నిజమని
యెఱుఁగరుగా పతులనమ్ము నిందునిభాస్యల్. 146

చ. పతిపరభూమి కేగిన నపారమనోవ్యథఁ గుందిధైర్యవి
చ్యుతి దివసంబు లెన్నుకొనుచు న్నతులుందు రెఱుంగలేఁడె
కా, యతఁ డొకవన్నెలాఁడి మొగమంటి కనుంగొనుచు

న్వీరాలిచే, సతమని నమ్మియుండు రిది సాజమేకా మగవారి
కారయన్. 147

తే. మన్న పురుషునిచెడనాడు మగువ మీఁదఁ
బోయి పులుగాసిపురువయి పుట్టుననుచు
బాఁపనమ్మలు చెప్పినపాట మేలె
యనుచు నేనుందు నిను దూఱుకొనఁగ వెఱచి. 148

తే. ఇవ్విధంబున నుండి యింకేమియందుఁ
గానికలఁ గంటి యటుమొన్నఁ గన్నయపుడె
యుగము గ్రుంగినయట్టిన నొల్లఁబోయి
నిలువఁగూడకయెన్నియెన్నికలొ పొడమె. 149

ఉ. ఆయన యొంటిగాఁడు వెలయాండ్రతగు ల్లలవాఁడు వాఁడి
మిం, బోయినచోట మాట పొఱపొచ్చెము సైఁపని రోస
గాఁడు గా, యీ యెడ నేమిపుట్టునో సహింపఁగరాదు
విచార మంచు నా,థా యిఁక నేమి యేనగరి యైనను
బోయెదనంచుఁ గ్రక్కునన్. 150

శా. చూపట్టంగలదాన నొంటిమెయి నిచ్చోఁ బోవరాదంచు
నే, నీపుణ్యాత్మునితో డమర్చుకొని యిట్లేతేరఁగాఁ ద్రోవనే
నాపాలం గలదేవుఁ డీకరణిఁ జెంత న్ని ల్వెఁగా నిన్నుఁ జే
ర్చే పెక్కండ్లు సుఖమ్మునన్మనుము నాచిత్తంబురంజిల్లఁగన్.

తే. ప్రాణనాయక మదిదోపఁ బాపమునకు
మగడ వింతియకాక నామదికిఁజూడఁ
దండ్రివైనను నీవీవ తమ్ముఁడయిన
నింక నెన్నఁటికిని నిన్ను నెడయవెఱతు. 152

మ. అను నిల్లాలిని గౌఁగిటం బొదివి నెయ్యం బార నూరార్చి
యవ్వనితం దోడ్కొని వచ్చి యందఱి నెగు ల్వారించి
తంచుం బ్రియం, బున నాచారణు వీడుకొల్పి తనగీముం
జేరె నాతఁడు కామినియుం దానును నిట్టినేర్పువలెఁ
జుమ్మీ నీకుఁ గోకస్తనీ 153

తే. అనుచుఁ గీరంబు వల్కె వైశ్యాంబుజాత
గంధి నివ్వఱఁడి యదిగాక జంత
యని ప్రమోదించి యరుణోదయంబుఁ గాంచి
యరిగె శశికాంత బద్ధశుద్ధాంతమునకు. 154

క. ఆమాపు వలపుత్రోపున
భామాపుష్పాస్త్ర భూమిపతిఁ జేరుటకా
రామ యరుదేర శుకము సు
ధామయమధురోక్తి నద్భుతంబుగఁ బలికెన్. 155

ఏపందొమ్మిదవకథ

క. కనకాంబరి కనకాంబరి
యనఁగా నొకపురము గలదు హర్మ్యాగ్రవినూ
తనహరిమణిఘృణితిమిరో
జ్జనితరహగ్గేళిసౌధజాలం బగుచున్. 156

తే. ఆపురం బేలు నీలవాహనుఁ డనంగ
రిపుతమోహోళి యగు నొక్కనృపతిమౌళి
యతని చెంగట ధీరుఁ డనంగ బిరుదు
నిండు మాస్టీఁడు నెగఁడు మన్నీలు వొగడ. 157

సీ. తలపాగపొరమీఁద జెలఁగెడునాయుధా
ర్పనసల్పినట్టి దాసనపుఁబూవు
నెడమచే గొలుసును దొడపుఁగత్తియుఁ బూల
బిరు దొందు కుడికేలఁ బెద్దకత్తి
దట్టితోఁజెక్కు నిద్దావంకి కుసుమ పూ
వన్నియ దుప్పటివల్లెవాటు
భుజములు విరులచేఁ బూజించు బోడిక
ల్కురువైన ముందరి బిరుదుడవిణ

తే. దండహంవీరతలగుండు గండ యనుచు
బద్యము పఠించు జీతంబు బంట్లుఁ జూడ
మూఁగికొను పౌరజనులగుంపులుఁజెలంగ
నతఁడు దొరకొల్వు చేసి గేహమున కరుగు. 158

క. ఇల్లీల నడచు నాతని
యిల్లాలు దనర్చు నొకతె హేమాంగి యన
న్వల్లభుని కన్న దీనికిఁ
జిల్లరవిద్యలకు బిరుదు చెల్లు ననంగన్. 159

తే. పరభయంకరబిరుద విస్ఫురితుఁ డైన
కాంతు నయ్యిందుముఖి తనకాలిక్రింది
కసవుగా నెంచు వెడమాయగప్పి జార
ధవులమాటలు వడఁకి యాదలధరించు 160

చ. పతి యతిశౌర్య మెంచి యుపభర్తరతాప్తికిఁ జేరకున్నఁ న
చ్చ్యుతమగు ధైర్య మిచ్చుచు నయో మగవాఁడ వటంచు
నెట్లు పుట్టితి వీఁక నేమి తద్భుజపటిష్ఠతలోన లొటారమింతె
నీ,వతనికిఁ గొంక నేలని భయస్థితిమాంచిరమించుఁ దద్రతిన్.

క. ధవునకు నుపభర్తకు బొం
ధవము నిటియించు జారుదండనె యాత్మీ
యవివేకవర్తనంబులు
చెవికింపులు గాఁగ మగనిచేఁ బొగడించున్. 162

తే. ఇవ్విధంబునఁ దనపోక లెఱుఁగనీక
మగనిఁబోకొట్టి నెరివచ్చి సొగసుజెట్టి
వాడలోఁ గూడు జారులవల్లెత్రాఁడు
చెలువున మెలంగు నొక్కమ్మ సొలపుగ్రమ్మ. 163

క. అంతటఁ బెఱురాణువ హాను
మంతుం డనుపేరఁ బరఁగు మాస్టీని మదా
క్రాంతుని గెలిచెద ననని నిజ
కాంతుఁడు చనఁ దొడుసు మాలెఁగద యిపుడనుచున్. 164

తే. అలరి హేమాంగి పతివచ్చునంతలోన
వలచి వలపింపనేర్చు జవ్వనపు వన్నె
కానితోఁ గూడి కడలేనికాంక్షదీర్చి
కొనియెద నటంచు మదినెంచుకొనుచునుండ 165

ఉ. ఆపురి నొక్కజెట్టి గలఁ డన్యవధూమధురాధరామృతే
చ్ఛాపరతంత్రుఁ డొక్కదివసంబున వీథిఁ జరించువేళ వాఁ
డాపువుఁబోఁడిఁ జూచి విరహాతురుఁడై తన సర్వశక్తు లుం
జూపియు దానిగర్వఁపునుచుక్కలు గాంచిరసమించఁగన్

తే. అర్కవాసరమందు నయ్యంబుజాక్షి
నడచుతఱి వామపదముంచు పుడమిమీఁది

యినుము గైకొని తనయింటికేగి ప్రొద్దు
గ్రుంకువండాక వేగి నెక్కొన్న బాలి. 167

క. తనపడుకటిల్లు గోమయ
మున నించుక యలికి మీఁద మునుదాఁ గొని తె
చ్చినయిసుము నించి పయిన
వ్వనితామణి రూప మెనర వ్రాసినవాఁడై. 168

తే. చుట్టు యంత్రంబు లిఖయించి శుద్ధహృదయ
పద్ముఁడు దిగంబరుండు దిగ్బంధనిపుణుఁ
డగుచు నర్చించి ధూపదీపాదు లొసఁగి
కోడి బలియిచ్చి కూర్చుండి గురుని దలఁచి. 169

క. మన మేకాగ్రముగా మో
హనమంత్ర జపం బొనర్చి యర్ఘ్యము లొసఁగఁ
గనఁబడియె నప్పుడే మో
హినివ్యక్తప్రథమరస విజృంభణవృత్తిన్. 170

చ. కనఁబడి కొప్పునీడ వలిగబ్బిచనుంగవ పైఁట జాఱు బూ
సిననెఱితావి గందవొడి చిందఁగ నందెలు మ్రోయ దీర్ఘలో
చనరుచితోడ వీరమణి జగ్గన వేఁడుచు ముద్దువెట్టుకోఁ
జనుటయు నిర్వికారమతిఁ జాగిలిమ్రొక్కి యతండు నిల్చినన్.

క. మెచ్చితి నీకోరిన సతిఁ
దెచ్చెదఁ దంత్రంబు కడమ దీర్చుము వెస నీ
విచ్చట నని మోహిని చన
హెచ్చిన మోహమున మల్లుఁ డింపుజనింపన్. 172

క. మకరాంక పంకజాతాం
బక యని యంత్రంబుఁ దుడిచి భక్తి మెయిం ద

త్సికతోత్కరంబు నపఘటి
శకలంబున నునిచి లేచు సమయము నందున్. 173

మ. ఎనసెం దాప మిదేమొ యంచుఁ బొగులక హేమాంగిపై
నంత మోహిని యావేశ మొనర్చి తెచ్చి నిలుపఁ హే
రాళ మాబాళి న,వ్వనితం జూచి యతండు తద్రతినని
ర్వ్యాచ్యైక సౌఖ్యంబుఁ జెం, దిన యాపిమ్మట నమ్మిటారి మది
నెంతే తెల్విసంధిల్లఁగన్. 174

ఉ. ఎన్నఁడు వీని పొందెఱుఁగ నేగతి వచ్చితి వచ్చుమాత్రమా
క్రొన్ననవింటివాని యెలగోలు దురం బొనరించి డస్సిన
ట్లున్నది మేని దేమిగతమో యెటులైన నిఁకేమి వీనిఁబ్రో
కొన్న మనంబుఁ ద్రిప్ప నొనఁగూడునె యున్నది చాలు
నిత్తఱిన్. 175

క. తను ముంచినది సముద్రం
బన వినమే రూపవంతుఁ డైనం గాకుం
డిన నామదిగరఁచెన్నే
ర్చిన యప్పుడె యితఁడు నాకుఁ జిత్తజుఁ డరయన్. 176

తే. అని ప్రమోదించి తనహృదయంబుఁ దెలిపి
వాని డెందంబుదెలిసి యవ్వనితతలఁపు
లేమినేకుఱుటకు బాసలిచ్చి వాని
మొగము వీక్షించి పలుకు నమ్ముద్దుగుమ్మ. 177

క. ఇచ్చటికే రారా దీ
వచ్చటి కెపుడైనఁగాని యరుదెంచెదులే
వచ్చునపవాద యంతటఁ
బొచ్చెము లేనట్టి మోహమున కెడఁగలుగున్. 178

తే. కాన సిగనొక్క చిఱుగంటఁ గట్టికొన్న
వాఁడ వగుచును వాఁకిట వచ్చి నిలిచి
గంట మొరయింపు విని యేను గదియవచ్చి
తలుపుఁ దెఱచెద నిమ్మాటఁ దప్పవలదు. 179

చ. అని సమయం బొనర్చి వికచాంబుజలోచన యింటికేగ నా
యన దినముం దదీయ వచనాదృతి నాగతిఁ జేరి తద్రతిం
దనరుచునుండు నంతనొకనాఁ డినబింబము పశ్చిమాంబుధిఁ
మునిఁగినఁ జీఁకటు ల్నిజసముద్ధతిఁ జూపెడువేళ వేడుకన్.

క. ఆ హేమాంగి నిజాలయ
దేహళి నిలుచున్న చో నతిక్షుద్బాధా
మోహితుఁ డొక తెఱువరి దృఢ
బాహుం డనువాఁడు భుక్తిపరతంత్రుం డై. 181

తే. మాడ యిచ్చెద నన్న చోఁ గూడు వెట్ట
రింత పచనస్థలంబైన నీయ రిట్టి
మాలకొంపకు వచ్చితి మూఁలు లేక
గంజివోయుదురే యిందుఁ గలుగువారు. 182

క. ళిలు నెత్తిఁగట్టుకొని పో
గలుగుదురే దివికిఁ దాము గడపటఁ బొరుగూ
రులవెంటఁ జనరె యపుడి
యలమట వాటిల్లదే దయాస్థితివలదే. 183

క. మగవారు కఠినహృదయులు
మగువలు నాఁకొన్న వారి మాటలకు మనం
బు గరంగు నిందు రిచ్చటి
జగజంతలు మగలకన్నఁ జట్రాళ్లు సుమీ 184

తే. మంచి దధికారి నగుచు నమ్మనుజవిభుని
గొలిచియైనను గొంపలు గూల్పకున్న
సడ్డసేయుదురే యంచుఁ జనెడువానిఁ
గాంచి హేమాంగి ప్రొద్దుపోకలకుఁ బిలిచి 185

క. ఏమోయి యేల దూతెద
వీమాడ్కిం బురమువారినెల్లను నీవే
రే మెచ్చుట నుండుదు వీ
గ్రామంబున కరుగుదేఱఁ గారణ మేమో 186

వ. అన నప్పలుకులకుఁ జంద్రికాసక్త చకోరకంబునుంబోలెఁ దిరిగి తత్సమీపంబున కరిగి యోపుణ్యాత్తురాల నీవైన నాదరించి మంచిమాటాడితివి గదా యిదియె నాకుం బరమలాభంబు మధురాపురంబు నాకాణయాచికాపురంబు తామరతంపర మదీయగృహంబు శ్రీధాన్యకటకంబు మదన్నయంబున కాకరంబు కంబుధరపాదాంబురుహంబు వేదలతాలవాలంబు నగు శేషశైలంబున కరిగి క్రమ్మఱి వచ్చువాఁడఁ బ్రొద్దుగాని ప్రొద్దున నీయూరిం జేరి నెప్పెఱుంగమించేసి యన్నవిక్రయపరాయణాయతనంబులుం గానక యాఁకటఁ గటకటంబడి గ్రాసంబు వేఁడినఁ జెడుపురువునుంబోలె విదలించువారలేగాని యాయాసం బెఱింగి రమ్మనువారులేరు మాడలుండినంత గూడు గాదుగదా వలసిన పదార్థంబుఁ దెచ్చియిచ్చెదఁ బాకం బొనర్చిపెట్టిన నీకుల కోట్లకుఁ బుణ్యంబయ్యెడు నని నుడివి యెడనెడ నప్పడంతి యల్పస్వరంబున నిజవయఃప్రమాణాదు లడుగుట వలనను మందమందంబుగా భాషించుమనుటవలనను గొంతకొంత

సుదియంబు వొడమిన నడంచికొని తదానీతుండై గృహం బుఁ బ్రవేశించి దీపప్రభాధగద్ధగాయమానం బగు తదీయ శరీరంబును ననన్యసంచారంబునుం గని దానియందు నిజ భార్యానిర్విశేషంబు దోఁపఁ జూచుచున్న నక్కురంగనయన డెందంబు గరంగిన దాని తెఱుంగున మిడిసిపడు కోడె బేడిసల పసం గులుకు చెళుకు చూపులు కొన్ని వానినెమ్మే నం గ్రుమ్మరించి కల్పితక్రీడాభరంబు లీడుజోడాడ నతని కిట్లనియె. 187

తే. ఏమి యమరిఁతు వన్ని నాయింట నిండి
యున్నవిప్పుడ యమరింతు నోపననక
వండిపెట్టెదఁ బొమ్మన్న వాఁడు వట్టి
వేడుక జనింపఁగాఁ బణ్యవీథి కరిగి. 188

ఉ. కూరలు సన్నబియ్యమును గ్రుడ్డులకోళ్లను జింతపండు సం
బారము లుప్పు నెయ్యిలుపుఁబప్పు మొదల్గొనితెచ్చి యన్ని
యు, న్వేఁడుగ నింటిలో నులుపనించినకైవడి నుంచె లేతన
వ్వారఁగ నవ్వధూమణి రయంబునఁ బాకమొనర్చి యంత టన్. 189

క. మామా యిన్నియుఁ దెచ్చితి
తేమానమిదేల వేగుదీపమువలదా
యాముదము దెమ్ము పొమ్మన
నామందవిచారుఁ డప్పు డంగడి కరిగెన్. 190

తే. అరుగ హేమాంగి యిది వీని కారగింపు
సేయఁగా నేమిగలదు మాజెట్టి కిడుట

కార్యమని యెంచి బోనంపుఁ గడవనించి
యంతలోవచ్చు దృఢబాహుచెంత కరిగి. 191

మ. అకటా యీయెడ నీకువండియిడఁ బుణ్యస్త్రీలు లేరైరె యే
టికి నాయింటికిఁ దెచ్చితన్నియుఁ జెనంటిం దోషి నేనంచు నిం
చుక శంకింపక హస్తము ల్పిసికికొంచుం గించిదానమ్రమ
స్తకయై నిస్తులకైతవంబు పచరింప న్వాఁడు నిర్విణ్ణుఁడై. 192

క. ఇదియేమి బెడదవచ్చెనొ
గద యని పలుమాఱు వేఁడఁగాఁ గొదుకుచు న
మ్మదవతి యే నేమని చె
ప్పుదు నింతకుమున్ను పొరుగుపొలఁతుక నాతోన్. 193

క. తనమగనికిఁ దనకును నడ
చిన జగడముఁ జెప్పఁగా విచిత్రంబని యే
వినుచుంటి నంత వేఁపులు
తినియె న్నీమాఱు వండి దించినదెల్లన్. 194

తే. అనుడు నాతండు తత్సంగమాసఁజేసి
యెంతలే దింతెకద దీనికేల వగవ
నని యవాగుజలంబుల నధికజాత
రాగ్ని వారించి తరల కట్టాడుటయును. 195

చ. కనుఁగొని వీఁడునిల్చె నిదిగాదని యెంచి యసహ్యరోషక
ల్పన మొనరించి యవ్వికచపంకజలోచన పాంథ యిందు ర
మ్మనుటయు నిల్లుసేఁగొనెద వద్దిర మత్పతి వచ్చువేళ నీ
కినుకలు సాగవిచ్చట జగేమన నాతఁడు భీతచిత్తుఁడై. 196

తే. లెప్ప లెఱువాటుగొట్టితి లెమ్మటంచు
గ్రుడ్లకొలఁదిగఁ గన్నీరుఁ గ్రుక్కికొనుచుఁ

దగినమాటకు నోరేది దానియిల్లు
వెడలె రఘురాముతమ్మునిఁ బిలిచికొనుచు. 197

వ అట్లు వెడలి యతండు. 198

సీ. కంబళీక్రమితత్రిభాగసవిధంబు
జేరువారలతోడఁ బోరువారు
నిజదేహబహువర్ణనీయవిచిత్రము
ల్చెప్పులొగ్గువారితోఁ జెప్పువారు
నాగామిదివసగమ్యపురాధ్వపరిమాణ
మదనెఱింగినవారినడుగువారు
క్షీరవిక్రయపరాభీరనారితోటి
తోడ నప్పులబేర మాడువారు

తే నగ్గి గొనితెచ్చి రథ్యాతృణాళివైచి
శీమతిమిరోద్ధతికిఁ బ్రతిష్ఠించువారు
నైన నానావనీసమాయాతపథికు
లమర గనుపట్టు రచ్చకొట్టమునకరిగె. 199

తే ఏగి తత్తత్పథికుల నడెవ్వ రనుచుఁ
దెలిసికొన నేనయా పరదేశి ననుచు
నచట శయనించి తనమోస మాత్మ నెంచి
యుసురుసు రటించుఁ బొరలాడుచుండె నంత. 200

తే తత్సమీపంబుననె ఘోరదారుయంత్ర
సక్తపదుఁ డొక్కఁ డారసి జార యెన్ని
కాఁపురంబులు గూల్చితో కద యటించుఁ
బలుక నావంటివాఁ డిందుఁ గలిగె ననుచు. 201

ఉ. ఆదృఢబాహుఁ డొయ్యనఁ దదగ్రగతుండయి పిన్న వాఁడనీ
కీదెస యేల వచ్చెఁ బురి నెవ్వరివాఁడవు లెల్పుమంచు న
త్యాదృతి వీడెమిచ్చిన నతం డిదె చెంగటికూర్మద్రవీథిలో
నైదువయంట యొక్క కులటాంగనయున్న ది పాపమూ ర్తియై

తే. దానితో నొక్క జగజెట్టి తగిలియుండు
వాని కుడిగంపువాఁడనై యేను గొలిచి
యుందు నది నైఁపలేక నేఁడొక్క మ్రుచ్చుఁ
దనము నామీఁద మోపినంతనె తలార్లు. 203

క. వినవచ్చి దొంగఁగా యని
యొనరంగ నిట బొండఱొయ్య నుంచిరి కన్వే
గినవెనుకఁ దెలిసికొని య
చ్చని ననుబొమ్మందు రింతె యది యట్లుండెన్. 204

తే. అయ్య మీ రెవ్వరననాతఁ డాత్మవృత్త
మంతయును దెల్పఁ జేఁజేత నప్పళించి
నవ్వి యాపిల్లబంటు నానలినవదన
సుమ్ము నన్నింత చేసె నసూయచేత. 205

క. నీవేల తగిలితయ్యా
బావా యిఁక నేమి యొకయుపాయము వినుమా
నీవాంఛదీరు భోజన
మావనరుహగంధి రతియు నబ్బెడు నీకున్. 206

చ. ఇది సిగనంటఁ గట్టుకొని యేగి తదీయగృహంబు మ్రోల నీ,
వెదభయ మింతలేక మొరయింపుము జెట్టియు నిట్లుసేయుఁ
ద, త్సుదతియొసఁగు నిచ్చకముఁ జూడు మటం చొక గంట

యిచ్చినం, బొదలి తదుక్తరీతి నటపోయి వెసన్ దృఢ
బావుఁడయ్యెడన్ 207

తే. గంటమొరయింప నవ్వాలుగంటి తలుపు
తెఱచి తోకొనిపోయి మందిరములోన
నునిచి నీకిడఁగోరి నేఁడొక్కపథికు
మన్నిగొంటి నటంచుఁ బ్రేమంబు నిగుడ. 208

క. అనఁటాకున నన్నము శా
కనికాయం బునుపఁ బాపి కట్టడికానా
యనుచు భుజియించి దీపం
బునుపమిఁ దనతెఱఁగు తెలియకుండఁగ నంతన్. 209

క. రమణీయశయ్యపైఁ ద
త్క్రమలేఁతఁ గూడి మదనకదనక్రీడా
త్యమితానందముఁ జెందెం
దమిదీఱఁగ బంటువానిధర్మం బనుచున్. 210

ఉ. అంతట మల్లవర్యుఁడు లతాంతకృపాణనితాంతమర్దిత
స్వాంతతవచ్చి నిల్చి తలవాకిట ఘంటిక మ్రోయఁజేయ న
య్యింతి యిదేమొ యంచు నొకయించుక చింతవహించి త
ద్విధం, బంతయుఁ గాంచి నిన్నెఱుఁగనా యనుచుం దృఢ
బావుతో ననున్. 211

తే. మంచి దెవ్వనిచేతనో మర్మ మెఱిఁగి
వచ్చి తండులకేమి నీవాంఛ దీఱె
జెట్టి యరుదెంచె వానిజోకొట్టి నిన్ను
బనుతు నందాఁక నట్టుకపై వసించు. 212

క. కదలకు మచ్చట పాము
న్నది యందు రటంచు వాని నట్లుంచి రయం
బొదవ న్వాకిలి దెఱచిన
మదియలరం జెట్టి కేళిమందిర మెనసెన్. 213

తే. అంతలో నేమిచెప్పుదు నట్టియపుడె
వచ్చె హనుమంతగర్వదుర్వారశౌర్యం
డైన రణధీరుఁ డేతెంచి యధికహర్ష
మెనయ వాకిలి దెఱవ నవ్వనితఁ బిలువ. 214

క. గుండె పటుక్కన వచ్చె వి
భుండిఁక నెట్లనుచు మల్లపుంగవుఁ బథికుం
డుండెడునట్టుకపై వాఁ
రొండొరులం గానకుండ నునిచి వినీతిన్. 215

తే. గడియ సడలించి కన్నీటఁ గాళ్లుకడిగి
కొమ్మ కొఁగిటఁ గదియించి కుస్తరించి
పడుకయింటికి నరిగి దీపంబుఁ బెట్టు
మని నిజోదంత మాద్యంతమును వచించి. 216

చ. తనభుజశక్తి మెచ్చి సముదారత నచ్చటి భూమిభర్త యి
చ్చినధన మెల్లఁజూపి యిదిచేరుటఁ జూడఁగ దీనివంకఁ జు
మ్మని వివరించి చెల్పుటకు నయ్యెఱుమున్సి కృపాణిఁ గేలఁగై
కొని రుళిపించినం గడు దిగుల్పడి యాతనిదిక్కుఁజూచుచున్.

క. అట్టుకపైఁ దగు తెఱువరి
జెట్టియుఁ దముఁ జూచె నేమొ చేతం గరవా
ల్పట్టెనని తలఁచి తత్తఱ
ముట్టిపడం డిగ్గనుఱికి యురువడిఁ బఱవన్ 218

తే. అపుడు సందియమంది రోషార్తుఁడైన
పురుషుతోనది యేలీల బొంకవలయుఁ
బలుకుమనినఁ బ్రభావతీపంకజాక్షి
తేటపడ నీవ యిదియును దెలుపుమనిన. 219

తే. చిలుక యిట్లను నప్పుడచ్చెలువ మోస
కారిపెనిమిటి యోవన్నె కారిమగడ
యేల చూపితివిప్పుడ యీధనంబు
ధనపిశాచంబులివి యథార్థమ్ము సుమ్ము. 220

క. ధనముపిశాచులు ఘంటా
ధ్వనితోఁ గాచుకొనియుండు ధనమన వినమే
కనుఁగొంటిమి గద గంటలు
చనునే బలివెట్ట కర్థచయ మిలుచేర్పన్. 221

తే. ఇంకనైసను బలిదెచ్చి యీయకున్నఁ
బొసఁగదని పల్క నతఁడు కాఁబోలుననుచుఁ
గాళ్లు నొప్పియుఁ జూడక కాఁపుటింటఁ
గోడిఁ గొనితెచ్చి బలిపెట్టి కోర్కెఁజెందె. 222

చ. అనితెలుపంబ్రభావతి యయారె కథాస్థితియంచు మెచ్చి య
య్యనుఁడు సురేంద్రదిక్కుధర మెక్కుటఁకేలినిశాంతసీమకుం
జని తమినాఁటిరేయి నృపచంద్రుని జేరఁగఁగోరి యేగుదెం
చినఁగని దానితోఁబలుకుఁ జిల్కమరందరసంబు చిల్కఁగన్.

వ. ప్రభావతీనిజవదనవ క్తవ్యవార్తావిశేషంబు పరులచేతం బలికించి తనయందు నీషద్దోషంబు లేకుండంజేసిన బాలసరస్వతీనామధేయ యగునమాత్యనందనకుం గలయనివార్యప్రభావంబు నీకుం గలిగినంగాని యొప్పని యిప్పనికిం బోవుట

ముప్పువుఁగదా యనిన నప్పడంతి తప్పక కనుంగొన నప్పత
త్రిగోత్రారి యిట్లని చెప్పందొడంగె. 224

ఇరువదియవ కథ.

ఉ. ఉజ్జయినీపురంబు మెఱయు న్మణిహర్మ్యశిఖావిహారియో
షిజ్జనమొక్కచో జలము చేఁదికొనం దలవాంచఁ దస్ముఖో
ద్యజ్జలజాభియాతికి భయంపడి దేవనదీరథాంగముల్
పజ్జముడుంగఁ బొమ్ముఁ బృథుపద్మకుడుంగములం దడంగగన్.

ఉ. ఆపురమేలు పూర్ణకరుణాభరణుం డగువిక్రమార్కుఁడు
ద్దీపితమంత్రశక్తి గడిదేఱిన భట్టి యుపాయ మూత్మ బా
హాపరిపాలితం బటు సమగ్రశుభప్రతిపాదిగా బుధ
స్థాపక దానలక్ష్మి యను దాది యశోరుచికన్యఁ బ్రోవఁగన్.

ఉ ఆతని కొక్కమంత్రిగలఁ డద్భుతశీలుఁడు పుష్పహాసవి
ఖ్యాతుఁ డతండు నవ్విన లతాంతపువాన యెసంగు నిస్తులా
స్తోతకరాద్భుతక్రియలు చూచినయప్పుడు మానసైకశో
కాతిశయంబు బల్మినిదదాస్యము హాస్యముగానదెన్నఁడున్.

తే. అంత నొకనాఁడు విక్రమార్కావనీంద్రుఁ
డంతిపురమునఁ గదళిక యనెడు వేర
దనరు మోహపురాణియుఁ దానుఁగూడి
పొత్తుల భుజింపఁగా నొక్కబోనకత్తె. 228

తే ఒఱపుదనరారఁ జేఁపలయూర్పుఁగూర
యిడినఁ గదళిక చే యెగనెత్తి యాస్య
మవలఁగాఁ ద్రిప్పి యిదియేమి యారగింప
వనెడు పతిఁజూచి రానిజంకెనలు నిగుడ. 229

ఉ. ఎన్నఁడు నిన్నెఁగాని పరునెన్నఁడుఁ గన్గొన గండు మీఁదలన్
కిన్నిక లేక యంటి భుజియింపఁగవచ్చెఁ బతివ్రతాత్వసం
పన్నిధినైన నాకనుచుఁ బల్కిన పల్లెరమందు ద్రుల్లియ
క్కన్నులకల్కిమాటకుఁ బకాపక నవ్వి విపక్వమానముల్.

క. నవ్వినఁ గనుఁగొని పొదివిన
నివ్వెరచేతులనువార్చి నృపవరుఁ డంతన్
నివ్వటిలు సందియంబున
జవ్వాడుమనంబుతోఁ బ్రజారముఁ జేరెన్. 231

తే. చేరి మంత్రులరావించి చిన్నఁబోవు
మొగముతోడుత నద్భుతంబును వచింప
నేల నవ్వెనొ యుడికినమీలు లెల్పుఁ
డనుచు గద్దించి యడుగ నయ్యలఘుమతులు. 232

క. ఇదియేమొ యిపుడు తెలియదు
గద తగ వివరించి చూడఁగాఁ దోఁచినచోఁ
బదపడి చనుదెంచియు విని
చెదమన వారలకు నృపతి సెలవిచ్చుటయున్. 233

క. పనిచినఁ జనువారలలో
ఘనబుద్ధి యనంగఁ బేరుగలమంత్రి గృహం
బున కరిగి హాస్యహేతువుఁ
గనఁజేరక వగలఁబొగులఁగా నట్టియెడన్. 234

క. బాలసరస్వతి యతిమతి
శాలినియగు మంత్రితనయ చనుదెంచి యిదే
మాలోచన యని యడిగిన
దాలాపములెల్ల విని మహాద్భుతమతియై. 235

వ. తన్మత్స్యహాసంబునకుం బూర్వంబునం బ్రవర్తిలిన కదళీకా
విక్రమార్కుల వాక్యంబు లాప్రేడితంబుగా విని యంజన
ముఖంబున నిట్లేపంబునుంబోలె మనీషాబలంబునం దత్కా
రణం బెఱింగి యయ్యా యీయాశ్చర్యంబు వధూళాంబరీ
విడంబనంబునం బొడమినయది పాముజాడ పామునకుంగాని
పరులకుం దెలియఁబడని కైఅంగున నంగనలకుంగాని యి త్తె
ఱంగుఁ గనుంగొన మీకుఁ గొలఁదిగా దీగుట్టు బట్టబయలు
గావించినం బొపఁబు ప్రాపించుఁ గావున విజనాంతరంబున
నుపాయంబున భూనాయకునకేఁ దెలిపెద నని యజ్జనకుని
వెంట వసనాచ్ఛాదితాందోళి కారోహణంబునం దెరమ
ఱుంగునం గూర్చుండి యక్కుఱంగనయన యనుప్రసంగంబు
దిగిచి రాజపుంగవుతో నిట్లనియె. 236

తే. విక్రమార్కేంద్ర సర్వజ్ఞ చక్రవర్తి
వయ్య నికార్యమన్యుల నడుగఁదగునె
యడిగితేని నిజోదంత మవల నొడివి
యడలు పడ్తినిఁ బోల్పఁ బట్టగుదువీవు. 237

వ. అనుచుం బల్కుఁ దదనంతరంబు ప్రభావతీరమణీమణి యరు
ణోదయంబుఁ గాంచి కేళీనికాంతంబున కరిగి యానాఁటి
రేయి భూనాయకు పొందుడెందంబునం దలంచి యానం
దంబునఁ గందర్పళాంబరీమత్త వేదండంబు చందంబున
మందమందగమనంబునం జనుదేర మన్మథతురంగంబు గనుం
గొని యంతరంగం బుప్పొంగ నయ్యంగనామణి కిట్లను న
ట్లాబాలసరస్వతియు నావై సారిణహాస్యంబు నాకారరేఖా
పరాభూత కుసుమశరాసనుం డగు నారాజన్యమూర్ధన్యుతో

నుపమానంబుగా యవనికాభ్యంతరంబున నుండి చెప్పం
దొడంగె నీవు నాకథ వినుము మతే పోదువుగాక యని
యప్పతంగపుంగవం బిట్లని చెప్పందొడంగె. 238

ఉపకథ.

క. ఆకథ యేలాగనినఁ బ
రాకు విశాలం బనాపురం బొకటి తగుం
గాకోదరయువసౌధా
నీకాయతకమలఖేయనిరుపమ మగుచున్. 239

క. అందొకశూద్రుఁడు సుమతి య
నం దగుఁ బద్మిని యనం దనర్చిన పరిపూ
ర్ణేందువదన యిల్లాలుగఁ
బెండెవులుం బోని లేమి పెటపెటఁ బెల్పన్. 240

సీ. చేయప్పు లనుచు నిచ్చినవారు కటువుగా
నడుగ నుంకించి నోరాడ కరుగ
నెనరైనజుట్టాలమనుచు వచ్చినవారు
బడలిక చేతఁ జెప్పకయె చనఁగ
నాయవారంబున కనుచుఁ జేరినవారు
పరిహసింపక మున్నె తిరిగిపోవ
నెక్కలె జోగంచు నేతెంచువారు మా
టాడి చూడక వేగ మవలికేగ

తే శిశువులెల్లను గలవారి చిన్న వాండ్రు
తినెడి చిఱుతిండి గని యది తెమ్మటంచు
గీజుపోరుట కెదఁ బెల్లగిల్లఁ బొగిలి
పొలఁతి యూరార్ప నతఁడు కాఁపురము సేయు. 241

తే. కొఱుకునకులేక మూషికకోటి చేర
కునికి మార్జాలజాల మాతనినికాయ
సీమవీఱింపఁగా మరుభూమి యయ్యె
నౌర దారిద్ర్యమహిమ యేమనఁగవచ్చు. 242

క. ఈజాడ లేమిచేఁ గడుఁ
దేజము చెడి వంటచెఱకుఁ దెచ్చుచుఁ బరనా
రీజనుల కమ్మి యాతఁడు
గాజు గడపినట్లు దినము గడపుచు నుండెన్. 243

వ. ఇట్లుండి యతం డొక్కనాఁడు. 244

చ. వలనగు పుట్టగోచి బిగువాళ్లను సుంకపుకాసులు న్విభా
సిలు కరసానగొడ్డలియుఁ జిక్కమున నొసరకాయబుట్టలోఁ
జలిదియు సుంచి బంధుజనసంతతిదర్శనభీతి లోఁగుచుం
గెళవులఁ జూచికొంచు నరిగె న్గహనంబునకై రయంబునన్.

మ. అపుడొక్కించుక మబ్బుగానఁబడి యింతై యంతయై మించివి
ష్ణుపదంబంతయు నాక్రమించి జనసందోహోత్కణాంథత్వకృ.
చ్చపలంబై కడుగర్జితప్రబలమై సంజాతఝంఝామరు
ద్విపులంబై యొకవానవచ్చె వసుధావిర్భూతపంకంబుగన్.

తే. అప్పు డాశూద్రుఁ డిదె వర్ష మరుగుదెంచె
నింక నెట్లని భీతితో నేగి యొక్క
దారు కల్పితహేరంబధామసీమఁ
గాంచి యందుండె బ్రతికితిగా యటంచు. 247

క. దళమయ్యె వర్షమంబుధిఁ
దలక్రిందుగఁ బట్టినట్లు ధారాశ్రేణీ

ఝళఝళలు న్మెఱుపుల బ
ల్ధళధళలున్ స్తనితఫెళఫెళ ల్వీలసిల్లన్. 248

సీ. పటుపుటాంతరప్రాపితముఖపాళి
శాఖాగ్రనసదండజవ్రజంబు
బర్హివిభ్రమజాతభయపూర్ణబిలముఖో
ద్గమనాసమర్థాహిసమువయంబుఁ
గేదారకృతతటాకోదారప్రతిరతా
బ్జాలోల సంచరద్ధలికనికర
మర్థముహూర్త సాప్యాయితసికతావ
శిష్టాంబురాశి యాశీచయంబు

తే. గిరిదరీసుప్తగర్జితోత్కరహతాత్ప్ర
బుద్ధసంక్రుద్ధశార్దూలభూరినఖశి
ఖోరనిహతసమీపగండోపలంబు
వర్ణన మొనర్పఁదగియె నవ్వర్ష మపుడు. 249

ఉ. అంతట నాత్మలో సుమతి యంబుజబాంధవుఁ డస్తమింపఁగా
నంతలు నింతలుం గల మదాత్మజు లాఁకట నేమియైరొ మ
ఱ్ఱాఁంత విభుండు తెచ్చుఁ గద గ్రాసమటంచుఁ దలంచు
చుండఁగా, వంత యొనర్చెఁ జల్లనగు వానలు నెండలు
ఱి త్త యి త్తఱిన్. 250

క. దినదినము ననక యేవన
మున కేగక యున్న నింటఁ బ్రొయి రాఁజదుగా
పెనువాన యింతట న్వెలి
సిన నేగతిఁ బోదు ఱి త్తచేతులతోడన్. 251

క. నేటి కొకపూటకేనియుఁ
గూటికి లేకున్న తేపు గొడ్డలియొత్తం
బాటిల్లదు బలిమి నిరా
ఘాటత్వర నడవి కరుగఁగాఁ దరమగునే. 252

క. అని తలఁచి నాల్గుదిక్కులు
గనుఁగొని సముదారదారుకల్పితగణనా
థునిఁ జూచి దోరకెఁ గదరా
యనుచు న్వెసఁ జేరి యాతఁ డతికుతుకమునన్. 253

తే. చేరి యాచేవమ్రానిపిల్లారి నటకి
చెక్క లొనరించి యంగడిఁ జేర్చి యమ్మి
యింటి కేగుట కార్య మింకేటిదేవుఁ
డేను గూటికి వగవఁగా నేమి కలదు. 254

తే డూరివారెల్ల నేఁటేఁట నొప్పగింపఁ
గడుపు విరియంగఁ దిని పండ్లు గుడుములెల్ల
వారిగొంపలలోఁ దప్పిదారి యున్న
వెల్ల దినుమని తనతేజి కిచ్చు నెలవు. 255

క. కావున మఱి వీఁ డెక్కడి
దేవుండొకొ దేవుఁడైన దృఢతరకరుణా
శ్రీవెలయ సిరు లొసంగఁడె
యీవేళం దనకటంచుఁ గృతనిశ్చయుఁడై. 256

తే. పొడవుగా నెత్తి గొడ్డలి పూనిపట్టి
నఱుకబోయిన నవ్విళ్ళు నాయకుండు
నిలునిలువు మింత యేటికి నేఁటినుండి
దినము నూతేసి మాడలు దెచ్చియిత్తు 257

వ. అని పలికి యాశ్చర్యమగ్నుం డగు నతనిచేతికి నిజమాయా ప్రభావసంపన్నుం బగు మాడలముడుపు తుండాగ్రంబున నొసంగి ప్రతిదినంబు నంబురుహబంధుబింబోదయంబున నరుగుదెమ్మెవ్వరితో నేవియు నివ్విధంబునుం జెప్పిన నీకు నాకుం బనిలే దని యనుచున్నంతలో నొట్టుపెట్టినగతి వాన దొట్టున వెలిసిన నదియును లంబోదరమహాదరంబుగా నెంచి యింటికిం జని తనవాలుగంటికిం ధనంబొసంగిన నొయ్యన వలయు వస్తువు లస్తోకంబుగాఁ దెచ్చికొని కృతకృత్యయయ్యె నదిమొదలుగా నతండునుం బూర్వోక్తసువర్ణప్రదాయకుం డగువినాయకువలనం దినదినప్రవర్ధమానమహావైభవుండై యుండె నంత. 258

క. పొరుగింటి యువతి మందో
దరి యనునది పద్మినీసుధాకరవదనా
గురువిభవముఁ జూచి నిరం
తరతాప మసూయకతనఁ దను నలయింపన్. 259

మ. ఒకనాఁడాయమయింటి కేగి కపటోద్యోగంబున న్లేని మచ్చికతో ముచ్చటలాడి నీకు సరి యేసీమంతిను ల్లేరు సుమ్మెకసక్కెంబులు గావు లేమిపడుచో నీకైవడి నైశ్వభావాధికవై యుండెడువేళ నేకగుణసందీప్తస్థితిం గాంచుటన్.

క. ఒకమాటఁ దెలిసికొన వే
డుకయై యుండు మఱి యెన్నఁడు న్నే రాఁగూ
డకయుండు పనులబడినీ
వకుటిలహృదయాబ్జ వగుట నడిగెదఁ జెప్పుమా 261

క. ఏనెఱిఁగిన బ్రతుకే గద
యీనడుమవడి యెట్లు కలిగె నింతటిలోఁ గాం
తానిత్యోపముఁ గంటివొ
పోనీ యెట్లైన గూఢముగ వర్థిలుమా. 262

చ. అనవిని పద్మినీసతి ముఖాబ్జమునం జిఱునవ్వుదోఁప నా
కును మది సందియంబె యెసఁగుం ధనమేగతిఁ జేరునంచునే
వినినది లేదు మద్విభునివేఁడెదఁ దెల్పెడివారెకారు చె
ప్పిన నదియెల్ల నీకు వినిపించెద నీయెడ దాఁచనేర్తునే. 263

తే. అనిన మందోదరీమందయాన పల్కు
లెన్ని నేర్చితి వమ్మ నీవెఱుఁగకుండ
నడఁచుకొన్నాఁడె నీమనోనాథుఁ డకట
యిదియె నిజమైన నీమను వేటిమనువు. 264

మ. అకటా నీవిటు చేటుపాటులకు లోనై యున్న యిల్లాల విం
తెకదా పుట్టినయిల్లుఁ జేర్చు వగలేదే సొమ్ము నీతోడఁ దె
ల్పక నెవ్వారికిఁ దెల్పు నాస్థ మది దాఁపం బల్కఁగాఁ బోలునే
లిక యెన్నేనియు నేల చాలు ఫలుకు ల్విన్నంతనేతోఁచెడిన్. 265

క. నామగనివంటివాఁ డీ
భూమిఁ లేఁడమ్మ యేనె పోరాడుదు గా
కేమాట యైన నాతో
దామును వే తెలుపు నవ్విధం బట్లుండెన్. 266

తే. ఇది యెఱుంగక యున్న నాకేమి కొదవ
నీకుఁ దెలియక యుండుట నీతిగాదు
చేరి వరువేఁడు మిమ్మాటఁ జెప్పకున్నఁ
జత్తు సరిపోదు ననుము నిస్సంశయముగ. 267

మ. అని మందోదరియింటికేగుటయు నయ్యబ్జాక్షి యారేయిఁ
జల్లని పూఁబొన్పున వీడె మిచ్చి పతి కుల్లాసంబుఁ గల్పించి
యా,యనతో మిమ్మిఁక నమ్మరాదు గద నాథా యీసిరు ల్లల్లు
చెల్లను నాకు న్వివరింపరైతిరని లీలాకోపముం జూపినన్.

క. సుమతి రతికేళి మీఁదం
దమకము గలవాఁడు గాన దాని నసంబం
ధమహానునయోక్తుల వ
శ్యమునం గదియించి కూర్మి గడలుకొనంగన్. 269

క. ఇది తెలిపిన నపుడే సం
పదవోవుంగాన నెఱుకపఱుపక యుంటిం
గొదవా యిది నావలనన్
ముదితా మది తాపమేల మోవియ్యఁగదే. 270

తే. అని యతఁడు వెండియును వేఁడ నవ్వధూటి
యితలోఁబోవుసంపద యెన్ని నాళ్లో
నిలుచు నౌలెండ నాతోడఁ దెలుపఁదగదె
చాలు విడుమంచుఁ దరితీపు చలము నెఱప. 271

క. ఆసుమతి యపుడు కుసుమశ
రాసోన్మాదమున నాగణాధిపుకరుణా
శ్రీసముపలబ్ధిఁ గంటిమ
హాసంపద లంచుఁ దెలిపె నాద్యంతంబున్. 272

క. అంతట నది యప్పుడె చని
మంతనమున గోడఁ జేరి మందోదరితో
నంతయును దెలిపి క్రమ్మఱి
కాంతునికడనుండె గుట్టు గలయదివోలెన్. 273

శా. ఆనుందోదరి చిట్టుబు స్సను చసూయాక్రాంతయై పోయి యే
మేమో వేఁడెడు బిడ్డలంగదిసి యే నింకెప్పటం దెత్తు న
య్యా మీతండ్రి గడింపలేదు గద వెయ్యాఁకల్లెన్నఁడుం
జాలు మీ, మోము ల్దిందుగాక యిం కనుచు వీఁపు ల్చిట్లి
పోఁ గొట్టుచున్. 274

తే. చట్టితోఁ జట్టి పగులంగఁ గొట్టి తనదు
పదరులకు నింటి బలుకుక్క లదరి కూయ
నడరు భయమున గుక్కమిక్కనక వెనుక
వెనుక కొదిగెడు తనప్రాణవిభునిఁ జేరి. 275

క. మగవాఁడ ననుచు నున్నా
వగునగునే కడుపుగట్టి యప్పులు మిగులన్
దెగిచి యిటు వండిపెట్టినఁ
బొగులవు కుంభంబుమీఁది పొట్టేలుక్రియన్. 276

క. కిగ్గాడికాండ్రె యెపుడుం
దగ్గని సంపదలఁ బొదలఁ దామది యకటా
బగ్గున మండెడు నీకును
సిగ్గించుక లేదు డొక్కజేనెఁడు గాదే. 277

క. పొరిగింటి పద్మినీసతి
గిరుకుచు మట్టియలు గిలుకు గిలుకని నడువన్
మెరమెరలు పుట్టవేకాఁ
పురమేటికి మగఁడు పొట్టపోయక యున్నన్. 278

క. అని శాంతిదెచ్చుకొని ప
ద్మినిచెప్పిన మాటలెల్లఁ దెలిపిన నతఁడే

నును జని పిల్లారిని నఱ
కిన నతఁడే యిచ్చు సిరులు గెలిచితి ననుచున్. 279

తే. అంత నేగిన గణనాయకాలయమున
కరిగె నాతండు సుమతియు నపుడె చనియె
వారి నిద్దఱఁ జూచి యవ్వారణాస్యుఁ
డధికకోపానుతాప దురాప్తుఁ డగుచు. 280

తే. ఒరుల కేటికిఁ దెలిపితి వోరి యనుచు
సుమతిఁ గొట్టించెఁ బ్రమథయూథములచేత
నేర నీవేలవచ్చితి వోరి యనుచు
నట్లు నేయించె నాఁడేగినట్టివాని. 281

తే. ఆసుమతి యట్లు నొగిలి గేహంబుఁజేరి
యంతయును దెల్పఁ బద్మిని యడరు వగలఁ
దూలి మందోదరీకాంత తోడనేల
దెలిపితి నటంచు మిగులఁ జింతిలఁదొడంగె. 282

ఉ. కావున విక్రమార్క వెనుకన్నదిలో నిటువంటి కార్య మే
లా వినిపింపు మంటి ననిలాఘవవృత్తికిలోనుగాక నీ
వే విశదంబుగా నరయు మీ దినమెల్లను దోఁపకున్న నే
నీవిధమంచు తేపు వచియించెద నేఁడటు పోయివచ్చెదన్.

క. అని బాలసరస్వతి య
జ్జనపతికిని దెలిపె నని రసస్థితి మిగుల
న్వనిత కలశుకము దెలుపం
దినకరుఁ డుదయాద్రికరుగుదేఁ దఱి యయ్యెన్. 284

క. అంతఁ బ్రభావతి కేళిని
శాంతమునకు నేగి నాఁటి సంధ్యావేళ

గంతునిభుఁ డైన ధరణీ
కాంతునికడ కరుగుచో శుకం బి ట్లనియెన్. 235

తే. అమ్మ యమ్మంత్రిసుతప్రభావమ్ము వినుము
విక్రమార్కవసుంధరావిభుఁ డొకింత
తెలిసికొనలేక మఱునాఁడు పిలువఁబనుప
జనియె నమ్మానసయన యాస్థానమునకు. 286

వ. చని యవనీకాంతసమాసీన యగుటయు నమ్మానవేశ్వరుం డితరప్రసంగంబున కవకాశం బొసంగక యంబుచరహాసంబు నకు గారణంబుఁ దెలుపుమనిన నచ్చెలువ కలకలనవ్వి పరుల నడుగండగని కార్యం బడిగెద విట్లయిన ననాచరణీ యం బగుప్రయోజనం బొనర్చి యూపిమ్మట వనటకుం బాలైన పాలికయను బాలికతోడి పోలికగలవాఁడ వగుదు వది యెట్లనిన నవధానంబుతో వినుమని యిట్లనియె. 287

రెండవయుపకథ

క. ధరపై రత్నావళి యను
పుర మొక్కటి కలదు గగనపూరితమణిగో
పురమై పరమేశ్వర్యా
కరమై సరమైకలసదగారోత్కరమై. 288

క. ఆవీట రత్నవిదుఁ డన
గా వైశ్యాగ్రణి యొకండు కలఁ డాతనికిన్
దేవేరి యొకతె మన్మథ
దైవతమై పాలికాభిధాన తనర్చున్. 239

క. ఆపాలిక శశిరేఖా
రూపాలిక జారజనశిరోమణి సురత
వ్యాపారమునం దన్న
వ్యాపారప్రేమఁజెందు టరయఁట కతనన్. 290

సీ. *ఓవరిపైన నీ కునికిఁ గావించిరే
బజగెడి యని దూఱు బావగారు
పొరిగింటిగోడచొప్పన గట్టివైచిరే
యవునె నిన్ననిదూఱు నత్తగారు
వాకటిచెంతఁ గావలియుంచిరే నిన్ను
గామిడి యని దూఱు మామగారు
పెరటిలోపలఁ బాతిపెట్టిరేమే నిన్ను
వగలాఁడి యని దూఱు వదినెగారు
తే. తోడికోడలు పగచాటి వీడనాఁడు
నాగడమొనర్ప రెపుడు వియ్యములవారు
నేరముల నెంచఁ దొడఁగు బానిసెలగుంపు
పతి పృథక్కల్పశయనుఁడై భయముఁ జూపు. 291

క. ఈరీతి నింటివారలు
కారియ యొనరించుకతనఁ గార్కొని యుండన్
నీరజలోచన నెమ్మది
జారజనాయోగవాయసఘ కున్నఖయై. 292

తే. అంత నయ్యింతి యారుదూరైనదాన
నైతినేకద తగువాని హత్తుకొన్న

---

* "కడకువై నిన్నఁటు కాఁపురఁబుంచిరే" అని పాఠాంతరము.

నింతకన్నను నన్ను వీరేమి సేయ
నేర్తురని నెమ్మనంబున నిశ్చయించి. 293

తే. తనకు ననుకూలయగు నొక్కదాసి తోడ
మాలిమి యొనర్చుకొని యుంచి మంచివెట్టి
దానితో నొక్కనాఁడు మంతనమునందు
నింటివారలకసినికో లెల్ల నుడివి. 294

చ. పరపురుషాభిలాష మదిఁ బాటిలు టంతయుఁ దెల్పి తత్పురీ
పరిసరభూమినున్న చలిపందిరి నొక్కనిఁదెచ్చి కూర్చినం, గరి
వరగామినీ సురతకాలమునందు నినుందలంతు దుష్కర
మని చూడ కింతయుపకార మొనర్పుమటంచు మ్రొక్కినన్.

తే. అది దిగుల్పడి నీవెట్లు లరుగుదెంతు
వెన్నికౌ నటుమీఁద నీకేమికాక
ముక్కఱయుఁ గమ్మలును దాల్చి మురియు ననుఁ
జూడఁజాలక యిమ్మాట లాడె దేమొ. 296

క. అని వీడనాడ దాని
న్మనమున జడుపుడుపు లేటమాటలచే న
వ్వనిత పొసఁగించి పనుపం
జని క్రమ్మరవచ్చి యది నిశాముఖవేళన్. 297

తే. అమ్మ నీమాట మీఱరా దనుచు నదిగొ
నిలిపివచ్చితి నొక నిండు నీటికానిఁ
బురబహిర్నిర్జనప్రపాభూమి నచటి
కెట్లు పోయెదు పొమ్మని యేగుటయును.

తే. అందఱును నిద్రవోయెడు నంతతడవుఁ
జింతచేసియు సంకేతసీమఁ జేర

వెరవుగానక పాలికాతరళనయన
యాత్మలోనన యొకయుపాయంబు నెంచి. 299

క. ఇది నేయరా దటంచు
న్మది నెఱిఁగియుఁ దహతహా రమాతనయు వశం
వదయగుటం బొనుపు డిగి
పదయుగళము సద్ధడంచి భయవిరహిత యై. 300

తే. చని యధిశ్రయణిని వహ్నిసంగ్రహించి
యింటి నడిగొప్పతగిలించి యెఱుఁగనట్లు
ముంగిటికిఁబోయి రొదగాఁగ మొఱలువెట్ట
నదరిపడిలేచి గృహదాహ మనుచు బెదరి. 301

వ. శిశురక్షణంబునకుం బశురజ్జుమోక్షణంబునకుం గృహోపక రణసంగ్రహంబునకుం దస్కరనిగ్రహంబునకుం బొల్పుడి గురుజనంబు లేమఱిన సందడిం బడి యప్పుడంతి బుడిబుడి నడలతో నగరరక్షకాధిక్షేపదక్షంబగు సాహసంబు సహా యంబుగా సమయస్థలసరణిం గైకొని చన నంతఁ బావకుండు నుం బవమానప్రవర్ధమానుండై నిలయాధార వేణువిదళ జనితచిటచిటధ్వానంబు లాపోశనమంత్రోచ్చారణంబుగాఁ దైలఘృతాదికంబు లెడనెడం బొనియంబులుగా నయ్య గారం బాహారంబుగాఁ గొనియుం దనివిసనక పూర్వకృత ఖాండవదాహం బుదాహరించు తెఱంగునం బ్రతివిశాఖాతి ప్రతాపంబుఁ జూపుటవలన ధనంజయాభిధానంబునుం బుష్కరోజ్జృంభణవిధానంబు వలనం బృహద్భానునా మంబును గృతార్థత్వంబుగా విహరింపఁ దొడంగె నంతక మున్న పౌరజనకోలాహలంబులతో జంటయై మింటికెగయు

నెఱమంటలం గనుంగొని దూతికావచనంబునం బానీయశా
లాగతుండైన జారుండును నిజమందిరావనపరుండై క్రమ్మ
ఱియె నంత. 302

ఉ. పాలికనిర్జనాదిభయభావము దూరముచేసి వాసియా
బాళి జనింప నేగి చలిపందిటి ముందట నన్యభీతిచే
నాలుగుదిక్కు లారసి ఘనంబగుచీఁకటి కందరంబునుం
బోలు తదంతరాళతలము న్వడిఁ జేరి మహారిరంసయై. 303

క. అచ్చట జారుని గానక
యచ్చెలి యుచ్చలితమానసాంభోరుహయై
ఱిచ్చవడి తెచ్చుకోలగు
హెచ్చరిక న్మఱియు వాని నెల్లెడ నెమకన్. 304

తే. వెదకి కానక వాఁడు నాహృదయ మెఱుఁగ
వేఁడి దాఁగెనొ యని బహిర్వీధిఁ జూచి
యెచట లేఁ డెందొ యరిగినాఁ డేమొ యనుచు
నరిగి పందిటిలో నెల్ల నరసి పోగిలి. 305

శా. ఏరా మాపనిబారికారియనున న్నిశ్లేతురా తాళఁగాఁ
లేరా నేరము లేఱి దూఱక దయాలీలం గటాక్షింపరా
మేరా గారవ మారఁగా రతిసమున్మేషంబు లీకుండుటల్
రారా కూరిమిమీఱఁ జేరి కయికోరా జారవీరాగ్రణీ. 306

తే. ఇప్పు డాయిందువచ్చు టిదేమి యనుచుఁ
గోపమున డాఁగితేమొ మద్గురుజనంబు
కనుమొఱుంగుట కొకనేర్పు గాంచఁగోరి
యుంటి నేరంబు సైరించు టుచిత మిపుడు. 307

క. అని బతిమాలియు జారుం
గనుఁగొనఁగాలేక దూతికం దిట్టుచు న
వ్వనిత నిరాశం బగునె
మ్మనము రతికిఁ దఱుమఁగా నమందవ్యథయై. 308

చ. వెలువడి చక్కఁజూడ కవివేకముగాంచితి నేమొ యంచుఁబం
దిలికయిపోయి యందరసి నిక్కముగా నతఁ డిందువచ్చుటే
కలుగ దటంచు నిర్ణయముగాఁ దలపోయుచు నింక నేటితోఁ
బొలిసితి జారవాంఛ ననిపోయె నిజాలయసీమ డాయఁగన్.

క. చని యగ్నిభయముఁ జెందిన
తనవారిం గదిసి బహువిధంబులఁ దాను
న్వనరుచు నుండెను వింటివె
జనవర యేతత్కథాప్రపంచం బెల్లన్. 310

తే. అవ్వధూమణి యిది యకార్యం బటంచు
నెంచ కిల్లగ్నికై యప్పగించి జారుఁ
గలయకడలినయ ట్లగుఁ దెలిసిచూడ
నడుగరానిది నీవున న్నడుగుటెల్ల. 311

తే. కాన నేఁడెల్లఁ దెలియఁగాఁ గానకున్న
నెల్లి తెలివెద నీ కిది యెల్ల ననుచు
నరిగె బాలసరస్వతి యనుచుఁ బిలుక
వలుక నంతటిలోనఁ బ్రభాతమైన 312

తే. ఆప్రభావతి యంతగపురాంతరమున
కరిగి యూరేయి మేదినీవరునిఁ జేరఁ
బోవుచోఁ గీర మనియె నంభోజవదన
వినుము బాలసరస్వతీవిమలమహిమ. 313

క. అంత మఱునాఁడు ధరణీ
కాంతుఁడు పిలిపింప నజ్జగన్మోహిని య
త్యంతవిభాసితమణిఖచి
తాంతరపల్యంకికాసమారోహణ యై. 314

సీ. నేల జీరక యుండఁ గేలఁ గుచ్చెలఁ బూను
కొని యూడిగపుఁజెలు ల్గునిసి నడువ
మడిమెత్తు పరువుతో మంత్రాక్షతము లీయఁ
బాల్పడి భూసురభామ లెదుర
నొక్కకే లొఱగుపైనుంచి యేకాంతంబు
దెలుపుచుఁ గూర్మి నెచ్చెలులు సనఁగ
నెదురుగాఁ బఱతెంచి నృపమౌళి సమయంబు
హెగ్గడిక త్తియ లెచ్చరింప
తే. కోరి పురివారిజాతులు గుంపుగూడి
యమ్మ యిదిగాక యైశ్వర్య మార యనుచుఁ
బలుకఁ గోయిలపరిభాష లలతి నగవు
మీఱ నన్నారి యరిగె హజారమునకు. 315

క. అరిగినవ్రతిసీరాం
తరమునఁ గూర్చుండి యద్భుతముగాఁ బాథ
శ్చరహాస మనిప్రసంగాం
కురమె త్తిన విక్రమార్కకువలయపతితోన్. 316

తే. అవ్వికారోహ పలుకు నన్నడుగ వలవ
దన్న నడిగెద విట్లేని యధిప మున్ను
పలుకవల దన్నఁ బలికి యాపైవిచార
మందు నలదండఁగూక మట్లగుదు వీవు. 317

వ. తత్పురావృత్తాంతం బవధానాయత్తంబగు చిత్తంబుతో నవధరింపుము. 318

మూఁడవ యుపకథ

సీ. సహ్యశైలానీత జపతపస్సంజాత
యఖిలజగత్ప్రీత యైనమాత
జడధినాయకు నేలుబడి గన్న యిల్లాలు
నిఖిలపుణ్యపుఁజాలు నిలుచుప్రోలు
అభ్రఘట్టనఖేలనాభీలకల్లోల
యఘతూలికాజాల మడఁచుకీల
ఫణిలోకవిజ్ఞానపాటవాంతర్మోన
వినుతసస్యవితానమునకు వాన

తే. యధిపతి సమాగమార్థప్రయాణసమయ
సముచితాంబుజనాళభక్షణవిలోల
ఘనగరుద్ధ్వానపటపటాత్కారచారు
భూరిసితవక్షభేరి కావేరి వెలయు 319

సీ. జలమానవులు చిమ్ము జముదాలి చాలునా
మిసిమివాలుగ మీలు మిట్టి పడఁగ
వరుణుండు వైచు మవ్వపు బిల్లగోలనాఁ
దరగతూరుపు గట్టుదాఁక నిగుడ
వళులపరంగుల హరిగోలుగుంపునా
వనజంబులలఁతిగాడ్పునఁ జలింప
సలిలాబ్జపాణి యచ్చపు మేలుముసుఁగునా
ఫేనపంక్తులుదరినాని యొసఁగ

తే. నలరు మాతృమనీషాసమాగతేందు
కేళిదృఢబింబపాళికాకృతికదంబ
ఖేలనాలోలమదమిళచ్ఛోళబాలి
కాముఖస్తోమ యయ్యాపగాలలామ. 320

ఉ. ఇవ్వలి చేవులం దుమికి యీఁది తటాలున సీటివాలుగా
నవ్వలిగట్టుఁ జేరు ద్రవిడాంగన లంబురుహోత్పలంబులక్
దవ్వుగఁ ద్రోచు జాడతగుఁ దన్నది జందెపువాటు గాఁగమై
మవ్వపు నీలపు న్నరు లమర్చిన కొక్కున నక్కడక్కడన్.

క. అసమలసమానబిసరుహా
విసరలసద్ధూళి కలితవిభ్రమదావ
ర్తసముదయం బానదిలోఁ
బొసఁగుం జలనరుల గొడుగుబొమ్మరములనన్. 322

వ. వెండియు నఖండతరతీరాగ్రహారయాయుజూక నిరంతర ప్రతిష్ఠిత సవనపవనసఖ ధూమస్తోమంబు లంబుధిభ్రమావలమాన జలపానవిలోలవలాహకంబులయందంబుఁ బొందుపఱుప, నిరుపమానతపఃస్థైర్యస్థాపిత కాశాతిప్రకాశకుసుమంబులు పుణ్యానదీశ్రేష్ఠతా ప్రతిపాద బిరుద చామరంబుల సింగారంబులం బొంగింప సముత్తుంగ చటచ్చటారావగౌర వాతిభీత నిజవధూజనసమాశ్వాసవచనముఖరపథికతరుణిని కరంబు లుల్లసితవల్లభచర్యాస కాశాత్మ చర్యాత్మదృతదీప్తకలాపంబుల విధంబునం జెలంగ నభంగ బాహాప్లవనపరాయణజనో త్తమాంగ వలయితధవళవసనంబులు విహారసమాయాతస్రోతవ్యాళ కంచుక సమంచితకుండలీకృత భోగంబుల సోయగంబునం గనుపట్ట నీరుగట్టున నెట్టుకొను తియ్య

మామిడిచెట్టులం దొరంగు ఫలరసంబునం బదనైన తావు
నం బొదలి పాఱు పచేలిమభిదేలిమేకురసంబునకుఁ దోడు
చూపు వేరుపనసపంటిరసంబుల కాలువలకు వింతలు గల్పించు
నానాప్రసూనరసంబుల నిర్ఝరంబు లుభయపార్శ్వంబులం
బొలుచు నితరనదీకదంబంబుల చక్కఁదనంబు నెఱొక్కలుప
నిక్కువం బిక్కటిల్లు తమ నిబ్బరపు గుబ్బలకు సురాళింపఁ
బూనుకరణిం దాల్చు కనకకుంభంబులతో రంభాస్తంభంబు
లనడుమవెడలి పోఁకమ్రాఁకుల నొరసికొని యాకుఁదోఁట
లకుం గేడించి లికుచవనాంతరంబు ముందఱుం గనం జెలువు
మీఱు సప్తసముద్రంబు లేకీభవించినతెఱంగున నంబు
తత్త్వంబు సాఱొత్కరించినవిధంబునఁ బ్రవాహవిజృంభ
ణంబు చూచుచుండ నొక్కనాఁడు. 323

తే. మణిధరనామకుఁ డగు నొక
ఫణివరుఁ డవగడము కతనఁ బడి యన్నదిలో
గణనాతీతభయంబునఁ
దృణముం బలె ఝరముపెంటఁ దేలుచువచ్చెన్. 324

తే. వచ్చు నతనిఁ జూచి వఱద వెంబడినట్లు
భీతి నరుగు నొక్క భేకవిభుఁడు
కాష్ఠబుద్ధిమణివికాసితతత్ఫణా
గ్రంబు నెక్కి బ్రదుకఁ గంటి ననుచు. 325

క. ఘనతరతరంగఘట్టన
జనితవ్యథనిజఫణాగ్రసక్తుం డగునా
తని నెఱుఁగఁ డురగవరుఁడుం
జనియెం దరిఁజేరలేక ఝరవేగమునన్. 326

క. చనువేళఁ దద్విధంబుం
గనుఁగొని తత్తీరశాఖఁ గాలూఁదిన ఖం
జనవరుఁ డొకఁ డిది యూరా
యని నవ్వుచు మఱియు నమ్మహాహికి ననియెన్. 327

తే. అకట ఫణిరాజ నీకు నాహారమైన
కప్ప తలమ్రీఁద నుండుట గానవేమొ
తెలియ కేమయ్యె దరిఁజేర నలఁతదీఱె
దీని గబళింతునని యుంటివేని వినుము. 328

క. ఇది మంచిబుద్ధి యింకం
బదటము చే నించుకేని భాషింపకు ప
ల్కెదవేని నోరు నిలువక
వదరిన భూసురుని పగిది వగతువు సుమ్మీ. 329

క. అనుచుఁ బాలసరస్వతి
జనవరఖంజనము నపుడు సర్పముతోడఁ
వినిపించిన యాకథ నే
వినిపించెద నేటిప్రొద్దు వేగం జనియెన్. 330

తే. కాన నేఁడెల్ల మదిలోనఁ గార్యసరణిఁ
జూచి యూహించి తలపోసి చూచికొనుము
యిల్లి తెలియంగ లేకున్న నేనె వచ్చి
తెలిపెద నటంచుఁ బలికి యక్కలికి యపుడు. 331

క. జననాథుఁ డంప నేగెను
దనయింటి కటంచుఁ బలికి తద్దయుఁ బ్రేమం

బునఁ బల్కె వైశ్యభామిని
విని వేగుట గాంచి మదనవేదనమతితోన్. 332

తే. అంతిపురమునకేగి యయ్యబ్జనయన
నాఁటిరాతిరి భూనాథు నరయఁ దలఁచి
దూతికాయుక్త యగుచు నేతెంచినట్టి
సెట్టిసానిఁ గనుంగొని చిలుక వలికె. 333

తే. సకలశుభమస్తుతే వైశ్యసారసాక్షి
యక్కడికి దెల్పి నిల్పితినమ్మ కథయు
మదిఁ దలఁపువచ్చె నటుల నమ్మంత్రితనయ
వేగమఱునాఁడె భూమీశు వెట్టిబుద్ధి
మాన్ప మదిలోఁ దలంచి సంభ్రమముతోడ. 334

వ. నవరత్నఖచితచతురంతయానాధిరూఢయై యవ్వారారోహ
హజారంబుఁ జేరం జని యవనికాభ్యంతరంబునఁ గూర్చుండి
మీనహాసకారణాధీనాజ్ఞానపరుండై యున్న యన్న రేంద్ర
చంద్రుం గని దత్కథాప్రసంగంబు వినుమని యిట్లను నట్లు
మహాప్రవాహముఖంబునం బడి తెప్పిరిల శక్తి చాలక
మండూకధృతమస్తకంబై పోవు నమ్మహాభుజంగంబుతో
నాఖంజనం బిట్లనియె. 335

క. ఆకథ వినుమని తద్దా
థాకథనకుతూహలంబు దఱుమఁగ వెంటన్
నాకపథంబునఁ బోవుచు
నాకుండలివిభునితోడ నతఁ డిట్లనియెన్. 336

ఉపకథలో నుపకథ

సీ. తామ్రపర్ణీతీరధరణిపై నొకయగ్ర
హారంబు కోశాంబి యనఁగఁ బరఁగు
నచ్చోట విష్ణుశర్మాఖ్యకుం డై యొక్క-
భూసురుం డలరు నద్భుతచరిత్రుఁ
డాతండు సుకుమారి యనుభార్యతోఁ గూడి
యఖిలసౌఖ్యంబుల ననుభవించు
నంతట నయ్యింతి యాత్మజాతులఁ గాంచి
కడియంపుఁజే మీఁదుగాఁగ దివము

తే. నేరుటయు వార్ధకమ్మున ఘోరతరవి
చారగరిమను నతఁ డర్థసంగ్రహమున
కిచ్చగింపని యాతనివృత్త మెఱిఁగి
తల్లియు సహోదరీజను లెల్లఁ గదిసి. 337

తే. భార్య యుండిన వనమైనఁ బట్టనంబు
పత్ని లేకున్న గృహమైన బహుళగహన
మగుచుఁ గాన్పించు నరులకు నంతయేల
నాలు లేకున్న విధినైన నధమముఁ డండ్రు. 338

క. యాగముల నయోగ్యుండగు
భోగములకు బావహ్యుఁడౌ సుపుత్రోదయలీ
లాగణ్యయైనభార్యా
యోగము లేకుంట నరుల కుచితమె చెపుమా. 339

ఆ. ఎంత దుఃఖమైన నింటికి వచ్చి యి
ల్లాలిమొగముఁ జూచినపుడె తలఁగు

నిది యెఱింగి కాదె ఋషులు వసిష్ఠాదు
లును సభార్య లగుచు వినుతిఁ గనిరి. 340

క. ఒడలంటఁ గాళ్లుపిసుకం
గడివెడు వేన్నీళ్ల నీయఁ గంచము వెట్టక్
బడక యమర్పఁగఁ జేతికి
విడెమీయఁగ భార్య కాక వేఱొక తగునే. 341

తే. తిథులయందైన మఱి యపత్నికుఁ డనుచు
బ్రాహ్మణార్థంబుఁ జెప్ప రేపాటివారు
నొకఁ తె రూపసిగాకున్న నోసియన్న
నోయనెడు మాత్రమునకైన నుండవలయు. 342

క. కావునఁ బునర్వివాహము
గావలయు నటంచుఁ దెలుపఁగా నాతఁడు మే
ధావిని యను భూసురసుతఁ
బావనతరవంశజాతఁ బరిణయమయ్యెన్. 343

క. ఇలునించికొనుట మొదలుగఁ
జలమున మొ డొడ్డి మిగులఁ జండించుచుఁ ద
త్కులకంఠి గురుజనంబుల
కులధర్మం బెంచ కేలుకొంచుం దిరుగున్. 344

సీ. తండులమాషముద్గముల గాదెల నించి
మీఁద బిళ్ల లమర్చి మెత్తు వెట్టుఁ
బక్వశాకం బెల్లఁ బతికంచమునసుంచి
యొడికంబుగాఁ బట్టి యూర్చి వైచు
నాజ్యతైలఘటంబు లన్నియు వానెన
ల్లట్టి యందనిచోట నుట్టి నుంచు

దధిపయోముఖరసద్రవ్యంబు లెల్ల దొం
తుల సందు మూలమూలల నడంచుఁ
తే. జిక్కుఁబిలువాన మొకయింటఁ జేర్చి తలుపు
చిలుకు ముద్రించి బీగముచేయిరొండిఁ
జెక్కిఁకొనుఁ గొత్తవలపునఁ జిమ్మిరేఁగి
వల్లభుం డెల్లయెడఁ దన్ను జెల్లవిడువ. 345

తే. ఇంట నెవ్వారయిన భిక్షమిడిన ముష్టి
వెట్టినఁ గరాళితేజి యొప్పిదము దోఁప
నెగిరిపడి యిందులకు మీర లెవ్వరనుచుఁ
బెద్దపులిఁ బోలె రొప్పు నాబిసుహాఁకి. 346

శ. నాయి ల్లిది నాకాఁపుర
మీయెడ నాసొమ్ము దినుట కెవ్వరు మీరా
రాయంచు నత్తవదినెల
వాయొడక కసరుఁ బోరు వారలతోడన్. 347

తే ఇవ్విధంబున మెలఁగు నయ్యింతి యొంటి
తిండికతమున నినుమడి కండపట్టి
నీరుపోసిన మేనితో నిలుపరాని
మనసుచే జారభోగ మేమఱక తిరిగె. 343

సీ. కలికిమాటలు కిలకిల నవ్వు లోరచూ
పులు మోవివిఱుపులుఁ గులుకు నడలుఁ
బైఁటజారులును సోబానపాటలు కొప్పు
సవరించు నీటు చేపన్న వగలు
గోటిచిన్ములు తెచ్చికోలు నెవ్వగ లేని
వెఱపులు నెచ్చెలి వెన్ను చఱపు

మోముద్రిప్పులు బొమముడి ఱొమ్ముతాటింపు
రాని జంకెన కావరంపుఁబొగరు
తే. మొలకసిగ్గులు పట్టికొంకులును దలుపు
చాటునిలుకడ లలితవేసటలు చూపు
గడియలో వింతపగకానిఁ గాంచెనేని
కొమ్మ మానుని జంత్రంపుబొమ్మకరణి. 349

తే. ఇవ్విధంబునఁ జలిదీతి యింటిపనులు
నూఱునటు వెట్టి వల్లభునోరుఁగొట్టి
యెల్లసొమ్ములు జారుల కెదురు వెట్ట
సాగె నిచ్ఛావిహారనిశ్చలత మీఱి 350

సీ. పొంకంబుగా నూనె పంకించి సవరంబు
కుప్పె గన్పడఁ గొప్ప కొప్పువెట్టు
నీటికాఁగులలోన నీడ చూచి రువార
మిట్టైర యనఁ జాదుబొట్టమర్చు
జనుదోయి జిగిమించుకొనఁగఁ బూసినమాడ్కి-
రహిమించు గుత్తంపుఱవికఁ దొడుగు
సురటి విచ్చినరీతిఁ దొరయు కుచ్చెల నేల
జీరాడఁగాఁ జల్వచీరఁగట్టు
తే. జాఱు పైఁట చెఱుంగు బంగారు పూల
గాజులబెడంగు జారశృంగారములకుఁ
జొక్కుచూపు మెఱుంగు తళుక్కు మనఁగ
వీథి నేవేళ మెలఁగు నవ్వి ప్రవనిత. 351

క అంతట మగనికి నన్నం
బింతయిడక వండినట్టి దెల్లను జారో

పాంతములఁ జేర్ప నాతఁ డ
నంతవ్యథఁ గూటిబీదయై నెవ్వగలన్. 352

క. నీనడకలు గంటి గదే
కానీవే నగరఁ జెప్పి కారించెద ని
న్నేనంచుఁ గుంటిసుంకరి
పూనిక చెదరించుఁ బొలఁతి బొమముడి వెట్టన్. 353

తే. అంత నయ్యింతి యొక్కింత యలికియాడి
ప్రేగులోపలితీఁట నీబీదముసలి
కిన్ను లుండంగఁగద నన్ను గదుమసాగె
ననుచు జింతించి యొకయుపాయంబుఁ గాంచి. 354

తే. గ్రామదేవతయగు నమ్మగారి గుడికి
దినదినంబును జని మహాదేవి మగని
గ్రుడ్డిగావింపు మేఁటేఁట గోడిబలియుఁ
బొంగలి ఘటింతు నని మ్రొక్కి పోవు మగిడి. 355

ఉ అంతట విష్ణుశర్మ జఠరానలతాపము పర్వ నెంతయుం
జింతసహించి యించుకయు శీఘ్రయొనర్ప నదక్షుఁ డౌట నీ
యింతి నిజేచ్ఛమై మెలఁగనిమ్మిఁక నన్నముఁ బెట్టినేని నా
కంతియె చాలు దీనికి నుపాయముఁ జూచెదనంచు
నెంచుచున్. 356

తే డొరివెలుపలఁ దగు నమ్మవారిగుడికి
దినదినము భార్య చనియెడు తెఱఁగుఁ దెలిసి
యచటి కొకనాఁడు మున్నుగా నరిగి శక్తి
వెనుకఁ గూర్చుండు నంత నవ్వనిత వచ్చి. 357

క. అమ్మా ప్రతిదినమును నే
నిమ్మాడిక్ నీడుఁగొనఁగ నెన్నటి కీక నీ
పమ్మగని గ్రుడ్డి చేసెదు
నమ్మిన నాకోర్కి నీఁగొనర్చుట గాదే. 358

క. అని మ్రొక్కిన నప్పలుకు
ల్వని ధరణీదేవుఁ డెలుఁగు వేఱొకభంగిం
దనరఁగ నద్దేవత ప
ల్కినగతి నిట్లనియె నుమ్మలిక మెల్లఁజనన్. 359

క. నీమగని నంధుఁ జేసెద
నామాట ల్వను మతండు నలుగుడుపడరా
దోమగువ యతని కన్నము
ప్రేమంబునఁ గంచ మరసి పెట్టుము దినమున్. 360

మ. అన మేథావిని శాంకరీవచనమే యంచు న్వితర్కించి యం
త నిశాంతంబున కేగి వల్లభునకు న్వడ్డింప నన్నంబు శా
కనికాయంబును సంఘటించిన నిజాగారంబుఁ జేరంగ వ
చ్చినవాఁడై యతఁ డూరకుండక మదశ్రీ నిట్లను
న్భార్యతోన్. 361

క. తరుణీ యేమో తెలియదు
తెరగట్టినయట్టు లున్న దే కన్నులకుం
దెరువడుగుచు వచ్చితి మం
దిరమున కీక నేమి యనుచుఁ దెలుపుదు సీకున్. 362

క. ఇన్నాళ్లకరణి నేరము
లెన్నక నీయిచ్చుఁ దిరుగు మిడియు మొదలుగా

నన్నమ వస్త్రం బిడుచున్
నన్నుం బోషించు మింక నలినదళాక్షీ. 363

వ. అనునప్పలుకుల కప్పడఁతి యతనిం దప్పక కనుంగొని యతండు నిజాగమనసమయమున నింటిలోన లేఁడనియు నింతలోన నిప్పాపి కంధత్వంబు ప్రాప్తించెనే యనియును మదీయభ్రమావిభ్రమం బింతయొకాక లోకంబులో నుపలంబులు పలుకంజాలునే యనియును జల్పపరాయణుండై యితం డద్దేవిమఱుఁగున గూర్చుండి పలికెం గావలయు ననిసిద్ధాంతీకరించి వంచనాపరుం డగునితనిం బోషించిన మంచిదాన నగుదునే యని యెంచి కావించినసమంచితాన్నశాకానీకంబులు జారలోకంబున కర్పించిన నవ్విష్ణుశర్మయునెత్తెఱుంగక నిత్తెఱుంగున మాటలాడి నోటికూటికిఁ జేటు దెచ్చుకొంటిఁగదా యని డెందంబునం గుంది వినిందితరసనుండై కృశించెం గావున మౌనంబున నుండుమని ఖంజరీటంబు తెల్పిన సానుభవంబున మేను మఱచి యయ్యూరగవరుండేతత్కథావిశేషం బింతయొప్పునే యని యుచ్చైస్వనంబునం బలికిన నులికిపడి యవ్వలికిం జనిన మండూకమండలేశ్వరుం గనుంగొని యిప్పాటనోటికిడి పోఁగొట్టుకొంటివే యని ఖంజరీటం బరిగెఁ గావున. 364

ఆ. పరుల నడుగరాని పరమరహస్యంబు
లడుగఁ దగునె విక్రమార్కభూప
నీవె తెలిసికొనుము నేఁడెల్ల లేకున్న
తేపు తెలియ నేర్పఱింతు నీకు. 365

తే. అని యమాత్యతనూజ యయ్యధిపుచేత
నంపకము గాంచి యింటికి నరిగె ననుచుఁ
జిలుక వచియింప నంతలో జలజబంధుఁ
డుదయగిరిసౌధవీథిపైఁ బొదలుటయును. 366

చ. కనుఁగొని యాప్రభావతి జగజ్జనరంజనరాజభాషణం
బెనయక చిల్కపల్కులకు నేమఱియెఁ హృదయంబటంచు
మోహనగృహసీమఁ జేరి మఱి యంబుజము ల్ముకుళించు
వేళఁ బూనినపని కేగుచోఁ గలువ నేజపురాయనితేజి
యింపునన్. 367

తే. కప్పురపుబొట్టు చెమటచేఁ గరఁగి జాఱఁ
జక్కఁ దిద్దుము పూర్ణిమాచంద్రవదన
యింతలో నొక్కకథ వినిపింతు ననుచుఁ
బలుకఁదొడఁగెను బులకండ మొలుకుచుండ. 368

క. మఱునాఁడు విక్రమార్కుం
డరసియుఁ దెలిసికొనలేక యమ్మంత్రిసుతం
బరిచారకయువతి పరం
పరచేఁ బిలిపించికొని సమాదరణమునన్. 369

తే. తెరమఱుంగున నిలుప నత్తెఱవ పరుల
నడుగఁగూడని యిక్కార్య మడిగినపుడె
ప్రబలతరమైన జాతిస్వరంబుఁ జూపి
యడలు తురగంబుతోడ జోడగుదు వీవు. 370

అయిదవ యుపకథ.

ఉ. ఆకథఁ జిత్తగింపుము ధరాధిప సాధువనం బనంగ న
స్తోకతరప్రసిద్ధిఁ బొలుచుం బుర మొక్కటి యందు మందరా

ఖ్యాకలితుండుశూద్రుడునయాన్వితుఁడైతగునాతఁడిందిరా
లోకన మేమిలేమి నతిలోకదరిద్రతఁ జెంది కుందుచున్.371

సీ. కొలుచువారల నోరుగొట్టి లెక్కలువ్రాసి
హారువుమాఱుగ మణియములు చేసి
బ్రమసి యాసాసలరసవాదము లొనర్చి
ప్రకటించి రాజపట్టికలు దీర్చి
ప్రతివాసరంబు లేర్పడఁగఁ జేరువగట్టి
వాటంబుగాఁ దెరువాటు గొట్టి
వేళ్లమందు లమర్చి విషవైద్యతవహించి
తఱుఁగుబేరముల నెంతయును మించి

తే. మ్రుచ్చువగయును గని చూచి మూటమోసి
సుంకరులతోడ నొనఁగూడి జూదమాడి
యిట్లు వర్తించియును నాతఁ డేమి యందు
గళవళముఁ జెందెఁ గూడుఁ గోకయును లేక. 372

తే. అంత నమ్మందఱుం డమందా ర్తి సుదర
పోషణంబుకై యూరిపొంత దోస
తోఁటఁ గావించెఁ గావడిపాటుపడుచు
నదియు నధ్వన్యదృక్ఫరం బై తనర్చె. 373

ఉ అంతట నొక్కనక్కవొర యంబుజబాంధవుఁ డస్తపర్వతో
పాంతముఁ జేరుదాఁక బొరియం జఠరానలకీల నెంతయుం
జింతిలుచుండి రేలు తన జీతపుబంటులు దాను భీతియొ
క్కింతయు లేకయే మెసవి యేగుఁ దదీయఫలంబు లన్నియున్.

తే. ఆస్పృగాలాగ్రణికి ఘటకాకర్ణ వెలయు
నాతఁ డీరీతిఁ గర్కరికాతిపర్ణ

ఫలపరంపరనుదరసంభరణావృత్తి
నడుపుచుండఁగ మందరుం డలుకవొడమి. 375

ఉ. అక్కట దోసతోఁట యిదియైనఁ దదీయ ఫలంబులమ్మి యీ
డొక్కను సాకఁగోరితిఁ గడు న్నడురేలునవచ్చి యెవ్వరో
మక్కువలేకనాకడుపుమంటయుఁబుచ్చికొనంగఁబూని యీ
చక్కెరవంటిపండ్లు తినసాగి రటంచుఁ గృశించు నెంతయున్.

చ. ఒకమృగధూర్త రాజవరుఁ డుజ్జ్వలనీతివిదుండు ధీరనా
మకుఁ డతిదూరఘోరవనమధ్య విహారుఁడు విద్విషద్విదా
రకుఁ డొకనాఁడు వేడుక సరాళముగా భటకోటితోడ నో
డక యరుదెంచె నచ్చటి కటత్తటిదీక్షణవీక్షితాస్యుఁడై. 377

తే. వచ్చి బడలిక దీర్చు దుర్వారకర్క-
రీషలామోదధౌరంధరీవరిష్ఠ
పవనములచేత నాహారభాగ్య మిచట
నబ్బు ననియెంచి కెలని బిట్టడవి విడిసె. 378

క. తనమంత్రివరులతో మం
తనమున నీదోసతోఁట తనరెడుచోటఁ
మనజాతివార లుండరె
యని యాలోచనమొనర్చు నాసమయమునన్. 379

మ. ఘటకుండంతట వేగువారు నుడువంగా ధీరుఁ డారీతి వ
చ్చుటలెల్లన్వినిమంత్రులంబిలిచియిచ్చోఁ బోయిసంధించియు
త్కటమవైశ్వభవమెల్లఁ జూపుటనువో కాదోవిచారింపుఁడే
మిటికన్నన్మన కొక్క వేళకగు తన్మిత్రత్వమంచెన్నెదన్. 380

చ. అది యటులుండె నంతటిమహామహుఁ డిచ్చటి కేగుదెంచినం
దుదిమొదలేనెఱింగియునెదుర్కొని పూజయొనర్పకున్కి యొ

ప్పదు మనమ ట్లొనర్చినను బ్రాభవహానియె గౌరవంబు సొం,పుదనర మున్ను మ్రొక్కిగద మ్రొక్కుగొనన్వలయుం జగంబునన్. 381

క. అనిన విని సచివులందఱు
ననఘూ మఱే యాతఁ డింత యధికుండైనం
గొనివచ్చి పూజలిచ్చిన
మనకుం దప్పేమి యది సమంచిత మనినన్. 382

తే. బుద్ధిసారాఖ్యసచివుండు పూని పలుకు
దొరను మంత్రులఁ జూచి సంతోషమయ్యె
మొదల నెందైనఁ జన నాకు ముదలయిచ్చి
ధీరజంబుకవరుని సంధింపఁజనుఁడు. 383

వ. అనినం దదీయసంధానసముత్సాహభంగకారణం బగునతని ప్రతీకారవచనంబులకుఁ జిడిముడిపడి యితండేమియెఱుంగు విచ్చేయుం డనుచు సంధానపరకృత్యులైన యమాత్యులం గూర్చుండ నియమించి యామృగధూర్తచక్రవర్తి యిట్లనియె. 384

క. ఒకనికిఁ దెలియు న్వేఱొక
నికిఁ దెలియక యుండుఁ గార్యనిర్ణయ మితఁడే
టికి నడ్డుగాళ్లు వై చెనొ
యకటా యది యెల్లఁ దెలియ నడుగన్వలయున్. 385

క. అని బుద్ధిసారు నెమ్మొగ
మునఁ జూపులు నిలుపఁ గేలు మొగిచి యతం డో
యనఘాత్మ వీరికన్నం
ఘనుఁడంగా నైన నొక్క కార్యము వినుమా. 386

చ. మును వినియుందు ధీసుని సమున్నతగర్వవిహారుఁ డంచునా
తని మదికి న్భవద్బలవితానము చీమలచాలుఁ బోలె నై
కనఁబడు నీవు పల్కు నుడికారపుమాటల కెల్ల నాతఁడా్ఱన్.
డును విరసంపుఁ బల్కులు గడున్ మఱి మోసము వచ్చు నత్తఱిన్

క. మోసము వచ్చుట యరుదే
యీసునఁ దద్గర్వభాష లిచటి సృగాలా
గ్రేసరులు సైతురే విను
మాసమయము సుమ్ము దొరల కవగడ మరయన్. 388

ఆ. అతఁడు గర్వయుక్తుఁ డౌటయుఁ గాకున్న
నొకనిదర్శనము మహోగ్రశౌర్య
ప్రభుగుణంబు విడిచి పరభూమి కింత దూ
రంబు వచ్చునే సరాళ మనుచు. 389

క కావున గర్వాతురుఁడై
కావలెఁ గాదేని యిచటి కర్కరికాళిం
దావిని తదాశ వచ్చిం
గావలె నెక్కొన్న మనకుఁ గావలెఁ జుమ్మీ. 390

మ. మనకీకర్కరికాఫలాళిగద సామ్రాజ్యంబు గల్పింపఁ జా
లినయాహారము దానికై యితఁడు దోర్లిలాసముల్లాసతం
జనుదేర న్మనమేగి విందులగతి న్సంధించు టేకార్య మి
ప్పని నాకు న్సరిపోదు మీకు రుచియింపం బోలు నిప్పట్టునన్.

వ. అకార్య మాత్సర్యకృతానురాగు లగు నీనియోగుల మాట
లకుం గోపాటోపంబు నామదిం బాటిల్లదు దుష్టనిరసన
శుభానయనిష్ఠాగరిష్ఠులు కాక కాలోచితప్రభంజన మాత్ర
కృత్యులగువార లమాత్యులే యది యట్లుండె నతనిం గని

తోడితెచ్చితేనియుం దదీయశ్రమాపనోదారం బగు నాహా
రం బిడవలయుం గదా యీకర్కశారీవనంబు కొంచెంబగుటం
బరాక్రమంబుఁ జూపకుండునే యంటివేని దానికిం బ్రతి
కార్యం బీయుపాయంబునఁ బన్నివచ్చెద ననిి కర్ణోపాంతం
బునం గొన్నిమాటలు నొడివి నిజాధినాథు డెస దరహాసం
బగు నంగీకారంబుఁ గైకొని బుద్ధిసారుండు తదాస్థానంబు
వెలువడి 392

క. తటచలితచలదళచ్యుత
తోటతోటరవశాలిఫలమిథోరణక్షేళీ
పటుతరజలచరనికరో
త్కటమై తనరారు చెఱువుకాలువఁ జేరెన్ 393

తే. చేరి పనిపూని యిటకు వచ్చితి మదుక్తి
కొదవపడకుండ నెట్లొనఁగూడు నొక్కొ
కార్యమని నాల్గువిక్కులు గనుచునుండ
దైవనళమున నత్యద్భుతంబుగాఁగ. 394

సీ క్రవ్యాగతోగ్రకాకవిధూతమణికా
పుంజమై తగు వెన్నుపుంటితోడ
బాలక్రీడావిపాటితరోమజా
లంబైనయట్టి వాలంబు తోడ
నగ్రిమపాదబంధాతిక్రుథాసముం
దనములౌ వెడవెడ దాట్లతోడఁ
గఠిననిజస్వామికరకాష్ఠనిహతజా
తంబునై తోరంగు రక్తంబుతోడఁ

తే. గర్ణకంఠోదరాధారకంబు లగుచు
నమరు ముయ్యారు పిడుఁదుతండములతోడ
నచ్చటికి వచ్చె నొకయశ్వ మల్పహేష
జాతి దెల్పఁగ జలపాన సంభ్రమమున. 395

ఉ. వచ్చి జలంబు గ్రోల నిలువంబడఁ గన్గొని బుద్ధిసారుఁ డు
ద్యచ్ఛతురత్వ మొప్ప వినయంబునఁ జేరి నమస్కరించి యే
నిచ్చట నిన్నుఁ జూచి చనియెఁ బహుకాలము నేఁడుగంటినా
ముచ్చట లెల్లఁ దీఱి మన మున్నటి నెయ్యము లేచుకొందువే.

చ. అది యటు లుండె నీతను వనంతబలాఢ్యము బక్కచిక్కియు
న్నది యిది మూఁఁఁరూపుపడి యద్దిర యిద్దురవస్థ యే క్రియం
గదిసెనొ నన్నువంటి చెలికాఁ డొకఁ డుండఁగ నిమ్మనో
వ్యథా, భ్యుదయము వొందనేటికి నయో నను వింతఁగఁ
జూడఁ బాడియే. 397

క. అనిన విని యత్తురంగం
బనఘా నిను మఱవనేర్తునా బహుకాలం
బునకైన బుద్ధిసారుం
డనుసుకృతివి గావె నెయ్య మలఁతియె మనకున్. 398

క. మామా యల్లుఁడ వని మన
మామాడ్కిఁ వావి యొకటి యమరించి నయ
శ్రీమించఁ బ్రవర్తిల్లుట
యేమైన న్మఱువాఁడనే గుణహారా. 399

చ. ప్రకటవిషాదవేదనపరస్పరవృత్తి నినుం గనంగఁ దా
వకవిహితప్రవృత్తికి నవజ్ఞత యొంచక పల్కరించి నీ

వకుటిలవృత్తివై తి వినయాభరణా మదిఁగోరియుందు మా
యకహృదయవ్యథాకథ సమస్తము నీకెఱిఁగింప నెప్పుడున్.

ఉ. ఈపురి నొక్కరెడ్డి వెలయించ్చి ననుం గొనితెచ్చి పోషణ
శ్రీపరివర్ధమానునిఁగఁ జేయుట నీవు నెఱుంగుదే కదా
యాపయి నాతఁ డొక్కయెడ నైన ననున్వొలకిచ్చె నన్యవి
త్తాపహృతిప్రణీతమతిహారికి వేఱొక బేరివానికిన్. 401

క. అతఁ డింక నేమి సెప్పదు
సతతము నూరూరిసంతసంతల కత్యు
ద్ధతిఁ బెఱికలె త్తి తఱుము
న్మతినరయం డింతయైన మత్తను బాధన్. 402

తే. పెఱికయేచాలు నానడ్డి విఱుఁగఁజేయ
దానిపైఁ దానునెక్కు నింతయునుగాక
యకట వయ్యాళిగాఁగఁ బొమ్మనుచుఁ గొట్టు
నతనిచేతులలోఁ జెంగలమ్మ గొట్ట. 403

మ. పొరుగూళ్ళం దిరునాళ్లుసాగిన భరంపున్నానిసి న్మోయని
ష్ఠురవృత్తిన్ననుఁజూపి సుంకము లటంచుం గూలియించు
న్వారా, లురయం బారఁగ మోచి నన్నుఁదఱుము న్లోభా
ష్టిమైఁ దా నిరా,దరుఁడై మేఁపఁడు కాళ్ళుగట్టి విడుచుం
దత్తత్ప్రదేశంబులన్. 404

తే. గొఱపమా లేదు నీరార్చుగొడవ యెఱుఁగ
గడ్డి వేయఁడు కవణంబు గానివావి
జంబుకాధీశ చూడు మీచాయ నేను
గుఱ్ఱమై పుట్టి యీగోడు గుడువవలసె. 405

క. త్రిమ్మరి మాపటికై తన
యిమ్మున కేతేర దుక్కి యెసుపోతులు రెం
డిమ్ములఁ గొమ్ములఁ జిమ్ముం
గ్రమ్మిన నిర్దయతఁ బసులగాడింగట్టన్. 406

ఉ. అక్కఱినాత్మకుండు కసవారసి తెమ్మని కూఁతుచేతికిం
జెక్కుడుఁబాఱ యీయ వడి నెట్టది వెల్వడి చేనిమంచెపై
నెక్కినజారుఁగూడి రమియించి దినాంతమునందు వచ్చి బ
ల్తొక్కులు నామొగంబున విదుర్చును గొన్నితృణాగ్ర
ఖండముల్. 407

క తొంటిజని వానియు ప్పటు
తింటిఁ జుమా యింతపాటుఁ దెచ్చుకొనుటకై
కంటికిఁ గూరుకురా దాఁ
కంటికిఁ దుదిలేదు చిక్కకయె యెట్లుండున్. 408

క. ఇటువలె నున్నది నాకథ
ఘటకసృగాలేంద్రుఁ గొలిచికద యుండుదు వ
ప్పటుమతికి నేమమే యి
చ్చటికేటికి వచ్చి తనిన జంబుక మనియెన్. 409

తే. అకట నీయట్టి సుగుణరత్నాకరునకు
నిట్టిదురవస్థ వచ్చెనే యింకమీఁద
నంతయును జక్కనయ్యెడు నస్మదాగ
మనము వినిపింతు వినుమాసమానమాన. 410

క. ఘటకున కహిభయమొదవె
న్నటుగతి నీకుఁగల పక్షపాత మతనిపై
నటియింపఁజేసి మెలఁగుము
దిట మలరం దార్క్ష్యనామధేయుఁడ వగుటన్. 411

వ. అని ధీరాగమనంబు సవిస్తరంబుగాఁ దెలిపి వెండియు. 412

తే. నీవు మాకెల్ల దొరవోలె నేఁడు మొదలు
కొన్ని నాళ్లుండు భవదీయఘోరమూర్తిఁ
గాంచి ధీరుం డపూర్వమృగం బటంచుఁ
దలఁగు నది మాకు శుభము గంధర్వరాజ. 413

క. ఈరేయి దోసపండ్ల
వ్వారిగఁ దిను మర్కుఁ డపరవసుధాధరముం
జేరినపిమ్మట నిలుమీ
చేరువ నే నపుడు వచ్చి చేర్చెదఁ దోఁటన్. 414

క. అనిపల్కి బుద్ధిసారుఁడు
చని యంతయుఁ దెలిపె ఘటకజంబుకకులనా
థున కంతటఁ జారులు దె
ల్పిన నది విని ధీరుఁడొక్క లేనగవలరన్. 415

క. తనమంత్రి సుముఖనామకుఁ
గనుఁగొనుటయు నతఁడు లేచి కార్యముమీఁద
న్నునుఁ జిత్తగింపు మనుచుం
జనియెం దత్తురగమున్న చక్కటి కెలమిన్. 416

చ. చని కరము ల్మోగిడ్చి బుధసన్నుత జంబుకజాతివాఁడ న
త్యనఘుఁడ నే నతీతము ననాగతము న్మఱివర్తమానముం
గని వివరింతు నిప్పు డొక కాతియచే వెతఁ జెందినాఁడ వి
ద్ధినమున నీకుఁ గల్గువడ దేఱఁగ గర్కరికాఫలావళుల్. 417

చ. ఇది నిజమైన తేపు వచియించెదఁ దక్కినకార్యమంతయుం
దుదినొక విన్నపంబు దయతోవిను మాఁకటఁ గుందినాఁడ
నే, డదనున దోసపండ్లు తినున త్తఱి ననొక్కసారి పిల్వ

నేఁ, జెదరని ప్రీతి నివ్వెలుఁగుచెంగట నివ్వలఁ బొంచి
యుండెదన్. 418

*క. అనిపూన్చి ధీరతో న
త్యనుపమగతి సుముఖనాముఁ డవగడమగున
ట్లొనరించి వేగవచ్చితి
నని తెలిపె న్రవియుఁ బశ్చిమాంబుధిఁ గ్రుంకెన్. 419

వ. అంత. 420

మ. రవిరాక న్మదిఁగోరు పద్మినులు చక్రస్త్రీలు మోము ల్మడుం
పవియోగవ్యథఁ గుందఁ బొల్పడియెమామాడ్కి న్మముం
గోరుకై,రవణీలోకము చెంగలించె నది చంద్రప్రేమ మస్త
ద్విలో,కవిసృష్టం బనిజారలాడ నడరెం గాఢాంధకారచ్ఛ
టల్. 421

శా. ఆవేళ న్నిజకామినీకరగృహీతాభీలదండావనీ
జావాలీకృతబాహుమూలుఁడుమహీయగ్గికంబళా చ్ఛాదితుం
డావిర్భూత కఠోరఘోషుఁ డయి యాత్మాకల్పితోర్వారువ
న్యావీరుజ్జనితోత్సలావనపరుం డమ్మందరుం డుండఁగాన్.

చ. ఘటకుఁడు పంపఁగా నరిగి కంపవెలుంగు తలంగఁ ద్రోచి యు
ద్భటగతి బుద్ధిసారుఁ డటు తారునఁ గర్కరికాఫలాళిఁ జూ

---

*తే. ఆనిన విస్మయమంది యయ్యీశ్వరత్న
మెంత తారాక్షణగాఁ జెప్పె నితఁ డటుండు
నెంచి యూహారవేళఁ దలంచువాఁడ
ననుచు నమ్మిక లిచ్చిన నాఁటిణంబ.

క. చని సుముఖుం డధిపతితో, ననఘా యీయశ్వమునకు నవగడమగున
ట్లొనరించి వేగవచ్చితి, నని తెలిపె న్రవియుఁ గ్రుంకె సాసమయమునన్.

పుటయుఁ దురంగము నై సవేఁబోలతిక లైగిపోవఁ బత్రములో
త్రుటితములై పడం బృథులతుండముభూస్థలిసోఁకునట్లుగన్.

తే. అంత సుముఖుని దలఁచి యయ్యశ్వరత్న
మలఘు హేషారవంబునఁ బిలుచుటయును
నిదియె పండ్లెల్ల దినిపోయె నేమొ యనుచు
మందరుఁడు కోలచేఁ బరిమార్చెదాని. 424

క. ఇటువలె నొగిలి తురంగం
బటునిటు వడి పాఱిపోయి యస్మధ్వనియే
మిటికిం జూపితకట యని
చటులవ్యథఁ గుందె మహిభుజా వింటికదా. 425

క. కావున నేఁడెల్లను నీ
భావంబున నరయు మెఱుకపడ కుండినచో
నీవిధ మని జలచరహా
ఒసావిరూఢికిని హేతు వమరవచింతున్. 426

తే. అని నియోగితనూజ యయ్యధిపుఁ డనుప
నిలయమున కేగె నని చిల్కపలుకఁ గమ్మ
తమ్మినెత్తావి తెమ్మెర ల్గ్రమ్ముటయును
నలప్రభావతికేళిగృహంబుఁ జేరు. 427

ఉ. అంతఁ గ్రమక్రమంబున నహస్కరబింబము పూర్వశైలసా
ధాంతహిరణ్యకుంభము వివాయసమండలనామఖేటకా
భ్యంతరధాతురాగ మపరాద్రివిమానవితానితాతిదు
ర్దాంతవిభావిభావ్యముకురంబును నై జలరాశిఁ గ్రుంకినన్.

సీ. అద్ధంబులోఁ దోఁచు నబ్జరేఖయనంగ
మోమునైఁ దెలినాభినామ మమరఁ

దలిరాకుపై మొగ్గు నలరుమొగ్గ యనంగ
మోవిపై ముక్కఱుము త్తె మమర
వలమురిపై నంటు జలధిపంక మనంగ
గళముపైఁ గస్తురి కప్పు మెఱయఁ
గాలాహిపై మించు కంచుకంబొ యనంగ
జడమీఁద ముడి పూవుసరము లొరయ

తే. లతనుదోహదధూమము ల్గప్పుకరణి
నంగయష్టిక నీలసంవ్యాన మెసఁగఁ
గదలి యేతెంచె రాజసంగమసుఖైక
పరతఁ జెంది ప్రభావతీపద్మగంధి. 429

ఉ. వచ్చినఁ జూచి కీర మనివారితచాతురిమీఱ నారి నీ
యిచ్చ గణాధినాథు గణియింపు తదాదృతి లేకయున్న నీ
వచ్చటి కేగుకార్యము రయంబునఁ గూడదు చిత్తగింపుమా
తచ్చరితం బటుంచు నుచితంబుగ నెచ్చెలి నిల్పి యిట్లనున్.

తే. అంత మఱునాఁడు విక్రమార్కావనీశు
డలయమాత్యతనూజాతఁ బిలువఁ బనిచి
చనవరులు చెంతఁ గొలువ నాస్థాననీమఁ
జేరి సింగఁపుగద్దె నాసీనుఁ డగుచు. 431

తే. తెరమఱుంగునఁ గూర్చుండి తేనెవాన
ప్రబలఁ గథఁజెప్ప నేర్చినబాఁపనమ్మ
యిప్పుడైనను దెల్పుమా యేలనవ్వోఁ
బక్వమీనము లనుఁడు నప్పడఁతి పలికె 432

క. అడుగం గూడని కార్యం
బడిగెద వట్లేని మును గజాస్యునితో వా

దుడుగక యొనర్చి పిమ్మట
యడలిన వటమునకు సుద్ది యగుదువు సుమ్మా. 433

ఆఱవ యుపకథ.

చ. అది యెటులంటివేని వినుమాహరిశాహరినుండిపన్న గాం
గదుని నివాసమై యలరు కాశికిఁ బోయెడుత్రోవ నీడపు
ట్టదు గద నాఁగమించినయెడన్నొకచో నొకలేఁతమట్టి య
భ్యుదయము నొందసాఁగెఁదఱినొందినవానలచేతనంతటన్.

తే. అధ్వగులు కోడిగములకై యాకులెల్లఁ
ద్రెంచి శాఖావితానము ల్దుంచివైవ
మోడుపడియుండె నది నిల్వనీడపట్టు
గొమ్మయును లేమి తనయందుఁ గుదురుకొనఁగ. 435

తే. అంత నొకశైవుఁ డాత్రోవ నరుగువాఁడు
కెలని కొలనున నాహ్నికక్రియలు దీర్చి
చెంతఁబడియున్న తొయి యాచెట్టు మొదటఁ
జేర్చి విశ్రాంతుఁ డనుచుఁ బూజించి చనిన. 436

క. అది మొదలుగఁ దెరువరులిం
పుదలిర్పఁగఁ దెచ్చితెచ్చి పుడిసెఁడు నీళ్లుం
బదియైదు గజీకి పోచలు
గదియించి చనంగ నచట గణపతి నిలిచెన్. 437

సీ. పాల్పొంగి వఱదలై పాఱఁ జెంగటి యూళ్లఁ
కాఁపుగుబ్బెతలు పొంగళ్లువెట్ట
నీళ్లువెల్లువగట్ట నికటాగ్రహారథ
రాసుర ల్నారికేరములు గొట్ట

యుండిగల్గిండఁ బొన్నాళ్లు కేగెడు జేరు
లకలంకభక్తిఁ గానుకలు వైవఁ
గుప్పగాఁ దెరువాట్లు గొట్టెడు పెనుదొంగ
బంటు లాదాయంబు పంచి యొసఁగ

తే. సీడపందిరి చెంత గన్నేరుతోఁట
నమ్మి పూజించుఁ గ్రొత్తకాణాచిసంబి
పొంతనిన్నిన దారువిభూతిపాత్ర
మమరఁ గనుపట్టె నచట విఘ్నాధి నేత. 438

సీ. తను దలంచినవేళ ధరణీధరకుమారి
పాలిండ్లఁ బోరునఁ బాలు గురియఁ
బొడఁగనవచ్చు వేల్పులఱేని కరిఁ జూచి
దాఁటొయణీభర్త తన్నుఁ దలఁప
మనసునిల్వమి నెమ్మి మాపుపై వయ్యాళి
మన్నించు తనుఁజూచి మరలిపోవ
ముముఁ బిల్వఁ బంపుకొమ్మా యని ప్రమథసం
ఘమ్ములు తన పేరఁ గమ్మలనుప

తే. నతుల కైలాసలీలాగృహాంతరాళ
కేళికాపాళికలును గపోల మరిచ
కాయమానమహాచ్ఛాయజాయమాన
మేదురామోదుఁ డయ్యె లంబోదరుండు. 439

క. ఆతనికి వెఱచి పథిక
వ్రాతము తనుఁ జెనకకునికి వటభూరుహా మ
ఖ్యాతతశాఖాగ్ర వస
ద్యోతటినీహంసికాసముత్కర మయ్యెన్. 440

వ. ఆసమయంబున. 441

సీ. పాటలావనిజాతపటలధూహదము కా
సారార్థజలకుంభజన్మమూర్తి
సహకారశుకభారసారకరణి వ
న్యానంగశూలిపాలాక్షివీక్ష
శాల్మలీఫలదండసంఘట్టనంబు ద
క్షిణమరున్మదహస్తిసింహరుతము
పథికప్రపాంగణప్రాపణాంకణము మ
రీచికానిమ్న గాస్ఫుటపటిమ
తే మహితశైత్యవధూస్తనమార్దదర్శి
చటులజంఘాలవాత్యాళిజననవేళ
తాలవృంతాదిమూల్యప్రదాయకంబు
దనరు సంతప్తజనము నిదాఘదినము. 442

మ. తురగాస్యోత్థ్రిమకృద్దవోద్గతమహాధూమాంబువాహంబు వే, చరమాశాగతమైన గాలి కెదురై సారోజ్జ్వలస్యందనం బు రహిం గ్రాలఁ గుమారు గాలిపటముం బోలెండివిన్నెల్ల నే తిరుగం గానిటులయ్యె నాఁగదినము ల్దీర్ఘంబులయ్యెంగడున్.

చ. పడమటిగాలి వెట్ట నొకపారియుఁ గ్రోలమి నీరసంబులై జడిసిన చిల్వగుంపు నొకపారియు మ్రింగమి సొమ్మసిల్లిమ్రా న్నడినగుతాని నొల్లని ధనాయునికిం దనవాహనంబులం బడిబడియంపెనో యమరభర్తయనందగెదావధూములుల్.

మ. జలజాప్తోగ్రమయూఖపుంజకుముకి న్నప్తాశ్వకాంతోపల మ్ములసోకించి తదుద్గతాగ్నిలవముం బోధించి వాత్యానినా

నిలవేగంబునఁ గాలుకొల్పి పతగానీకంబు పాకంబుగా
నలరించె న్నమయాఖ్యపాచకుఁడు భూతాహారసంప్రాప్తికిన్.

మ. జలమింక న్నయనంబు లాతపభయశ్రాంతంబులై మధ్యసం
ధ్యలనుం దోఁచని యంబుకేళికయి ప్రాతర్వ్యాసరాపోదయం
బులఁ గాన్పించె ననంగఁ దీరనగరాంభోజాతనీరాకరం
బులు నీరార్చుటకైన బల్చెలమల న్బొల్పొందెనవ్వేసవిన్.

తే. దారుణారుణకిరణసంతాపదిశల
ననుభవింపఁగఁ జాలక యంబుదములు
మెఱుపు లుఱుములు దొరఁగి భూమిపనికాయ్య
దేశముల నిల్చె భూమంపుఁదిత్తు లగుచు. 447

క. ఆవేసవి నిష్కాసితుఁ
డై వసుధాదేవుఁ డొక్కఁ డాత్మపురీయా
త్రావేశితకుతుకంబున
నానట మున్నట్టిత్రోవ నరుదెంచె వెసన్. 448

సీ. గమనవేగంబునఁ గావిడి వెదురు వె
క్కసపు మ్రోఁతలఁ గిల్లుకల్లు మనఁగ
సగళకరోటిపై బిగియఁ జుట్టిన పటాం
చల మింత గాలిచే సంచలింప
సరకులుంచిన మాత్రసంచిలో నంటగ
ట్టిన యట్టి నేతిలడ్డిగ దనర్పఁ
గొనలెత్తి కదియఁజెక్కిన కావిథోవతి
పైఁ గట్టుకొన్న కంబళి యెసంగ

తే. నాతపగ్లానిచే నీడ లరయఁ బాఱి
గాఢవీథి నిరాళఁచే గ్రమ్మఱంగ

వచ్చివచ్చి యతండు దుర్వారపుణ్య
వత్కృతప్రభమైన యవ్వటము: జేరె. 449

వ. చేరితద్విశాలపానీయశాలాంతరంబునం బరికీర్ణోశీరతాశీతలం బగుభూతలంబున విశ్వనాథేతివచనముఖరుం డగుచువిపథం డించినవిథంబునం గంబడి పఱచి సుఖాసీనుండై యచ్చెంగటం గూడిన యధ్వనీనులవలన యాచితోపలబ్ధం బగుతాంబూ లంబునం బరితుష్టుండై యందు నందంబగు పందిటం దోర ణంబుగా హత్తించిన పసుపుటాకులగుత్తుల కత్తమిల్లు నెత్తా వుల మొత్తంబులు తాలవృంతంబులై దిశాభిత్తికల నొత్తు కొనుటకుం బ్రమోదాయత్తచిత్తుం డగుచు దట్టంబుగా నుట్టులం బెట్టినసారంబు లగుఘృతక్షీరపూరంబుల నుగ్గులిడి యగ్గలపునిగ్గులు గలపాలబుగ్గలుముద్దాడి నిద్దంబులై వ్రేలు వైణవడోలికల బాలకులనునిచి జోలలువాడుచునిజమంది రాంగణంబునం బోలె మెలంగు పథికాంగనలఁ గనుంగొని యాశ్చర్యధుర్యుండగుచుఁ జెంగటంజెలంగు నికుంజపుంజం బులం బరిచారికలు సూపాన్నశాకంబులు పాకంబులుసేయు నంతకు నిద్రాముద్రితులై సమయంబగుటయుఁ గెలంకునం బొకంబగు కొలంకున నకలంకంబు లగు జలంబులం దోఁగి సుస్నాతులై వచ్చి యచ్చటి కాయమానంబుల నాలంబమా నంబు లగు గోపీచందనశ్వేతమృత్తికాదులు మతానుసా రంబుగాఁ దాల్చి చను నధ్వన్యమాన్యుల నాహారంబులడుగు తెరువరుల దీనాలాపంబులకు దుర్వారనిర్వేదంబు నొందుచు నపారపిపాసాయాసులై చేరి తదీయాధికారి దత్తామలక పూర్వకంబుగా శీతలోష్ణోదకంబుల యథాభిలాషంబుగఁ

గొని ప్రసంగవశేజనితంబు లగు రాజకార్యంబులం బఱుపర పఱుంబులు వహించి పోరాడుగ్రామాణుల నిరర్థప్రయాసంబునకుం దరహాసంబు సేయుచు దధితక్రవిక్రయంబులు పదేశమాత్రంబులుగా జారాన్వేషణంబులు ప్రధాన కార్యంబులుగా సమీపజనపదంబులనుండి వచ్చియున్న యాభీరభీరువులపరిభాషలభావంబెఱింగియంతరంగంబులుం గరంగి మార్గశ్రమంబును దినావసానప్రపాస్థల దూరంబులును విచారింపక తదానీతులై సంకేతలతాగృహంబుల కరుగుకుమారపాంథుల వయోమదాంధత్వంబుఁ దిలకించి యించువిలుకాని యకాలశౌర్య నిర్వహణంబునకు మెచ్చుచు నత్తెర్థికుండు పూర్వరాత్రంబునఁ బ్రయోజనవశంబున జాగరూకుండై యుండుటం జేసి శయనించి నిద్రాముద్రిత నేత్రుండై యుండునంత. 450

తే. తత్ప్రపాంతరజనుల సంతాపదశల
పాలుపఱుపని తనప్రతాపంబు రోసి
కొంచెపఱిచెనో రవినాఁగఁ గోష్ణమయ్యె
నతులయామశయానాంతరాతసములు. 451

తే. అప్పుడచ్చటఁ గూడిన యధ్వగాళి
చనియె నిర్దిష్టనగరవిశ్రాంతినొంద
బ్రొద్దుగ్రుంకినఁ బిళ్లారిపూజ సేయు
బ్రాహ్మణుండును జెంగటిపల్లె కరిగె. 452

ఉ. అంతట మేలుకాంచి వసుధామరవర్యుఁ డనార్యనిర్గత
ధ్వాంతము నధ్వనీనరహితత్వముఁ జూచి దిగు ల్జనింప లో
నెంతయుఁ జింతనొంది తెరు వెక్కడనో కనఁగూడ దీడనే

కాంతముగాఁగ నిల్వఁగ భయంబగుచున్న దటంచు
ఖిన్నుఁ డై. 453

క. అంత విచారించియు ఘన
సంతమసముకతన వెడలి చనరామి నతం
డంతిక తటాకమున సా
యంతనవిధిఁ దీర్చివచ్చి యతిభయ మెనయన్. 454

శా. గంగే డుంటి గణేశ భైరవ మహాగౌరిపతే పాహియం
చుం గాశీపురి వేల్పులందలఁచికొంచుం బవ్వళించెం దటో
త్తుంగాత్యాతతశాఖక్రిందఁ దనకుం దోడేమియు న్లేమి
నా,నంగాఁ జోరభయంబు చీమచిటుకన్నం గావడిం
జూచుచున్. 455

తే. ఇట్లు శయనించి నిద్దుర యెనయకునికి
నమ్మహీజమ్ముఁ జూచి వృత్తాగ్రగణ్య
యలఁగయావటమైన నీయంతగలదె
నిన్ను మావంటివారు వర్ణింపఁగలరె 456

తే. సద్విజాశ్రయములు భవచ్ఛాఖలెల్ల
నిబిడవర్ణాత్తకంబులు నీదుజడలు
హరిగతిప్రతిపాదినీయగ్రమరయ
నీమహాగమ విఖ్యాతి నెఱయ మెఱసె 457

క. నీనీడఁ జేరుకతన న
హీనతరఖ్యాతిఁజెంది యీసుమపూజల్
బోనములు నడపఁగా నీ
యేనుఁగు మొగమయ్య వెలసె నిచ్చట ననినన్. 458

చ. అలరి మహీరుహాగ్రణి నిజాగ్రపత్రిభయంకరంబుగాఁ
గలకలనవ్వి యోబుధశిఖామణి నీషణితంబు విన్న వే
చెలఁగితి నీదునీడ వెలసెం గణనాయకుఁ డన్నమాటకుఁ
భళిభళి నిశ్చితార్థమతిభంగికి మెచ్చుమి దోషమొందదే. 459

క. అనుమాటకు శైలసుతా
తనయుఁడు కోపించి మంచి తగవౌ నేనిం
దునికి స్నీవిటు ప్రబలితి
నిను జేరుట వెలసినాఁడనే మహీరుహమా. 460

క. మునుపున్న యునికిఁ దలఁపక
ననుఁజేరుటకతన వెలసినాఁ డీగణరా
జని పలుక నొ్నె రెటులా
డెను సిగ్గు జనింపఁజేయు డెందములోనన్. 461

తే. అనిన జలపాదియై పాదపాగ్రగణ్యుఁ
డిట్లనియెఁ దైర్థికుండౌర యిట్టివేళ
వీరికలహంబుకతమున వెఱపులేక
యుండఁగల్గెఁగదా యని యూహొనంగ. 462

మ. జలరాశిం బవళించు శౌరి నుదరాంచల్లోకచాతుర్దశీ
కలితుస్తన్యకయుండఁ బత్రమున విఖ్యాతంబుగాఁ దాల్చి
మ్రాఁ,కులలో నగ్రగణేయతం దనరు నాకు స్నీవు ప్రాపన్న
సి, గ్గులచే టింత యెఱుంగ కాడితివి నీకుం బ్రాపునై
యుండఁగన్ 463

క. నానీడ నిలుచుపథికులు
కానుకగాఁ గొన్ని యొసఁగ గాదే మఱినీ

కీనడవడి గలిగెన్నదిఁ
గావున మత్కృతమహోపకారము సుమతీ. 464

మ. అని లంబోదరుతోఁ వటం బతికుతర్కాలంబమై యున్నచో
నినబింబంబుదయంబుఁ గాంచుతఱి నాపృథ్వీసురశ్రేష్ఠుఁడా
త్మనగర్వాదరధుర్యుఁడై యరిగె నంతం దద్రుమాశ్రీర్వగ
ర్వనిరాసంబున కంబికాసుతుఁడు దుర్వారప్రభావమ్మునన్. 465

మ. హితపూజాపరుఁడైన భూసురునితోఁ నేనిచ్చట న్నిల్వ నేఁ
డతిసమ్మోదముతోఁ స్థలాంతరసపర్యాలోలతం బోయెదఁ
మతిఁజింతింపకు మంచుఁ బల్కి తలఁగెం బానీయశాలం
బడిం, బ్రతివేళాగతపాంథవేధ వటముం బ్రాగ్రూపమొందె
న్వేసన్. 466

క. ఆవెనుక నేలతొడరితి
దేవునితోఁ నసుచు వటమతివ్యథఁజెందెఁ
భూవల్లభ వింటివికద
యావగ యగుదీవు నన్ను నడిగితివేనిన్. 467

క. అటు గనుక నీవె తెలియుము
పటుగతి నేఁడెల్లఁ గానఁబడకుండిన ని
చ్చటి కెల్లివచ్చి తెలిపెద
ఘటియింపు మనుజ్ఞ మన్ని కాయంబునకున్. 468

తే. అని ప్రథానతనూజ గేహమున కరిగె
ననుచుఁ గీరంబువల్క సుధాంశుకాంత
నికరములనీరు జాఱక నిలువఁజూచి
యాప్రభావతి క్రీడాగృహంబుఁ జేరె. 469

క. క్రమమున భాస్కరుఁ డంతటఁ
గమలాసీనుఁడయి కమలకరుఁడై కమలా
రమణీయముఁ డగుచుఁ గ్రుంకినఁ
బ్రమదాంబుధిదేలి యాప్రభావతి బాలిన్. 470

తే. రాజవిరహాప్రభావతిరస్కృతంబు
కృతసఖీప్రార్థనాశతాంగీకృతంబు
నైనభూషణచయము నేమైనదనినఁ
జేరఁ జనుదేరఁజూచి యక్కీరవరుఁడు. 471

తే. అమ్మ నినుఁ జూచినపుడెల్ల నయ్యమాత్య
తనయ తలఁపునఁ బాతెఱఁడు దానినైపు
ణీవిశేషంబు వినుమంచు నిలువఁబట్టి
గట్టిచలముట్టిపడ నెట్టిపట్టి కనియె. 472

క. తనుమదిఁగనఁ జాలక య
త్యనుపమ మగుచింత విక్రమార్కుఁడు పిలువం
బనిచిన యమ్మఱునాఁడుం
జనియె న్మనబుద్ధితనయ సనినయగరిమన్. 473

వ. అని యథాపూర్వంబుగా నాసీనయై మీనహాసకారణాజ్ఞా
నాధీనుండైన యమ్మానవాధీశ్వరుఁగుఱించి యాస్థానంబునం
గలజనంబులు నిజమధురవచనసుధాసారంబునకుఁ గర్ణాంజలి
పుటంబు లొగ్గ నక్కొంజనయన యిట్లనియె. 474

తే. పరులు దెలియంగరాని యీపరమగోప్య
మైనకార్యంబు నీవు నన్నడిగితేని
స్వపతి జారుల కెడసినచపల యనెడి
కాంతతో జంట యగుదు వాగాథ వినుము 475

ఏడవ యుపకథ.

క. సౌరాష్ట్ర భూమిలోగుణ
గౌరవుఁ డనునృపతి యేలఁగాఁ దగు విభవా
థారంబను పురిఁ గథకా
ఖ్యారాముం డొక్కభూసురాగ్రణి వెలయున్. 476

సీ. అలికి ముగ్గులు వెట్టినట్టి తిన్నెలు కంచు
బోరుతల్పులు పాలువోసి చాల
యూర్చువచ్చు ననంగ నొనరు చావడి తాళు
వారంబు చిన్నిగవాక్షు లమరు
వంట కొట్టము చిలువాన మించిన మిద్దె
పట్టెమంచముతోడి పడుక యిట్లు
పడసాలముంగిలి పందిరి పసిగాడి
కాయధాన్యములున్న కణజములును

తే. బెరటిలో నారికేళ జంబీరముఖ్య
నిఖిలఫలవృక్షములు మించినీళ్లబావి
నమర నయ్యింట నిత్యకల్యాణములును
బచ్చతోరణములు మించఁ బరఁగు నతఁడు. 477

తే. అతనిప్రియపుత్రి యగుచపలాఖ్య యొకతె
వేర్మిఁబోషింప నానాటఁ బెండ్లి కెదిగె
మరుఁడు మఱిచినసాము వేమఱును జేయఁ
దలఁచి సాదనగరడిలో దట్టిఁ గట్ట. 478

క. అంతట నక్కన్నియ నొక
యంతర్వాణికి నొసంగి యక్కథకుఁడు గే

హాంతమున నిలిపికొని యు
న్నంతట మోదము జనింప నాదంపతులున్. 479

క. ఆరీతినుండు నంతట
నారమణీమణికి యౌవనాగమ మొదవం
గూరిచిరి వరునితో ముద
మూరఁగఁ దలిదండ్రు లొక మహార్థమునందున్. 480

క. ఆరేయి చపలమగనిం
జేరుటయే కాని యేమి చెప్పుదు లోకా
చార మెఱుంగని యాతని
గారాబమొక్కింత యైనఁ గానక చనియెన్. 481

క. దినదినము నిట్టులూరక
చనిచని యామీఁద సిగ్గు చాలించి ముదం
బెనయం బైకొని చూచియుఁ
గనదయ్యె న్వాని సుకృతకాంక్షాగుణమున్. 482

సీ. తలుపు చెంగటఁ గొంత నిలిచి యాకర్షణ
శ్రీలేమిఁ దనుచాన చేర నరిగి
క్రముకఖండము లీయఁగాఁబోయి సంగ్రహో
న్మేష లేమిని శయ్యమీఁద నునిచి
కదిసి పాదము లొత్తఁగాఁ బూని యంగీకృ
తిస్ఫూర్తిఁ గనమి భీతిల్లి లేచి
ప్రేమగన్పడఁ బల్కరించి ప్రత్యుత్తర
స్థితిగానఁబడకున్న జిన్నఁబోయి
తే శాస్త్ర పాఠక్రమానంతజాడ్యుఁడైన
భవుని గని యుస్సురంచును దలుపుమూసి

గుబ్బకవమీఁది పయ్యెదకొంగు పఱచి
నేలఁ బవళించు మగువ కన్నీరు దొరఁగ. 483

సీ. కవగూడి యెడఁబాయఁగా లేని మిథునంబు
కాంక్ష వీక్షించి యేకారఁదొడఁగు
ననోన్యమైత్రి సయ్యాటలాడెడు వధూ
వరులవేడుకకు భావమున నుడుకు
భాగ్యంబుగల సతీపతుల నిర్భయరవళి
క్రీడలకెల్ల గ్రుక్కిళ్లు మ్రింగు
మదనకేళీపరిమ్లానాంగులగు దంప
తుల యందమునకుఁ గొందలముఁ జెందు

తే. నుర్వి నిర్వక్రతరుణవయోమదాంధ
గంధసింధురగమన లఖండసౌఖ్య
మెంత గల్గియు సంభోగహీన మైన
నెట్లు భరియింపఁగలరు మహిన్మహీంద్ర. 484

క. పగలెల్ల నింటిపనులకు
నగపడ నొకరీతి మఱచియైనను నుండున్
మగువ నిశాముఖ మైనం
దిగులుపడు న్మగనివగ గణించుచు మదిలోన్. 485

సీ. పట్టికాఁపుర మింత ఘట్టాయెఁగా యంచుఁ
దల్లి పెల్లగువంతఁ దల్లడిల్లు
జాయాబవాజ్ఞప్తజామాతృజాడ్యుఁడై
తండ్రి యందంద డెందమునఁ గుందుఁ
గ్రోధమొందిననైనఁ గొడుకు దుర్గుణ మెంచి
యత్తమాడెత్తు మాటాడ వెఱచుఁ

దాఁజెప్పు చదువు లింతకుఁ దెచ్చెఁగా యంచు
మామ యే మన లేక మోమువాంచు

తే. మర్మ మెఱుఁగని వార లిమ్మగువ కేమి
యొచ్చమున్న దొకో మగఁ డొల్లఁ డనుచు
నాడుకొనఁ జొత్తు రక్కటా యాఁడుఁబుట్టు
పుట్టరాదుసుమా లోకమున నరేంద్ర. 486

తే. ఇట్లు వర్తింప నొక్కనాఁ డిరులుగవియు
వేళఁ గార్యాంతరాపేక్ష వెంటఁబడఁగ
నింటివారికిఁ జెప్పక నేగెఁ జపల
మగఁడు పొరుగూరికై బుద్ధిమంతుఁ డగుట. 487

క. ఆరేయి వానిచెలికాఁ
డారాధ్యుఁ డనంగఁ బరఁగు నాతండు తదా
గారమునఁ బడుక యింట ను
దారతదాగమనకాంక్షియై పవళించెన్. 488

తే. అంతఁ జపలావధూటి నేఁడైన మంచి
బుద్ధిపుట్టదె మగని కాపూర్ణుఁడైవ
కరుణ ననికేళిగేహంబు గదిసి యచట
వాని నిజనాథుఁ డని మదిలోన నెంచి. 489

శా. చేరంగాఁ జని యక్కటా యధిప మీచిత్తంబు రాకున్న నీ
వీరీతిం బదనేవసేయు మని మీరే నన్ను శిక్షించి యే
నేరం బైన సహింప భాగ్యముగదా నిష్కారణం బిట్లు నా
పేరన్న న్మదిఁ గంటగించెదరు పెంపే మీకు నన్నేఁచుటల్.

క. అని దైన్యముతోఁ బలికిన
విని యాతఁడు మదనవిశిఖవివశుం డగుచున్

మునుదాని తెఱఁ గెఱుంగుట
నెనసినతమి సురతకేళి నింపుఘటింపన్. 491

క. ఆవెనుక మగఁడు గాఁడని
భావంబునఁ దెలిసి సిగ్గువడి యంతటిలో
దై వాధీనం బిది యని
భావించుచుఁ జపల మృదులభాషల ననియెన్. 492

తే. ఇంత మోసంబుఁ జేసి నాయిూలువెల్ల
నపహరించితి వీఁక నేమి యైనకార్య
మయ్యెనేకద యీరీతి ననుదినంబు
నన్ను మన్నింపకున్నఁ బ్రాణములు విడుతు. 493

క. అని పలికె నదియు మొదలుగ
వెనుదీయక యజ్జయైన వేళల నెల్లం
జనుదెంచు వానిరతి న
వ్వనితామణి తనివిలేక వర్తిలఁ దొడఁగెన్. 494

సీ. భర్తకుఁ బ్రాతరౌపాసనాగ్ని యొసంగి
దుడుకుఁగా ముంగిటఁ దొంగి చూచు
నాయకునకు మజ్జనజలంబు ఘటియించి
తాపియింటికి నేగి తడవుచూచు
ధవునిచెంగట నిష్టదైవపూజ కమర్చి
తలవాఁకిటికిఁ బోయి నిలిచిచూచుఁ
బతికంచమున శాకవితతులు వడ్డించి
నిలువఁగూడక గోడ నిక్కిచూచు

తే. నెంతబాళియొ కాక యయ్యిందుముఖికిఁ
గూర్మినారాధ్యరాకలు గోరు టొకటె

కాని ప్రాణేశు పరిచర్య కానివావి
యయ్యె నేమందునయ్య యయ్యతనుమహిమ. 495

సీ. తీవితో నేటినీటికిఁ బోవ్రుచో వెంట
వెంటవచ్చితిఁజుమా విద్రుమోష్ఠి
పొరుగింటి చెలిఁ గూడి సరసము ల్పలుకుచోఁ
జెంత నిల్చితిఁజుమా దంతిగమన
ముంగిట జననితో ముచ్చటలాడంగ
నిక్కిచూచితిఁజుమా కొక్కులాఁడి
పడుకటింటికిఁ జెలు ల్ప్రార్థించి యనుపుచోఁ
దలుపుమాటితిఁజుమా తతనితంబ

తే. యనుచు నారాధ్యుఁ డొంటిపాలైన వేళ
నవ్వధూమణితోడ మోహంబుఁ దెలుప
నప్పడంతియు నవి నీవు చెప్ప నేల
వినర నాకన్ను లెందున్న వనుచుఁ బలుకు. 496

క. ఈరీతి నుండు నంతట
వారల యందములు సవసవలుగా విని య
య్యూరెల్ల గుజగుజలఁబో
జారునితోఁ జపల తెలుపుఁ జాంచల్యముగాన్. 497

క వచ్చెంగద బెడఁద మన కీక
నిచ్చట నడయాడఁ గూడ దెటకేనియు నే
వచ్చెద రమ్మటు లైన
న్నిచ్చలవిడి నడువవచ్చు వెఱవకు మదిలోన్. 498

తే. అనిన భయమంది యాతఁ డోయబల యింత
సాహసక్రియ చేయంగఁ జనునె మనకు

ననుచు వారింప విన కది యతనిఁ గూడి
యరిగెఁ దెగియించి నిర్భరసురతవాంఛ. 499

శా. ఆరీతిం బహుదేశము ల్గడచిపో నారాధ్యుఁ డాత్మాంగనం
గారాము ల్దలపోసి యొక్కయెడ నిక్కఁ బ్రైనచో దానినా
నారతో నజ్జ్వల భూషలూడ్చికొని యానందంబు తోడం
బురిం, జేరెం దచ్చపలాక్షియు స్వగవఁజొచ్చెం గార్య
మిట్లౌటకున్. 500

తే. వింటివా విక్రమార్క యవ్వెలఁది సేయఁ
దగనికార్యం బొనర్చి దుర్దశఁ గృశించె
గాన నన్యుల నడుగఁగా రానిమాన
హాసహేతువు మఱిసీవె యరసికొనుము. 501

చ. తెలియఁగ జాలకున్న వచియించెద తేపని యింటికేగి న
చ్చెలువ యటంచుఁ దేనియలు చిల్కఁగఁ జిల్క వచింప
నంతలో, బలబల వేగవచ్చినఁ బ్రభావతి కేళిగృహంబుఁ
జేరి చం,చలమతి నాఁటిరేయి నృపచంద్రుని పొందికఁ
గోరిచేరినన్. 502

తే చిలుక వీక్షించి కలదు విచిత్రగాథ
యది యగాధసరోజరాగాధరోష్ఠి
యనుచు వచియింపఁ దొడఁగె భాష్యార్థమాన
మాధురీమాధురీణత సాధురీతి. 503

తే. చేరి యెన్నికథలు చెప్పినఁ గనలేక
విక్రమార్కధరణివిభుఁడు పిలువఁ
బనుపనేగి మంత్రితనుజాత తత్ప్రభా
ప్రాంగణమునఁ దెరమఱుంగుఁ జెంది. 504

తే. తనదు కథలకుఁ దరళికాతరళనయన
యాదిగాఁగల్గు నంతఃపురాబ్జముఖులు
పుష్పహాసప్రముఖ మంత్రిపుంగవులును
వచ్చి యుండుటఁ దెలిసి యవ్వామనయన. 505

మ. సభవారెల్లను సద్దుమాని వినుఁడీ సర్వంసహామండల
ప్రభుతోఁ దెల్పెద విక్రమార్కనృపచంద్రాసాధ్యానంబు
గా, శుభదం బీకథఁ జిత్తగింపవలె నంచుం దెల్పఁ బొచ్చె
న్నర, ర్షభకేళీవనికామరందరసవాచాప్రచారీచాతురిన్.

ఎనిమిదవ యుపకథ.

క. గంధవతీ నామకము వ
సుంధర నొకపురము కరము శోభిలు భాస్వ
త్సైన్ధవచయాతిపత్రిత
బంధురమణిసౌధకేతుపటపటలం బై. 507

క. ఆనగరరత్న మేలు
న్మానధనుం డనఁగఁ బరఁగు మానవపతిత
త్యూనుం డభిమానధనా
ఖ్యానవనీయుండు వెలయు నధికప్రజ్ఞన్. 508

తే. అతఁడు జనకుని వెనుకఁ బట్టాభిషేక
మవధరించి నిజామాత్యులా ప్తకోటి
యనుదినంబును విన్నవించిన వివాహ
మొల్ల నని నిస్పృహుండయి యుండె నంత. 509

క. చనవరు లందఱు నొకనాఁ
డనఘా కల్యాణ మొల్ల ననుకారణమే

మని యడిగిన వారలదెసఁ
గనుఁగొని యభిమానధనుఁ డకల్మషఫణితిన్. 510

క. ఇట్టిది యడుగనె తగదీ
పట్టున మీకెఱుక లేక పలుమాఱు మొఱల్
వెట్టిదరుగానఁ దెలిపెద
గట్టిగఁ గామినుల నమ్మఁగారాదు మదిన్. 511

క. పురుషజనవంచనార్థము
సరసిజసంభవుఁడు తనదుసామర్థ్యముచే
నిరుపమముగ నిర్మించెను
దరుణుల మాయోపజీవితాచరణగతులన్. 512

తే. జవ్వనము రాకమునుపె విశ్వప్రపంచ
మంతయును హృద్గతమొనర్చి యడఁచికొందు
రేమి యెఱుఁగని కరణి నహీనబాల్య
చేష్టఁ బ్రకటింతు రవనిరాజీవముఖులు. 513

సీ. చిన్నారిచన్నుల కన్న మున్నుగఁ దోఁచు
లోకప్రమోహనలోలచింత
కలికి చూపులవాఁడికన్న మున్నుగ మించు
గురుజనోజ్జ్వలతృణీకరణపటిమ
కటితటీచక్రంబు కన్నమున్నుగఁ దీఱు
నసృతవాక్యస్థాపనాత్మ శక్తి
చెన్నారు మైమిన్న కన్న మున్నుగఁ బొల్పు
జనవిస్మయప్రదసాహసంబు

తే. గాఢచాతుర్యధుర్యతకన్న మున్న
పొడముఁ గంభీరజారసంభోగవాంఛ

కమలముఖులకు యీవనాగమము కన్న
మున్ను గాఁగల్గు పాపసమూహ మెల్ల. 514

క. పెక్కులు గలవాఁడైనం
జక్కనివాఁడైన రతులఁ జతురుం డైనం
దక్కరు మగనికి నిక్కం
బక్కట జారునికిఁ దక్కినటువలె యువతుల్. 515

క. మగువలు గరగరనై తగు
మగవానిం జూచి వీఁడు మగఁడైనఁ గదా
తెగుదుగఖం బనుకొంచుం
దిగఁగాఁజుదు రెప్పుడు నెమ్మది స్వాగమిగులన్. 516

సీ. గజకర్ణముల కింత గల్గినఁ గల్గనీ
కలికినెమ్మదికి నిల్కడలు లేవు
కమలచూపున కింత గల్గినఁ గల్గనీ
కాంతనెమ్మదికి నిల్కడలు లేవు
చలదళంబులకింత గలిగినఁ గల్గనీ
లలననెమ్మదికి నిల్కడలు లేవు
కారుమించున కింతగల్గినఁ గల్గనీ
పడఁతినెమ్మదికి నిల్కడలు లేవు

తే. జలదముల కింతగలిగినఁ గలుగనిమ్ము
కమలనేత్రలమదికి నిల్కడలు లేవు
కావున వధూటికల యిచ్ఛకంబు లెల్ల
విశ్వసించిన మగవాఁడు వెఱ్ఱివాఁడు. 517

క. బిసరుహనయనలు మాయా
గ్రసరల్ మఱి వారిపొందు గారాదె కదా

యసమానమనీషాఢ్యులు
వసియింతురె యాఁడుప్రతిమ వ్రాసినయింటన్. 513

క. కావున వివాహవిచ్యుతి
గావించితి ననుచుఁ బలుకఁగా వార లయో
దేవా సర్వజ్ఞుఁడ వీటు
లీవాక్యము లాడవచ్చునే యివ్వేళన్. 519

తే. ఎంచిచూచిన నూటవెయ్యింట నొకతె
గాక సతు లెల్ల జారసంగమముఁజేక
పరతఁ జెందిన వాన లేకరణిఁ గురియుఁ
బంట లేచందమునఁ బండుఁ బార్థివేంద్ర. 520

క. ఇలువరుసయు మానుషముం
గలరాజుల యిండ్లఁ గన్నెకలు పుట్టునెడం
దెలిసిన వరించి మఱవా
రలనగరికిఁ దెచ్చి పెనుపరాదా చాలన్. 521

వ. అని నిర్బంధించిననయ్యభిమానధనుం డియ్యకొని సమన్వయ మాన్య లగు రాజన్యుల కన్యాజనంబులం బ్రతీక్షించుచుం బుట్టినయప్పుడ సూతికాగృహంబులు సొచ్చి బాలికాచతుష్ట యంబుం బరిగ్రహించి నిజగేహంబునకుం దెచ్చి వియచ్చర పథావరోధిసాలనికరం బగునంతఃపురంబున వేఱువేఱ గృహంబుల నునిచి క్రమక్రమంబున మదనేనయు మంజు వాణియు మణిమంజరియు మకరందయు ననునామంబు లిడి పోషింప నొక్కదాదిం గట్టడ నేసి కొండొకకాలంబునకు జవ్వనంబు నివ్వటిల్లిన నవ్వెలందులకు వరుసక్రమంబున

ననుదినంబునుం గామోపభోగంబులం బ్రమోదం బావహిం
లంజేయుచు నప్రమత్తుం డైయుండె నంత. 522

క. ఆకామిను లధిపతిరతి
నేకట దీఱిమి మనోభవేషువితానం
బేకత నొందఁగఁ బరసుర
తాకాంక్షాయత్త చిత్తలై నెవ్వగలన్. 523

సీ. మగవారిఁ జేయక మము నాఁడువారిఁగా
నీరీతిఁ బుట్టింప నేల యనుచుఁ
బుట్టించెఁబో సాధుపురుషుతోడుతఁ గూర్పఁ
గీక్రూరుతోఁగూర్ప నేల యనుచుఁ
గూర్చెఁ బో పరిపాటి కొంపలోఁ గూల్పక
నీదుర్గమునఁ ద్రోయ నేల యనుచుఁ
ద్రోచెఁ బో దయఁజూచి ఖేచరత్వ మొసంగ
కీమానుషం బీయ నేల యనుచు

తే. వారు రేలుఁ బవళ్లు దుర్వారఘోర
కోపమునఁ బల్కెడు దురాపశాపములఁ బ
యోరుహాసనుఁ డేమిగాకునికి పలుకు
టువిదతాటంకకరణముహూర్తమహిమ. 524

తే. వార లీరీతి నుండ దుర్వారచోర
గతులఁ బ్రతిగన్నవాఁ డొక్కఁ డన్నగాఁడు
కార్యసాధకుఁ డనుపేరు గలుగువాఁడు
వాఁడు తత్పురికాళికా వసతిఁ జేరి. 525

క. ఈరాజు నగరికలిమి కు
బేరునిబొక్కసముకన్న పెట్టినధన మ

వ్వారిగఁ దొరకు న్మద్గృహా
దారిద్ర్యం బపుడుగాని తలఁగ దటంచున్. 526

క. రేలెవ్వరు గనకుండఁగఁ
గాళీదేవిం బెకల్చి కడనుంచి తదా
భీలస్థానము మొదలుగఁ
దాలిమితో నేల మాలెఁ ద్రవ్వఁగఁదొడఁగెన్. 527

క. పగలెల్లఁ గాళిక న్మై
చ్చుగ బిలముఖమున నమర్చుచు న్వాఁడొకనా
లుగుదినములలో నరపతి
నగరంటఁగఁ ద్రవ్వెఁ దెగువ నాటుఁబొనంగన్. 528

తే. ఇదియె ధనమున్న గృహామని యెంచి యచట
నిర్గమద్వార మెడలించి నెమ్మివెడలి
దైవవశమున మదనసేనావధూటి
పడుకయిల్లోట నిలిచి విభ్రాంతుఁ డగుచు 529

ఉ. పానుపుమీఁదఁ గెందలిరు బాకువజీరుని బాహువైభవ
శ్రీనిధి యైన యమ్మదనసేనఁ గనుంగొని పొంగి నాకుఁ జే
కానుకచేసె నీసృపతికామిని నాదగుభాగ్య మెంత సొ
మ్మైన నదేల దీని బిగువా రెడు కొఁగిఁటఁ జేరఁగల్గినన్. 530

చ. అని తలపోయ వాని పొలు పద్దిరపాటునఁ జూచి విస్మయం
బనుపమలీల దొట్టిన భయంబును జిల్లరసేయ వాని నె
ల్లనుగడదొరొచియీపురుషలాభముదైవముగూర్చెనంచుమిం
చినతమి యాన మ్మదనసేన మనోభవదూయమానయై. 531

ఉ. గక్కునఁ గొఁగిలించి తలకన్వల దెవ్వఁడవైన నేమి నా
చిక్కని గబ్బిగుబ్బలకుఁ జిక్కితి వెక్కడఁబోవవచ్చు నా

యక్కఱ దీర్పవచ్చిన లతాంతకృపాణివి నీవె నీకు నే
డక్కఱతనంచుఁ బ్రేమనిగుడం బువుపాన్పునఁ జేర్చియచ్చటన్.

క. అనిరోధచుంబితాధర
మనివారోప్యపర్యధగక్రియానిష్కరణం
బనితరపూర్ణానందం
బనఁదగు రతి నవ్వధూటి యతనిం గలసెన్. 533

తే. కలసి యిట్లు లలభ్యయోగంబు దొరకె
ననుచు వెఱగంది యిటకెట్టు లరుగుదెంచి
తెవ్వఁడవు నీవు నీకుఁ బేరేమి యనుచు
నడిగి యంతయుఁ దెలిసి నెయ్యమున మఱియు. 534

క. తనురాజు చెట్టఁబట్టిన
యనువుం జిరకాలకాంక్షితాన్యజనాలిం
గనతయును దెలిపి యది నేఁ
డొనఁగూడె న్నిన్ను వంటి యొఱపఱి కతనన్. 535

తే. రాజకులవర్యుఁ డాత్మభార్యాచతుష్క
నిలయముల వర్సవెంబడి నిద్రసలుపు
నాతఁ డిటు రానిదినములయందు వచ్చి
యిచట సంభోగ మొసఁగి నన్నేలుకొనుము. 536

మ. అని ప్రార్థించినఁ గార్యసాధకుఁడమందానందముం జెంది చం
దనగంధీ యనుబంధి నైతిఁగద నీతారుణ్యవిస్ఫూర్తి కై
న నగమ్యం బిది యిందు రావెఱతు నుండన్వచ్చుఁ గాలీనికే
తనసీమం దినమీవు మత్కృత బిలద్వారంబున న్వచ్చినన్.

చ. అన విని పొంగి యామృదుతరాంగితరంగితసంభ్రమాప్తి నా
యన వెనువెంటఁ దత్కృతబిలాధ్వగతిఁ ఘనసాధ్వసప్రదం

బనఁజను కాళికాగృహగుహాంతరభాగముఁ జేరి చీఁకటుల్
పెనఁగొనఁ దూర్పుమూల రతిలీలలఁ జారుని గూడివేడుకన్.

క. బిలమార్గంబునఁ గ్రమ్మఱి
నిలయము సేరంగఁ జని ఘనీకృతమోహా
కుల మెరు లెఱుఁగనికై వడి
నలచోరుని విడక యాలతాంగి మెలంగెన్. 539

క. అని యా బాలసరస్వతి
జనపతికిం దెలిపె ననిరసస్థితి మిగులం
గనఁబడఁ గీరము నొడువఁగ
దినకరునిరథంబు తూర్పుదిక్కటి దోఁచెన్. 540

క. అంతఁ బ్రభావతి తనయ
భ్యంతరమందిరముఁజెంది యా రేయి ధరా
కాంతుని జేరుట కాత్మో
పాంతమునం గులుకఁ జిలుక యల్లనఁబలుకున్. 541

క. వినవమ్మ విక్రమార్కుం
డనుపమవిస్మయముఁజెంది యవ్వలికథ యే
యనువున నడచెనొ చెపుమా
యన సచివునితనయ సవినయంబుగఁ బలికెన్. 542

తే. మహిప యంతట నయ్యభిమానధనుని
రెండవసుపాణి మరునికూరిమి పటాణి
మంజువాణి మనోవ్యథ మగకఱవునఁ
బడినగతినుండఁ దత్పురప్రాంతసీమ. 543

తే. వీటిదరి నొక్కసన్న్యాసి యింపునింపు
మఱముగావించుకొని శాస్త్రమంత్రతంత్ర

వేద వేదాంతవిద్బ్రహ్మ వేత్తృగరిమ
నితనికెన లేదనఁగ వా ర్త కెక్కి వెలయు. 544

తే. త్రిసవణస్నానములు నిష్టదేవపూజ
గ్రంథపారాయణముఁ బరబ్రహ్మచింత
భైక్షభుక్తిహరీతకీభక్షణంబు
నజినశయనంబుఁ గల్గి యయ్యతి వొసంగు. 545

క. ఆసమయంబున భృగుఁడను
భూసురుఁ డొకఁ డొక్క కార్యమునకై తమితో
నాసన్న్యాసికి నంతే
వాసిత్వము మెఱయఁగా ధ్రువంబున మెలఁగున్. 546

సీ. ముదముతో యతికన్న మున్న మేల్కని గోమ
యంబున మఱ మెల్ల నలికివైచుఁ
దపసి యేటికిఁ బోవుతఱి నంటి వెంటనె
నడచు నాతనికమండలువుఁ దాల్చి
సన్న్యాసి దేవపూజకుఁ బూనుచో నుప
కరణము ల్దొలిచి శీఘ్రమున నొసఁగు
సంయమీశ్వరుఁడు భిక్షకుఁ బోవునెడ గోచి
యును నార్ద్రపటఖండ మొనరఁదాల్చుఁ

తే. బారికాంక్షికి నజినంబుఁ బఱచి రాత్రి
పరమశుద్ధాంతరంగుఁడై పదము లొత్తు
నెలమి యమ్మౌనికలలోనఁ బిలిచె నేని
స్వామి పనియేమి యనుచు హస్తములు మొగుచు. 547

క. ఈరీతి నుండ నాతని
మేరకు నొకనాఁడు మిగుల మెచ్చి యతీంద్రుం

డోరీ యలరితి నిచ్చెద
గారవమున నడుగు మేమి కావలె ననినన్. 548

తే. ఆతఁడు ప్రణమిల్లి పల్కు సంయమివరేణ్య
విన్నప మొనర్పవెఱతు నావెట్టితనము
ముద్దుగాఁ జూచు కరుణాసముద్రమూర్తి
వగుటఁ దెల్పెద నాకోర్కి యాదరింపు. 549

ఉ. మాపొరుగింటిశూద్రుని కుమారిక పిన్నటనాఁటనుండియు
న్నాపయిఁ బ్రేమఁగన్నది యనంతర మొక్కఁడు పెండ్లియాడి
వాఁడీపురిలోన నిల్వెడలనీక పరుం డటు నేరకుండ సం
జ్ఞాపరుఁ డౌచు దాని ననిశంబును నేలెఁడు సంయమీశ్వరా.

సీ. ఉదుటుతో నాదాక కెదురుచూచుచు ముద్దు
గాఱఁగా నది నిల్చుకడపఁ జూచి
ననుఁజూడఁ గోరి క్రొన్ననతీవనడియాడు
విధమున నది కుల్కుపీఠిఁ జూచి
నీటికైవచ్చుట నెపముగ నాతోడఁ
బలుకుచు నది చెందు బాళిఁ జూచి
తమవారి మొఱఁగి తత్తరముహత్తగవచ్చి
యది నన్నుఁగలయు పూఁబోదలఁ జూచి

తే. యేను భరియింపలేక మీకృప సమాశ్ర
యించి యున్నాఁడ నన్ను నీడేర్పవయ్య
యార్తరక్షణ మఖిలపుణ్యముగదయ్య
కూర్మి నెటులైన ననుఁ దానిఁ గూర్పవయ్య. 551

తే. అనినఁ జిఱునవ్వునవ్వి యయ్యతికులేంద్రుఁ
డౌర మన్మథు నిజమాయకడ్డ మెవ్వ

రంబుజాసనముఖులలో ననుచు నతని
జేరువకుఁ బిల్చి యొకవేరు చేతికిచ్చి. 552

క. ఇది త్రొక్కినఁ జనవచ్చు
న్నదిఁ దలచినచోటి కభ్రమూర్ధంబున న
మ్మదవతిఁగలసెదు పోపో
మ్మెద సందియమెడలి రాత్రికేగు మటన్నన్. 553

మ. భృగుఁ డారేయిఁ దదౌషధా ప్తిమహితాంఘ్రిద్వంద్వుఁడై
పోయి య,భ్రగతిం దద్గృహాసీమడిగ్గి మరుబాబాఁబోలు
నాబాలతో,నగణేయాదృతిఁగూడి క్రమ్మఱి యతం డాకై
వడినేలత,న్మృగనేత్రామణిపొందుఁ బాయకయతిప్రీతాంత
రంగంబునన్. 554

క. అమ్మాలికపై దానివి
ధ మ్మదివ్రాసినపసిండి దగడుపొదివి ప్రా.
ణమ్ముపలె దాఁచికొని మఱి
యొమ్మెయిఁ గర్జములదాని నేమఱకుండెన్. 555

క. అంత నొకనాఁ డతండు పు
రాంతిక నదిఁ జేర నరిగి యమ్మాలికఁ ద
త్ప్రాంతమున నుంచి వైవా
క్రాంతమతిం డిగ్గి యొడలు కడిగికొనంగన్. 556

తే. రాజశుద్ధాంతపుషితమరాళ మొకటి
యరుణపద్మదళభ్రాంతి నచటనున్న
మూలిక గ్రహించి యవరోధమునకుఁజనియె
భృగుఁడు తదభావమునకు నెవ్వగలఁబొగిలె. 557

ఉ. అంతట నమ్మరాళము విహారమహారతి మంజువాణిగే
హాంతరసీమవైచినఁ దదౌషధముం గొని యవ్వధూటి వి
భ్రాంతతఁ జెంది దానిపయి బంగరుతేకున వ్రాసియున్నయ
త్యంతపరిస్ఫుటాక్షరచయంబుఁ బఠించి ప్రమోదమగ్నయై.

క. ఇది శ్రీకృష్ణఁ జనవచ్చు
నన్నదిఁ దలఁచినచోటి కభ్రమార్గంబున నం
చొందవిన యాలిపియున్నది
గద దేవునికరుణ మెచ్చఁగావలె ననుచున్. 559

వ. తలంచి బహుకాలాభిలాషితం బగు పరపురుషసంగమం
బనుభూతంబైన భంగింబొంగి మనోరథపరంపరాక్రమిత
దినావసానయై నిశాసమయంబున రాజకుంజరుండు మణిమం
జరీమందిరగతుం డగుట యెఱింగి యక్కురంగనయన తన
ముంగిట నిల్చి పదాంగుష్ఠంబులన నయ్యౌషధమూలం బవ
లంబించి కాళికాగృహంబున కరుగవలయునని తలంచి
నిరాధారంబగు గగనాంగణంబున కెగిరి దైవవశంబునం
గాళీనికేతనద్వారంబున మొగులుతగులు దిగనాడి యరుగు
దెంచిన మెఱుంగుతెఱంగున వ్రాలి కేళికాగతుల మెలంగు
నవసరంబున. 560

క. పరనగరరాజసుతుఁ డొ
క్కరుఁ డప్పురమునకు నాత్మకార్యంబునకై
యరుదెంచి యునికి నిజ
కామరసేక్షణఁ దలఁచి యతఁడు మన్మథవశుఁడై. 561

తే. నిదురగానక యొకచోట నిలువలేక
వీథిఁ గ్రుమ్మరుచుండి యవ్వేళనటకు

వచ్చి మరులచ్చివంటి యమ్మచ్చెకంటి
మెచ్చి మరులెచ్చి యంటిన మెలఁతతోడ. 562

తే. పలుకరించి తదాకారభాషణాది
కముల శుద్ధాంతకామినిఁగాఁగఁ దెలిసి
యళికి తలఁకినవాతని తలఁపెరింగి
యానృపాంగన వేగ డాయంగనరిగి. 563

ఉ. ప్రేమగనంబడం బలుకరించినవాఁడవు పోదువా యటో
నామగవాఁడ లెవ్వ నిను నమ్మితి రమ్మని పిల్చి కాళికా
ధామమునం బ్రతీచికడఁ దానుఁ బతండుఁ బ్రసూనబాణసం
గ్రామవినోదకేళి సరిగాఁగఁ బెనంగి యనంతరంబునన్. 564

తే. తనచరిత్రంబు నుడివి యాతనివిధంబుఁ
దెలిసి యిఁకమీఁద రాత్రులు దినదినంబు
నిచ్చటికి రమ్ము తఱియైన నేను వత్తు
ననుచు వొడఁబాటు చేసి యవ్వనిత సనియె. 565

క. చని నాఁడు మొదలుగాఁ బ
ర్వినతమితో నజ్జయైన వేళల నృపనం
దనుపొందునడుపుచుండెఁ
ఘనతరమునిదత్తమూలికామహిమమునన్. 566

చ. అని సచివేంద్రనందన ధరాధిపుతోఁ వినిపించెనంచుఁ జెం
దిన నెఱనేర్పుతోఁజిలుక తెల్పఁ బ్రభాతముగాఁ బ్రభావతీ
వనరుహగంధి యంతట నివాసముఁ జేరి దినావసానసం
జనితకుతూహలాప్తి నృపచంద్రునిదూతిక వెంటవచ్చినన్.

క. శుకమిట్లను వినవమ్మా
సకియా యలవిక్రమార్క జనవరుఁడు దద

గ్రకథావిధ మడుగన్నం
త్రిసుమారి మనంబు గొలుపఁ దెలుపం దొడఁగెన్. 568

తే. దేవ యభిమానధనుని తృతీయభార్య
యైనమణిమంజరీహంసయాన తనదు
ప్రాయ మెల్లను గోర్కులపాలుచేసి
యుపపతిక్రీడ కేకారు చున్నయంత. 569

క ధరపై నిగమావతియను
పురమునఁ గ్రూరుఁడను నామమున నొకభూద్రుం
డరివరనికరభయంకర
కరకరవాలాంకుఁడై జగన్నుతిఁ గాంచున్. 570

క. ఆతనికిఁ జపల యనఁగాఁ
గాతరమృగనయన యొకతె గల దది మదిలో
నీతిగణింపక జార
వ్రాతములకు హృదయ మిచ్చి వర్తిల్లుటయున్. 571

తే. ఆతఁ డది యెఱింగి కామినీహత్య కలికి
యాలిఁ దోడ్కొని పరభూమి కరుగు బుద్ధి
గంధవతి చెంతకరుదేరఁ గతిపయప్ర
యాణముల నంత నచ్చపలాబ్జనయన. 572

ఉ. వీఁడిఁక నెన్ని దేశములవెంబడిఁ ద్రిప్పుకొ యేమిచేయను
న్నాఁడొకొ కాదటంచు జతనంబునఁ గన్ను మొఱంగిపోయిన
న్వాఁడిమి వెంటనే వెదకవచ్చుఁగదా యెటులైన నీతనిం
బోఁడిమి మాన్పికాని మఱిపోదఁగదంచు విచారఖిన్నయై.

క. పెదవులు తడుపుచుఁ బదములు
గుదిగొనఁగా నొక్కఁ జోటఁ గూర్చుండి యయో
హృదయేశ యెచటి కీడ్చెదో
కద నాకుం దప్పి వశముగా దని పలుకన్. 574

తే. అతఁడు చోరభయంబున నవ్వధూటి
మేనిసొమ్ములు తనయొడిలోన డాఁచి
నీరపాత్రంబుఁ గైకొని నెమకఁ జనియె
హ్రదనదీకూపముఖ్యంబు లంతలోన. 575

మ. ఒకశూద్రుం డభిరామనామముఁ డొక యుద్యోగంబు పై
వచ్చి య, మ్ముకురాస్యం గని యొంటినున్న దిది యేమో
యంచు మాటాడనిం,చుకశంకించినఁ జేరఁబిల్చి తన యస్తోక
వ్యథం దెల్పి య,వ్వికచాంభోరుహగంధి వాని మది
యువ్విళ్లూరఁగాఁ జేయుచున్. 576

తే. నీకు నామీఁదఁ గోర్కి జన్మించెనేని
కాఁపురమునకు నుండెదఁ గాని యిటకు
వచ్చు జలములు గొనుచు నావరుఁడు వాని
మొఱఁగిపోయిన వెదకుచు నరుగుదెంచు. 577

తే. కూలికీలారికం బందుఁ గొంటువానిఁ
జెనకి నిర్జించిపోవ నీచేతఁగూడ
దట్టు గావున నిట్లు నేయంగవలయు
నని యుపాయంబుఁ జెప్పిన యంతలోన. 578

ఉ క్రూరుఁడు నీళ్లుఁ గొంచు నటకుం జనుదెంచినఁ దత్ప్రియుల్లనీ
రేరుహనేత్ర దప్పి యొకరీతి నడంచిన యట్లు చేసి యీ
యూరికిఁ బోయి నేఁడిచట నుండుదమా యని మువ్వురు

స్రయో, దారతనేగి గంధవతిఁ దద్దయు మెచ్చుచు
వచ్చుచు నెడన్. 579

క ఆరమణీయు నభిరాముఁడు
క్రూరుని నిరువంకఁ బెట్టుకొని యయోధ్య యీ
యూరికి దొర లేఁడా యీ
చోరుని దండింప ననుచు స్రుక్కక కూయన్. 580

క. ఆమాటవిని తలారుల
దేమని గద్దింప నామృగేక్షణ రొదగా
నామగఁ డితఁడని యయ్యభి
రాముని వెసఁజూపి నిబ్బరంబునఁ బలికెన్. 581

తే. ఆలుమగఁడును నియ్యూరి యఱుత నిలిచి
చలిది భుజియింప నాసొమ్ము సంగ్రహించె
గొట్టుసేయక వీనిఁ జూపట్టుకొనుచు
నిచ్చటికిఁ దెచ్చితిమి పట్టుఁ డిప్పు డితని. 582

వ. అనిన విని యన్నగరరక్షకు లాక్షేపపూర్వకంబుగా నతనిం
బట్టుకొని బాధించి శోధించి యొడిలోని యాభరణములం
గనుంగొని దొంగయగు నని నిశ్చయించి యభిమానధనున
కెతేంగించి మూఁడు త్తరువులు గైకొని నిజకామినీకుహన
సంజనిత విస్మయాదృతప్రత్యుత్తరుం డగు నతని వధియించి
యమ్ముండనంబు లిచ్చినం జపలాభిరాములుసంపూర్ణకాములై
యథేచ్ఛ నరిగి రాక్రూరుండును నన్యాయహతుం డయ్యెం
గావునం బిశాచంబై యాచారవంతులం గని తలంగం
బాఱుచు మాంత్రికులం గని గడగడ వడంకుచు నాయుధ
హస్తులం జూచి యేచినభయంబునుం బొందుచు భైర

వాజ్ఞావశుండై యాహారంబుఁ గొనంగానక వెఱచినవారి వెంటంబడి తదీయజనప్రకల్పిత రాత్రి కాననంబుల నుద్దండ తరజతరానలంబున శృంగాటకంబులఁ గాఁపుగరిత లగ్గ లంబుగా భగ్గునం దరికొన బలియర్పించు పొంగళ్లవలనం గొంతకొంత సంతసించుచు నిడుములకుం గడగానక యప్పట్ట నంబున నెట్టుకొని యున్నవాఁ డగుటం జేసి యతం డొక్కనాఁడు. 583

క. నరపతికిం గానుకగా
విరిపొట్లము గొనుచు నొకఁడు వీథింజనుచో
గురుతర మగు సురుచిరత
త్పరిమళముల వెంటనంటి పాయక చనియెన్. 584

ఉ. భూపతి యంత నవ్విరులపొట్లముఁ గైకొని కొల్వు దీఱి క్రీ
డాసరమైన శాలి నిగుడ న్వైస నంతిపురంబుఁ జేరి కొ
మ్మాపువుఁబోణి యంచు మణిమంజరి కిచ్చి తదీయ మన్మథో
ద్దీపితకేళిఁ దేలి పొడతెంచు రవిం గని లేచిపోయినన్. 585

క. ఆకమలనయన పరసుర
తాకాంక్షల్ నిగుడ నెవ్వఁడైనను మగవాఁ
డీకడకు వచ్చి కోరిక
నాకొనగూర్చునని నెమ్మనంబునఁ దలఁపన్. 586

క. క్రూరుం డప్పుడు తనయా
కారముతో నిలిచి యళుకుగాంచినదానిం
జేరంగ నరిగి వెఱవకు
మోరమణీ వినుము మన్మహోదంతంబున్. 587

చ. అని నిజభార్య చేసిన యపాయమునం దనకట్లు సంభవిం
చిన యశరీరితాస్థితులు చెప్పి యిఁకం జరరానలంబుచే
తను నెరియం దొడంగె వనితా యిపుడన్నము వెట్టితేని నీ
పనిచిన పంపుఁజేసెద శుభంబగు నీకని మ్రొక్కి వేఁడినన్.

క. అమ్మగువ చపలఁ గూరిచి
యమ్మా భువినాఁటదాన వైనన్నీ చే
యమ్మహితసాహసము నా
కిమ్మా నాకోర్కు లెల్ల నీడేఱుటకున్. 589

క. అని మెచ్చి క్రూరునిం గనుఁ
గొని వాహనమగుచునన్నుఁ గొని చనఁగలవా
మనమునఁ దలఁచినచోటికి
దినదినము స్నీకు మంచితిండి ఘటింతున్. 590

తే. అనిన నినుమోచికొనుట భాగ్యంబుగాదె
బ్రతికితినటంచు వాఁడొడఁబడినఁ జూచి
యబల బోనంబు వానికాహారమిచ్చి
తోయజానన యద్దమరేయి వేళ. 591

క. పతి మకరంచాగృహసం
గతిఁ గాంచుట దెలిసి గగనగమనక్రూరో
ద్ధతవాహనయై విజన
క్షితి దలఁచుటఁ జనియె కాళిగేహము చేరన్. 592

క. చని వాహనంబు డిగి య
వ్వనితామణి పథికుఁడైన వైశ్యుని నొకనిం
గని తనవర్తన మంతయు
వినిపించి తదీయకథలు విని మోదమునన్. 593

తే. అతఁడు దానును గాళిగేహంబులోన
దక్షిణపుమూల రతికేళిఁ దనివినొంది
యనుదినము నాతఁ డటువచ్చునట్లు చేసి
పోయి యాలీలమెలఁగె నప్పాలఁతి మఱియు. 594

మ. అని రాజన్యున కయ్యమాత్యసుత నిత్యప్రౌఢవాగ్గూఢిఁ దె
ల్పెనటంచున్ శుకరాజుపల్కునెడ నాళీకాప్తభానుప్రభల్
దనరన్ వైశ్యవధూటియంతరనిశాంతంబొందియా రాత్రియ
మ్మునుజేంద్రాత్మజుపొందుఁ జెందఁజనుప్రేమస్తుంగలన్నిల్చినన్.

క. కని చిలుక నేఁట మాత్రమె
విను మమ్మంత్రిసుత భూమివిభుతో మును జె
ప్పినకథ జేపటికిఁ గథల్
వినిపించిన నరఁటిపండ్ల వేయుము చెలియా. 596

వ. అనినవ్వించియాజవ్వనితోనవ్వివాహంగమపుంగవం బిట్లనియె.

క. అంతనలవిక్రమార్కుఁడ
నంతరకథ యడుగ మంత్రినందన నవవా
సంతసమయప్రమోదా
క్రాంతవికస్వరపికస్వరంబునఁ బలికెన్. 598

తే. మానవాధీశ యయ్యభిమానధనుని
నాలుగవ కొమ్మ కమ్మకుందనపుబొమ్మ
యైన మకరంద యిచ్ఛావిహారమంద
సందు గానక ముదచంచలతఁ జెంది 599

సీ. నిలనీని వంట వార్పుల నత్తమామల
పోరును లేని కాఁపురముగలిగె

నెచటనుండిన నింట నేమనువారులే
కింపుపొంపుఘటిల్లు నిల్లుగలిగె
రేలువగల్పట్టి పాలార్పకొకవేళ
తగ వెంచి చనుదెంచు మగఁడు గలిగె
వలసినయట్లు లవ్వారిగా సారక
స్తూరికాముఖ్యవస్తువులు గలిగె
తే. నెన్ని గలిగిన నేమి నాయిచ్చలోని
యాస గడతేఱ జారవిహారసుఖము
సంభవించ దటంచుఁ గాంక్షొవిశేష
పరవశస్వాంత యగుచుఁ దాపంబుఁజెంద. 600

మ. ఒకనాఁ డాత్మనిశాంతసౌధలసమానోద్యానవీక్షోసము
త్సుకయైపోయి తదంతరంబున మణిస్తోమాతిథామాతిరం
జకమై యుప్పరమంటు చప్పరమున న్నావర్ణ డోలావిలో
లకుఁడై నిల్చిన యొక్కసిద్ధుఁగని చాలన్విస్మయంబందుచున్.

క. జారవిహారంబునకే
కారెడు నాకోర్కిఁదీర్పఁగా వచ్చిన య
మ్మారుఁడె యితఁడని యచ్చెలి
చేరం జని చూపువలపు చేతలఁ దెలుపన్. 602

క. నిలిచిన నతఁడాసతికిం
గలకోర్కి యెఱింగి మమ్ముఁ గామింపకుమీ
యిలచూడఁగవచ్చిన సి
ద్ధుల మతనునితూపు మనసుఁ దూఱదు మాకున్. 603

ఉ. ఇందుమనోహరంబయిన యివ్వనవాటిక చూచినప్పుడే
డెందము మమ్మునిల్ప నిట డిగ్గితి మిప్పుడ పోవలెం బిదా

నందవిభూతిగల్గ లలనాజనసంగమసౌఖ్యమేల ర
మ్మిందునిభాస్య నీమది యభీష్టము సేకుఱునట్లు చేసెదన్.604

క. అని చేరఁబిలిచి కర్ణం
బున నొకమంత్రంబు నుడివి పూఁబోఁడి మనం
బున నిది జపింపు మింక గ
గనగమనము గల్గు నీదుకాంక్షలు తీరున్. 605

చ. అని కరుణించి సిద్ధుఁడు వియత్పథజాంఘికుఁడైన మెచ్చి య
వ్వనిత విభాకరుం డపరవార్ధిఁ బడ న్మణిమంజరీగృహం
బునకు నిజేశ్వరుండరుగుపూఁటయటంచునునిశ్చయించి య
మ్మనువు జపించి విష్ణుపదమార్గమునం జనియెన్రయంబునన్.

క. చని తత్కాలీగేహం
బున నొక మగనాలికూటమున్నై కనుగూ
ర్కనియొక్క జారుతో నిం
పునఁ బొదలుచు నుత్తరంపుమూల రమించెన్. 607

తే. అనుదినము వేళయైనప్పు డవ్వధూటి
యటకుఁ దావచ్చునట్లుగా నతఁడువచ్చు
నట్లుగాఁజేసి యట్టుల నతనిపొందు
విడువఁజాలక మెలఁగెఁ బూవిలుతునాజ్ఞ. 608

చ. మనుజకులేంద్రయంతనభిమానధనుండొకనాఁటిరేయిఁగాం
చనరుచివారము ల్గలహజారమునం గొలువున్కిఁజేసి య
వ్వనితలు నల్వురు స్తునుపు వచ్చుక్రమంబున వచ్చి కాళికా
ఘనగృహసీమఁజేరి రతిఁ గాంచుచునుండిరి నాల్గుమూలలన్.

క. అంతట నభిమానధనుం
డాంతరమునఁ గాళికాపదాంబుజసేవా

నంతరతి వొడమ నుడిగపు
టింతులతోఁ గొలువు దీరి యేతెంచుటయున్. 610

క. వచ్చిన దివ్వటివెలుఁగున
నచ్చెలువలు నాథుఁజూచి రాతఁడుఁ గనియెం
దచ్చపలాక్షులఁ గనుఁగొని
యిచ్చమహాశ్చర్యసమభివృతముగ నిలువన్. 611

క. తరుణులు నలువురు నపుడొం
డొరులచరిత్రంబు లెఱిఁగి యొదవినభయము
న్నిరసించి యొక యుపాయము
దొరకొన విభుఁజేరి ధైర్యధుర్యాత్మకలై. 612

వ. కట్టెదుట నిలువంబడి కాళికాపదాంబుజంబులు భజియింప నింపునం జనుదెంచిన యట్టికమలాక్షుల మిన్నలువురము మదీయనాయకులు నేమును ననుదినంబు నిశాసమయంబున నిచ్చటికి వచ్చి పోవుదుము. మాకు నతీతానాగత వర్తమానంబులు తెలియుట కడుగం బనిలే దింత యేల నీయంతరంగంబున భవదీయభార్యాసౌందర్యవిశేషభాషణాదులు మాయందుఁ దోఁచుటం జేసి సందియంబు కంద ళించినది కావున నింతయుం దెలుపవలసె నచ్చెలువలు మాయంశంబున జనియించినవారలు కావున మాపోలికలు వారికిం గలిగియుండు నయ్యండజయానలకు శుభంబుఁ గోరికదా యేతన్మహాశాంకరీపదపంకజారాధనకు ననురా త్రంబు నరుగుదెంతు మిందు రమ్మని యిందుధరసుందరీ సమీపంబునకు దోడ్కొనిపోయి నిర్మాల్యప్రసాదంబుగా విభూతియొసంగిసీయంగనలసద్ధర్మంబుగా నేలిమామనంబీలు

చల్లఁజేయుమని యనిపిన నజ్జననాథుండును నేమియుం బలుక
వెఱచి యూరక వెడలె నప్పుడు. 613

క. అచ్చపలాక్షు లతిత్వర
వచ్చి నివాసముల నిలువ వసుధేశ్వరుఁడుఁ
జొచ్చపడుమనముతో వెస
నచ్చటికి న్వచ్చి వారినందఱఁ జూచెన్. 614

తే. చూచి మనమున మిక్కిలి చోద్యమంది
వార లొనరించునతులోపచారసరణిఁ
దేలి తజ్జాలసంసక్తిఁ దెలియ లేక
యధికతరమైన ప్రేమతో నాదరించె. 615

ఉ. మానవనాథ యిట్టియభిమానధనుం డెఱుఁగంగఁజాలనే
యానలినాయతాక్షులదురాచరణం బదియట్లులే సుమా
యేనరుఁడైన నిట్టి వెతలించుక యైన నెఱుంగఁ డింతటఁ
మానసవీథిఁ జూచుకొనుమా యిఁకఁ దెల్పఁగ నేర
మేమియున్. 616

తే. అనుచు బాలసరస్వతీవనిత విక్ర
మార్కుతోఁ దెల్పెననుచు శుకాగ్రగణ్యుఁ
డలప్రభావతి కెఱిఁగించునంతలో శ
కుంతములు మేతలకుఁ దమగూళ్ళ వెడలె. 617

తే. అంతటఁ బ్రభావతీకమలాయతాక్షి
యాత్మకేళీగృహంబున కరిగి నాఁటి
రేయి నృపుపొందుఁ గోరి చేరిన మనోజు
తేజి యిట్లను దియ్యనితేనెలొలుక. 618

క. నేటికథ చిత్రతర మో
బోటీ వినవమ్మ మంత్రిపుంగవసుత య
ప్పాటిం దెలిపినవాడొర
నాటినచింతాభరంబున న్మన మగలన్. 619

తే. కొంతతడవుండి యందు నొక్కింతయేని
దెలియనే యెక్కడిపరాకు పలుకుమనుచుఁ
గదళికాకాంతపైఁజేతి కమ్మవిరుల
చెండువైచినఁ దత్పతీసరసిజాక్షి. 620

తే. సొమ్మసిలినట్లు వ్రాలినఁ జూచి విక్ర
మార్కభూపాలవరుఁడు హాహానినాదుఁ
డగుచు విలపింపఁ జని వయస్యాజనంబు
శీతలక్రియ లొనరింప నేదఁజేతె. 621

చ అదిగనిపుష్పహాసుఁ డహహా యనినవ్వఁ బ్రసూనవర్ష మ
భ్యుదయము గాఁగ నంతట విభుండు కనుంగొని తీవ్రకో
పుఁడై, యదయుఁడ వింతెకాక యొకయప్పుడు నవ్వని
వాఁడ విప్పుడీ, మదవతి పుష్పపాతమున మ్రగ్గినవాడి
నవ్వ నేటికిన్. 622

చ. అనవిని యయ్యమాత్యుఁడు ధరాధిప మున్నొకయద్భు
తంబు నేఁ, గనుఁగొనఁగంటిఁగాన బహుకాలము తద్వ్యథఁ
గుంది యున్కినే, పనులకు నవ్వకుండితి సభాస్థలి నేఁడొక
యద్భుతంబుఁ జూచినకతనన్మనంబు వికసించిన నవ్వితిఁ
బ్రత్తగింపుమా. 623

తే. అధిప యీయమ్మవారు మర్యాదపోవ
విడిచి నగరెట్లు వెడలెనో వెడలివచ్చి

తేరుక్రిందటిమరుగుజ్జుఁ జేరి వానిఁ
గలసి యేతెంచు నిది మీకుఁ గానఁబడదు. 624

ఉ. దేవరకొల్వుదేరిన మదీయగృహంబున కేగువాఁడనై
యే వెసఁ బోవుచోఁ గురిసె వృద్ధపరాహకఠోరఘుర్ఘురా
రావమహాశనిధ్వని పరంపరతోఁ నొకవాన మొన్నరే
యావిలమానసాంబుజుఁడనై యొకమండపసీమఁ జేరితిన్.

తే అచ్చటికి వచ్చె నిమ్మందయాన వచ్చి
తేరుక్రింది ప్రతీక్షణాధీనుఁ డైన
గుజ్జుఁ జేరిన వాఁ డతికుద్ధుఁ డగుచు
నింతతడ వేల రావైతివే యటంచు. 626

తే గుండియలు గ్రుళ్లఁ దన్నిన గ్రుక్కుమిక్కు
రనఁక యాతని కినుక చల్లాఱనిచ్చి
విక్రమార్కుండు నిద్రగావించుదనుక
వెడలి రారాదటంచును వేఁడుకొనియె. 627

తే. అతని పదధూతముల కోర్చినట్టిదాని
కివ్వీరులబంతి వ్రేటున కింతమార్చు
వచ్చెనే యంచు నవ్వితి వసుమతీశ
చనవరియటంచు నాతప్పు సైఁపవలయు. 628

అన విక్రమార్కభూపతి
విని వెఱఁగున ముక్కుమీఁదవ్రేలిడి చింతఁ
మునుఁగుచు బాలసరస్వతిఁ
గని తెలిసె న్నీనహాసకారణ మాలే. 629

తే. కాకయుండినఁ దైలపక్వంబులైన
మత్స్యములు నవ్వునే యంచు మందబుద్ధి

నక్కటా కానరైతి నీహంతలాఁడి
వగలు నమ్మితిఁ గద పతివ్రత యటంచు. 630

క. అని మఱియుఁ బదియుఁబదియును
గనుఁగొని కదళికకు నాజ్ఞఁ గల్పించె న్మా
న్యనిరూపితపద్ధతి న
జ్జననాథుఁడు వింటివా నిశాకరవదనా. 631

క. అని చిలుక పలుకఁ బూర్వా
వనిధరశృంగాగ్రమున దివాకరుఁ డెసఁగం
గనుఁగొని ప్రభావతీసతి
చని గృహమునసుండి తన్నిశాముఖవేళన్. 632

క. పుడమిదొరఁ జేరు వేడుక
పొడమఁగ జనుదెంచి కీరపుంగవుతో నీ
కడుపెల్లఁ గథలు గద ని
న్నడుగం బనియేమి పోదునా యని పలుకన్. 633

తే. పోయిరమ్మిందువదన యపూర్వమగుచు
నలరు నొకకథ విను విక్రమార్కనృపతి
యవ్విధంబున నిజసతి కాజ్ఞ వెట్టి
పుప్పవాసుని జూచి యింపులు జనింప. 634

శా. ఈయాశ్చర్యము కంటిమేకద పురాదృష్టాద్భుతం బేమియో
యీయాఖ్యానముఁ దెల్పుమన్న నతఁడుద్యత్ప్రేమతోనిట్లనున్,
సాయంకాలనటన్మహానటజటారూఢాటవీదోర్ధునీ
స్ఫాయద్భంగఘుమంఘుమోపమితవాచాచాతురీధుర్యుఁడై

శా. వస్వద్రిప్రతిమానధైర్య విబుధధ్వంసిప్రభూద్భూతభీ
నిస్వస్థక్షితిభృద్విరోధిమునిదిఙ్నేత్రాబ్జజన్మేణభృ

ద్వస్వాదిత్యముఖార్తబర్హ్మిచయదీవ్యద్వారివాహోదయా
భాస్వద్వ్యంశపయోధిశుభ్రకర శుంభత్కుంభకర్ణాంతకా.636

క. ఖరకరకులశేఖరనిధిశశ
ధర ఖరసురవిమతశమన ధనదసఖధను
ర్ధారణభయదభుజ భవహార
సురవరమునినికరభజిత శుభకరశరణా. 637

స్రగ్విణి.—
మానితాబ్జేక్షణా మానిసంరక్షణా
భానుసూనుప్రియంభావుకప్రాభవా
దానసంతుష్టగోత్రాసుధాంధస్తుతా
జానకీస్వచ్ఛభూసారసేందిందిరా. 638

గద్యము. ఇది శ్రీమత్ఖాదరీనృసింహకరుణాకటాక్షవీక్షణ సమాగత కవితాధార పాలవేకరికుల కలశాంభోనిధి సుధాకర తాడిగోళ్ళకరియమాణిక్యనృపహర్యక్ష పౌత్ర పవిత్రచరిత్ర కదురధరామండలాఖండలపుత్ర విద్వత్కవిరక్షణానుసంధాయక కదిరీపతినాయకప్రణీతంబైన శుకసప్తతి యను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

శు క స ప్త తి

చ తు ర్థా శ్వా స ము.

క. 1

తే. అవధరింపుము సకల రాజాధిరాజ
నతపదాంభోజుఁ డగు ధర్మనందనునకు
సరసవైదికలౌకికాచారవిహిత
హితకథారమ్యుఁ డగు ధౌమ్యుఁ డిట్టులనియె. 2

తే అవధరింపుము విక్రమార్కావనీంద్ర!
చిన్న నాఁడేను మున్ను కాశీపురస్థ
లావలోకనకాంక్షఁ జే నరిగి యరిగి
జంబుకేశ్వర మనుపట్టనంబుఁ జేరి 3

తొమ్మిదవ యుపకథ.

తే. కంటి పాంథజనావ్వానకారిమృదుల
వాతపోతచలత్పటకేతనాంక
మై మదీయశ్రమచ్ఛిదావాహి యగుచు
నలరు నొకవంటకూలి యొయ్యారియిల్లు. 4

సీ. వాళిపుట్టించె సద్యఃకల్పితానల్ప
రసపూర్ణగాథాదురంతపటిమ
రక్తిగల్పించె థారాళవాచాసుథా
మాధురీధుర్య సంగీతరీతిఁ
దెలియఁజేసె ననేకదేశసభాంతరా
రాశికాంతరనికరప్రపంచ
మస్ఖురం బొసఁగె శబ్దార్థవైచిత్రిని
బంధనోజ్జ్వలగద్యపద్యసమితిఁ
తే. దర్భృహులకన్న కల్పితతారకాయ
మానసోమసమానీతు లైనపథిక
కథికగాయకచారుసత్కవులయుదర
పూర్వ్యగంతరసల్లాపములు నరేంద్ర. 5

చ. చిటిలిననాభినామ మొకచేఁ దెలనాకులు చాయతోడి
పుక్కిటివిడెముం బెడంగుగ బిగించినపైఁటచెఱంగులోనఁ బి
క్కటిలు కుచంబులుం బసిఁడికమ్మతళుక్కను చెక్కుదోయి
చొ,క్కటముగ ముద్దుగులుక్కిన్నొకకల్క వెసం జనుదెంచి
యచ్చటన్. 6

సీ. మతివండిపెట్టుకొమ్మలు లేరె మావెంటఁ
బడుదు రటంచును బాయఁబలికి
పోవఁజూచినఁ దిట్టిపోదు రిదేల వా
దాడఁజాల మటంచు నాసగొలిపి
యటువంటివారమా యాఁకలిదీర్పు మి
క్కిలిపుణ్యమన్న నంగీకరించి

కమ్ములు గదలఁ గన్బొమ్ములు నిక్కిడ
నారజమ్మునఁ గూలి బెరమాడి
తే॥ వచ్చు తెరువరులందఱు వంటపనికి
నన్ను మెత్తురటంచు నందములు సూపి
బాళిపుట్టించు దాని కప్పధికులెల్ల
నొడఁబడికెమ్మోదనే మిన్కు లొసఁగి రపుడు. 7

తే॥ వారితో నేను భుజియించి వనజబంధుఁ
డ స్తగిరిఁ జేరుతఱియైన నపుడు నదికిఁ
బోవువారలఁ జూచి నేఁ బోకనిలిచి
సందెవార్చితి జలము లాసతి యొసంగ. 8

క. ఆసమయంబునఁ జీకటి
మాసినతనముదుకచీరమైకలనిగ్గు
ల్వాసులకుఁ బెనఁగఁగా నొక
దాసి యపుగుదెంచి యొకసుధాకరముఖితోన్. 9

క. ఏమో గుసగుసలాడిన
నామగువ మఱేమినేతు ననువగుమగవాఁ
డీమాటకు నొడఁబడఁ డ
క్కామినియెడ మాట నిల్పఁగా లేనైతిన్. 10

క. అనుమాటలు సవసవగా
విని నేనేమో ప్రమోషవిధమని చేరం
జని యది యేమని యడుగం
గనుఁగొని యమ్మగువ ముఖవికాస మెసంగన్. 11

తే॥ హత్తుకోవచ్చు నీవంటియందగాని
కున్నదొకచోట నొకమంచి యొఱపులాఁడి

దాని కిలికించితంబునఁ దవిలినట్టి
వాఁడు దేవేంద్రునకుఁ జీటివ్రాయఁగలఁడు. 12

మ. అను నమ్మాటలతోఁడనే రతిపతిజ్యావల్లికాటీంకృతుల్
విని తా మంచిది పోదునా యనుచు నన్వీక్షించి యయ్యంబు
జా, నన నేబాసు బలార జాణవవు దన్నా యింత తెంపాం
దకుం, డినవాఁ డేమగవాఁడు నీతపము పండె న్నిండె
సౌఖ్యస్థితుల్. 13

తే. పట్టనని యోగి యాగుణభద్రుఁ డనెడు
భూసురుం డొక్కఁ డియ్యూర వాసిగనియె
వానిబంటున కున్న యైశ్వర్యగరిమఁ
బడసినఁ గుబేరుఁడైనను బ్రదికిపోవు. 14

మ. అలరుందూపులమన్నె వాని మగవాఁ డన్పించుఁ దత్కాంత
య, య్యలివేణీమణి జారసంగమసుఖై కాకాంక్షఁ దీనిని
చ్చలు నాయింటికిఁ బంపు నొక్కనిమహాచాతుర్యధైర్యప్తి
మె, చ్చులొసంగం దగువానిఁగాఁ బనుపుమంచుం దైన్య
పూర్వంబుగన్. 15

క. ఏనును మాలిమిగల మగ
వానికి నిది యెఱుకసేయ వడవడ వడఁకుం
గాని చన వెఱచుఁ వాఁడ
మ్మానినితోఁబ్రొద్దు గొంచెమా యొనఁగూడున్. 16

తే. అట్టిచో నెట్లు పోవుదు నంటివేని
దద్గృహము చెంత నొక వటతరువు గలదు
దానిపై నెక్కి చీఁకటిగాన నిపుడ
యూడవెంటనె దిగు మొనఁగూడుపనులు. 17

తే. కాంతిమతి దాని పేరు తత్కాంతుఁ డధిపు
డనుపఁగా దూరభూమికి నరిగినాఁడు
నడచి యిచ్చటి కతఁడు రాఁ దడవుపట్టు
వేగఁ జను మిందులకుఁగాను వెఱవవలదు. 18

క. అని నన్నుఁ బలికి దానిం
గనుఁగొని యమ్మగువ కింత కార్యంబో జ
వ్వని వే తెల్పుము పొమ్మని
యనుపఁగ నది వెడలి చనియె నంతట నేనున్. 19

మ. తరలంబైన మనోంబుజంబు ఘనసంత్రాసంబుతోఁ బోరి శం
బరవిధ్వంసి మహాప్రతాపము జయింపం గాంతిమత్కాల
యాం,తరముం జేరఁగ నిశ్చయింప వట ముద్యత్ప్రౌఢిమ
ల్మీఱనె,క్కి రహిన్మాఖలవెంటనే యరిగి తద్దేహంబునం
డిగ్గితిన్. 20

ఉ. అంతకుమున్నె యచ్చటి కొయారముమీఱఁగ వచ్చియున్న
త, త్కాంతిమతీవధూటి ననుఁ గన్గొని మోమరవాంచి
నిల్చినం, జెంతకుఁ జేరి దాసి యిది సిగ్గుపడ న్సమయంబటే
గృహా,భ్యంతరసీమఁ జేర్పుద మటంచు ననుం గొనిపోయి
రిద్దఱున్. 21

చ. బటువులు తాపితాపఱుపు పట్టుతలాడముమీఁదఁ జల్వదు
ప్పటిపయిఁ జప్పరంపుజిగి బంగరు వ్రాఁతకు రాళముం గురం
గటఁ బడిగంబుఁ గంచుదివగంబము గల్గినపట్టెమంచము
త్కటరుచినించ మించు రతిధామముఁ జేరితి నిర్భయంబునన్

తే. అంతట భుజించి నను వినయంబుతోఁ ప
మంచమున నున్చి యక్కాంతిమతిని జూచి

యెనసెఁ గదవమ్మ నీమనోభీష్ట మితని
యలరుఁ బ్రాయంబు కొల్లాడు మనుచుఁ బలికె. 23

శా. నన్నీఱించి సమస్త దేశతరుణీనానారహఃక్రీడలం
గన్నావందపుజాణ విక్కలికి బొంకన్లేదు సుమ్మా మెయిం
జిన్నెల్నించకుమా బయల్పడిన నాచేఁ గాదు సుమ్మా ప్రజం
గన్నుల్మాయఁగ నీకుఁ దెల్పవలెనా కార్యం బకర్తవ్యమున్.

క. అని తలుపుమూసికొంచుం
జనియెం దద్దాసి గడియ చక్కఁగఁ బొంకిం
చి నెలంత యంత తల్పం
బున కొయ్యనవచ్చె నగపు మొగమునఁ దోఁపన్. 25

తే. ప్రథమసంగమకేళి యప్పటికి నంత
ముగ్ధ యనుపించి పిదప నమ్మోహనాంగి
జాతివారాంబుజేక్షణల్ సైఁత మింత
నేర నరిపించెఁ గలయిక యూరజముల. 26

మ. సభలోన న్వివరింపరాదె గద తచ్ఛాతుర్య మెంతంచు నే
నభివర్ణించెద నంశుమత్కరదురాపాంతఃపురావాస యా
యిభయానామణి యెందునేర్పినది హాయీకౌశలం బంచునే
సభయాశ్చర్యతఁ జెందితిన్మహిమ నాసాతర్జనీయోగమున్.

ఉ. ఎంతకునేర రంత తెగియించినవా రది యున్న దేకదా
యంతట తెల్లవాఱిన లతాంగి నసుం బడుకింటి మిద్దెపై
దంతపుమేలుమంచము సుధాకరకాంతగృహాంతరంబులో
నెంతయుఁ జింతలేక వసియింపఁగఁ జేసెను సాహసంబునన్.

తే. రాత్రులెల్లను గేళ్యగారమున నుంచుఁ
బగలు మేల్మచ్చుపై నుంచుఁ బ్రతిదినంబు
బేర్మి రెట్టింప షడ్రసోపేతములుగఁ
బ్రొద్దుప్రొద్దునఁ భోజనస్ఫురణ లొసఁగు. 29

తే. దానినడకల వగలెన్నియైనఁ గలవు
చెప్పఁ బిత్రంబు లటమీఁదఁ జిత్తగింపు
మంత నయ్యింతి గర్భచిహ్నములు దాల్చి
వేడుకలు ద్రోచి నామది వెఱపువొడమ. 30

తే. అంత నొకనాఁటి రేయి యేకాంతసదన
సీమ నన్నుంచికొని మున్ను చేర్చియున్న
గంటమాకులుఁ గొని దివ్వెగంబ మింత
యెనయఁగూర్చుండి యాపూర్ణి మేందువదన. 31

సీ. శ్రీమన్మహాగుణస్థిరగుణభద్ర పా
దములకు దేవరదాసియైన
కాంతిమతీదేవి ఘనభక్తినతులు గా
వించి చేయంగల విన్నపములు
మిమ్ము నాపాలిస్వామినిఁగాఁ దలంపుదు
మీమహిమంబులు మీకె తెలియుఁ
గలలోన మీరు సాకొత్కరించుటఁ జేసి
గర్భంబు నిలిచె నిక్కంబుగాఁగ

తే. నింటివారెల్ల నామీఁదఁ గంటగించు
నెపుడు నెఱుఁగుదురేకద యింకమీఁద
నేమి కల్పింపఁజాతురో యెఱుఁగరాదు
కరుణ నిల్పుమటంచొక కమ్మ వ్రాసి. 32

క. తనదాసిఁ బనుప నదియుం
ఘనజవమునఁ జేరి కమ్మ యొసంగం
గనుఁగొని గుణభద్రుఁడు చది
వినవాఁడై విస్మయం బవేలముగాఁగన్. 33

క. చింతాక్రాంతుండై యిసు
మంతయు మాటాడకున్న నాతనికుపిత
స్వాంతత్వ మెఱిఁగి దాసి య
నంతత్వర మరలివచ్చి యంతయుఁ దెలిపెన్. 34

సీ. ఆఁడుదియైనచో నడుగఁ గులస్థాన
పౌరుషములతోడఁ బ్రబలువాఁడఁ
గొడుకైనఁ గలదులే గుణభద్రునకు మున్ను
మున్ను గానె పిత్రృాణమోచనంబు
జతగూడ మనపురోహితుని రప్పింపరే
పాటించి లగ్న మేర్పఱుచుఁగాని
బొడ్డుగోయరె యేమి పురుటింటిలోఁజొచ్చి
మనపతివ్రత బిడ్డఁ గనియెనిప్పు

తే. డనుచుఁ గేరడముల నింటి యమ్మలక్క
లాడికొనఁ జేటికానీత యైనవస్తు
కోటిచే నింత యేమియుఁ గొదవలేక
కాంతిమతి యంత మగవానిఁ గనియె నధిప. 35

క. కని పెనిచెం దదనంతర
మున భూనాథుండు పనుపఁ బోయినకార్యం
బొనగూడుకతనఁ గ్రమ్మఱి
చనుదెంచెం దద్విభుండు సదనంబునకున్. 36

తే. నిజసమాగమసంభ్రమోన్ని ద్రులగుచు
నింటివార లెదురొక్కొన నేగుదెంచి
యాత్మభార్యాచరిత్రంబు లడుగఁ బొక్కి
ళిన్నుఁడై యున్న వాని నీక్షించి యపుడు. 37

సీ. బెడఁగుఁజూపెడు నూనెముడిలోనుగా నంటఁ
గట్టిన వానెనకట్టుతోడఁ
గస్తూరిపసుపు చొక్కటపుఁ జల్లనితావి
వెదచల్లు పుక్కిటి విడెముతోడ
నిసువుపై పసుపునూనియ జిడ్డులంటిన
చిటికమ్మికుఱుమాపుచీరతోడ
నొసటనందంబుఁ జెందు విభూతిరేఖపైఁ
బొంకంబుగను చుక్కబొట్టుతోడఁ

తే. గాన్పుసంతస మందు మొగంబుతోడ
నడరు మురిపంబుగులుకు నెన్నడలతోడఁ
గాంతిమతి వీఁడె నీముద్దుగాఱు తనయుఁ
డనుచుఁ జేతికి నీయఁగా నవ్విభుండు. 38

తే. కన్ను లెట్టగా నెగాదిగఁ గన్గొని
యూడుగఱచి దీని నాఁటదానిఁ
జంపరాదుగా విసర్జించితి నటంచుఁ
బార్శ్వచరులఁ జూచి పలుకుటయును. 39

చ. కలకల నవ్వి యూనెకద కాదనవచ్చునె నన్నువంటితో[మం
య్యలి విడనాడ నీయెడ నయూరె నెబాసురె యింటివారి
దులమహిమంబుగాక నినుదూఱఁగఁబల్కఁ బనేమి బాపురే
కలియుగమాయటంచు ననికాంతిమతీలలితాంగి వెండియున్.

మ. కలనిక్కంబగు నేయటన్న నిఁకనోఁగాదంచు మారాడఁగాఁ
గలనా యింతకు వచ్చినప్పుడును బల్కన్నేర నాకాన్పుర
చ్చులకెక్కెం గద యింక మానుదురె యీసాధ్వి న్నునుం
దూఱఁగా, వెలయం దైవమెఱుంగుఁ గల్లనిజము ల్వీరాడఁ
గా నేమగున్. 41

సీ. నలుగు రుండినచోట నిలువఁగాఁబెట్టి మా
టాడఁగాఁ గంటిరా యమ్మలార
ననుపంటియాఁడుబిడ్డను గన్న వా రింతె
పలుకరే యేమియుఁ దెలియలేని
సబ్బిణు ల్వీరు మీచాటుమాటలు గదా
నానాథుమేలిగుణంబుఁ జెఱచె
దయ యింతలేక యెంతకు నెత్తుకొంటి ర
క్కట మిమ్ముఁ గన్నదిగాక తల్లి
తే. సూర్యుఁడా చూచుచున్నావె చోద్యపడక
యందఱును జేయుపాపపుణ్యంబు లెవరి
నడిగితివి ధర్మదేవతా యమ్మచెల్ల
వింత నావంటి దానికా యింతమాట. 42

తే. అని గయాళించుకొనుచు హస్తాంబుజముల
నలరుపాపని దురదుర నరిగి తొట్ల
లోనఁబడవైచి మొగమునఁ బూను గండు
తోడ బొమముడి నిగుడ నత్తోయజాక్షి. 43

క. మును రామునిమాటలకై
యనలము వెసఁ జొచ్చి వెడలి యలరిన సీతాం

గనకంబె నేను దక్కువె
చని కాళిక చెంత బాససలిపి గెలిచెదన్. 44

మ అనుచుం గ్రక్కున గేహము న్వెడల దాయాదు ల్మహా
సాధ్వివిట్లు నినుం బేర్కొన మింక నీసడియె చాలుం జాలు
రమ్మంచు వెం,టనె రాంగా నిది యేమొకో యనుచు నానా
మానవు ల్గుంపులై, కనుంగొంచుం జనుదేఱంగా నడిచెం
దత్కాళీమహాస్థానికిన్. 45

సీ. తనవారు పిలువంగా వినక బాసయొనర్పం
జనులేటికో యని యనెడువారు
నాడుంబుట్టువు చెడ్డదవుంగదా యిటువంటి
యపకీర్తివచ్చునే యనెడువారు
నపకీర్తివచ్చిన నడఁపక యింటివా
రగడుచేయుట దోస మనెడువారు
నగ డేమిచేసి రియ్యతివ తానే వారి
కారడి గల్పించె ననెడువారుం
తే. జూడవచ్చిన నచ్చుముచ్చో యెఱుంగ
కాడరా దేల యీపాప మనెడువారు
బయలుదేఱిన యపుడె యీపడఁతి జంత
యగుఁజుమా యనువారు నైరపుడు జనులు. 46

వ. వెండియుం దండోపతండంబులుగా మెండుకొని యాలో
కించు పురజనంబుల కోలాహలంబు విచారించి సంభ్రమా
శ్చర్యంబుగా నరిగి యూడిగంపుఁ బడఁతులు విన్నవించిన
నన్నగరాధినాథుం డగు నరపాలుండు విస్మయంబున నగరు

వెడలి తత్కాల సన్నిహితు లగు పరిచారకులు గొలువం జనుదెంచి. 47

క. తలతల మని కొందలు బ్ర
ద్దలవా రెడఁగలుగ జడియ ధరణీధవుఁ డ
క్కలకంఠిఁ జేరి యనునయ
ముల మరలమి సమ్మతించి ముందుగ నడిచెన్. 48

తే. అంతఁ దొలునాఁటి రాత్రి రహస్యభంగిఁ
గాంతిమతి తీర్చి నను బందుకట్టి యునికి
నేను నొకజోగి వాల్కంబుఁ బూని భద్ర
కాళి సన్నిధి నుంటి గింకరునిరీతి. 49

తే. అచ్చటికి వల్లభుండు ధరాధినాథుఁ
డాదిగా మూఁక వెంటరా నరుగుదెంచి
కాంతిమతి చేరి తత్కాళికాపదాబ్జ
ములకు వెస మ్రొక్కి లేచి నిశ్చలత నిలిచి. 50

తే. కదిసి ప్రజలార కంటిమి కాన మనక
చూడుఁడని పల్కి ధైర్యవిస్ఫురణ మెఱయ
జనవరునిఁ జూచి రాజ నాసత్య మిపుడు
విశద మగును పరాకని విన్నవించి. 51

క. నినునంటి భద్రకాళీ
యనయము విభునంటి యీమహాయోగివరే
ణ్యునినంటినఁ గాక మఱె
వ్వని నంటిన శాస్తి చేయ వలయు న్నాకున్. 52

మ అని యక్కాంతిమతీవధూటి పలుకం బ్రావిర్భవద్విస్మయం
బున సారెం దలయూఁపసాగె గిరిశాంభోజాతీ తస్మూర్ధకం

పనము నెచ్చి యొనర్చెనంచు నెదలన్మాఁవించి పశ్చాత్పురీ
జను లౌరౌరపతివ్రతాయనుచు మెచ్చన్నింగముట్టెన్రొదల్.

ఉ. అంత నృపాలుఁ డాలలనయంఘ్రులకుం బ్రణమిల్లి యామినీ
కాంతముఖీ! యరుంధతివి కానక నీపయిఁ గాని పోని యీ
వింత ఘటించినట్టి యలివేణులనోరికి శాస్తినేసి య
త్యంతయశంబు నిల్పితి కదా యిఁక నింటికి నేఁగఁగాఁ దగున్.

చ. అనవిని రానిసిగ్గునఁ బటాంచల మించుక వంచినట్టి మో,ము
నకు మఱుంగుఁ జేయు కరము న్మృదుపాదపయోరుహా
ద్వయం,బున నెలకొన్న చూపు లొకపొంకము చూపఁగఁ
గొంకుమాట ల,త్యనుపమముగ్ధతాగతి వెలార్ప నడంకువ
చంద మేర్పడన్. 55

మ. అపవాదంబు పరిత్యజించుటకునై ప్రాణంబులే నిల్పితి
న్న నృప! యీభూప్రజకెల్లఁదండ్రివిగదానీముందఱం బాసచే
సి పరఖ్యాతి వహింపఁ గంటిఁ గద నీచిత్తంబు వచ్చెం గదా
యిపు డీపోఁడిమి చాలుఁ గాఁపురముపొంచేలా విసర్జించె
దన్. 56

క. అని వెండియుఁ బలుతెఱఁగు
ల్లనఁబడఁగాఁ బల్కి ధరణికాంతునివచనం
బున కలికి మీఱఁజాలని
యనువున మేకొనియె నది గృహంబున కరుగన్. 57

మ. అపుడత్యుజ్జ్వలభూషణాంబరవిశేషాదుల్సమర్పించి యా
తపనీయాంగిని బల్లకిన్నిలిపి యుద్యత్పంచవాద్యధ్వను
ల్విపులాభ్రాంతర మెల్ల నిండవినయావిర్భూతిఁ దోడ్తెచ్చియా
నృపలోకేశ్వరుఁ డింటనిల్పిచనియెం బ్రీతాంతరంగంబుతోన్.

క అంతటఁ గాంతిమతీసతి
యింతంతనరాని ప్రేమ నిటు సనఁగా దే
శాంతర నానామనుజుల్
సంతసమున నెంచ మిగుల సన్నుతి కెక్కెన్. 59

క. అని యిట్లు పుష్పహాసుఁడు
ననుపమవైఖరుల విక్రమార్కున కెఱిఁగిం
చె నటంచుఁ జిలుక పలుక
న్వనజాప్తుండెక్కెఁ బూర్వవసుధాధరమున్. 60

వ అప్పుడు ప్రభావతి మనోజరథవిఫలీకృతమనోరథయై యవ
రోధంబున కరిగి నిశాసమయం బగుటయు నవ్వసుంధరా
పురందరసంగమానందంబు డెందంబునం గల్పించుకొని
యనుభవించుచుం జనుదెంచు నచ్చంచలాక్షితో ననంతర
కథావిధానంబు వినుమని శుకాగ్రగణ్యుం డిట్లనియె. 61

క. అలవిక్రమార్కభూవరుఁ
డలఘుతరాద్భుతయుతాంతరంగుం డై య
వ్వలికథ యడుగంగఁ గుతూ
హలమున నాతనికిఁ బుష్పహాసుం డనియెన్. 62

తే. ఇందులకు నింత విస్మయం బేల విక్ర
మార్క! యిఁక మీఁదఁ గలకథ యవధరింపు
మేను బూర్వక్రమంబున దానియిల్లు
జేరి నిల్చితిఁ దద్రతిస్థితులఁ జెలఁగి. 63

తే. బలి యొసంగినఁ బూజలు సలిపి వేఁడు
కొనినఁ దత్కాంతిమతిమాయ మనమునందు

హత్తుకొని యున్కి చే మానదయ్యె నధిప
కాళికాదేవి నిజశిరఃకంపనంబు. 64

చ. అదిగని పౌరులెల్లను భయంబునఁ దత్పురనాథుఁ జేరి యా
యదన మహాపతివ్రత గుణాంచిత కాంతిమతీలతాంగి నే
ర్పొదవఁగ నిల్పిన స్నిలుపనోపు మఱెవ్వరిచేతఁ గానియ
భ్యుదితశివాశిరశ్ఛ్లేదన మోనృప యంచును విన్నవించినన్.

మ ఇదియాసానంచు నరేంద్రుఁ డందఱును దోనేతేరఁగా సర్వసౌ
ఖ్యద మా కాంతిమతీగృహంబు దరియంగావచ్చి ఫాలంబుఁద
త్పదములోఁకఁగమ్రొక్కి యెట్లయిన నంబామూర్ధకంపంబు
మాన్పి దయంబ్రోవు మటంచు దైన్యగతి గాన్పింపంగఁ
బ్రార్థించినన్. 66

ఉ. ఆలలితాంగి కేలినిలయంబు కవాటము మాటుఁ జెంది భూ
పాలక యింటివా రిడిన బొమ్ముల రచ్చుల కెక్కినంత యే
చాలదె యింకమీఁదను నిజంబుగ రట్టున కోర్చునంతకుం
దాళునె యీశరీరము వితావిత యెక్కడిజోలి యక్కటా.

తే అరయఁ దోఁబుట్టుపైఁ గల్గు కరుణ నిందు
వచ్చి యీరీతి దేవర వారె యింత
ప్రార్థన మొనర్చుపట్లఁ గాదనఁగఁ దగునె
యైన నొకచిన్న విన్నప మవధరింపు. 68

క. భామాజనసామాన్యము
గా మది నన్నెంచు జనులు గననేఁడు మొదల్
గామహిలోపలఁ గానని
నామహిమ మెఱుంగవలయు నరనాథమణీ. 69

తే. ఇలఁ బతివ్రత లగువారు గలిగిరేని
కాళి యొనరించు నిజశిరఃకంపనంబు
మాన్పు మని చాఁటఁ బనుపుము మానవేంద్ర
యప్పు డందఱి వగ తెలియంగవచ్చు. 70

క. అని యవ్వధూటి పలుక
న్మనుజకులేంద్రుండు మాఱుమాటాడఁగఁ గొం
కినవాఁడై భువిఁ జాఁటం
బనిచెం దద్వచనరీతిఁ బ్రకటముగాఁగన్. 71

తే. అంత రాజాజ్ఞ మీఱరాదంచు ధరణిఁ
గలుగుసతు లెల్ల వచ్చి నిక్కమగుభ క్తి
నెంత మ్రొక్కిన నంతంత కెచ్చుసాగె
ధూర్జటివెలందిమూర్ధవిధూననంబు. 72

తే. కాంతిమతిదక్క మనుజలోకమున నిఁకఁబ
తివ్రతలు లేరటంచు నుదీర్ణవచన
ముఖరులై జనులాడ నమ్ముదితలెల్ల
సిగ్గుపడి యేగి రప్పు డచ్చెరువుఁ జెంది. 73

ఉ. అంతట రాజమౌళి పునరాగతుఁడై ధరణిస్వధూటికా
సంతతిలోనఁ జూడ నొకసాధ్వియు లేదని యాత్మలోన సి
ద్ధాంత మొనర్చితిన్మముఁగృతార్థులఁజేయుమటంచుమ్రొక్కి న
క్కాంతిమతీవధూటి యవుఁగాకని కాళిగృహప్రవేశయై.

తే. రాజు మొదలయినవారి దూరమున నునిచి
గర్భగృహమున కరిగి వేగమ కవాట
బంధన మొనర్చి గ్రక్కున భద్రకాళి
డాసి నిలుచుండి ధీరతాడంబరమున. 75

క. నామనసువచ్చునాకై వడి
నేమెలఁగినఁ జూడలేక యెవ్వతెవే యీ
బూమెలు పన్నఁగ వలదిఁక
యీమేరన్నిలువకున్న నిట్టటుఁజేతున్. 76

తే. అనినఁ దత్కాళి యెంతకైనను దెగించి
నట్టిదీజంత యేమి సేయంగఁ బూను
నోయనెడుభీతిఁ దలయూఁచు టుడిగినిలువఁ
దరుణి వాకిలి తెఱచి యందఱిని బిలిచె. 77

క. పిలిచిన నరపతి మొదలుగఁ
గలవారలు వచ్చి భద్రకాళీదేవిం
దిలకించి శిరఃకంపము
నిలుచుటకు నిశ్వస్థయాదినిబిడాశయులై. 78

తే. కాంతిమతి భూతలమున సాష్టాంగపడ్డరించి
నట్టియయ్యాదిలక్ష్మిగా కరసిచూడ
మనుజకామినిగాదు సుమ్మనియు మఱియు
మఱియు మ్రొక్కిరి వినయసంభ్రమము లెనయ. 79

ఉ. ఆసమయంబున న్నరవరాగ్రణి భృత్యులు తెచ్చినట్టి సిం
హాసనమందు నవ్వికసితాంబుజలోచన నుంచి వైభవ
శ్రీసముదీర్ణవృత్తి నభిషేకము చేసి విశేషభూషణో
ద్భాసితచిత్రచేలము లపారముగాఁ గయికొన్పఁ జేసి నా
నాసతు లెల్ల మ్రొక్కఁగ నొనర్చి యనేకకృతప్రణాముఁడై.

తే. సతులొనర్చి మహాపతివ్రత యటంచుఁ
బేరు పెట్టి యలంకృతవారణంబు

పై సమాసీనఁ గావించి పటవాముఖ్య
భద్రవాద్యరవంబు లంబరము నిండ. 81

వ. ఇవ్విధంబున నక్కాంతిమతి నూరేగించి నిజగృహాబహిర్భా
గంబున గజావరోహణంబు గావించిన యక్కాంతిమతిచేత
సాష్టాంగప్రణామపూర్వకంబుగా ననుజ్ఞాతుం డై యానృ
పాలపురుషహూతుం డరుగం దక్కినవారలను బాదపరా
గంబు ప్రసాదించి వీడ్కొలుపుచు నమ్మందగమన మంది
రాంతరంబునకుం బోయి. 82

తే. వరము లిచ్చు మహాపతివ్రత యటంచు
నేతు కాశీపురాంతరస్థితిజనంబు
లచ్చమగు భక్తిఁ గానుకల్దెచ్చి చూడ
వేళగానక యుండఁగా వెలసె నధిప. 83

క. అంతయుఁ గనుఁగొని యిఁక నీ
జంతన్ముదురె యెపుడు చంపునో యనుచుం
జింతించి యళుకుఁ బాయక
యంతం ద్వర వెడలి కాశి కరిగితి నధిపా. 84

శా. గంగాభంగముల స్తునింగి నిగమగ్రామేశ్వరు న్విశ్వనా
థుం గీర్తించుచుమ్రొక్కిడుంతిగజవక్త్రుంగొల్చి యంతం ద్రివే
ణిం గాయంబుఁ దొలంచిపూర్వకృతనిర్ణిద్రాఘముల్వాసి నీ
రంగత్పూర్వకృపారసంబునకుఁ బాత్రంబైతి ధాత్రీశ్వరా!

క. ఆయద్భుతంబు మదిలోఁ
బాయ మనఁగ లేకయుంటిఁ బదపడి సభలో
నీయాశ్చర్యముఁ గని భూ
నాయక తద్విగుణ మగుట నవ్వుదయించెన్. 86

క. అని తెలుప విక్రమార్కుం
డనుపమ విస్మయతఁ బుష్పహాసుని మన్నిం
చి నితాంతవిభవసౌఖ్యం
బొనరుండె న్వింతె వైశ్యభుజగద్వేణీ. 87

క అని యిట్లు చిలుక పలుకఁ
విని మిక్కిలి వెఱఁగుచెంది వెసనంతటిలోఁ
దనచేతి గరలు కనఁబడఁ
జనియెఁ బ్రభావతి రహస్యసదనంబునకున్. 88

తే॥ కోమటి మెఱుంగుసిబ్బెపుగుబ్బలాఁడి
యంతిపురమున కరిగి సాయంసమయము
గాంచి కైచేసికొని మహీకాంతసంగ
మాభిలాషంబుతోఁ జేర నరుగుదేర 89

క. కనుఁగొని గుణసాగరుఁడో
ననితా చనియెదవె ధరణివల్లభుకడకుం
జను మీక నొకకథ విను మని
యనుచుం బలుకం దొడంగె నతివేడుకతోన్. 90

ఇరువదియవకథ.

ఉ. అంగవసుంధరాభరణమై యొక పట్టన మందమొందు మా
తంగతురంగసద్భటకదంబశతాంగతతు ల్చెలంగఁగా
మాంగళికాభిధాన మసమానముగా వహియించి యప్పురం
బంగదనామధేయవసుధాధిపుఁడేలు నవేలసంపదన్. 91

ఉ. ఆనరపాలమౌళి కపరాంగము కైవడి నొక్కమంత్రి మే
ధానిధినాముఁడై తగు నతండు నిజాంగన జాయమానశో

భానుతశాంత శాంత యను బాలికఁగాంచి దివంబుకేగ సం
తానముఁగోరి లోలయను తన్వివరించి రమించె నంతటన్. 92

ఉ. ఆలలితాంగి కంటికిఁ బ్రియంబగుసొమ్ము ధరించి సేవక
శ్రీలమరించి జిహ్వాకురుచించు పదార్థము లాహరించి యే
వేళఁ బ్రసూనతల్పముల వేడుకమైఁ బవళింపఁ గల్గుటం
జాల మదించి జారజనసంగతికై తివురు న్మనంబునన్. 93

తే ఇవ్విధంబున నవ్పూర్ణి మేందువదన
యన్యసంభోగసుఖలేశ మబ్బె నేని
యాకసంబైన భేదించి యవలఁబోవు
నంతకుఁ దెగించియున్న యయ్యవసరమున. 94

క. వారింట దేవపూజా
కారిత్వముఁబూని వేదఖనియై వినుతా
చారణుఁడై సద్గుణనిధి
చారణుఁ డననొక్క బ్రహ్మచారి చెలంగున్. 95

క. ఈరీతినుండువానిం
జారణు లోపఱచి యొకనిశావేళఁ దమఁ
వూరితమగు నొకయింటం
జేరిచికొని యిష్టకామ్యసిద్ధిం గనియెన్. 96

క. కని యది మొదలుగఁ దద్రతి
ననుపమ సౌఖ్యాబ్ధి నోలలాడుచు మరునిం
దనబంటుగాఁగఁ దలఁపుచు
ఘనతరగర్వమునఁ గన్నుఁగానక మెలఁగెన్. 97

క అంతఁ దనసవతిసుత యగు
శాంతం బోషింప మఱచి చారణనిఘ్ను

స్వాంతత్వముఁ జెందిన త
త్కాంతామణి నడక లెల్లఁ గాంచిన యదియై. 98

తే. శాంత శాంతల యయ్యును జతుర యగుట
దీనికి భయంబు చూపినఁ గాని తనకుఁ
బోషణము లేదనుచు డెందమునఁ దలంచి
యోర్చికొనియుండి యంతట నొక్కనాఁడు. 99

చ. జనకునిఁ జేరి యాతనికి సంతసమయ్యెడు మాటలాడి సొం
పెనయఁగ నీవుగాక మఱి యింకొకతండ్రి గలండు నాకుఁ
బొమ్మని పలుక విని శ్చలతరాద్భుతుఁడై మదిఁ జెందు సంది
యం,బునఁ దలపోసి యాసచివపుంగవుఁ డెంతయు నాద
రంబునన్. 100

తే ఇంక నొకతండ్రి గలఁడంటి వింపువదన
యతనిఁ జూపెదవే యన్న నవ్వధూటి
మంచిదని రేయిచూపెద నంచుఁ బలికి
యనలికరిగిన నమ్మాట లాలకించి. 101

క. ఆలోలాంగన తనదు
శ్శీలం బిది యెఱిఁగి పతికిఁ జెప్పఁగఁ బూనం
బోలు నని తలఁచి మిక్కిలి
జాలింజెడి శాంతఁ బిలిచి సప్రియరీతిన్. 102

తే. అనునయించిన నబ్బాల యైన నేమి
నన్నుఁ బోషించెదేని యెంతయును దప్పు
దాల్తు నని పల్కె నింక నత్తరుణి జనక
భావసంశయమెట్లు పాపంగవలయు? 103

క. అని పలికి యూరకుండినఁ
గనుఁగొని యూరుజసరోజగంధి విచారం
బొనరించి తెలియఁజాలక
వినిపింపుమటన్నఁ గీరవిభుఁ డిట్లనియెన్. 104

వ. అంత నిశాసమయం బగుటయు నస్మోథానిధి విభావధీరిత తమగిపుంజం బగు కేళిమందిరంబున లోలాసమేతుండై యుండి యబ్బాలికం బిలిచి ద్వితీయజనకుం జూపుమనిన శాంత యత్యంతమౌగ్ధ్యంబుఁ దాల్చి తదీయచ్ఛాయం జూపిన నతండు నవ్వి లోలం జూచి యేతద్బాలికాలాపంబు లకు నీయందు సందియంబుఁ జెందితి నని తద్వృత్తాంతం బంతయుఁ దెలిపి పతివ్రతాశిరోమణి వగు నీకిట్టిగుణంబులు పుట్టునే యని పలుకరించెంగావున నయ్యమాత్యకుమారి కకుం గల నైపుణంబు గలిగినం గాక ధరణీభుజంగపుంగ పునిసంగతికిం జనఁగూడునే యనునంతలోన నరుణోదయం బైనం ప్రభావతీలలితాంగి శుద్ధాంతంబున కరిగి క్రమంబున దినావసానం బగుటయు. 105

శా పన్నీటంజలకంబులాడి తొగబాబాపాదుశాకాయపుం
బిన్నెల్రావ్వసిన చీరెగట్టి యపరంబిం జిమ్ము నెమ్మేనిపై
మిన్నల్గ్రిమ్మెడు సొమ్ముదాల్చి మహిభృన్మీనాంకజన్యక్రియా
సన్నద్ధత్వముఁ జెంద యందము రహించంజేర నేతెంచినన్.

క. అమ్మ ప్రభావతి రాజగృ
హమ్మున కరిగెదవె మంచి దరుగుదువు వినో
దమ్మగుకథ వినియెదె యని
కమ్మనిచక్కెరలు గెరలఁగా నిట్లనియెన్. 107

ఇరువదియొకటవ కథ.

మ. అవనీమండలమండనం బయిన యార్యావర్తదేశంబునం
దు విరాటుం డనురాజు ప్రోవఁ జెలువఁదుం భద్రకాఖ్యం
బుర,ప్రవరం బొక్కటి యందు విప్రకులపారావారహారా
హలం,బవు నీతం డన దేవలాంకుఁ డొకఁ డర్థాపేక్షమై
వర్తిలున్. 108

సీ. సంతలోఁ బ్రత్తి బిచ్చము లెత్తి నూఱాఱు
వగల జన్నిదములు వడికి వడికి
నికటకాననభూములకు నేగి మట్టియా
కులు దెచ్చి విస్తరల్ గూర్చిగూర్చి
శాకపుబీజము ల్చల్లి బావులనీరు
చేఁది పోయుచుఁ బైరు చేసిచేసి
వేకువ నంగళ్ల విక్రయవేళల
జాతీన మిరియంబు లేతియేఁటి

తే యన్నియును విక్రయించి భార్యాకుమార
ముఖ్యు లాఁకట మ్రొగ్గిన మొగముజూడఁ
డాసపడి యేమి కోరిన నాగ్రహించు
జందెములు ద్రెంచుకొని తద్విజన్మఖలుఁడు. 109

తే ఇట్లు గడియించి ధనమెల్ల నింట నునిచి
యతఁడు పరలోక మెనయఁ దదాత్మజుండు
గర్గుఁ డనువాఁడు కౌమారకలితుఁ డగుచుఁ
దరుణగాణిక్యవిహరణాదరణుఁ డగుచు. 110

సీ. జోగి జంగంబు లెచ్చుగఁ బల్కులకు వాఁడు
చెలరేఁగి లంజమందులకుఁ జల్లి

తమకు వేసినవెక్కఁ దాఁ జరించినఁ బట్టి
యనుపకుండఁ దలార్ల కొసఁగి యొసఁగి
కొండెము లెజ్జపక యుండ విరాటభూ
వరుని వాకిటి చనవరుల కిచ్చి
దర్పకాకారదాతలరాయ యని వెంటఁ
బడు బట్టువారికిఁ బాఱవైచి

తే. తగులుగా నిచ్చు పీఠమర్ద విటచేట
కులకును విదూషకులకు మేకోలు నడపి
తండ్రిగడియించినట్టి విత్తంబువోవ
లొల్లగాఁడయ్యె నవ్విప్రవల్లభుండు. 111

తే. ఇవ్విధంబున లేమివహించి గర్వ
డప్పరము రోసి పరభూమి కరుగుచోటఁ
బ్రబలమగు నొక్క యగ్రహారమున నిలిచి
యతి పిపాసాబుభుక్షాతురాత్ముఁ డగుచు. 112

చ. సకలపురాణము ల్నిగమచర్చ లెఱింగిన వైదికాఖ్యుఁడౌ
నొకగృహమేధి పిల్వఁగఁ దదుజ్జ్వలమందిరసీమఁ జేరి యిం
చుక తలవంచుచుం బెళుకుఁజూపులతో వెసఁబాద్యమిచ్చుత
న్ముకురకపోలఁగన్గొని కనుంగవకుం బ్రమదంబువొందఁగన్.

తే. పతికిఁ జాటుగ నిచ్చి తప్పక మెఱుంగు
సొలపుఁజూపుల బెళికిపోఁ జూచుదారిఁ
దియ్యవిలుకానిఁ దెచ్చి ప్రతిష్ఠసేయఁ
గర్దుఁ డిష్టాన్నభుక్తి సోత్కంఠుఁడయ్యె 114

తే. అపుడు వైదికుఁ డాగర్దు నాదరించి
వానతఱియయ్యె రవి గ్రుంకవచ్చె నింక

నెందుఁ జనలేవు శయనింపు మిందె యనుచుఁ
దాను నాతఁడు సమయకృత్యములు దీర్చి 115

ఆ. పవ్వళించిరంతఁ బనిదీర్చి దీపంబు
మలఁపి యద్దగోడ మఱుఁగుగాఁగ
వైదికునిసుధాంశువదనయు శయనించె
పచ్చవింటిరాయఁ డెచ్చరింప. 116

మ. గొనబుంబ్రాయము రూపసంపదయుఁ బెరొక్కఁగల్గుటల్
మాటికిం, దనువీఁకించుట గర్భభూసురునిమీఁదం గోరుకు
ల్లల్లడు, ల్గొనఁగా నేఁడొకనాఁటిమాత్రమున కీలోలత్వ
మేలంచుఁ జెం,దినధైర్యంబునఁ గొంతసేపునకు నిద్రించె
న్వరాకాంక్షియై. 117

ఉ. గర్భుఁడు దానిమేనియధికవ్యతిరూపములు న్వివాసనై
రర్భళము ల్వివోకనపరంపరలుం దలపోసి చిత్తభూ
మార్భణభూమి నొంప నసమంబగు తామస మంకురింపఁగా
నిర్భతభీతి వైదికుఁడు నిద్రవహించుటఁ జూచి గ్రక్కునన్.

క. చని దానివీఁపుపైఁ గర
మునుప న్మేల్కాంచి యాతలోదరి నాథుం
డని యొగ్గ నతఁడు తద్గతి
దనిసి వెస న్మయనభూమిదండకు నరిగెన్. 119

క. అంతట నిశిసమయమునకు
నంతము గలుగుటయు గర్భుఁ డరుగం గని య
క్కాంత నిజాధిపుఁ గనుఁగొని
సంతసమున సిగ్గు సాధ్వసం బొనగూడన్. 120

చ. పదరితిరేమి రాత్రి నగుబాటని యెంచకవచ్చి యంతసే
యుదురె గృహంబులో నితరుఁ డున్కి యెఱుంగరె సిగ్గు
దాఁకదో, మది మగవారలైనను సమస్త మెఱింగినయట్టి
వారికే, దుది నొకవేళ నేమియును దోఁచదువో గద
యెంచి చూచినన్. 121

క. అనిన విని నేను నిశి మే
ల్కొననే లేదనుచు చానికాంతుం డిదిగ
ర్గునికృత్య మె కావలెనని
ఘనమైన జుగుప్సవొడమఁగాఁ గుత్సించెన్. 122

తే. అప్పు డన్నాతి యేరీతి నాత్మమాన
భంగమాచ్ఛాదితంబు చేయంగవలయు
ననఁ బ్రభావతి నన్నేమి యడిగె దవలి
కథ యెఱింగింపుమనిన శుకంబుఁ బలికె. 123

మ అపుడమ్మానిని యధ్వనీనకృతథా ర్త్యప్రక్రియల్గాఁ దలంచి
పతిస్వాంత మెఱింగి మోసము జనించెం జూచితే యింక
మ,న్నిపుణత్వంబునఁ గాని యీవిభునిసందేహంబుపోదంచు
డెం,దపుఁదమ్మిందలపోసి యద్భుతరసానందంబుఁ గల్పించు
చున్. 124

ఉ. కంటిరె యెంతవింత కలగన్నపుడెల్లను మీరు వచ్చి న
న్నంటినయట్టులుండు నదియాఁగద రాతిరి మిమ్ము బాసి
నే, నొంటిగఁ బవ్వళించుటకు నోపకచింతవహింప నంతలోఁ
గంటికి నిద్రవచ్చెఁ గలగంటి భవద్రతి గల్గినట్లుగాన్. 125

తే. వామహస్తము నురముపై వైచి నిదురఁ
జెందుతఱిఁ గానికల గందు రందు రెందు
నవ్విధంబునఁ బవళించి యైనకలయ
గంటి భవదీయకారుణ్యగరిమవలన. 126

క. అని పలుకు దానిమాటలు
విని నిశ్చయ మని తలంచె విభుఁ డోపద్మా
నన యంత నేర్పుగలిగిన
జనవచ్చు నటంచుఁ గీరచంద్రుఁడు పలికెన్ 127

ఇది ప్రథమభాగము

చెన్నపురి: శ్రీరామాప్రెస్సున ముద్రితము—1935.

తప్పులపట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
23	2	ధసము	ధనము
26	19	న్వచ్ఛ	స్వచ్ఛ
51	18	దుగిటిల్లు	దురపిల్లు
52	2	ఓమ్మండా	ఓమ్మాచా
65	22	గంద	గండ
76	23	శేఖరుఁ	శేఖరు
98	11	నొక్కకీ	నొక్కకే
150	9	పతిపత్ని	పతివత్ని
176	10	నెప్పను	నెప్పలును
222	17	నోజనజాస్య	నోజలజాస్య
	19	సతుల	నతుల
258	13	వేసి	వేఁపి
263	6	మంచు	నించు
280	18	రసనమున్నే	రసనమున్నే
288	23	సిందు	నందు
309	7	యవనీకాంతస	యవనికాంతరస
312	4	ఁనయు	తనయ
	8	నడికొప్ప	నడికొప్ప
314	14	యెంచ	నెంచ
335	15	సాగిస	సాగిన
	16	సూలింఖించు	సూలయంచు
361	12	గన్నెకలు	గన్నకలు
370	14	వొడఁబాటు	నొడఁబాటు
377	2	పొంపు	సొంపు
386	4	మాధురీ	చాతురీ
	6	రాళికాం	రాళికాం
	7	మస్ఖరం	మద్భుతం